సంపుటము XVII
నెం. 1

6 సెప్టెంబరు, 1991
శుక్రవారం
(శక సం. 1913,
భాద్రం - 15).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | పేజీ. నెం. |
|---|---|
| 1. సభా కార్యక్రమము. | .. 1 |
| 2. ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | .. 1 |
| 3. ప్రకటనలు: | |
| (1) సభాకమిటీ నియామకం- మంగంపేటలో ముగ్గురాయి చిహ్నంగా గుర్తింపబడిన శిల త్రవ్వకం విషయమై. | .. 66 |
| (2) కార్యక్రమ పట్టికలో మిగిలిన ప్రశ్నల గురించి. | .. 67 |
| 4. సభా కార్యక్రమము. | .. 67 |
| 5. రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: -శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను, ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనకపోవుటను గూర్చి. | .. 68 |

(తరువాయి 3వ క్రవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1992.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి |
| | : | శ్రీ డి. నరసయ్య |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ ఢి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : | శ్రీ ఏ. వి. టి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : | శ్రీ ఏ. పద్మనాభన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ టి. వి. రామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ వి. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఏ. డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ బి. శ్రీనివాసులు |
| | : | శ్రీ బి. ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఏ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎస్. కైలాస్ |
| | : | శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఐదవ సమావేశము: పదమూడవ రోజు)

---

శుక్రవారము, 6 సెప్టెంబరు, 1991

---

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, .....

Mr. Speaker:- We will take up after the question hour is over. You tell me first. It is not a matter of breach of privilege. I have noticed it. It was sent for comments. It will be taken up after the question hour is over.

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### సహకార ఋణాల మాఫీ

111-

*3508- సర్వశ్రీ సిహెచ్. రామచంద్రరావు (అత్తిలి), డి. శివరామరాజు (తాళ్లరేవు), ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం), వై. కృష్ణమూర్తి (పార్వతీపురం), శ్రీమతి పి. అరుణమ్మ (చంద్రగిరి), సర్వశ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నర్సింహరాజు (భీమునిపట్నం), ఎల్.బి. డుక్కు (శృంగవరపుకోట), బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎన్. రాఘవరెడ్డి ([illegible]), పి. రామయ్య (నిడుమోలు), డి. రాజగోపాల్ (ఆచంట), బి. సీతారాం (ఆమదాలవలస), ఎం. రఘుమారెడ్డి (నల్గొండ), జి. ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు), కె. కళావెంకట్రావు (ఉణుకూరు):- సహకార శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కేంద్రప్రభుత్వం ప్రకటించిన విధంగా, రూ. 10,000/- వరకు రైతులు తీసుకున్న ఋణాలను మాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి; ఇంతవరకు మాఫీ చేసిన ఋణాల పరిమాణమెంత;

(ఇ) ఇటీవలి తుఫానువల్ల రూ. 130 కోట్ల మేరకు రైతులు తీసుకున్న ఋణాలను మధ్యకాలిక ఋణాలుగా మార్చిన విషయం వాస్తవమేనా?

---

*An asterisk before the name indicates confirmation by the Member.

సహకారశాఖ మంత్రి (శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి):–

(అ) అవునండీ.

(ఆ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిన 1990 వ్యవసాయ గ్రామీణ రుణవిముక్తి పథకం ప్రకారం, వ్యవసాయానికి, తత్సంబంధిత చేతి పనివారల కార్యకలాపాలకు ఇచ్చిన రుణాలు 2.10.1989 తేదీ వరకు వడ్డీతోసహా చెల్లించకుండా పాత బకాయిలుగా నిలిచి ఉన్నట్లయితే ఆ బకాయిలను రూ. 10,000/–ల వరకు మాఫీ చేయడానికి పరిశీలించ వలసి ఉంటుంది. అయితే ఆ రుణాలు తీసుకున్నవారు ఉద్దేశపూర్వకంగా చెల్లింపులు మాని వేసే వారుగా ఉండకూడదు. వరి పంటలు వరుసగా రెండేళ్ళు కాలంపాటు బాగా దెబ్బతిని ఉండాలి. ఆ మేరకు ఆ సంవత్సరాలలో రెవిన్యూ అధికారులు అదివరకే వున్నవారే ధ్రువ పత్రాలను ఇచ్చిఉండాలి. అలాగే 2.10.1986 వరకు చెల్లించకుండా నిలిచి ఉన్న పాత బకాయిల విషయంలో, వాటిని తీసుకున్న వారిని 'ఎప్పుడూ రుణాలను చెల్లించలేని వారుగా పరిగణించి' ఆ రుణాలను కూడా రూ. 10,000/–ల వరకు మాఫీ చేయడానికి పరిశీలించ వలసి ఉంటుంది. ఈ పథకం క్రింద స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో కలుపుకుని రాష్ట్రంలో 13 లక్షల 76 వేల 100 మంది ప్రయోజనం పొందారు. ఇంతవరకు రూ. 355.15 కోట్ల మేరకు వీరికి సహాయం అదింది.

(ఇ) అవునండీ.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు – సహకార సంఘాలద్వారా 350 కోట్ల రూపాయలు మాఫీ చేశాము అంటున్నారు. అనేక మంది రైతులు ఇంకా మాకు మాఫీ కాలేదని చెబుతున్నారు. కర్నాటక, మహారాష్ట్రలలో మాఫీ చేసినట్లు మన రాష్ట్రంలో మాఫీ చేయ లేదు. అయితే 2–10–1986వ సంవత్సరానికి రెండు పంటలు నష్టపోయిన రైతుల రుణాలు మాఫీ చేయాలని చెప్పారు. మరల 1989వ సంవత్సరం వరకు వున్న రుణాల వడ్డీని మాఫీ చేస్తామని చెప్పారు. కానీ 1986వ సంవత్సరం వరకు మాత్రమే మాఫీ చేయడం జరిగింది. 2–10–1989వ సంవత్సరంలో రెండు పంటలు పోయిన వారికి రుణాలు మాఫీ చేయాలనే దాని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? కోస్తా ప్రాంతాలలో తుఫాను వచ్చినప్పుడు 134 కోట్ల రూపాయల స్వల్పకాలిక రుణాలను, దీర్ఘకాలిక రుణాలుగా మార్చడానికి ఆనాడు నాబార్డ్ వారు ఒప్పుకున్నారు. నాబార్డ్ వారు తుఫాను దెబ్బతిన్న ప్రాంతా రాష్ట్రప్రభుత్వం వాటా క్రింద 5 శాతం, కేంద్ర సహకార బ్యాంకుల వాటా కి 15 శాతం చొప్పున 6 కోట్ల రూపాయలు కట్టమని చెబితే కట్టలేదు. తుఫాను మే నె వస్తే నవంబర్ నెలలో స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మార్చడం జరిగి. మా జిల్లాకు రు. 46 కోట్లు డిమాండ్ వుంటే 22 కోట్లు మాత్రమే ఇచ్చారు. 19 సంవత్సరంలో వరదలు వచ్చినప్పుడు స్వల్పకాలిక రుణాలను, దీర్ఘకాలిక రుణా మార్చారా? 10 వేల రూపాయల వరకు మాఫీ రైతులందరికి చేశారా? ఇంకా మాఫీ కా రైతులు చాలా మంది వున్నారు. దాని మీద చర్య తీసుకుంటారా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– క్వశ్చన్‌లో క్లారిటీ లేదు. అయినప్పటికి నేను [illegible] టోటల్ బెనిఫిషరీస్‌లో కొద్దిగా వేరియేషన్ వున్నది. టోటల్ బెనిఫిషరీస్

అండ్ అగ్రికల్చర్ డ్రౌట్ రిలీఫ్ స్కీము క్రింద 13,85,365 మంది బెనిఫిట్ పొందారు ఇప్పుడు గౌరవ శాసనసభ్యులు ఈస్ట్ గోదావరిలో ముఖ్యంగా కన్వర్షన్ ఆఫ్ లోన్స్ గురించి అడిగారు· ఈస్ట్ గోదావరి అనే కాదు· రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఈ కన్వర్షన్ ఆఫ్ లోన్స్ షార్ట్ టర్మ్ లోన్స్ నుండి మీడియమ్ టర్మ్ లోన్స్, మీడియం టర్మ్ లోన్స్ నుండి లాంగ్ టర్మ్ లోన్స్ సదుపాయం కల్పించాలని అన్నారు· అయితే ఈ సైక్లోన్ ఎఫెక్ట్డ్ ఏరియాలో అయినా, డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాలో అయినా అలాంటి సదుపాయం కలుగ జేయడం జరిగింది· గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా ఈస్ట్ గోదావరికి సంబంధించి అడిగితే చెప్పడానికి సిద్ధంగా వున్నాను·

శ్రీ డి· శివరామరాజు:– ఇందులో వరుసగా రెండు సంవత్సరాలు పంట నష్ట పోయిన రైతులకు అనవారీ సర్టిఫికేట్స్ యిస్తేనే ఎలిజిబుల్ అని పేమెంట్ చేస్తున్నారు· కానీ కేంద్ర ప్రభుత్వం ఒక సంవత్సరానికి మరల ఆర్డర్ ఇచ్చింది· అది మనకు చేరలేదా? ఆ ప్రకారంగా రైతులకు ఎందుకు వర్తించలేదు?

శ్రీ వి రాంభూపాల్‌చౌదరి:– కేంద్రప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం, నాబార్డు వారు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం కంటిన్యూయస్‌గా రెండు సంవత్సరాలు పంట నష్టపోయివుంటేనే ఈ స్కీముకు ఎలిజిబుల్ అవుతారు· ముఖ్యంగా 2–8–1986 తరువాత 2–9–89 ఈ మూడు సంవత్సరాలలో కనీసం రెండు సంవత్సరాలు పంట దెబ్బతిని వుండాలి· ఆ విధంగా వుంటేనే ఈ నిబంధనల క్రిందకు వచ్చి ఈ రిలీఫ్‌కు అర్హులు అవుతారు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఇక్కడ మొత్తం టోటల్ రిబేట్ 8·40 ఉ.
యిచ్చింది మంత్రిగారు 355·15 కోట్లు అన్నారు· బెనిఫిషియరీస్ 13,76,100 అని చెప్పారు·

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:– 13,85,365 బెనిఫిషియరీస్ వున్నారు·

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:– వాళ్లాదొట్ల కంప్లెయింట్స్ వస్తున్నాయి· యివ్వడం లేదని· దానిమీద మీ సమాధానం ఏమిటి? అదేవిధంగా వైశ్యాబ్యాంకు గానీ, ఇతర ప్రైవేటు బ్యాంకులు గానీ ఈ డ్రౌట్ రిలీఫ్ కన్సిడర్ చేయడంలేదు·

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:– కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ కేవలం ఈ డ్రౌట్ రిలీఫ్ స్కీమ్ కోఆపరేటివ్ సెక్టార్‌కు సంబంధించి ఇంతవరకు సమాధానం చెప్పాను· ఇది ప్రభుత్వ పరిధిలోకి రాదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ముఖ్యమంత్రిగారిని డెసిషన్ [illegible] ప్రభుత్వం చెప్పకపోతే ఎట్లా? పేదరైతులు నేషనలైజ్డ్ బ్యాంకులలో [illegible] వర్తింపజేయాలి· పేదరైతులు సఫర్ అవుతున్నారు· దానిమీద ప్ర[illegible] తీసుకుంటుంది·

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి.– గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నార్మ్స్ ప్రకారం, నాబార్డ్ నార్మ్స్ ప్రకారం కోఆపరేటివ్ లోన్స్ యొక్క ఖర్చు Our State Government has commuted to the extent of only co-operative loans. 15 పర్సెంట్ రాష్ట్రప్రభుత్వం రిలీఫ్ స్కీమ్‌క్రింద భరిస్తామని కమిట్ కావడం జరిగింది.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – ఈ ఋణాల మాఫీ విషయంలో విజయనగరం జిల్లాకు చాలా అన్యాయం జరిగిందని అంటున్నారు కాబట్టి దీనికి సంబంధించిన వివరాలను అడుగుతున్నాను విజయనగరం జిల్లా కరువు ప్రాంతం కాబట్టి ఆ జిల్లాకు కూడా వర్తింప చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– గౌరవసభ్యుల ఎలిగేషన్‌లో సైంటిఫిక్ రీజన్ లేదు, నా దగ్గర వున్న సమాచారం ప్రకారం విజయనగరం జిల్లా టోటల్ బెనిఫిషియరీస్ పదిహేనువేల 11 మంది.

శ్రీమతి పి అరుణమ్మ.–అధ్యక్షా, రు. 10 వేల రూణాల మాఫీ అన్ని జిల్లాలకు వర్తింపజేశారు. విజయనగరం జిల్లా వెనుకబడిన ప్రాంతం. ఈ జిల్లాకు వర్తింపజేయ లేదు మంత్రిగారు యాభైవేల పదకొండు మందికి వర్తింపజేశాము అని చెప్పడం జరిగింది. మాకు మాత్రం ఎటువంటి దాఖలాలు అందలేదు. మా జిల్లాను ఎందుకు గుర్తించలేదని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను కొంచెం వుండండి అధ్యక్షా, నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్.– నేను యిక్కడనే వుంటున్నాను మీ క్వశ్చన్ పెద్దది ఐపోతున్నది

శ్రీమతి పి అరుణమ్మ – మా జిల్లా వెనుకబడిన జిల్లా, దానికి సైక్లోన్ ఎఫెక్ట్ అయింది దానికి కూడా ఋణాలు మాఫీ కాకుండా పెట్టారు. మా జిల్లాకు స్పెష్లైన్ అడిగితే కూడా ఇంతవరకు గండ్లు పూడ్చడం జరగలేదు. మా జిల్లా గురించి అడిగినప్పుడు సరైన సమాచారం యివ్వకపోతే ఎలా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– స్పీకర్ సర్, మొత్తం [illegible] అన్ని జిల్లాలో ఈ సదుపాయం కలిగించడం జరిగింది. గౌరవసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవించడం లేదు ఎందుకంటే జిల్లావారీగా నా దగ్గర పూర్తి సమాచారం ఉంది. విజయనగరం జిల్లాకు 29 లక్షల రూపాయలు యివ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:– జిల్లా, జిల్లాకు ఏమిచ్చారో టోటల్‌గా మీరు పంపించండి

శ్రీ వి రాంభూపాల్‌చౌదరి.– నేను మెంబరుకు పంపుతాను

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – నల్గొండ జిల్లాలో 1989–1990 రెండు సంవత్సరాలలో కూడా వరుసగా వరదల వలన పైర్లు నష్టపోయినట్లుగా ప్రభుత్వ గెజిట్లో ప్రకటించడం

జరిగింది. రెండు సంవత్సరాలలో వరుసగా వరదలు వచ్చినాయి కాబట్టి రుణాల మాఫీ మాకు ఎందుకు వర్తింపజేయడం లేదు అంటే, దానికి ఒకే కిటుకు పెట్టారు. 1989లో కలెక్టరు అనావారి చెప్పారు. ఈ సంవత్సరం చెప్పలేదని అన్నారు. అనావారి ఎందుకు చెప్పలేదు అంటే నాకంటే ముందున కలెక్టరు ప్రకటించారు నేను కాదు అని చెప్పి రైతులకు రావలసిన మాఫీ రాకుండా చేశారు. పైర్లు కొట్టుకుపోయి పొలాల్లో యిసుక మేట వేయడం జరిగింది. పైరు ఎండిపోయింది అని గెజిట్లో చెప్పారు. అటువంటి వారికి వర్తింపజేస్తారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- అధ్యక్షా, గౌరవసభ్యులు 1989-90 అన్నారు. స్కీమ్ ఎఫెక్ట్ అయింది 2.10.1989 వరకే 1988, 1989, 1987 ఈ మూడు సంవత్సరాలలో 2 సంవత్సరాలు ఎఫెక్ట్ అయితే .....

మిస్టర్ స్పీకర్:- మీకు తెలిసిందే. కాన్‌సిక్యూటివ్‌గా 1987 11వ నెల నుండి 1989లో అక్టోబరు వరకు ఉంది. ఈ లోపల రెండు సంవత్సరాలు వరుసగా అయితే అనావారి .....

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు డ్రాట్ కండిషన్ బట్టి, ఫ్లడ్ కండిషన్ బట్టి నిర్ణయిస్తారు. ఆ విధంగా డిక్లేర్ చేస్తారు.

Mr. Speaker:- Whether anavari has been maintained by the Revenue department in 1989 is the pertinent question.

[redacted] అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, చాలా చోట్ల ఖాల జిల్లాల్లో కొన్ని బ్యాంకులు వాళ్లకు యిష్టంలేక రుణాల మాఫీ లిస్టు యివ్వ లేదు ఇటువంటి ఫిర్యాదు మీకు అందిందా? అందినా, అందకపోయినా ఇప్పుడయినా ఎంక్వయిరీ చేస్తారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- ఈ స్కీమ్ గురించి వైడ్ పబ్లిసిటీ యిచ్చాము. అన్ని ప్రాంతీయభాషల్లోనూ, ఆఫీసులో కానీ, మ్యాన్యుయల్స్, జి.వో కూడా డిస్ప్లే చేయడం జరిగింది. అటువంటిది ప్రభుత్వదృష్టికి వస్తే, నిబంధనల ప్రకారం నాబార్డ్ ద్వారా గానీ, అలాంటివి ప్రభుత్వ దృష్టికి వస్తే ప్రత్యేకంగా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Mr. Speaker:- We have taken much time. If you take one hour more, I have no objection.

(Interruptions)

but we will not be completing the business in the stipulated time.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఈ పదివేల రుణాల మాఫీని నేషనలైజ్డ్ బ్యాంక్సుకు అదేవిధంగా కోఆపరేటివ్ స్కీము సెంట్రల్ గవర్నమెంట్ ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. ఇందులో రాష్ట్రప్రభుత్వం ప్రమేయం లేదు. ప్రైవేటు బ్యాంకుసుకు ఇంప్లిమెంట్ చేయమని అదేవిధంగా ఎవరైతే వీవర్స్ వున్నారో వారికి కూడా నష్టం వచ్చింది. ఈ స్కీకోన్న వలన వారు కూడా నష్టపోవడం జరిగింది. పేదవాళ్లకు దానిని ఇంప్లిమెంట్ చేయమని అసెంబ్లీలో రిజల్యూషన్ పెట్టి కేంద్రప్రభుత్వానికి పంపడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా? రిజల్యూషన్ పెట్టాలంటే యిప్పుడే పెట్టాలి. ముఖ్య మంత్రిగారు వున్నారు. అదేవిధంగా గుంటూరు, కృష్ణా జిల్లాలలో కూడా ప్రత్తిపంట పోయింది. అనావరీ ప్రకటించడంలో డిలే అయింది. దానిని కూడా ప్రభుత్వం పరిశీలించు తుందా? వరిపంటకు 2 సంవత్సరాలు అయితే వర్తిస్తుంది అన్నారు. రాయలసీమలో ఎక్కువగా మెట్టపంటలే వుంటాయి కాబట్టి ప్యాడీ నిబంధనలు వర్తింపజేయకుండా 3 సంవత్సరాలలో 2 సంవత్సరాలు కరువు వస్తే రాయితీలు యింప్లిమెంట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ఒక రిజల్యూషన్ పంపుతారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- ప్యాడీ అనే నిబంధన లేదు. మేజర్ క్రాప్స్ ఫెయిల్ అయినప్పుడు 1989 అక్టోబరుకు కానీ, గత రెండు సంవత్సరాలలో ఫెయిల్ అయితే, 50 శాతం ఈల్డ్ ఉన్నా బ్యాడ్ ఇయర్‌గా గుర్తించడం జరుగుతుంది. ఈ మూడు సంవత్స రాలలో ఏ రెండు సంవత్సరాలలో అయినా క్రాప్ ఫెయిలయితే, ఆ సంవత్సరాలను బ్యాడ్ ఇయర్‌గా పరిగణనలోకి తీసుకొని ఈ స్కీమ్‌లో బెనిఫిట్ పొందవచ్చు. గౌరవనీయులు ముద్దుకృష్ణమనాయుడుగారు నేషనలైజ్డు షెడ్యూల్డు బ్యాంకుల గురించి ప్రస్తావన తెచ్చారు. Scheduled Banks are under the control of Finance Ministry, Govt. of India యీ రాష్ట్ర ప్రభుత్వం టోటల్ కమిట్ అయింది మాత్రము only for one year that too only for one year. ఒక సంవత్స రానికి మాత్రమే యీ స్కీమును యింప్లిమెంట్ చేస్తామని the State Government has committed that too only for co-operative sector banks.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- రెజుల్యూషను పాసు చేయాలి.

Mr. Speaker:- It does not yield if you take every question like that అవసరం లేదన్న భావముతో వారు చెప్పారు, దానిని పెంచకుండా వుండాలి. If you want to take up every question like this, give a resolution and after examining it will be implemented.

Sri V. Rambhoopal Chowdary:- Sir, the State Government is totally against the system.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- లోన్ వేవర్ నిస్సం అన్నారు ....

మిస్టర్ స్పీకర్:– లోన్ వేవర్ సిస్టం కాదు, రెజుల్యూషను యింప్లిమెంట్ అవు తుందని .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రెస్క్యూకు రావాలి. పది వేల లోపు రుణాల మాఫీకి అర్హులైన రైతులు కూడ యీ సౌకర్యాన్ని పొందలేకపోతున్నారు. ఎందుకంటే కొన్ని జిల్లాల్లో – ముఖ్యంగా కరీంనగర్‌లో – కలక్టర్లు రికార్డు మేంటేన్ చేయని కారణం ఒకటి, రెండవది, బ్యాంకుల నిర్లక్ష్య వైఖరి. వారిద్దరు చేసిన పాపాలకు, రైతులు ఎవేల్ చేసుకునే అవకాశం వున్నప్పటికీ కూడ they could not avail the benefit of this 1000 rupees. కాబట్టి అటువంటి రైతులను గుర్తించి వారికి ఆ అవకాశం కల్పించాలి. ప్రభుత్వ యంత్రాంగం – మండల్ నుండి హైదరాబాదు వరకు ఒక యంత్రాంగం లేదు; రైతులకు సహాయం చేయడానికి – అయితే మీ వద్దకు రావాలి, మంత్రిగారికి చెప్పు కోవాలి లేకపోతే అసెంబ్లీలో మొరపెట్టుకోవాలి. కాబట్టి ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇటువంటి రైతులకు బాసటగా వుండడానికి ఏదైనా యంత్రాంగాన్ని రూపొంది స్తారా? డ్రౌట్ కండిషన్సు నాకు తెలుసు. కంటిన్యుస్‌గా పది సంవత్సరాల నుండి డ్రౌట్ కండిషన్సు వున్నప్పటికీ, నేను రైతులకు సహాయం చేయలేకపోతున్నాను. ఎందుకంటే కలక్టరుగారు డ్రౌట్ వుందని సర్టిఫికెటు యివ్వరు, బ్యాంకులు కోఆపరేట్ చేయవు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారు చెప్పిన దానితో కొంతవరకు నేను ఏకీభవిస్తున్నాను. అక్కడక్కడ కొన్ని జిల్లాల్లో రియల్ బెనిఫిషరీస్ యీ స్కీము క్రింద అర్హులుగా వుండి కూడ వారు అర్హత కోల్పోయారనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అందుకు బాధ్యులైన అధికారుల మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా ఎవరైతే రియల్‌గా యీ స్కీము క్రింద అర్హులు అవుతారో, వారి గురించి ఆలోచించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది తప్పకుండా.

మిస్టర్ స్పీకర్:– అనావారీ సర్టిఫికెటు యిష్యూ చేయకుండా వుండేది వుంటే వాటి మీద యాక్షను. లోన్ వేవర్ మీద యాక్షను తప్పకుండా వుంటుంది. వారి సర్టిఫికెట్సు ఏవైతే లేవో వాటిమీద యాక్షను తీసుకుంటామని చెప్పారు. You have put the questions and the Minister will answer the supplementaries. మీరు కూర్చోండి విద్యాసాగరరావు గారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మనము యిప్పుడు చర్చిస్తున్నాము. రైతులు ఎవరిని అడుగాలి? యం.ఆర్.ఓ.ను అడుగాలా....

Mr. Speaker:- I understood. I know. అనావారీ సర్టిఫికెటు యం.ఆర్.ఓ. it will be taken into consideration.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– గ్రామ లెవల్ నుండి హైదరాబాదు వరకు ఒక యంత్రాంగం రూపొందించబడి వుండాలి. ఎవరినైనా నామినేట్ చేయండి.

మిస్టర్ స్పీకర్:– మీరు చెప్పింది ఒప్పుకున్నారు· He said that he will think over it.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– వారు యాక్షను తీసుకుంటామన్నారు కాని రైతులకు సహకారముగా వుండడానికి ఒక ప్రత్యామ్నాయమైనటువంటి యంత్రాంగాన్ని మండలస్థాయి నుండి హైదరాబాదు వరకు ఏర్పాటు చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– యాక్షను అంటే, దాని మీద చర్య తీసుకొని, మీరు చెప్పిన సలహాలు తీసుకుంటారు·

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– మాకు యాక్షను కాదు, రైతుల బెనిఫిట్ కొరకు ఏమి యాక్షను తీసుకున్నారనేది కావాలి

Mr. Speaker:- He will definitely look into it. When I said, he will look into it.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె విద్యాధరరావు (చింతలపూడి):– మంత్రిగారు యిచ్చిన జవాబులో బి, కి, to-gether with the interest thereon అ[illegible] షార్ట్ టర్మ్ లోన్స్, లాంగ్ టర్మ్ లోన్స్ యిస్తున్నారు కోఆపరేటివ్ సెక్టారులో· ఇంటరెస్టుతో కలుపుకొని పది వేల లోపు అయితే ప్రిన్సిపల్ ఎమౌంట్ వేవ్ చేశారు· ఇంటరెస్టు వేవ్ చేయలేదు· బహుశ: వారి దృష్టికి రాకపోవచ్చు· ఒకవేల ఎక్కడైనా ఇంటరెస్ట్ వేవ్ చేయకపోతే ఆ యింటరెస్ట్‌ను వేవ్ చేయమని ఆదేశాలు యిస్తారా? రెండవది, గుంటూరు జిల్లాలో ప్రత్యేకంగా అనావారీ లెక్కలను యీనాడు నేషనలై[illegible] చేసినవి· వాటిని కోఆపరేటివ్ బ్యాంకులు అంగీకరించలేదు· వ్యత్యాసంవుంటే – కోఆపరేటివ్ బ్యాంకులకు నేషనలైజ్డు బ్యాంకులకు – ఎక్కడైతే అనావారీ లెక్కలలో టు యియర్స్ క్రాప్ ఫెయిల్ అయిందని రికార్డు అయిందో, అక్కడ వర్తింపచేట్లు చూస్తారా? మూడవది, అనావారీ లెక్కలు యిచ్చినప్పుడు – ఫ్లడ్స్ ద్వారా ఎఫెక్ట్ అయినప్పుడు – మీరు టు కాన్సిక్యుటివ్ యియర్స్ అన్నారు· Not necessary - any two years in three years. ఫ్లడ్స్ వచ్చి మొత్తం ట్యాంక్స్ అన్ని బ్రీచ్ అయిపోయినవి; గ్రామాల్లో మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ బ్రీచ్ అయినవని మీ రికార్డులలో ఒక్కొక్క చెరువుకు లక్ష రూపాయల మరమ్మత్తు అని, మైనర్ యిరిగేషను ట్యాంక్స్ బ్రీచెస్‌ను క్లోజ్ చేయడానికే గాక ప్రపంచ బ్యాంకు సహాకారముతో వచ్చింది కూడా యింక్లూడ్ చేశారు· కాని రెవిన్యూ అధికారులు అనావారిగా వ్రాయలేదు· దాని కారణంగా రైతాంగాన్ని సర్వనాశనం చేశారు· అటువంటి లోపాలు ఎక్కడైనా జరిగి, పంచాయతీరాజ్, పి·డబ్ల్యు·డి రికార్డులలో మొత్తం చెరువులు అన్ని కూడా బ్రీచ్ అయినవని రికార్డు అయి వుండి అనావారీ లేకపోతే ఆ పొరపాటును సవరణ చేసుకుంటారా? ఈ మూడు విషయాలు చెప్పండి·

Mr. Speaker:- Whether we have included or not?

Sri K. Vidyadhara Rao:- No, it is not ... It is a question of life and death of farmers and the land debtors -

మిస్టర్ స్పీకర్:- ఇది అగ్రికల్చర్‌కు, ఫార్మర్స్‌కు సంబంధించినదని నేను ఇచ్చాను. I have already given you time liberaly. I have given 25 minutes because of agriculturists only. Why do you become angry .... రైతు విషయం కనుక యింతసేపు టైము యిచ్చాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అనావారీ లెక్కలు వ్రాయలేదు ...

మిస్టర్ స్పీకర్:- ఇంత టైము యిచ్చిన తరువాత లెక్కలు లేవు అంటారు. అనావారీ ప్రకారముగా చెప్పమంటున్నాను నేను. I have given time.

Sri V. Rambhupal Chowdary:- I request the Member to ask any number of question and I am prepared to answer, but question by question.

For the larger interest of the Guntur farmers, better not to raise the particular question. If he insists further, I am prepared to answer but in the larger interest of farmers of Guntur District, it is better - not to insist on this ....

Sri K. Vidyadhara Rao:- Sir, I do not understand as to how in the interest of Guntur farmers should not be insisted and as to how they are going to have a loss. But, Sir, I am prepared to discuss with the Hon'ble Minister personally.

Mr. Speaker:- Then, let us take it separately.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ప్రిన్సిపల్ వేవ్ చేసి యింటరెస్టు వేవ్ చేయలేదు though it is within 10,000/- rupees. మీ దృష్టికి రాకపోవచ్చు. ఎక్కడైనా వేవ్ చేయకపోతే వేవ్ చేయడానికి సిద్ధంగా వున్నారా? అనావారీ.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- ఈ స్కీము ముఖ్య ఉద్దేశము - అసలు కోఆపరేటివ్ సెక్టారులో వేవ్ చేస్తే - ఇంటరెస్టు కాంపొనెంట్‌ను వేవ్ చేసి తరువాత ప్రిన్సిపల్ కాంపొనెంట్‌ను వేవ్ చేయడం - అలాంటి యిన్‌స్టాన్సెస్ ఎక్కడైనా వుంటే definitely we will rectify .....

## ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి భూమి కేటాయింపు

112-

*2872-సర్వశ్రీ యమ్. కోదండరెడ్డి (ముషీరాబాదు), వి. శివరామకృష్ణారావు (బద్వేలు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎనిమిది సంవత్సరముల క్రితం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం 40 ఎకరాల భూమిని కేటాయించిన విషయం వాస్తవమేనా,

(ఆ) ఆ భూమిని విశ్వవిద్యాలయం యింత వరకు ఉపయోగించినదా;

(ఇ) లేనిచో, దానికిగల కారణాలేవి?

ప్రాథమిక మాధ్యమిక విద్యశాఖామంత్రి:- శ్రీ పి. వి. రంగారావు.

(అ) హాయత్‌నగర్ తాలూకా సాహెబ్‌నగర్‌లో 60 ఎకరాల భూమిని ప్రభుత్వం 1984లో కేటాయించింది. వివాదాల కారణంగా, ఈ ఉత్తరువులను ప్రభుత్వం రద్దు చేసి రంగారెడ్డిజిల్లా గుట్టల బేగంపేట సర్వే నెం. 62లోని 53.63 ఎకరాల భూమిని 1986లో ప్రభుత్వం కొత్తగా కేటాయించి ఉత్తరువులు జారీ చేసింది.

(ఆ) (ఇ) సాహెబ్‌నగర్‌లోని స్థలాన్ని 17-6-86న రెవిన్యూశాఖకు తిరిగి ఇచ్చివేసి, గుట్టల బేగంపేట స్థలంలో రోడ్లు వేసి అభివృద్ధిపరచడం జరిగింది. రెండు పెద్ద భవనాల నిర్మాణానికి ఆర్థిక, పరిపాలక మంజూరు పొందడమయింది 1991, జూన్‌లో టెండర్లను ఖరారు చేసి కాంట్రాక్టర్లకు పని అప్పగించడం జరిగింది.

## సర్వే ఉద్యోగుల కోర్కెలు

113-

*4657-(డి)-సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), ఎన్. రాఘవరెడ్డి, డి. రాజగోపాల్, డి. శివరామరాజు, ఎన్.వి.కృష్ణయ్య (సిరిసిల్ల), ఎం. ఓంకార్ (నర్సంపేట), సి. నర్సిరెడ్డి (మక్తల్), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సర్వే మరియు భూమి రికార్డుల ఉద్యోగులు వారి 102 దినముల నిరాహార దీక్షా ఉద్యమాన్ని, వారి కోర్కెలను పరిశీలించెదమని గౌరవనీయులు రెవిన్యూ శాఖమంత్రి వాగ్దానం చేసిన మీదట 4-4-1986 తేదీన విరమించిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు వాగ్దానాలను నెరవేర్చని కారణంగా, ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర సచివాలయం ముందు 4-4-1991 నుండి సామూహిక దర్నాతో ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను లేవదీయుటకు నిర్ణయించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) సర్వే మరియు భూమి రికార్డు ఉద్యోగులచే రాష్ట్రవ్యాప్త ఆందోళనను విరమింపజేయుటకై ప్రభుత్వం తీసికొనదలచిన చర్యలెవ్వి?

రెవిన్యూ శాఖమంత్రి (డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి):- (అ) అవునండి.

(ఆ) ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం, 4-4-1991 తేదీన సచివాలయం ముందు ధర్నాతో ప్రారంభించి ఆందోళనను ప్రారంభిస్తామని నోటీసు ఇచ్చారు. ధర్నాను నిర్వహించలేదు.

(ఇ) అయితే, 12-4-1991వ తేదీన ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం ఆఫీసు బేరర్లతో రెవెన్యూశాఖ కార్యదర్శి డిమాండ్ల గురించి చర్చించారు. చర్చల ప్రాతిపదికగా చర్యలను తీసుకోవడమవుతున్నది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు అ కు సమాధానం చెబుతూ 9.00 ఉ.
అవునండి అని అన్నారు. 102 రోజులు హంగర్ స్ట్రయికు జరిగిన తరువాత అగ్రిమెంటు జరిగింది. అంటే ఎంత దీర్ఘ కాలానికి ప్రభుత్వం మేలుకున్నదనే విషయం అర్థం అవుతున్నది. ఆ తరువాత ఆ అగ్రిమెంటు ఇంప్లిమెంటేషను కోసం మళ్ళీ ఇంకొక ధర్నా నోటీసు ఇవ్వవలసి వచ్చింది. గవర్నమెంటుతో ఎంప్లాయీస్ వచ్చినటువంటి అగ్రిమెంటు ఇంప్లిమెంటేషను కోసం మళ్ళీ యాజిటేషను ప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడింది. 4-4-91 వ తేదీన సచివాలయం ముందు ధర్నాతో ప్రారంభించి ఆందోళనను ప్రారంభిస్తామని నోటీసు ఇచ్చారు. ఏప్రిల్ 12వ తేదీన చర్చించామని మంత్రిగారు చెబుతున్నారు. ఇప్పుడు సెప్టెంబరులో ఉన్నాము. ఆ చర్చల సారాంశం ఏమైనా చెబుతారా? పరిష్కారం అయిపోయిందా? మాకు తెలిసిన మేరకు మళ్ళీ యాజిటేషను వైపు ప్రయాణం అవుతున్నారు. Are you going to settle within 15 days or one month? వారితో ఏదో అగ్రిమెంటుకు వస్తారా? ఆ అగ్రిమెంటు ఇంప్లిమెంటు చేయకపోవడంవల్ల ధర్నా చేస్తామని అంటున్నారు.

Dr. D.L. Ravindra Reddy:- So far as the demands are concerned they are considered by the Government and orders were issued. Two demands are rejected by the Government. Three demands are pending with the Government. Five demands are referred to the Committee. One demand is pending in A.P.A.T., On one demand further representation is awaited from the Association.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇప్పుడు ఏమేమి పెండింగులో ఉన్నాయి. మీరు ఒప్పుకోనివి ఏమి పెండింగులో ఉన్నాయి. మీరు వాటిని ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారు? If the demands are already accepted by the Government, is different.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అతిత్వరలో పరిష్కారం చేస్తాము.

Sri P. Nageswara Rao:- There is an agreement.

అండర్‌స్టాండింగుకు వచ్చామని కాదు. ఎస్ అని అన్నారు. 102 రోజుల హంగర్ స్ట్రయిక్ తరువాత గత ప్రభుత్వంతో అగ్రిమెంటుకు వచ్చారు. ఇది అర్థం చేసుకోవాలి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- సత్వరం తీసుకుంటాము. We will take action at the earliest.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది కాదు. మళ్ళీ ధర్నా చేయవలసిన పరిస్థితి వచ్చింది కదా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- మళ్ళీ ధర్నా అవసరం లేకుండా త్వరలో పరిష్కారం చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారో చెప్పండి. మీరు కూర్చొని ఇప్పటికి 4 మాసాలు అయింది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- టైము ఎట్లాగ చెప్పాలి. అతిత్వరలో పరిష్కారం చేస్తాము.

శ్రీ డి. రాజగోపాల్:- శాసనసభ సమావేశాలు అయ్యేలోపు ఈ సమస్యలను పరిష్కారం చేస్తారా? మళ్ళీ వారు ధర్నా చేయకుండా, ఆందోళన చేయకుండా, స్ట్రయికు చేయకుండా.

డాక్టర్ డి.ఎల్ రవీంద్రారెడ్డి:- ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. శివరామరాజు:- ఇది 1986 నుంచి ఉంది. ఆ ఎసోసియేషనువారు మన అసెంబ్లీ చుట్టూ తిరుగుతూ ఉంటారు. వారి డిమాండ్సు ఏమిటి? మీరు ఒప్పుకున్నవి ఏమిటి? ఫలానా తేదీలోపల ఇంప్లిమెంటు చేస్తామని హౌసుకు ఎస్యూరెన్సు ఇవ్వండి. ఎన్ని సంవత్సరాలు? మంత్రుల కన్నా గొప్పవాడా రెవిన్యూ సెక్రటరీ. రెవిన్యూ మంత్రి కన్నా గొప్పవాడా రెవిన్యూ సెక్రటరీ. అప్పుడు మంత్రితో అయింది, అప్పుడు వదులుకున్నారు. 5 సంవత్సరాలు తరువాత మళ్ళీ సెక్రటరీతో అంటారు, మళ్ళీ డెప్యూటీ సెక్రటరీతో మాట్లాడండి అంటారు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అతిత్వరలో పరిష్కారం చేస్తాము.

శ్రీ డి. శివరామరాజు:- వారి డిమాండ్సు ఏమిటి? మీరు ఒప్పుకున్న డిమాండ్సు ఏమిటి?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- డిటెయిల్డుగా ముందే చెప్పాను అధ్యక్షా.

## MIGRATION OF TRIBALS FROM MADHYA PRADESH

114-

*3354-Q.- Sarvasri K. Bojji (Bhadrachalam), D. Rajagopal and B. Venkateswara Rao:- Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact that Girijan families from Bastar in Madhya Pradesh have migrated and settled in Veerapapannakunta village, V.R. Puram Mandal in Bhadrachalam Constituency and encroached the reserve forest lands; if so, the number of Girijans so migrated; and

(b) whether it is also a fact that the Government have issued pattas to the encroachers?

Minister for Forests (Sri M. Chandrasekhar):-

(a) Yes, Sir. One person by name Soyam Pochaiah, S/o Chalamaiah migrated from Konta area in Madhya Pradesh and was residing in Veerayagudem village and not in Veerapapannakunta. He has encroached about 1.5 acres of forest land in Mettapalli Extension Forest Block notified under Section 4 of Andhra Pradesh Forest Act, 1967 in Bhadrachalam (South) Division. Sri Soyam Pochaiah has however left the village with his family. The Forest Range Officer has taken possession of the land under Panchanama.

(b) No, Sir.

శ్రీ కుంజా బొజ్జి:- అధ్యక్షా, మధ్యప్రదేశ్‌లోని బస్తర్ నుండి వచ్చి భద్రాచలం నియోజక వర్గంలోని వి·ఆర్·పురం మండలం, వీరపాపన్న కుంట గ్రామంలో స్థిరపడి రిజర్వు ఫారెస్టులో అతను 5 హెక్టార్లు పోడు వ్యవసాయం చేస్తూ ఆ గ్రామంలో స్థిరపడి ఉన్నారు· ఆయన పేరు సోయం పోచయ్య కాదు· ఆయన పేరు పెట్టి పోచయ్య· ఆ సమాచారం మంత్రిగారికి ఎట్లాగ వచ్చిందో తెలియదు·

శ్రీ ఎమ్· చంద్రశేఖర్:- మాకు తెలిసినంతవరకు సోయం పోచయ్య అని ఉంది· ఆయన ఇప్పుడు లేరు· ఆయన ఆ కుటుంబంతో 1990లో వచ్చాడు· అప్పుడు కాస్తు కూడా చేయలేదు· దానికి బౌండరీ మాదిరిగా పెట్టుకొని కాస్తు చేయలేదు· ఆయన ఏప్రిల్ 1991లో కుటుంబంతో వెళ్ళిపోయారు· అది పంచనామా చేయించి అటవీ రేంజి అధికారి భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగింది· ఇప్పుడు అది మా ఫారెస్టు డిపార్టుమెంటు పొసెషనులో ఉంది·

శ్రీ డి· రాజగోపాల్:- ఆయన మధ్యప్రదేశ్ నుంచి వచ్చారు· మధ్యప్రదేశ్ నుంచి భద్రాచలం ఏరియాకు ఎవరైతే వచ్చారో వారి ఆచారం ప్రకారం నరబలి- ఇస్తున్నారు· వారు ఒక అమ్మాయిని తీసుకొని పోయారు· అది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? మీరు భూములు పట్టాలు ఇవ్వవలసి వస్తే ఆ ఏరియాలోని ట్రయిబల్సుకు ప్రయారిటీ ఇవ్వాలి· ఎక్కడినుంచో వచ్చిన వారికి కాకుండా ఆ లోకల్‌గా ఉన్న ట్రయిబల్సుకు ప్రయారిటీ ఇస్తారా?

శ్రీ ఎమ్. చంద్రశేఖర్:- అధ్యక్షా, వారు అడిగింది క్లియర్‌గా తెలియకున్నా, అర్థం కాకున్నా చెబుతున్నాను. అది మా దృష్టికి రాలేదు.

శ్రీ డి. రాజగోపాల్:- ఎంక్వయిరీ చేయించి వారిమీద యాక్షను తీసుకుంటారా?

(జవాబు లేదు)

శ్రీ ఎమ్. ఓంకార్:- అధ్యక్షా, ఇక్కడ రెండు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. 1. నర బలులు ఇవ్వడమనేది వారికి ఒక ఆచారం ఉంది. ఇక్కడ ఒక అమ్మాయిని ఎత్తుకొని పోయారు, ఇంతవరకు ఆ అమ్మాయి రాలేదు, ఆ అమ్మాయిని నరబలి చేసి నట్లుగా అనుమానిస్తున్నారు. అది మీ దృష్టికి వచ్చిందా? 2. భూములు పట్టాలు ఇచ్చే టప్పుడు స్థానికంగా పుట్టి పెరిగిన అక్కడి గిరిజనులకు ఇవ్వాలి తప్ప ఎక్కడినుంచో వచ్చి నటువంటి వారికి ఇవ్వకూడదు. అది పాలసీగా చేబడతారా?

శ్రీ ఎమ్. చంద్రశేఖర్:- ఆడ మనిషిని తీసుకొని పోయారనే సంగతి మా దృష్టికి రాలేదు. ఎవరైనా మైగ్రేట్ అయి వచ్చినవారికి కాకుండా లోకల్ వారికి పట్టాలు ఇవ్వాలని అంటున్నారు. అది తప్పకుండా పరిశీలన చేసి చేస్తాము.

20 శ్రీ పి. పురుషోత్తంరావు (సిరిపుర్):- అదిలాబాదు జిల్లాలో మహారాష్ట్ర నుంచి గిరిజనులు వచ్చి అక్కడ వ్యవసాయం చేస్తున్నారు. కరంకాడ్ గ్రామము మహారాష్ట్ర బోర్డరులో ఉన్నటువంటి గ్రామంలో అదిలాబాదు జిల్లాకు చెందినటువంటిది-ఆ భూమిలో మహారాష్ట్ర నుంచి గిరిజనులు వ్యవసాయం చేసుకుంటూ ఉంటే మహారాష్ట్ర ప్రభుత్వం వారికి పట్టాలు యిచ్చిన మాట వాస్తవమేనా?

శ్రీ యం. చంద్రశేఖర్:- ఇందు గురించి సపరేట్ ప్రశ్న వేయండి.

## ALLOCATION TO SELF EMPLOYMENT SCHEMES

115-

*3861-Q.- Sarvasri Nallapareddi Sreenivasul Reddi (Kovur) D. Sivarama Raju, N. Chandrababu Naidu and Ch. Ramachandra Rao:- Will the Minister for Sericulture and Self-Employment be pleased to state:

(a) the amount allocated for self-employment programmes during 1990-91;

(b) whether the said amount has been totally utilised; if not, the reasons therefor; and

(c) whether implements, equipments etc., will be supplied to artisans also under this scheme?

Minister for Self-Employment (~~Sri~~ D. Srinivas):-

(a) Rs. 21.35 Crores.

(b) Yes sir, the said amount is being utilised; The money is meant to be used as Margin Money as and when Banks released the loan. Margin Money will be released only after the Banks sanctioned the loans in the concerned case.

(c) No sir.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- (అ) కు ఆన్సరు 21·25 కోట్ల రూపాయలు అని చెప్పారు· నేను శ్రీనివాస్‌గారు చెన్నారెడ్డిగారి మంత్రివర్గములో మంత్రులుగా ఉన్నాము· అప్పుడు బడ్జెట్‌లో 65 కోట్ల రూపాయలు పెట్టాము; ముఖ్యమంత్రిగారు 65 కోట్ల రూపాయలు అని ప్రకటించారు· ఎందుకు ఈ ప్రభుత్వము 21·25 కోట్ల రూపాయలే కేటాయించింది·

(ఆ) కి ఆన్సరు చెప్పారు· It is misleading. It is said 'the amount is being utilised' ఖర్చు పెడుతూ ఉన్నాము· అంటే ఖర్చు పెట్టారా? ఖర్చు పెడుతూ ఉన్నారా? బ్యాంకు వారి దగ్గరకు పోతే వారు లోన్సు యివ్వడం లేదు···

శ్రీ కె· బాపిరాజు:- అటు వైపు ముఖము పెట్టి మాట్లాడుతారేమిటి? యిటు ముఖము పెట్టి మాట్లాడండి·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- మీ నాన్నగారు మీకు బాపిరాజుగారు అని పేరు పెట్టారు—పాపిరాజు అని పెడితే బాగుండేది—కాని అక్కడ మార్జినల్ మనీ యిస్తే — బ్యాంకులు లోను యివ్వాలి· కాని అక్కడ యివ్వడం లేదు· బ్యాంకర్సు మీటింగు పెట్టి అక్కడ అధికారుల చేత వారికి లోన్సు యిప్పించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ యం·బి· చౌహాన్ (దేవరకొండ):- అధ్యక్షా, జోకులతో కాలము వృధా చేస్తున్నారు···

మిస్టర్ స్పీకర్:- జోకును జోకుగా తీసుకోండి· పాపిరాజుగారు కాదు దాతరాజు గారు···

శ్రీ డి· శ్రీనివాస్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన 25 కోట్ల రూపాయల మాట వాస్తవమే· అందులో అబద్ధం ఏమాత్రము లేదు··ప్లానింగు కమీషను డిస్కస్ చేసినప్పుడు ప్లాను అవుట్‌లేను 21·25 కోట్ల రూపాయలకు తగ్గించడం జరిగింది· 21·25 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము· The only thing is, whereas the banker's money is యింతవరకు ఎన్నో స్కీమ్సుకు యిచ్చినాము· పబ్లిక్ వెల్‌ఫేరు స్కీమ్సు విషయంలో — సబ్సిడీ యిచ్చినట్లయితే బ్యాంకు లోను రాకపోతే వేరు వాడుకోవడం వలన ముందు బ్యాంకర్సు రిలీజ్ చేస్తే మేము యివ్వడం వలన కొంత డబ్బు మా దగ్గర మిగిలి పోయింది·

శ్రీ డి· శివరామరాజు:- బ్యాంకులు రుణాలు యివ్వడం లేదు ఒకవేళ వారు రుణాలు విడుదల చేసినా మార్జినల్ మనీ లేనిదే వారు రుణాలు యివ్వరు· బ్యాంకు కనుక

అప్పు యివ్వకపోతే యింతే సంగతులు. మీరు 21–25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ఉద్దేశ్యమే ఉన్నట్లయితే బ్యాంకులకు డెఫినెట్‌గా డైరెక్షను యివ్వాలి.

శ్రీ డి. శ్రీనివాస్:– బ్యాంకుల మీద మనకు కంట్రోలు లేదు. ఈ స్కీమ్సు గురించి డిస్ట్రిక్ట్ లెవల్‌లో కమిటీస్ ఉంటాయి. ఈ బ్యాంకర్సుకు సంబంధించిన వారు కూడా కమిటీలో ఉంటారు. అప్పుడు వారికి అపీల్ చేసుకుని కమిట్‌మెంట్ తీసుకోవడమే తప్ప — మనకు కంట్రోలు లేదు. బెనిఫిషయర్సుకు యిప్పిస్తుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):– అప్పటి ముఖ్యమంత్రి డా. యం. చెన్నారెడ్డిగారు 25 కోట్ల రూపాయలు ఉపాధి కల్పన గురించి కేటాయించారు. ఈ మంత్రిగారు చెబుతున్నది లోను యివ్వడం లేదని మార్జినల్ మనీ రిలీజ్ చేయడం లేదని. మార్జినల్ మనీ యిచ్చి వారికి లోను యిప్పించేందుకు ప్రభుత్వము బ్యాంకర్సుతో మాట్లాడి ప్రయత్నం చేస్తుందా? 25 కోట్ల రూపాయలు కేటాయించి లక్ష మందికి ఉపాధి కల్పన కల్పిస్తామని చెప్పారు. యిప్పటివరకు ఎంతమందికి ఉపాధి కల్పన కల్పించారు.

మిస్టర్ స్పీకర్:– డిస్ట్రిక్ట్ లెవల్‌లో కమిటీ ఉంటుంది. అందులో స్థానిక యం.యల్.ఏ.లు, బ్యాంకర్సు మెంబర్సుగా ఉంటారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– హైదరాబాదు సెట్విన్‌లో అవకతవకలు జరిగినవి. నిరుద్యోగ ఉపాధి కల్పన జరగడం లేదు. అట్లాంటి అవకతవకల మీద ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకున్నది?

శ్రీ డి. శ్రీనివాస్:– గౌరవ సభ్యులు అందరూ మార్జినల్ మనీ ముందుగా యివ్వండి అంటే — రిలీజ్ చేస్తాము. ఆ తరువాత బెనిఫిషియరు తీసుకున్న తరువాత బ్యాంకు లోను రాకపోతే బెనిఫిషయరు ఆ డబ్బు కాజేస్తే దానికి ప్రభుత్వము రెస్పాన్సిబులిటీ కాదు. సెట్విన్ గురించి కంప్లయింట్సు అన్నారు. మా దృష్టికి రాలేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– యిప్పుడు చెబుతున్నానం కదా చూడండి.

శ్రీ యం. ఓంకార్:– బ్యాంకులు యిస్తాయంటున్నారు — మార్జినల్ మనీ నేరుగా యివ్వరు. చెక్ రూపములో యిస్తారు, కాని డబ్బు రూపములో యివ్వరు. చేతికి డబ్బు యివ్వరు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ముందు యివ్వడము — బ్యాంక్సుకు హాండు ఓవరు చేయడం అని కాదు. 21-25 కోట్ల రూపాయలలో ఎంత ఖర్చు అయినది? ఎంతమంది బెనిఫిషియర్సుకు యిచ్చారు? డిస్ట్రిక్ట్ లెవల్‌లోని కమిటీ ఎన్ని సార్లు మీట్ అయింది. వారు సరిగా మీట్ కావడం లేదు. మీరు పూనుకుని జిల్లాలలో మీటింగులు పెట్టించి బ్యాంకర్సు ద్వారా వారికి లోను యిప్పించే ఏర్పాటు చేస్తారా? ఎంత ఖర్చు అయింది? ఎంతమంది బెనిఫిషయర్సుకు యిచ్చారు యింతవరకు?

శ్రీ డి. శ్రీనివాస్:- దురదృష్టకరమైన విషయం ఏమిటంటే — ఈ స్కీము వచ్చిన తరువాత ఈ స్కీమును ప్రయారిటీ స్కీముగా బ్యాంకర్సు గుర్తించి ఒప్పుకోవడం లేదు. స్టేట్ లెవల్ కమిటీ మీటింగులో బ్యాంకర్సు వేరే స్కీమ్సుతో పాటుగా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమును కూడా ఒప్పుకున్నారు. యిందుకు అందరూ హర్షించవలసిన విషయం. ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరము అంబేద్కర్ శతజయంతి సందర్భంగా ఒక గ్రామాన్ని నూటికి నూరు శాతము స్పెషల్ స్కీము క్రింద తీసుకున్నారు. 83,166 మంది ఐడింటిఫై కావడము, స్కీము ఎప్రూవ్ కావడము జరిగింది. ఖర్చు పెట్టిన డబ్బు 16,85,00,000 రూపాయలు. 4.93 కోట్ల రూపాయలు బ్యాలెన్సు ఉంది. That is also a Committed money.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- గ్రౌండు చేసినవి ఎన్ని? Whether the schemes sanctioned have been grounded or not? If not, there is no achievement. Not even a single scheme has been grounded so far.

Sri D. Srinivas:- Out of 83,166 schemes, 38,399 schemes have already been grounded and others are in the process of grounding. I am very confident that they will go ahead with the schemes at the earliest.

శ్రీ కె. బాపిరాజు:- పాపిరాజుగారు అని పెడితే బాగుంటుందని శ్రీనివాసుల్‌రెడ్డిగారు అన్నారు. రికార్డ్సులో ఉండాలి. అది తీసివేయకండి. ఆయన మనస్సు పడి ఆ పేరు పెడితే — ఆయన నిర్ణయానికే వదలిపెడతాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఆయన పాపము చేశారని అనలేదు. పేరు గమ్మత్తుగా ఉంటుందని చెప్పాను.

Mr. Speaker:- Q.No. 116 is Postponed.

## MINING OF ROCK IDENTIFIED AS LAND MARK AT MANGAMPET

117-

*4655-(L)-Q.- Sarvasri N. Chandrababu Naidu, A. Madhava Reddy (Bhongir), G. Muddukrishnama Naidu, Y. Ramakrishnudu (Tuni), D. Sivarama Raju, S. Venugopala Chary (Nirmal), P. Nageswara Rao, Ch. Vittal Reddy, M. Omkar, C. Narsi Reddy and B. Venkateswara Rao:- Will the Minister for Mines be pleased to state:

(a) whether it is a fact that a piece of land with a rock was identified by APMC at Mangampet in Cuddapah District as a land-mark to show the quality of barytes;

(b) whether it is also a fact that this land was mined and the barytes were stolen by an individual; and

(c) if so, the action taken against the culprits?

J.No. 194-3

Minister for Mines and Geology (Sri M. Janakiram):-

(a) The Geological Survey of India has identified a piece of land containing unique grey barytes deposit at Mangampet in Cuddapah district as a monument for preserving the same for posterity and as an exhibit keeping in view it's uniqueness of grey barytes deposit available in the said area.

(b) Yes, Sir.

(c) Action has been taken by Mines Department by raising demands on both M/s. Andhra Pradesh Mineral Development Corporation and on the person of Y.S. Raja Reddy for the quantity of barytes removed from the area ear-marked for the monument.

౨౦ శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తెలుగులో చదవమనండి. తెలుగులో మాట్లాడితే సిగ్గా?

శ్రీ ఎం. జానకిరామ్:- రాఘవరెడ్డిగారూ, నేను అచ్చ తెలుగులో మాట్లాడడానికి అభ్యంతరం లేదు. Business can be transacted in English also. This is more emphatic in English.

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారు మీకు తెలుగులో ఇస్తారు ఆన్సర్. There is translation also.

శ్రీ ఎం. జానకిరామ్:- కావాలంటే వారికి తెలుగులో ఆన్సర్ ఇస్తాను. This is only for obstructing the business. I have nothing to say. This answer is more emphatic and clear in English. That is why I am reading.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వై.ఎస్. రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ పై ఇవన్నీ ఇల్లీగల్‌గా వున్నాయనే ఉద్దేశముతో రెవిన్యూ రికవరీ ఆర్డర్ ఇష్యూ చేశామని అన్నారు. ఎంత ఎమౌంటుకు రెవిన్యూ రికవరీ ఆర్డర్ వేశారు? ఎప్పుడు వేశారు? ఇంతవరకు రికవరీ అయిందా లేదా? కాకపోతే కారణం ఏమి? ఈ ఇష్యూపై నటరాజన్‌గారు ఆ రోజు సి.ఎల్.ఆర్.గా వున్నప్పుడు ఎంక్వయిరీ ఆఫీసరుగా వేశారు. తరువాత రిపోర్టు కూడా ఇచ్చారు. ఆ రిపోర్టులో ఏమిచ్చారో తెలియజేయాలని కోరుతున్నాను. సి.ఎల్.ఆర్. చే ఎంక్వయిరీ అయినతరువాత, రిపోర్టులో ఇచ్చిన కండిషన్స్‌కు కాంట్రరీగా మరల ఫ్రెష్‌గా మైన్స్‌ను లీజుకు అదే కంపెనీకి ఇచ్చిన మాట వాస్తవమేనా? దానికి కారణం ఏమి?

Sri M. Janakiram:- Before the Hon. Members have raised this question, the Department has taken action. We have identified the culprits. It is Mineral Development Corporation and Sri Y.S. Raja Reddy....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంగ్లీషులో చెబితే చాలా మంది ఫాలో కాలేరు.

శ్రీ ఎం. జానకిరామ్:- వై.ఎస్. రాజారెడ్డిగారు, ఏ.పి. మైనింగ్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ వారు వీరిద్దరిప్పైన ప్రభుత్వము ఐడెంటిఫై చేసి, దాదాపు 25 లక్షల రూపాయల మైనింగ్ చేశారని ఎస్టిమేట్ వేసి, రెవిన్యూ రికవరీ యాక్ట్ క్రింద 20-25 లక్షల రూపాయలకు కలెక్టరు, కడపకు పంపించాము. కడప కలెక్టరు ఎం.ఆర్.ఓ.కు కమ్యూనికేట్ చేయడం జరిగింది. వారన్నట్లు దాదాపు 24 లక్షల చిల్లర, If you want to be specific. రెండవ ప్రశ్నకు నటరాజన్ ఎంక్వయిరీ కమీషన్ వారు అది ఇల్లీసిట్ మైనింగ్ అనిచెప్పి, It has been observed. It is under consideration at the Government level. Report has been submitted and is being considered. వివరాలు కావాలంటే, వై.ఎస్. రాజారెడ్డి, జనరల్ మేనేజరు, ఏ.పి. మినరల్ - ఈ రెంటిమీద 26-6-90న Show cause notices were issued on these people on 10-7-1990. Replies received from them saying that they have not done it. Then, we have raised a demand notice on 25-7-1990. Then the Collector was given a letter to recover it under R.R. Act on 13-9-1990. The Collector has also written to the MRO on 5-3-1991. This question was raised on 4th May of this year. Before that only, the Collector has written already to the MRO to take action, attach their properties and recover the monies.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను అడిగిన దానికి సమాధానము రాలేదు. అదొక మాన్యుమెంట్. బెరైటీస్ స్టాక్సు అక్కడున్నాయి. ప్రపంచములో కెల్లా అదొక పెద్ద మాన్యుమెంట్. ఫ్యూచర్ జనరేషన్‌కు గాని, జియాలజిస్ట్సుకు గాని అదేవిధంగా మిగిలిన రీసర్చ్ స్కాలర్స్‌కు గాని అది చిహ్నంగా వుండాలనే ఉద్దేశముతో అదొకమాన్యుమెంట్‌గా చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- మాన్యుమెంట్ అంటే ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మాన్యుమెంట్ అంటే ఫ్యూచర్ జనరేషన్‌కు అదొక చిహ్నంగా వుంటుంది.

మిస్టర్ స్పీకర్:- అది తెలుగు పదం అనుకొన్నాను. అక్కడ పెద్ద ఇల్లీసిట్ మైనింగ్ చేశారని తెలిసిన తరువాత, ప్రభుత్వము వారిప్పై ఎందుకు క్రిమినల్‌గా ప్రొసీడ్ కాలేదు? తిరిగి లీజుకు వారికే ఎందుకు ఇచ్చారు?

Sri M. Janakiram:- We have answered. We have proceeded according to law. According to the penal clauses incorporated in the mining law we have proceeded. Further proceedings will follow according to law.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అప్పటి ల్యాండు రెవిన్యూ కమీషనర్ - ఇపుడు చీఫ్ సెక్రటరీగా కె.వి. నటరాజన్‌గారు - ఎక్కడయితే విలువైన బెరైటీస్ వున్నాయో, అక్కడ ఇల్లీగల్‌గా మైనింగ్ చేయడం జరుగుతున్నది కాబట్టి, ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వకూడదని రిపోర్టులో తెలిపిన విషయం వాస్తవమేనా? రిపోర్టులో ఆ విధంగా తెలిపిన

తరువాత కూడా, ఈ ప్రభుత్వము కొన్ని జీ·ఓ·లను ఇష్యూ చేసిన విషయం వాస్తవమేనా?

(1) జి·ఓ·ఎం·ఎస్·నెం· 4412 తేదీ· 5-11-90లో శ్రీ ఎం· రామనాథరెడ్డి గారికి,

(2) జి·ఓ·ఎం·ఎస్·నెం· 148 తేది 24-4-91లో శ్రీ కె· రాజమోహన్‌రెడ్డిగారికి,

(3) జి·ఓ·ఎం·ఎస్·నెం· 165 తేదీ· 4-5-91లో శ్రీ వి· రామలింగయ్యగారికి,

(4) జి·ఓ·ఎం·ఎస్·నెం· 164 తేదీ· 4-5-91లో శ్రీ వి· రామలింగయ్యగరికి,

(5) జి·ఓ·ఎం·ఎస్·నెం· 194 తేదీ· 1-6-91లో ····

(ఇంటరప్షన్స్)·

మెసర్స్···· వినండి···· శ్రీ విజయలక్ష్మి మినరల్స్ Rajasekhara Reddy's wife 4.49 acres... మెసర్స్ విజయలక్ష్మి మినరల్స్‌కు 4·49 ఎకరాలు అంటే రాజ శేఖరరెడ్డిగారి వైఫ్ పేరు మీద ఈ ఫరమ్‌కు ఇచ్చిన విషయం అయితేనేమి·

(6) జి·ఓ·ఎం·ఎస్·నెం· 245 తేదీ· 19-7-91లో శ్రీ డి·ఎల్· రామసుబ్బారెడ్డి గారికి 4·44 ఎకరాల భూమిని·· మరి ఈ జి·ఓస్ ద్వారా ,వారికి లీజ్‌కి ఇచ్చినది వాస్తవం

9·30 ఉ· కాదా? కమిషనర్ ఏదయితే రిపోర్టు, ఇవ్వవద్దని చెప్పినప్పటికీ కూడా ఈ ఆరు జి·ఓలు ఇచ్చినది వాస్తవం కాదా? ఈ జి·ఓస్ వెంటనే రద్దు చేసుకొని – చాలా విలువైన బేరైట్స్ ప్రపంచములో మన ఆంధ్ర రాష్ట్రము లోనే ఉన్నాయి·

Sri M. Janakiram:- The main question is about the importance of preserving the unique nature of this monument. మాన్యుమెంట్ ప్రిజర్వ్ చేయాలని, అక్కడ పొరపాటు జరుగుతోందని ప్రశ్న వేశారు ఆనరబుల్ సభ్యులు· మరల ఏదో కొత్త సప్లిమెంటరీ వేస్తున్నారు వీరికి లీజులు ఇచ్చారని· దీనికి సంబంధము లేదు· ఈ సప్లిమెంటరీస్‌కి నా వద్ద ఆన్సర్ లేదు·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- సమాధానం చెప్పే దాకా కూడా ఓపిక లేకపోతే ఏమిచేయాలి? మీరు మళ్ళా అడగవచ్చు కదా, మాధవరెడ్డిగారు కూర్చోండి·

Sri M. Janakiram:- Sir, they have got every right to raise a separate question on the same issue. This is a different issue and that is a different issue. How can they raise that now. They can ask some other question. You can ask about the precautions we are taking. But, you are going to some other subject. Raise some other question. Let them raise one more question and we will answer. This is regarding the monument.

మిస్టర్ స్పీకర్:– మీరు అడిగే దానికి రెండు రెండు సార్లు రాకుండా అంటే ఇంకా పేర్లు ఉన్నాయి కదా. వారికి ఇవ్వాలి కదా, సమాధానం రాకుంటే ఏమి చేద్దాము – ఓన్ లీయు ఆర్ టు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అందరికీ ఇవ్వండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అక్కడ ఆర్క్యలాజికల్ మాన్యుమెంట్ క్రింద దాదాపు 36/36 మీటర్స్ ఫెన్సింగ్ చేసి, దానిని కవర్ చేసి దానికి ఆర్క్యలాజికల్ మాన్యుమెంట్‌గా హేండోవర్ చేసిన దానిని ఇదే జింపెక్స్ కంపెనీ వారు, వారంతా ఇల్లీగల్‌గా దానిని కొట్టి తోలేసిన మాట వాస్తవం కాదా? వారి మీద ఎందుకు క్రిమినల్ చర్య తీసుకోలేదు? సి.ఎల్.ఆర్. నటరాజన్‌గారు ఒక రిపోర్టు ఇచ్చారు. ఇప్పుడు ఆయన చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. వారు ఏమన్నారు అంటే అక్కడ ట్రైపార్టయిట్ అగ్రిమెంట్ ఉంది దానిని వయిలేట్ చేశారు. ఇక మీదట కాన్సిల్ చేసి లీజ్‌లు ఇవ్వకూడదని చెప్పి క్లియర్‌గా ఇచ్చారు. ఇచ్చిన తరువాత మాధవరెడ్డిగారు చెప్పినట్లు ఈ ప్రభుత్వం 6 జి.వోలు ఇస్యూ చేసింది. ఈ రిపోర్టుకి దానికి సంబంధం ఉంది. ఎందుకు ఉంది అంటే ఆ సి.ఎల్.ఆర్ ఎంక్వయిరీ రిపోర్టులో ట్రైపార్టయిట్ అగ్రిమెంట్ ఉంది, ఇకమీదట ఇవ్వకూడదని ఇచ్చిన తరువాత ఈ 6 జి.వోలు ఇస్యూ చేశారు. ఇందులో ఎవరైతే మాన్యుమెంట్ కొట్టి తోలేసారో వారికి కూడా ఇచ్చి ఉన్నారు. మీరు లైసెన్స్ ఇచ్చి ఉన్నారు. మీరు దానిని యాక్సెప్ట్ చేస్తున్నారా? ఇల్లీగల్ మైనింగ్ యాక్సెప్ట్ చేస్తున్నారా? అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు కలెక్ట్ చేసినది దొంగతనంగా ఇదే కంపెనీ వారు తోలుకుపోయారు. దాదాపు ఒక లక్ష టన్నులు తోలుకొని పోవడం జరిగింది. అంటే దాదాపు రు. 4 కోట్ల ప్రాపర్టీని ఇదే *** వారి ఫార్మ్స్ తోలుకు పోయాయి... దాని మీద ఏమి చర్య తీసుకుంటారు?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Such things do not go to record. You cannot name like that. మీరు ఉన్నది చెప్పాలి కాని ఫలానా ఫలానా అని వారి పేరులు అంటే — It is removed from the records.

Sri M. Janakiram:- I request the Hon'ble Member to confine to the subject and not to drag on other names. Dr. Rajasekhara Reddy has been a Member of this House for three terms and a Member of Lok Sabha. He is not here to protect himself. He is nothing to do with this. It is Raja Reddy who is something to do. Let us not drag name. Let us not make a systematic dig. Please. This is not going to be good. This is not correct. It is upto you Sir, to give a ruling. They cannot bring everybody's name and demolish his image.

(Interru

*** Expunged as ordered by the Chair.

Mr. Speaker:- Mr. Chary, what is that? You sit. How do you get answer then?

శ్రీ ఎమ్. జానకిరామ్:- ఇవన్నీ ఇచ్చారు అన్నది క్వశ్చన్‌లో లేదు. మాన్యుమెంటు క్రింద మాత్రమే - సి.ఎల్.ఆర్ రిపోర్టు క్రింద ఇక్కడ ఏమీ మెన్షన్ చేయలేదు. Please let them raise a separate question and we are prepared to answer. Let them put separate question.

(Interruptions)

You cannot ask two questions at a stretch.

(Interruptions)

They cannot stall the proceedings like this.

Mr. Speaker:- This is not the way. Let him answer.

Dr. V. Sivaramakrishna Rao:- Sir, my submission is Mr. Muddukrishnam Naidu has taken somebody's name.

(Interruptions)

Sir, with your permission I am speaking. Mr. Muddukrishnam Naidu was referring. He has taken besides Y.S. Raja Reddy the name of Y.S. Rajasekhara Reddy who has got no connection with it. May be his son. He is not a Member of this House now and he cannot protect his right. There is no point in it. He is in the political field and only to assassinate his character this is going on. No, Sir. I request the Speaker to expunge it from the records.

Mr. Speaker:- I have already said it. ఇది మంచి ప్రశ్న సమాధానం రానీయండి. నాగేశ్వరరావుగారు.

Sri P. Nageswara Rao:- This is another big scandal. ఇది కూడా చాలా పెద్ద కుంభకోణంకు సంబంధించినది. చాలా కోట్ల రూపాయలు మనకు రావలసిన డబ్బు దుర్వినియోగం కాబడుతూ ఉంది

(ఇంటరప్షన్స్)

ఏమీ కావాలి. What do you want? అధ్యక్షా, ఇట్లా పర్మిట్ చేస్తే మా ప్రొటెక్షన్‌కి అయినా రావాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు ప్రొటెక్షన్‌కి రావాలి అంటూ ఆన్సర్ రాకముందే అయిదు సార్లు లేస్తారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారు చేస్తే సహించము. ఎవరు చేసినా సహించము.

మిస్టర్ స్పీకర్:- రెండూ ఒకటే - చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మాకు ఎవస్మతేనేమి. ఎవరు చేసినా ఒకటే...

Mr. Speaker:- You suggest.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారికి చాలా బాధగా ఉంది. చాలా కాలం తరువాత వచ్చింది ప్రశ్న...

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు సమాధానం ఇస్తారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– సి.ఎల్.ఆర్. రిపోర్టు ఇచ్చిన తరువాత మళ్ళీ కొత్తగా జి.ఓలు ఈ సంవత్సరములో – ఆర్.ఆర్.ఏక్టు ఇంప్లిమెంట్ చేసి – సి.ఎల్.ఆర్ రిపోర్టు ఇచ్చిన తరువాత కొత్తగా జి.ఓలు ఇల్లీగల్‌గా ఇవ్వడం అనేది Is it not misuse of power? అధికారాన్ని ఉపయోగిస్తూ గవర్నమెంటు దుర్వినియోగం చేస్తూ ఉంది. Are you committed for it? Even twenty five lakhs is a big amount. రెండు, అసలు వీరు కాంపిటెంటా, ఇన్‌కాంపిటెంటా అన్నది తేల్చుకోవాలి. ఎందుకంటే ఆర్.ఆర్ ఆక్టు క్రింద రికవరీ – దాంట్లో 50 లక్షలా, 25 లక్షలా – మాకు రు. 4 కోట్లు అని ఉంది – వారు 25 లక్షలని ఒప్పుకున్నారు. Even twenty five lakhs rupees is a b[illegible]. నాకు తెలిసినమేరకు ఆర్.ఆర్. ఆక్టు ప్రకారం సంవత్సరంపాటు జై[illegible]వేసే అవకాశం కూడా ఉంది. మీరు ఇన్‌కాంపిటెంట్ కావడంల్లా, మీ అధికారాన్ని ప[illegible]ముకోవడంకోసం, ఈ వ్యక్తులమీద చర్య తీసుకొంటే మీ ప్రభుత్వం ఎక్కడ పడిపోతుందోనన్న భయంతో చర్య తీసుకోవడంలేదని మా అభియోగం. అదే కారణమా? నేను ఎవరి పేరూ తేవడంలేదు, నాకు కావలసిన అంశాలు బయటకు రావాలి. ప్రభుత్వం ఇన్‌కాంపిటెంట్ అవునో కాదో తెలుసుకోవాలి, మిస్‌యూజ్ ఆఫ్ పవర్ అవునో కాదో తెలియాలి. మంగంపేటలో కోటానుకోట్ల రూపాయలు విలువ చేసే బెరైట్ గనులకు సంబంధించిన అంశం ఇది, రు. 25 లక్షలు కాదని మా అభిప్రాయం. దీనికి సమాధానం చెప్పమనండి, అవసరమైతే సప్లిమెంటరీస్ అడుగుతాము. 9.40 ఉ.

శ్రీ ఎమ్. జానకిరాం:– మాన్యుమెంట్‌కు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి నా దగ్గర సమాచారం ఉంది. కాని అధికార దుర్వినియోగం జరిగిందా, లేదా చర్చించడానికి తగిన రికార్డ్సు లేవు, ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే చెపుతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ల్యాండ్ రెవెన్యూ కమీషనర్ ఈ గనులను లీజ్‌కు ఇవ్వడానికి వీలులేదని చెప్పిన తరువాత జి.ఓ.లు జారీచేయడం అంటే మిస్‌యూజ్ ఆఫ్ పవర్ కాదా? దానికి చర్చ కావాలా? సెపరేట్ క్వశ్చన్ కావాలా? ఎందుకంత భయం? Is it not misuse of power?

Sri M. Janakiram:- Separate question is needed.

శ్రీ పి. నాగేశ్వరరావు:- లేమన్‌కు కూడా అర్థమయ్యేట్లు నేను ప్రశ్న వేశాను, వారు సమాధానం చెప్పలేకపోతే ముఖ్యమంత్రిగారిని పిలిపించి సమాధానం ఇప్పించండి, ఇది చాలా పెద్ద వ్యవహారం, వీరు సమాధానం చెప్పలేకపోవచ్చు, వేరే రకమైన కన్సిడరేషన్స్ ఉన్నాయేమో. ఇది చాలా ఇంపార్టెంట్, వేరే ప్రశ్న ఎందుకు?

శ్రీ ఎమ్. జానకిరాం:- దానిగురించి ప్రత్యేకమైన ప్రశ్న అడగండి, ప్రస్తుతం అడిగిన ప్రశ్న లీజ్ గురించినది.

Mr. Speaker:- The Minister is asking to put a separate question.

Sri M. Janakiram:- We are asking you to put a separate question. We are not afraid of it.

Sri P. Nageswara Rao:- Why should I put another question?

Sri M. Janakiram:- If you want to get information for all the supplementaries it is difficult.

Sri P. Nageswara Rao:- It is proved beyond doubt.

Sri M. Janakiram:- I am saying that law is taking its own course. నాగేశ్వరరావుగారు చెప్పింది నిజమైతే అసలు రెవెన్యూ డిమాండ్ రెయిజ్ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు. రాజారెడ్డిగారు కల్‌ప్రిట్ అని చెప్పవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి లేనే లేదు, ఎంక్వయిరీ వేయవలసిన అవసరంలేదు, యం.ఆర్.ఓ.కు వ్రాసి వాళ్ళ ఆస్థులను ఎటాచ్ చేయమని అడగవలసిన అవసరంలేదు. You cannot hang a person under R.R. Act. What is that you are expecting the Government to do? We have done whatever is possible under the law. You cannot expect Raja Reddy...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రభుత్వం నియమించిన బాధ్యత గల కమీషన్ దొంగతనంగా దీనిని తీసుకుపోతున్నారని రిపోర్ట్ ఇస్తే, దీనిని ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని చెప్పినా వాటిని ప్రైవేటు వ్యక్తులకు ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారిచేసింది, అలాంటప్పుడు దీనికి, దానికి సంబంధంలేదు, వేరే ప్రశ్న వేయండి అంటే ఈ ప్రశ్నకు దేనితో సంబంధం?

మిస్టర్ స్పీకర్:- ఆన్సర్ సరిగానే ఇచ్చారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆ కమీషన్ చెప్పింది పాటిస్తారా లేదా అనేది సమస్య.

Sri M. Janakiram:- It is for the Government to take decision as per the report of the Commissioner for Land Revenue.

Sri P. Nageswara Rao:- Who is this Raja Reddy?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రభుత్వం ప్రజల ఆస్తులను నష్టపరుస్తున్నది, కావాలని ప్రత్యేకంగా కొంతమందికి వసతి కల్పిస్తున్నది, డబ్బు దోచిపెడుతున్నది అనేది నిజమా, కాదా?

శ్రీ ఎమ్. జానకిరాం:- కావాలని మేము దోచిపెట్టదలచుకొంటే రాజారెడ్డిగారి పేరు బయటకు రావలసిన అవసరంలేదు, అతను కల్‌ప్రిట్‌అని చెప్పవలసిన అవసరంలేదు. క్వశ్చన్ రెయిజ్ చేసింది నాలుగవ నెలలో, ఇది జరిగింది రెండేళ్ల క్రితం. ప్రతిదానికీ కావాలని - They are making a consistent and systematic campaign to tarnish the image of Congress leaders in this House, which we do not accept.

(అంతరాయము)

శ్రీ ఎన్. రాఘరెడ్డి:- రు. 25 లక్షల సరుకు దొంగతనం జరిగిందని ప్రభుత్వమే నియమించిన కమీషన్ అంగీకరించింది. అట్లాంటప్పుడు అదే వ్యక్తికి కట్టబెడతామనే పద్ధతి లో మంత్రిగారు సమాధానం చెపితే ఎట్లా? దానికి ఏమైనా అర్థం ఉందా?

(ఒకేసారి ప్రతిపక్షానికి చెందిన గౌరవ సభ్యులులేచి నిలుచున్నారు)

మిస్టర్ స్పీకర్:- మీరు ఈ అలవాటు మానాలి, కూర్చోవాలి, అందరూ లేచి ఏమి అడుగుతారు? మంత్రిగారి సమాధానం వినకపోతే ఎట్లా?

శ్రీ యం.బి. చౌహాన్:- ఇక అసెంబ్లీని కూడా లీజ్‌కు ఇచ్చేటట్లు ఉంది

మిస్టర్ స్పీకర్:- మీరు తీసుకొనేందుకు సిద్ధంగా ఉంటే. When they want you are one of the party.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రాష్ట్రాన్నేలీజ్‌కు ఇచ్చేటట్టు ఉంది, రాష్ట్రాన్ని అమ్ముకు తినేటట్టు ఉంది.

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి):- మొత్తానికి మంత్రిగారి జవాబుకు వారికి ధన్యవాదాలు తెలపాలి. అపారమైన ఖనిజ సంపద ఉంది, దానిని ప్రిజర్వ్ చేయాలని చెప్పారు, ఎవరైతే దొంగతనం చేశారో వారినుంచి రికవరీచేస్తామన్నారు. ఆ ఖనిజ సంపదను మంత్రివర్యులు జానకిరాంగారి నుంచి అప్పుగా తీసుకోలేదు, దొంగతనం చేశారు. అప్పుతీసుకొని తిరిగి చెల్లించకపోతే రికవరీ చేయాలి కాని ఇది క్లియర్ థెఫ్ట్, థేఫ్ట్ అన్నప్పుడు చట్టప్రకారం చర్య తీసుకోవాలి, కాని మీరు చర్య తీసుకోలేదు, మీకు సంబంధం ఉందో లేదో నేను చెప్పలేను కాని మేము అడిగింది స్పష్టంగా అనుబంధ ప్రశ్న. గనులను లీజ్‌కు ఇవ్వకూడదని ప్రభుత్వం నియమించిన కమీషన్ రిపోర్ట్ ఇచ్చినప్పుడు దానిని సురక్షితంగా ఉంచాలి, కాని అందుకు భిన్నంగా జీ.ఓ.లు ఇచ్చారు, పేర్లతో సహా ఇచ్చారు. ఇది దుర్వినియోగం కాదని చెప్పి అలీబాబా, నలభై దొంగల మాదిరి దోచుకోవడం మంచిది కాదు. మేము అడిగింది రిలవెంట్, దీనికి సమాధానం చెప్పించాలి. మంత్రిగారి

జవాబునుబట్టి వెంటనే ముఖ్యమంత్రిగారు మొత్తం జి.ఓ.లను కేన్సిల్ చేయాలి. ఇక్కడ అధికారులు కూడా ఉన్నారు. మీరు వెంటనే ముఖ్యమంత్రిగారిని రప్పించండి, ఈ జి.ఓ.లను కేన్సిల్ చేయించండి. ఎవరైతే ఈ దొంగతనం చేశారో వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- మీరు చర్య తీసుకొమ్మంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:- జి.ఓ. లను కేన్సిల్ చేయాలి, ఎవరైతే దొంగతనం చేశారో వారిపై క్రిమినల్ చర్య తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగర్‌రావుగారూ, క్వశ్చన్ అవర్‌గురించి మీకు తెలుసు, ఇప్పుడు పూర్తి సమాచారం రాకుంటే ఏమిచేయాలో మీకు తెలుసు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- కొంప మునిగిపోతుంటే మీరు టెక్నికాలిటీస్‌లోకి పోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- నేను టెక్నికల్‌గా పోవడంలేదు. ఇప్పుడు అంతకంటే జవాబు రాకపోతే వేరే డిస్కషన్ పెట్టుకోవచ్చు. క్వశ్చన్ అవర్‌లో ఇంతకంటే ఎక్కువ జవాబు రాదని తెలిసిన తరువాత మిగతా క్వశ్చన్స్‌ను పెండింగులో పెడితే ఎట్లా? దానివల్ల లాభంలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సాక్షాత్తు రాష్ట్ర చీఫ సెక్రెటరీగారు రిపోర్టు ఇస్తే దానికి భిన్నంగా చేశారు.

మిస్టర్ స్పీకర్:- ఈ క్వశ్చన్ అయిపోయింది, క్వశ్చన్ అవర్‌లో రావలసిన జవాబు వచ్చింది. ఇంక అవకాశంలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మీ దృష్టికి తెస్తున్నాను, ఈ క్షణంలో జి.ఓ.లు కేన్సిల్ చేయకపోతే కోట్లాది రూపాయలు దుర్వినియోగమవుతాయని స్పష్టంగా, సాక్ష్యాధారాలతో సహా చెపుతున్నాము. మీ కర్తవ్యం ఏమిటంటే దీనిని ఆపడం. You have to stop this. Other wise..

Mr. Speaker:- Let him give the answer.

Sri Ch. Vidyasagara Rao:- To their satisfaction they are giving answer.

Mr. Speaker:- Let him give the reply.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మీరు జి.ఓ.ల గురించి చెప్పండి. Already, you have failed to take action. You cancel the G.Os and sack the officers. ఆఫీసర్లకు ఏమి అధికారం వుంది, లంచాలు తీసుకొని వాళ్ళ ఇష్టం వచ్చినట్లు జి.ఓ.లు ఇచ్చి రాష్ట్రాని దోపిడీ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఆర్·ఆర్· ఆక్టు క్రింద తీసుకొనే చర్యలగురించి మంత్రిగారు జవాబుచెప్పారు· మీరు జి·ఓ·లు కేన్సిల్ చేయాలంటున్నారు· ఏమి జరిగిందో తెలియకుండా ఎట్లాచేస్తారు?

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- ఆర్·ఆర్· ఆక్టు క్రింద చర్య తీసుకోవడం కాదు, థెఫ్ట్ జరిగిందని చర్య తీసుకొమ్మంటున్నాం· మీరు మాన్యుమెంట్‌గా డిక్లేర్ చేశారు, అయినా అక్కడినుంచి తీసుకెళ్లారు కాబట్టి ఇది థెఫ్ట్ అని ప్రూవ్ అయింది· దానిని గుర్తించాలి· జనరల్ థెఫ్ట్ అంటే కష్టం·

Sri M. Janakiram:- Sir, according to the penel provisions of the Act we have taken action. Whenever any person raises without any lawful authority any mineral from any land the State Government may recover from such person the mineral stolen or if such material that has already been disposed off, the price thereof and may also recover from such person rent, royalty or tax, as the case may be, for the period during which the land was occupied by such person without any lawful authority.

Sri Ch. Vidyasagara Rao:- It is a theft.

Mr. Speaker:- Unless it is proved..

Sri Ch. Vidyasagara Rao:- It is proved, Sir.

Sri P. Nageswara Rao:- It is proved beyond doubt.

శ్రీ సి· నర్సిరెడ్డి:- వారు చెప్పిన జవాబులో ఏమి చెప్పారంటే, The Geological Survey of India has identified a piece of land containing unique grey barytes deposit at Mangampet in Cuddapah district as a monument for preserving... అన్నారు· దాన్ని తెప్పు చేశారా లేదా అంటే, 'జౌను' అన్నారు· తెప్పు జరిగిందన్నారు· ఆ కారణంగా వారిప్పైన క్రిమినల్ ఏక్షన్ తీసుకోవాలి కాని డబ్బు వసూలు చేస్తామంటే ఎట్లా? ఇది మాన్యుమెంటు ఎక్కడా దొరకదు- దీన్ని ప్రిజర్వు చేయాలని ఒక సర్వే డిపార్టుమెంటు ఇచ్చిన రిపోర్టు దానికి తెప్పు జరిగింది· అటువంటి దానికి తెప్పు జరిగితే అతనిప్పైన ఏమి క్రిమినల్ ఎక్షన్ తీసుకున్నారు? అది ఏమైనా చెప్పుతారా? ప్రాసిక్యూట్ చేశారా? ఏమిచేశారు? దానివిలువకడతారా? ఎక్కడా దొరకనప్పుడు, ఇంతా, అంతా విలువ కట్టలేము, దాని విలువ కోట్లు కూడా కావచ్చు· రు· 25 లక్షలు నిర్ణయించడానికి ఏమైనా ఆధారం ఉందా? ఏ ప్రాతిపదికప్పైన 25 లక్షలు నిర్ణయించారు? ఎందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం ఏక్షన్ తీసుకోలేదు?

శ్రీ ఎమ్· జానకిరాం:- మాన్యుమెంటు అంటే·· It is a natural deposit. They want to keep it as a monument. Monument is there. Nobody has taken away the monument.

(ఇంటరప్షన్స్)

(ప్రతిపక్ష సభ్యులందరూ ఒక్కసారి లేచి నిలుచున్నారు)

శ్రీ సి. నర్సిరెడ్డి:- జవాబులో ఉన్నది.. ఇది దొంగలించబడిందా? అంటే, 'ఔను' అన్నారు. మీరు చూడండి దయచేసి, 'బి' ని. 'Whether it is also a fact that this land was mined and the barytes were stolen by an individual'. In the answer it is said 'Yes'.

Sri M. Janakiram:- A meeting was held and precautions were taken that no further damage will be done to it. In and around the monument mining was done. Because of it the monument got little crack. That is why we have taken precautions. We are still keeping the monument. This land actually belonged to the two leases given to the mining corporation and Vijayalaxmi Trading Corporation. The department requested them to give five cents from Vijayalakshmi Trading Corporation and 27 cents from Mining Corporation. They have agreed. Their argument is that they have not encroached. That is their argument, but they have a mine adjacent. They were having mining leases. We cannot say it is theft. They said it is illegal mining.

Sri C. Narsi Reddy:- (b) Whether it is also a fact that this land was mined and the barytes were stolen by an individual; అని ఉంది. 'యస్' అన్నారు. ఇప్పుడులేదంటే ఎట్లా?..

శ్రీ ఎమ్. జానకిరాం:- 30 సెంట్ల భూమి ఉన్నది, దీనికి కేటాయించడం జరిగింది. అక్కడ మైనింగు చేశారు. మాన్యుమెంటు ఉన్నది. ఫెన్సింగు పెట్టి, ప్రికాషన్స్ తీసు కోవడం జరుగుతున్నది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- జవాబులో చెప్పలేదు... మీరు చెప్పండి....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- 'యస్‌సార్' అన్నారు... దాని గురించి అడుగుతున్నారు.... This land actually belonged to the two leases given to the mining corporation and Vijayalaxmi Trading Corporation...

శ్రీ సి. నర్సిరెడ్డి:- మీరు చెప్పింది, దొంగతనంచేశారా అంటే 'ఔను' అన్నారు. తరువాత, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారంగా వారిప్పైన పోలీసు కేసు ఎందుకు పెట్టలేదు. దొంగతనం జరిగిన తరువాత కేసు పెట్టాలి కదా?

Sri M. Janakiram:- According to the provisions we have taken action. దొంగతనం ఒక వేళ పొరపాటుగా ఒప్పుకున్నాము ఏమో గాని... It cannot be taken as theft.

(Interruptions)

దొంగతనం ఏమీ కాదు. పక్కనే ల్యాండు ఉన్నది. చేసుకుంటూ, చేసుకుంటూ కొద్దిగ ఎంక్రోచ్ చేసి ఉండవచ్చు...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మీకు అయితే ఆన్సర్ వచ్చింది.. యు కాంట్ గొ మచ్ మోర్‌దాన్ దిస్...

(ఇంటరప్షన్స్)

(ప్రతిపక్ష సభ్యులు లేచి నో... నో అన్నారు)

మిస్టర్ స్పీకర్:– ఈ క్వశ్చన్‌ను లాగుదామా ఇంకా మూడు గంటలు...

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా... మొదటి విషయం ఏమిటంటె, ఇంతకు ముందు మినిష్టరుగారు చెప్పిన దాంట్లో ఒక కన్‌ఫ్యూజన్ వస్తున్నది. ఏదో మాన్యుమెంటు పరిరక్షణ కోసం మట్టు కేటాయించిన భూమిలో ఇది తీసుకున్నారు అన్నట్లుగా – ఇందులో మాకు ఇచ్చిన దాంట్లో – 'The Geological survey of India has identified a piece of land containing unique grey barytes deposit at Mangampet in Cuddapah district as a monument for preserving the same for posterity and as an exhibit keeping in view it's uniqueness of grey barytes deposit available in the said area.' బార్షైట్స్ డిపాజిట్ బాగా చారిత్రక ప్రాముఖ్యం కలిగిన, అత్యంత విలువైన అరుదైన ఖనిజసంపదగా, మాన్యుమెంటుగా వివరించారు. మాన్యుమెంటు అనేది వేరే ఉన్నది. ఈ దృష్ట్యా పోలీసును అక్కడ కాపలా పెడతారా అపహరించడానికి వీలు లేకుండా.. అధ్యక్షా, నా ఉప ప్రశ్న ఏమిటంటే, అపహరణ జరగడానికి వీరులేకుండా ఒక పోలీసుఫోర్సును అక్కడ పెడతారా? బంగారు గనుల దగ్గర పెట్టినట్లు పెడతారా? రెండవది మీరు రెవిన్యూ రికవరి ఏక్టు క్రింద అమలు జరపడానికి ఎం.ఆర్.వోకు ఇచ్చారు. ఎం.ఆర్.వో కాకుండా, ఒక స్పెషల్ ఆఫీసరును ఐ.ఎ.ఎస్‌ను ర్యాంకు వారిని పంపిస్తారా? మూడవది. ఇప్పటి వరకూ నటరాజన్ కమిషన్ ఎంక్వయిరీ రిపోర్టుకు వ్యతిరేకంగా ఇచ్చిన 10 ఉ.
జి.వొ లను వెంటనే రద్దు చేస్తారా? ఎంక్వయిరీ రిపోర్టును హౌవుస్‌లో పెడుతూ, ఒక హౌవుస్ కమిటీని వేయడానికి సిద్ధపడతారా?

Sri M. Janakiram:- Regarding this, police force will be kept as demanded by our Member for further protection of this monument. We have no objection for this. The Government also desire very much to keep the monument intact without further damage. According to law, whatever action has to be taken the Government will take.

శ్రీ ఎం. ఓంకార్:– అంత పెద్ద ఏనుగును పట్టడానికి కుందేలును పంపితే లాభం లేదు. ఒంటెను పంపమనండి.

మిస్టర్ స్పీకర్:- చర్య తీసుకుంటామన్నారు, పోలీసును పెడతామన్నారు కదా?

Sri M. Janakiram:- For further information, the A.P.M.M.D.C. has appointed a D.S.P. assisted by home guard. ఆల్‌రెడీ కాపలా కాస్తున్నారు. ఓంకార్‌గారు బాధపడనవసరం లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- నేను అడిగింది హౌవుస్ కమిటీ గురించి ఏం చెబుతారు? జి.వొ.లు రద్దు చేసే విషయం ఏం చేస్తారు? ఎంక్వయిరీ రిపోర్టు సభలో పెట్టే విషయం ఏం చెబుతారు?

శ్రీ ఎం. జానకిరాం:- ఈ ప్రశ్నకు సంబంధం లేదు, ప్రత్యేకంగా ప్రశ్న వేయ మనండి.

శ్రీ ఎం. ఓంకార్:- సంబంధమే.

శ్రీ ఎం. జానకిరాం:- వారు మాట్లాడుతూ మాన్యుమెంట్ అంటారు. జీ.వొ.లు అడుగుతారు. ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- వేరే ప్రశ్న వేయవచ్చును. వేరే అడిగితే నేను అడ్మిట్ చేయ వచ్చును. మంత్రిగారికి సమయం దొరుకుతుంది.

శ్రీ ఎం. ఓంకార్:- రెండు సబ్మిషన్స్. మొదటిది. ట్రీం సేవ్ చెయ్యడానికి ఇతర రకాలుగా దీనిని చేయాలంటే, చెయ్యవలసిందే. పాటించవలసిందే. అయితే నేను చెప్పేదే మంటే, సమస్య ఇంతవరకూ వచ్చింది కనుక ప్రశ్న ప్రధానప్రశ్నకు రిలేటెడ్‌గానే ఉంది. ఎంక్వయిరీ రిపోర్టు తెలియదు అని మంత్రిగారు అంటే, ఆ రిపోర్టును సభలో పెట్టమని మేము అడిగితే అది సంబంధం కాదు. రిపోర్టు వచ్చింది, ప్రభుత్వ పరిశీలనలో ఉంది అన్నారు. హౌవుస్‌లో పెట్టమని అడిగాము. ఇక రెండవది. ఎంక్వయిరీ రిపోర్టుకు భిన్నంగా క్రొత్త జీ.వొ.లు ఇచ్చారు. వాటి ప్రకారం ఇంకా లీజుకి ఇచ్చారు. వాటిని రద్దు చేస్తారా అన్నాము. జీ.వొ.లు ఉన్నాయని నెంబర్లతో సహా చదివి వినిపించారు, మాధవరెడ్డిగారు. అది అయిపోయింది. మూడవది. ఈ అక్రమాలను అరికట్టడానికి, చేసిన దానికి తీసుకోవలసిన చర్యలేమిటి? క్రిమినల్ ప్రొసీజర్ ద్వారానా, మరొక విధంగానా అనేది సూచించడానికి హౌవుస్ కమిటీ అన్నాను. సమస్య ఇంత వరకూ వచ్చింది కనుక ఈ మూడు ప్రశ్నలూ రిలవెంట్ ప్రశ్నలే. వాయిదా వేసే పని లేదు.

Sri M. Janakiram:- This is a very small issue of monument. For everything if you ask for a House Committee it will lose its importance. We have taken enough action for this.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:- దీనిని బట్టి మాకు అర్థం అయ్యేదేమంటే, సాఫీగా, మర్యాదగా ప్రశ్నలు వేస్తే, అందులో గల మంచితనాన్ని స్వీకరించడానికి, దానిపై తగిన

చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా లేదు. కాబట్టి వేరే చర్యలకు మమ్మల్ని నెట్టుతున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారి సమాధానంలో దాని ప్రాధాన్యతను గుర్తించి పోలీసు ఫోర్స్ పెట్టడానికి సిద్ధపడ్డారు. ఇంకా తెఫ్ట్ కాకుండా ఉండడానికి చెప్పారు. చీఫ్ సెక్రెటరీగారు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా తీసుకుంటే ప్రొటెక్టు చేస్తామన్న ల్యాండ్‌ని జి.వొల ద్వారా మిగతా వారికి ఇచ్చారు. చీఫ్ సెక్రెటరీగారి రిపోర్టు ప్రకారం, వారు సూచించిన ప్రకారం ప్రాధాన్యత ఉంది. వారు చెప్పిన ప్రకారమే జి.వొ.లు ఇచ్చిన అధికారులను, అవి పొందిన వ్యక్తులను, అందరినీ కూడా బేడీలు వేసి, జైలులో పెట్టాలి. స్పష్టంగా జి.వొ. నెంబర్లతో సహా చెప్పారు కనుక అధికారులు డిన్నై చెయ్యరు కదా? మంత్రులకు కావలసిన సమాచారం చిట్టీల ద్వారా అధికారుల నుంచి వస్తూనే ఉంది. కనుక దీనిని కూడా ఒక అటెండర్‌ని పంపితే, అధికారుల నుండి సమాధానం వస్తుంది. తెప్పించుకోవాలి. జి.వొ.లు ఇచ్చారా లేదా అనేది తెప్పించుకోమనండి. ఒకవేళ ఇస్తే, చీఫ్ సెక్రెటరీ గారి రిపోర్టు ప్రకారం పోలీసు ఫోర్స్ పెడుతున్నారు. ఆ ప్రకారమే ముందు వీరి మీద చర్య తీసుకోవచ్చు. ఆల్‌రెడీ కమిట్ అయినారు. దుర్వినియోగం కాదు. అసలు అధికారులందరినీ సస్పెండ్ చేయ్యాలి. సస్పెండ్ చేయ్యాలి. ప్రభుత్వమే ఉంది. సమాధానం చెప్పించండి. అన్నీ కొలుకి ఇచ్చిన తరువాత కావలి ఎందుకు? మంత్రిగారి సెక్యూరిటీకా? గనుల శాఖ మంత్రిగారు ఒక్కరే మిగిలారు.

మిస్టర్ స్పీకర్:– దీనిలో ఆన్సర్ ఇంతకంటే వచ్చేది లేదు. జి.వొలు మెన్షన్ చేశారు. కానీ మంత్రిగారు జి.వొ. లేమీ చెప్పలేదు. మీరు ఇచ్చారు కనుక ఎంక్వయిరీ చెయ్యాలి కదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మేము ఇస్తున్నాము. దీని మీద తెలుసుకోమనండి. శాసనసభలో చర్చ జరుగుతున్నప్పుడు, అధికారులు శాసన సభలోనే ఉంటారు, వారి నుంచి తెప్పించుకోమనండి.

మిస్టర్ స్పీకర్:– ఉన్న దాని ప్రకారం, జి.వొ.లు తెప్పించుకుని, చర్య తీసుకో మంటారు అంతే కదా? ఇప్పుడేనా? కొంత సమయం ఇవ్వాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– జి.వొ. నెంబర్లు, ఉన్నాయి. అధికారులకు పంప మనండి. మంత్రిగారికి ఇస్తున్నాము. Let the officers deny.

(వివరాలు గౌ. మంత్రిగారికి అందచేయడం జరిగింది)

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడే ఎట్లా వస్తాయి?

శ్రీ ఎం. జానకిరాం:— తెలుగు పరీక్షలో ఇంగ్లీష్ ప్రశ్నకు సమాధానం అడిగినట్లు ఉంది. ఈ ప్రశ్నకు ప్రిపేర్ అయి వచ్చాను. జి.వో.ల గురించి అడిగితే ఎట్లా? నేను తెలుగు పరీక్షకు ప్రిపేర్ అయి వచ్చాను. ఇంగ్లీష్ పరీక్ష పెట్టమనండి. చెబుతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— దీనికి ప్రిపేర్ కావలసిన పని లేదు.

మిస్టర్ స్పీకర్:— ఉంది. ప్రిపేర్ కావాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ఆఫీసర్స్ గేలరీలో అధికారులను జి.వోలు ఉన్నాయా, లేదా అన్నది అడగమనండి.

మిస్టర్ స్పీకర్:— 304 నోటీస్ ఇవ్వవచ్చును. ఇప్పుడు వెంటనే దీనికి సమాధానం వచ్చేది లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ఇంత నగ్నంగా, ఇంత దుర్వినియోగం జరుగుతుంటే కూర్చోమంటారా? వారు సమాధానం ఎవాయిడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:— సమాధానం డైరెక్టుగా రాదు కనుక మరొక ప్రశ్న వెయ్యండి. ఇప్పుడే ఇచ్చారు కదా? ఇప్పుడు ఇచ్చిందానికి ఏం చర్య తీసుకుంటారు అన్నది చూడాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— రిపోర్టుకు భిన్నంగా మొత్తం భూమి లీజుకి ఇచ్చారు. దీని ప్రాధాన్యతను గుర్తించాలి.

మిస్టర్ స్పీకర్:— జి.వో. కాపీలు ఉన్నాయి. వాటిని పంపి, యాక్షన్ తీసుకోవాలని మంత్రిగారికి చెబుతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— యాక్షన్ కాదు. పోలీస్ ఫోర్స్ పెడతామన్నారు. అంతా అయిపోయిన తరువాత పోలీస్ ఫోర్స్ ఎందుకు?

మిస్టర్ స్పీకర్:— వారు సమాధానం చెప్పారు. పెడితే పెట్టవచ్చు. If it is true, I will ask him to take action.

శ్రీ కె. విద్యాధరరావు:— అధ్యక్షా, ...

శ్రీ ఎ. మాధవరెడ్డి:— రాష్ట్రం మొత్తాన్ని దోచుకుంటున్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— నో, నో, కూర్చోండి

శ్రీ డి· శివరామరాజు:- నా పేరు ఉంది· నాకు అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:- అవకాశం ఇచ్చినా, ఇంతకంటే ఏం చెబుతారు? ఏం సమాధానం వస్తుంది? యాంపుల్ టైం ఇచ్చాను· అందరికీ తెలిసిందే· జి·వో· ల మీద చర్య తీసుకోమనడం తప్ప ఏమీ లేదు· విద్యాధరరావుగారూ చెప్పండి·

శ్రీ కె· విద్యాధరరావు:- మాన్యుమెంట్ తెఫ్ట్ జరిగిందా అంటే పొరపాటున చెప్పాను, లేదు అని అన్నారు· మాన్యుమెంట్ డైమన్షన్ 36/30 మీటర్లు అన్నారు· స్థూపం పెట్టారని కానీ, మెమోరియల్ కట్టారని కానీ నేను అనడం లేదు· It is a solid piece. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు అది గుర్తించి, 36/30 మీటర్స్ ల్యాండ్‌లో రేర్ బెర్నైటిస్ ఉంది· దీనిని గుర్తించాలి· తరతరాలుగా ఇది గుర్తింపు పొందాలని, దాని మీద ఒక మ్యూజియం కట్టాలని ప్రభుత్వం వద్ద ఆలోచన ఉన్న మాట వాస్తవమా? ఈనాడు ఆ 36/30 మీటర్స్ ల్యాండ్ 'ఈజిట్ ఇన్ ట్యాక్ట్'? 18 మీటర్లు 10·1( ని· వై· రాజారెడ్డిగారి వైపు, 18 మీటర్లు ఏ·పి· మైనింగ్ కార్పొరేషన్ వైపున దానికి కేటాయించిన మాట వాస్తవమేనా? అయితే ఈనాడు రాజారెడ్డి వైపున 18 మీటర్లు ఉందా? ఇకపోతే మేము జి·ఓ ల గురించి అడిగాము· వేరే ప్రశ్న వేయమన్నారు· గత సభలోనే - ఇక్కడ సమరసింహారెడ్డిగారు న్యాయశాఖామాత్యులు నా అవసరం ఉంటుంది, ఉంటానని అన్నారు· ఇవ్వాళ లేకుండా మాయం అయ్యారు·

మిస్టర్ స్పీకర్:- పని మీద వెళ్ళారు·

శ్రీ కె· విద్యాధరరావు:- వీరు కడప వెళ్ళినప్పుడు వారి దృష్టికి తీసుకువస్తే వెంటనే ఎంక్వయిరీ వేసి చర్య తీసుకుంటామని అన్నారు· ఆ మేరకు సి·ఎల్·ఆర్· శ్రీ నటరాజన్, కమీషనర్‌గారిని ఎంక్వయిరీకి వేసారు· స్పష్టంగా They have submitted a report. They said it should not be given to private individuals. దీనికి మీరు కూడా సమాధానం చెప్పారు· లోగడ ఒక క్వశ్చన్‌కి Regarding withdrawal of lands from A.P.M.C. and to give to private individuals if it is a private land ..... అవును అని లోగడ చెప్పారు· ఆ బెర్నైట్స్ విషయంలో కూడా స్లిప్ అయ్యారు అన్సర్‌లో· తమ నోట్లో నుంచి జవాబులో దొర్లింది - ఆ రోజున·

మిస్టర్ స్పీకర్:- ఆరోజుని ఇప్పుడు ఎందుకు?

శ్రీ కె· విద్యాధరరావు:- అదే మేరకు నటరాజన్‌గారు క్లియర్‌గా రిపోర్టులో సబ్మిట్ చేసాక అడుగుతున్నాము· ఏ·పి·ఎం·సి· which is under State owned public undertaking ... నుంచి విత్‌డ్రా చేసి మీరు జి·ఓలు ఇచ్చిన మాట వాస్తవమా? ప్రైవేటు ఇండివిడ్యుయల్స్‌కు, ఇండివిడ్యుయల్స్‌కు ఇచ్చినట్లు .....

మిస్టర్ స్పీకర్:- కంప్లీట్ అయిపోయింది. గంటసేపు మీరే తీసకుంటే ఎట్లా? I have asked you to put a question. You put a direct question.

శ్రీ కె. విద్యాధరరావు:- నాకంటే ఎక్కువ ఉపన్యాసం మీరు ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీరు స్ట్రెయిట్ క్వశ్చన్ వేయండి. నేను ఉపన్యాసం యిచ్చే అవసరం ఉండదు.

Sri K. Vidyadhara Rao:- Against the rules, against the direction of Natarajan Committee if you assigned mining leases are you prepared to cancel? ఇకపోతే రికవరీ యాక్ట్ అన్నారు. రేపు అసెంబ్లీలో ఉన్న బ్యాంక్ దోపిడీ చేస్తారు. డబ్బు దొరికితే రికవరీ చేస్తారు. క్రిమినల్ కేసు పెట్టమని ఏమయినా హామీ ఇస్తారా? అదే విధంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో ఉన్న మాన్యుమెంట్స్; ఎత్తుకుపోతే రికవరీ చేస్తాము క్రిమినల్ కేసు పెట్టము అని హామీ ఇస్తారా? ప్రభుత్వం క్రిమినల్ కేసు పెట్టదు అని మైసూరారెడ్డిగారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- నథింగ్ నౌ.

శ్రీ ఎం. జానకిరామ్:- రిలవెంట్ ప్రశ్నలు వాళ్ళు అడిగిన వాటికి సమాధానం చెప్పాను. ఏ.పి. మైనింగు యాక్ట్ ప్రకారం, సి.ఎల్.ఆర్ రిపోర్టు ప్రకారం యాక్షన్ తీసుకున్నాము. ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. వేరే వాటికి సంబంధించి డీటెయిల్స్ కావాలంటే వేరే క్వశ్చన్ వేయండి. ఇక దీని మీద ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. ఇంకా అడిగితే విద్యాసాగరరావుగారికి చెప్పిన సమాధానమే - తెలుగులో పరీక్ష పెట్టి ఇంగ్లీషు పేపరు ఇవ్వకండి స్వాములారా - ఇంకో క్వశ్చన్ వేయండి అని అడుగుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం. 1701 ...

(టి.డి.పి. బెంచెస్ నుండి నో నో నో అన్న కేకలు) (అంతరాయం)

(అంతరాయం)

శ్రీ ఏ. మాధవరెడ్డి:- మాకు అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- You cannot take much more than this. మీకు అవకాశం ఇచ్చినా, అడిగినా, అంతకన్నా సమాధానం రాదు. The attitude of opposition is not good. I have given you much time.

(Interruptions)

శ్రీ ఏ. మాధవరెడ్డి:- జి.ఓలను రద్దు చేయించండి.

మిస్టర్ స్పీకర్:- ఎవరు రద్దు చేస్తారు? మీరు కూర్చోండి. నేను చెబుతాను దానికి.

(అంతరాయం)

Let me tell. You hear me first.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- శివరామరాజుగారూ మీరు కూర్చోండి.

శ్రీ డి. శివరామరాజు:- మీరు నాకు అవకాశం ఇస్తున్నారా, లేదా?

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ హియర్ మీ. టైం తీసుకోండి. మీకు టైం ఇచ్చినా ఇంకా ఏమీ మాట్లాడతారు?

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, ఈ మాన్యుమెంట్ గురించి విద్యాసాగరరావుగారు, విద్యాధరరావుగారు ఏమి చెప్పారో అది ఏ.పి.ఎం.సి వాళ్ళు విజయలక్ష్మి మినరల్స్ వాళ్ళు కలిపి పెట్టిన మాన్యుమెంట్ - రెండు ప్రక్కలా ఇరువురికీ కలిపి మైన్స్ ఉన్నాయి. ఈ మైన్సులో నుంచీ విజయలక్ష్మి మినరల్స్ వాళ్ళు వాళ్ళ ఓవర్‌ఫెడ్ మెటీరియల్ అంతా మాన్యుమెంట్ దగ్గర వేస్తున్నారు. ఏ.పి.ఎం.సి తరఫున ఉండే మాన్యుమంట్ మాత్రం .....

(అంతరాయం)

You please hear me. I am on my legs with the permission of the Speaker. When you speak hours together we have to hear.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పరు - ఇంకొకరిని చెప్పనివ్వరు. మీరు చెప్పిన దానిని చెబితేనే చెప్పనిస్తారు. వేరే వాళ్ళను చెప్పనివ్వరు.

(Interruptions)

Dr. V. Sivaramakrishna Rao:- It is not your property. The House is the property of all of us. నా పాయింట్ ఏమిటంటే - అవి అక్కడ దొంగతనం చేసారన్న మాట వాస్తవం కాదు. కొంత కాలం క్రితం ఓవర్ ఏ పిరియడాఫ్ డికేడ్స్ - 10, 20 సంవత్సరాల కాలంలో ఈ మాన్యుమెంట్‌లో నుంచీ కొంత పోయిన మాట మాత్రం వాస్తవం. దీనికి ఎవరు బాధ్యులో మంత్రిగారు చెబుతా

ఏ.పి.ఎం.సి వాళ్ళు, విజయలక్ష్మి స్పిన్నింగ్ కంపెనీకి సంబంధించినంతవరకూ వాళ్ళను ఫిక్స్ చేసాము; రు. 25 లక్షలు రికవరీ యాక్ట్ క్రింద పెట్టామన్నారు. ఇప్పుడు వాళ్ళేమీ అంటున్నారంటే కొంత దొంగతనం చేసారు, క్రిమినల్ యాక్షన్ తీసుకోమంటున్నారు. ఎవరు దొంగతనం చేసారూ, ఏ పక్క నుంచీ ఉందీ, ఎంత తీసుకు వెళ్ళారూ ఇవన్నీ చూడవలసిన అవసరం ఉంది కదా? — because it belongs to my district and I am coming to the rescue of the Government and members also. Let a House Committee be formed. Let us go to the site. Let us go and inspect and then we can know the details of it. Let a House Committee be formed. Then we will know the culprits and take the necessary action.

శ్రీ పి. నాగేశ్వరరావు:— సి.ఎం. గారు రావాలి. ఆయన ఏమి చెబుతారో?

శ్రీ ఎం. జానకిరామ్:— ప్రతిపక్ష సభ్యులు అడిగినప్పుడు హౌసు కమిటీ అక్కర లేదని చెప్పాను. అధికార సభ్యులు అడిగినంత మాత్రాన మేము యాక్సెప్ట్ చేయడానికి రెడీగా లేము.

మిస్టర్ స్పీకర్:— మినిస్టరుగారూ ... I am coming to your rescue. Even the member.

(అంతరాయం)

Sri Sivaramakrishna asked for a House Committee.

శ్రీ ఎం. జానకిరామ్:— ప్రతి దానికీ హౌసు కమిటీ ఎందుకు? వేరే క్వశ్చన్ వేయండి.

మిస్టర్ స్పీకర్:— జి.ఓలు పెట్టినప్పుడు, ఇవన్నీ దానిలో లేనప్పుడు హౌసు కమిటీ వేయడంలో ఏమిటి అభ్యంతరం? మీరు ఫార్వర్డ్ అయ్యి వస్తే — (అధికారపక్ష సభ్యుల నుద్దేశించి) వాళ్ళు కూడా అడుగుతున్నారు ...

శ్రీ టి. పెంచలయ్య:— అధ్యక్షా, అధ్యక్షా,

శ్రీ కె. విద్యాధరరావు:— లోకల్ ఎం.ఎల్.ఏ ఉన్నారు, ఆయన. ఆయన పరిస్థితి ఏమిటో చెబుతారు. చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:— మీరు చెప్పినా, చెప్పకున్నా ఇది ఒప్పుకుంటే రెండూ ఒక్కటి అవుతాయి. ఒప్పుకోకపోతే ఇట్ విల్ బి పోస్ట్‌పోన్డ్.

శ్రీ ఎం· జానకిరామ్:- ఒకరు చెప్పమంటే లేదూ అన్నాము· ప్రతి దానికీ హౌసు కమిటీ అన్నది బాగాలేదు·

Mr. Speaker:- You think it over also. People of the district are asking.

Sri M. Janakiram:- This House Committee should have some relevance. I have answered fully. There is no need for a House Committee as far as this question is concerned.

Mr. Speaker:- The district people are asking.

Sri M. Janakiram:- We have enquired and taken action. Already it is written to the Collector. What else they want? 10·20 ఉ·

Mr. Speaker:- Shall I go to next question?

శ్రీ టి· పెంచలయ్య (కోడూరు):- ఇది నా నియోజకవర్గంలో వున్న మంగంపేట బెరైటీస్ గనుల పూర్వాపరాలు సభకు సవివరంగా చెప్పవలసి వున్నది· ప్రపంచంలోకెల్లా చాలా మంచి డిపాజిట్స్ వున్నాయని, ఒకే రాక్‌షీట్స్ వున్నాయనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వ పురావస్తుశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురావస్తుశాఖ అక్కడ ఒక మాన్యుమెంట్ పునరుద్ధరించే దానికి కొంత స్థలాన్ని కేటాయించారు· ఒక వైపున విజయలక్ష్మి కంపెనీ, మరొక వైపున ఎ·పి·ఎం·డి·సి· రెండు కలిసి మైనింగ్ చేస్తున్నాయి· ఈ ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి వెరైటీ ఒకే రాక్‌షీట్, దీనిని పరిరక్షించాలి· రాబోయే తరాలకు చిహ్నంగా వుండాలనే వుద్దేశ్యంతో దానిపైన ఫోటోలు వేసి, ఇది రక్షిత ప్రదేశము, ఎవరు కూడా దీనిని కొట్టివేస్తే శిక్షార్హులని వ్రాస్తూ దాని పైన ఒక శాసనాన్ని కూడా వ్రాసారు· ఇలాంటి పరిస్థితులలో ప్రక్కన వున్న విజయలక్ష్మి మినరల్స్ వాళ్ళు ఉద్దేశ్యపూర్వకంగా ఆ మైన్స్‌ను కొట్టివేయడం జరిగింది· ఏ మైన్స్ వాళ్ళు రూల్స్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తారో ఆ మైనింగ్‌ను కాన్సిల్ చేయవచ్చని మైనింగ్ రూల్స్‌లో వున్నాయి· ఇప్పుడు మైన్స్‌కు వ్యతిరేకంగా ఒక మాన్యుమెంట్‌ను కొట్టిన కంపెనీ లీజును ఎందుకు కాన్సల్ చేయరు? మామూలుగా ఏ మైన్స్ అయినా సరే సేఫ్టీ మెజర్‌ను వయలేట్ చేసినట్లయితే ఆ లీజును కాన్సిల్ చేయవచ్చని చట్టంలో వున్నది· ఈ రోజు భారత ప్రభుత్వం చేత గుర్తించబడిన ఒక మాన్యుమెంట్‌ను కొట్టినప్పుడు ఆ లీజును ఎందుకు కాన్సిల్ చేయడం లేదు? అసలు చర్య తీసుకోవడం లేదు· చర్య ఎందుకు తీసుకోవడం లేదంటే ఆ పార్టీ అసమ్మతి నాయకుడి ఉత్తరోత్తా వున్న వాళ్ళు దాని వెనుక వున్నారు కాబట్టి వాళ్ళు ఈ ప్రభుత్వాన్ని పడగొడుతారేమో అనే వుద్దేశ్యంతో వాళ్ళను రక్షించే దానికి వున్నారు ···

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీకు నేను ఛాన్స్ ఇస్తే ప్రొవొకేషన్ తప్ప ఏమి లేదు.

Sri T. Penchalaiah:- It is a monument.

(Interruptions)

ఈ మాన్యుమెంట్‌ను పడగొట్టి ...

మిస్టర్ స్పీకర్:- దీనికి సెపరేట్ ఫారమ్ వున్నది.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- XXX

(అంతరాయం)

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- మర్యాదగా మాట్లాడడం నేర్చుకోవాలి. తెల్లచీర కట్టుకున్న వాళ్ళందరు ఆయన భార్యనే అవుతుందా?

(Interruptions)

Mr. Speaker:- Whatever Madhava Reddy says will not go into the records. దానిని డ్రైవర్ట్ చేయడం తప్ప ఏమీ లేదు.

(అంతరాయం)

శ్రీ డి. శివరామరాజు:- నాకు ఒక అవకాశం యివ్వండి సార్.

మిస్టర్ స్పీకర్:- ఎంత అవకాశం ఇచ్చినా ఇంతే. శివరామరాజుగారు రెపిటేషన్ వద్దు.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, మ్యానింగ్ కండిషన్స్‌ను వయోలేట్ చేసిన మూలంగా జి.ఓ.లను కాన్సిల్ చేయవచ్చు. రెండవ పాయింట్ చిరస్మారక చిహ్నంగాను, ప్రదర్శనా స్థలంగాను ప్రభుత్వం గుర్తించిందని ఒప్పుకున్నారు. తరువాత దొంగిలించిన విషయం అవునా! అంటే XXX దొంగిలించారని ఒప్పుకున్నారు. కాబట్టి ఇప్పుడు మన రాష్ట్రంలో దొంగలకు రక్షణ యివ్వాలి. స్వామర్లపురం దొంగలు 50 కాసుల బంగారం

XXX Expunged as ordered by the Chair.

దొంగిలించారనుకుంటే ఆ 50 కాసులు ఇచ్చివేస్తే కేసు వుండదు గదా? కాబట్టి ఈ రాష్ట్రంలో XXX ఆ దొంగను ఎలా రక్షించాలనే ఉద్దేశ్యంతో వున్నారు కాబట్టి ఈ దేశంలో వున్న దొంగలకు కూడా రక్షణ కల్పిస్తారా? ఎవరు దొంగతనం చేసిన రికవరీ రికవరీయే. XXX ఇచ్చిన న్యాయం ప్రతి దొంగకు వర్తించాలి. ఈ రాష్ట్రంలో ప్రతి దొంగకు శిక్ష లేకుండా చేస్తారా, లేదా?

(అంతర్గాయం)

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు):- కడపజిల్లాలో ఎవరయినా ఈ మ్యెన్స్ విషయంలో తప్పు చేసి వుంటే ఎంక్వయిరీ వేయండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. వ్యక్తిగతంగా రాజశేఖరరెడ్డిఅని కానీ, రవీంద్రారెడ్డి అని కానీ అనడం అన్యాయం. రవీంద్రారెడ్డిగారి తమ్ముడు మ్యెన్స్ లీజ్‌కు తీసుకొని వుంటే - మాధవరెడ్డిగారు స్పెసిఫిక్‌గా ఏ ఎలిగేషన్ చేశారో దాని మీద హౌస్ కమిటీ వేసి విచారణ చేయించండి. రవీంద్రారెడ్డిగారి తమ్ముడే తీసుకొని వుంటే ఆయన రాజీనామా చేస్తారు, లేకపోతే మాధవరెడ్డిగారు రాజీనామా చేస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నా పేరు ఎందుకు వాడుతున్నారు?

మిస్టర్ స్పీకర్:- మీరు ఇంతకుముందు రవీంద్రారెడ్డిగారి పేరు వాడారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను ఛాలెంజ్‌కి ఒప్పుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- ఇది వ్యక్తుల మధ్య ఆరోపణ కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఛాలెంజ్ ఒప్పుకుంటామన్నారని చెప్పలేదుగదా? 10.30 ఉ.

శ్రీ మాధవరెడ్డి:- నేను ఛాలెంజ్ ఒప్పుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు కూడా మాధవరెడ్డి పేరు తీశామని ఒప్పుకుంటున్నారా? మాధవరెడ్డి Let him say fully. మీకు కూడా యిస్తున్నాను. కూర్చోండి.

(అంతరాయం)

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నన్ను ఛాలెంజ్ ఒప్పుకోనివ్వండి.

(అంతరాయం)

Mr. Speaker:- You are creating unnecessary trouble for House Committee. You have created already.

Chief Minister (Sri N. Janardhan Reddy):- The question pertains to illegal mines which the Minister has answered and told everything to the House. Beyond that, if anybody feels that they have to run the administration from here, if the administration has gone wrong, there are courses to take action - ఆ జి.వో క్యాన్సిల్ చెయ్యండి, ఈ జి.వో క్యాన్సిల్ చెయ్యండి. ఇది పద్ధతి కాదు This is not the course.

(అంతరాయం)

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఒకేసారి లేచి నిలబడి కేకలు, అరుపులతో బిగ్గరగా మాట్లాడడం జరిగింది. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో తెలియని ఉద్రిక్త పరిస్థితి ఏర్పడడం జరిగింది)

(Mr. Speaker on his legs)

Mr. Speaker:- I have to name you. Please take your seats.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- బెదిరిస్తున్నారా?

(మరల అధికార పక్షసభ్యులు, ప్రతిపక్షసభ్యులు ఒక్కుమ్మడిగా కేకలు వేయసాగారు.)

Sri G. Muddukrishnama Naidu:- They are looting the State.

Mr. Speaker:- (To Sri K. Vidyadhara Rao) You are alone keeping quiet. When the Chief Minister is on his legs, Mr. Chandra Babu Naidu and others took advantage, which is not good.

Sri N. Chandrababu Naidu:- No, nothing. It is not good. Let the Chief Minister say.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను రాజీనామాకు ఒప్పుకుంటానంటున్నాను

మిస్టర్ స్పీకర్:– ఎవరు ఎవరికీ భయపడరు. Let the Hon'ble Chief Minister complete. No, please take your seats.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను స్టేట్‌మెంట్ యిస్తాను. రాజీనామాకు ఒప్పుకుంటాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– చీఫ్ మినిస్టరుగారు మాట్లాడుతున్నప్పుడు మీరులేవకూడదని తెలుసు. You cannot claim like that. Let the Chief Minister answer. మీకు యిస్తాను. చీఫ్ మినిస్టరుగారు లేచినప్పుడు మీరంతా లేస్తే ఎట్లా?

ఆరోగ్య, వైద్యశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):– అధ్యక్షా, ఈ సమస్యపైన తీవ్రంగా చర్చ జరుగుతున్న సందర్భంలో గౌరవనీయులైన కొందరు సభ్యులు, ముఖ్య మంత్రిగారు జోక్యం చేసుకొని చెబితే బాగుంటుందని సూచించారు. వారు వచ్చిన తరువాత, వారు ప్రభుత్వం వైపు నుంచి ఈ సభానాయకుడిగా మాట్లాడి జవాబు చెప్పేదానికి, కలిగిన సందేహాలు నివృత్తి చేసేదానికి ప్రయత్నం చేస్తున్న తరుణంలో ఒక్కుమ్మడిగా లేచి అడ్డుకునే పద్ధతి, ప్రయత్నం, ఒక్కసారయితే అర్థంచేసుకోవచ్చు. పద్ధతిప్రకారం జరుగుతుంది. అలాగే గౌరవనీయులైన మరొక సభ్యులు పదే పదే రోజుకు 20 సార్లు లేస్తున్నారు. గౌరవనీయ మాధవరెడ్డిగారు ప్రతిరోజు సభకు అంతరాయం కలిగించడమే పనిగా పెట్టుకొని వ్యాహ్యాళి కలుగజేస్తున్నారు. ధృతరాష్ట్రునిలాగా, జరుగుతున్నదేదో చూస్తూ కూర్చోవడానికి కాదు మనం ఉన్నది. ఇది సహించరాని విషయం. తమరు చర్య తీసుకోవాలి. మాధవరెడ్డి ప్రతిరోజు, ప్రతి సందర్భంలోనూ ఇదే విధంగా చేయుడం జరుగుతోంది.

(అంతరాయం)

సభలో సందర్భం వుంటే మీ పర్మిషన్ తీసుకొని మాట్లాడాలి, లేకుంటే మీ దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నించితే మాకు అభ్యంతరం లేదు. రన్నింగ్ కామెంటరీ, రెండో పనిలేకుండా చేస్తున్నారు. ఈ కార్యక్రమం సవ్యంగా సాగడం కోసం తమరు తగిన చర్య తీసుకోవాలి. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నప్పుడు మావైపు నుండి ఒకరిద్దరు లేస్తే ముఖ్య మంత్రిగారు కానీ, మేము కానీ సర్దుబాటు చేస్తే ...

(Interruption by Opposition Members)

Now, it is not good on your part also. సర్దుబాటు చేసే పద్ధతికాదని సమర్థించడానికి ప్రయత్నం చేస్తున్నాము. నాయకులు మాట్లాడుతున్నప్పుడు కూడా, ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నప్పుడు కూడా ముఖ్యమంత్రి సహనంగా కూర్చుంటున్నారు

ఇక్కడ ముఖ్యమంత్రిగారు మీ కోరికమీద జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తే, జవాబు వింటే మీ బండారం బయటపడుతుందని భయపడి రంకెలు, కేకలువేయడం పద్ధతి కాదు·

(Sri A. Madhava Reddy rose to speak)

(అంతరాయం)

Mr. Speaker:- I have not called you. The Hon'ble Chief Minister is on his legs.

శ్రీ ఎన్· జనార్దనరెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ ప్రశ్నకు సంబంధించిన వివరాలన్నీ చెప్పారు· మ్యానింగ్‌కు సంబంధించి అంతా తిరగ తోడాలి, సభలో చెప్పాలి, లేకపోతే క్యాన్సిల్ చేయండి అని ఎడ్మినిస్ట్రేషన్ హౌస్ నుండి నడపడం సంప్రదాయం కాదు, మేము పొరబాటు చేస్తే మమ్ములను హౌస్‌లో నిలదీయండి· జవాబు చెబుతాము· మాట్లాడడానికి ఇంకా ఎక్కడన్నా రంగాలున్నాయి· అంతేకానీ, హౌస్‌ను స్థంభింపజేస్తాము అని అంటే హక్కుతోపాటు బాధ్యత కూడా ఉందని మనవిచేస్తాను· హౌస్‌ను నడిపించవలసిన బాధ్యత మాపైన ఎంత వుందో, వారి మీద కూడా అంతే వుందని తెలియజేస్తున్నాను· మాన్యుమెంట్స్ మినిస్టరుగారు, అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పడం జరిగింది· దానితో సంతృప్తి చెందకపోతే, ఇంకా జవాబు చెప్పారు· అంతకుమించి ప్రశ్నిస్తూపోతూ వుంటే బాగాలేదు· బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో క్లియర్‌గా గం 9·30 తరువాత ఒక్క సప్లిమెంటరీ ఒప్పుకోవద్దనీ తమరే అంగీకరించారు· అయినా ఎక్కువ వ్యవధి యిస్తున్నారు· దీని వలన సభా సంప్రదాయం చెడుతుందని నా భయాన్ని తెలియజేస్తున్నాను తరువాత సబ్జెక్టుకు పోవలసినదిగా మనవిచేస్తున్నాను·

Mr. Speaker:- Now, let me say one thing.

(Interruption)

Do not stall. I am not going to admit it.

Sri K. Vidyadhara Rao:- You said you will give me a chance. You cannot skip me over like that.

Mr. Speaker:- I have always been sticking on to my promise but you are not.

(అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఛైర్ అన్నా చీఫ్ మినిస్టర్‌గారు అన్నా మేము గౌరవిస్తాము· వారు యిచ్చే సలహాను కాదనడం లేదు·

మిస్టర్ స్పీకర్:– మీకు ఒక్కరే యిస్తే ఎట్లా?

శ్రీ పి. నాగేశ్వరరావు:– దీనికి వే ఔట్ కనిపెట్టాలి. గం. 9.30 తరువాత కొన సాగించడం కాదు. గం. 9.15 సమయంలో మొదలయింది. నివృత్తి కాకుండా మిగిలింది. మిగిలింది తెల్సుకొనే హక్కు మాకుంది. నివృత్తి కావాలని అడుగుతున్నాము. స్తంభింప జేయాలనికాదు.

Sri N. Janardhan Reddy:- Hon'ble Speaker or anybody cannot force an answer which he cannot give.

Sri P. Nageshwar Rao:- You can give.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఆయన లేనిదే నేనెట్లా యిస్తానండీ.

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారు మీరు చెప్పండి. మీరు అడిగినదాంట్లో ఇందులో ఇన్ఫర్మేషన్ వచ్చిన తరువాత మీరు ఎడ్మిట్ చేశారా? విద్యాసాగరరావుగారు ఎడ్మిట్ చేశారా? You have other courses open. You have another form to get it. మీకు ఇంకో ఫోరమ్ ఉంది. You put in it. Will it come or not, you will see. ఈ ప్రశ్న మీద 40 నిముషాల పైన సమయం తీసుకొని స్టాల్ చేస్తే మిగిలిన వాళ్లకు ఛాన్స్ లేకుండాపోతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మిగిలిన వాళ్లకు ఛాన్స్ లేదని మేము అనడం లేదు. అందులో నా క్వశ్చన్ కూడా ఉంది.

మిస్టర్ స్పీకర్:– మీ ప్రశ్నలు కూడా వున్నాయి కదా? ఇదే కోర్సులో అనుకుంటే లాభంలేదు. ఇంకో ఫారమ్ మీద క్వశ్చన్ వేయండి. దీనో నివృత్తి అయింది లేదు. Whether I will admit it or not is a secondary issue.

శ్రీ పి. నాగేశ్వరరావు:– దానివలన మాకు ఫలితం ఉండలేదు కదండీ. నా క్వశ్చన్‌కు సమాధానం రాలేదు. చీఫ్‌మినిస్టరుగారు వుంటే సమాధానం చెబుతారని ఆశ.

మిస్టర్ స్పీకర్:– మీరు వెయ్యండి ఫలితం వస్తుంది. మీరు అంతకు ఎక్కువ చేసి నందువలన లాభం లేదు. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. నేను మీ క్వశ్చన్‌ను ఎడ్మిట్ చేస్తాను. I have given ample time. You give notice, I will take it.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యిప్పుడు సమాధానం 10.40 యిస్తూ, పూర్తి సమాధానం సంబంధిత మంత్రిగారు చెప్పారు. ఇంకా వేరే క్వశ్చన్ కావాలంటే, యింకా వేరే విధంగా రావాలి, వేరే ఫార్మ్స్ వున్నవి అని చెప్పారు. సంతోషం.

వారు మాకు తెలియజేస్తారు. ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఒకటి గమనించాలి. ముఖ్య మంత్రిగారు కూడ యీ సభాకార్యక్రమాలు సక్రమంగా జరగడానికి తోడ్పడాలనే వుద్దేశముతో వారి దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. మంత్రిగారు సమాధానం చెబుతూ యీ ప్రశ్నకు సంబంధించి, నటరాజన్ రిపోర్టు యొక్క అంశాలను కూడ లేవనెత్తారు. మేము అదే ఆసరాగా తీసుకొని - నటరాజన్ రిపోర్టులో స్పష్టంగా యిల్లిసిట్ మైనింగ్ జరిగింది, యిక్కడ మినరల్ దోపిడీ జరిగింది, దీనికి రక్షణ కలగజేయాలి, యితరులకు మైనింగ్‌కు యివ్వకూడదని వుంది గాబట్టి మీరు నటరాజన్ రిపోర్టు వచ్చాక కొంత మందికి మినరల్ రైట్స్ మైనింగ్ చేసుకోవడానికి హక్కు యిస్తూ జి.ఓ.లు యిచ్చారు - ఆ జి.ఓ.లు క్యాన్సల్ చేస్తారా అని మేము అడిగాము. It is a supplementary question based on the original question and on the answer given by the Hon'ble Minister. The Minister has answered referring the report and we are asking a question basing on that report. Mr. Natarajan, who is our Chief Secretary now and who was then the CLR was appointed to enquire into the matter. ఆయన ఎంక్వయిరీ చేసి ఒక రిపోర్టు యిచ్చారు. ఆ రిపోర్టు మీద మేము అడుగుతున్నాము. రెండవది, ప్రధానమైనటువంటిది, మంత్రిగారికి పదే పదే సభ్యులందరు అడిగారు. అక్కడ థెఫ్ట్ జరిగింది అని మీరే సమాధానం చెప్పారు. రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద 25 లక్షల రూపాయలు మీరు రికవరీ చేస్తామని అంటున్నారు. ఇది ఎక్కడి న్యాయం? దొరికితే దొంగ లేకపోతే దొరనా? మా మిత్రులు శివరామరాజుగారు చక్కగా చెప్పారు. స్వర్ణపురం దొంగలు దొంగతనం చేస్తే పట్టుకుంటే మీరు రికవరీ చేసి వదిలి పెడుతారా, నేరం ఏమీ పెట్టరా అని అడిగారు. అది కూడ తప్పు అని ముఖ్యమంత్రిగారు అంటే యిక We are helpless. Let the Chief Minister clarify my question. Can't we ask a question based on the answer given by the Minister?

మిస్టర్ స్పీకర్:- ఆయన అనలేదు గదా.

శ్రీ కె. విద్యాధరరావు:- అది కాదు. I have posed a question straight to the Chief Minister. The Natarajan Report is not to give leases, but you have given leases. Are you prepared to cancel those leases after the recommendations in the report?

Shi M. Janakiram:- After the enquiry Committee, when he said .....

Sri K. Vidyadhara Rao:- He has mentioned, Sir. మీరు రికార్డు తీసి చూడండి. వారు నటరాజన్ రిపోర్టు విషయములో ఎత్తినట్లు వుంటేనే సమాధానం చెప్పించండి. You go through the records. Based on the Natarajan Report a theft has occurred.

శ్రీ యం. జానకీరాం:- లేదు సర్. నటరాజన్, రిపోర్టు ప్రభుత్వానికి సబ్మిట్ చేశారని చెప్పాను. కాని నేను దానిని చదవడం గాని చదువుతున్నాను అని గాని I have not said. I have answered all the questions.

Sri K. Vidyadhara Rao:- Based on the Natarajan Report,

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారు మీరు కలిసి టేప్ చూడండి. మంత్రిగారు నటరాజన్ రిపోర్టు చదివి నట్లు, నటరాజన్ రిపోర్టు రికమండేషన్సును బేస్ చేసుకొని They have levied a fine అని చెప్పారు. నటరాజన్ రిపోర్టు బేస్ చేసుకొని ఫైన్ లెవీ చేశారని చెప్పారు.

Sri M. Janakiram:- What he is telling is totally far from truth. It is not based on the Report. According to the provisions of law, we have levied fineఅన్నాను గాని I never said according to the Natarajan's report. It is wrong reporting.

Sri K. Vidyadhara Rao:- Mr. Natarajan has submitted a report that a theft has occurred .....

Sri M. Janakiram:- I never said that.....

Sri K. Vidyadhara Rao - Sir, you have to control the Minister. నటరాజన్ రిపోర్టులో యిన్ని లక్షల రూపాయల సంపద దోపిడీ జరిగిందని చెప్పారు. ఆ రిపోర్టు బేస్ చేసుకునే మీరు రెవిన్యూ రికవరీ యాక్టు ప్రకారము ఆర్డర్సు యిచ్చారు. Once he has referred tc Natarajan's report, we have every right.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పినా నేను వినేది లేదు ... మీరు లెక్చర్ కొడుతూ పోతే ఎట్లా, వినండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఏవో సూచనలు యిచ్చారు. Within my right, should we ask a supplementary or not దేయచేసి ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

Sri A. Madhava Reddy:- Mr. Speaker, Sir ....

Mr. Speaker:- You have unnecessarily raised the issue of resignation.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నాకు అవకాశం యివ్వాలి, నా రిజిగ్నేషనులెటరు పంపిస్తాను.

Mr. Speaker:- I will give you.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నాకు ఒక నిమిషం అవకాశం యివ్వండి. నేను ప్రభుత్వం యిచ్చిన జి.ఓ. లను వివరంగా చదవడం జరిగింది. ఆ సందర్భములో నేను కొన్ని ఆరోపణలు చేశాను. మళ్ళీ ఒకసారి చదువుతాను.

Mr. Speaker:- Not necessary. చెప్పారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- దానికి నేను రాజీనామా యివ్వడానికి సిద్ధంగా వున్నాను.

మిస్టర్ స్పీకర్:- అదే చెప్పండి సరిపోతుంది, జి.ఓ.లు అవసరంలేదు. I have got with me.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇందులో జి.ఓ.యంఎస్.నెం. ... మెసర్స్ విజయలక్ష్మి మినరల్స్.

Mr. Speaker:- Again you are taking time.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అదే విధంగా శ్రీ డి.ఎల్. రామసుబ్బారెడ్డి .....

Mr. Speaker:- You have already said.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారి మీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి ...

(ఇంటరప్షన్స్)

జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. ఒకవేళ వీరికి ప్రముఖ కాంగ్రెస్ నాయకులతో సంబంధాలు లేకపోతే నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి నేను రెడీగా వున్నాను, ప్రభుత్వం రెడీగా వుందా అని అడుగుతున్నాను. అదే విధంగా, రోశయ్యగారు నన్ను అన్నారు, రోజూ మాధవరెడ్డిగారు గొడవ చేస్తారని.. రోజూ మీరు తినుకుంటూ కూర్చుంటే మేము నోరు మూసుకొని కూర్చోవాలా? మీసాలు లేని రోశయ్యగారికి అంత రోషం వుంటే మాకు ఎంత వుండాలి?

డా. వి. శివరామకృష్ణారావ్:- అధ్యక్షా, ... అధ్యక్షా, ...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ... అధ్యక్షా, ...

Mr. Speaker:- The discussion is over. I will give a ruling on that. Half-an-Hour discussion is permitted on it on the next day. Nothing more than that. If you want, I will allow half-an-hour discussion, that too you must give notice in any form. There are three more questions. Do not stall like this.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- న్యాయ విచారణ జరిపించండి· మీకు దమ్ముంటే, ధైర్యం వుంటే – సంబంధాలు లేవని···

మిస్టర్ స్పీకర్:- మీరు ఎప్పుడూ స్టాల్ చేస్తారు, నాట్ గుడ్·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- న్యాయ విచారణ జరుపమనండి, నేను ఛాలెంజి చేస్తున్నాను, రాజీనామాకు సిద్ధమే: రుజువు కాకపోతే నేను రాజీనామాకు సిద్ధంగా వున్నాను···

Mr. Speaker:- If you desire, you give a notice. I shall consider it in a separate form, not like this.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- ***

Mr. Speaker:- I am going to the next item.

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, దయచేసి మీరు వినాలి· మాధవరెడ్డి గారు మాట్లాడుతూ రెవిన్యూ మినిష్టరు బ్రదర్ అని చెప్పారు· నేను చెబుతున్నాను· పెద్దలు నాగేశ్వరరావుగారు గాని రాఘవరెడ్డిగారు గాని రికార్డ్సు చూసి·· చెప్పమనండి· *** మాధవరెడ్డి గారికి దమ్ముంటే దానికి ఒప్పుకుంటారేమో అడగండి· ఇవాళనే రిజైన్ చేయమనండి· If he is prepared, let him resign.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- నేను అప్పుడు చెప్పాను, ఇప్పుడు కూడ చెబుతున్నాను· ఈ జి·ఓ·లలో వున్న వారు ప్రముఖ కాంగ్రెస్ నాయకులకు – విజయలక్ష్మి మినరల్స్ అయితేనేమి, యింకా రెండు మూడు వున్నవి – అన్నింటి మీద···

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- The Hon. Minister for Revenue has thrown a challenge. My member has counter-challenged. To bring the House to order....

Mr. Speaker:- Now you sit down. You are unnecessarily creating confusion.

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, దీనికి హౌస్ కమిటీ, జ్యుడీషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు· గౌరవ సభ్యులు నాగేశ్వరరావుగారిని గాని రాఘవరెడ్డి గారిని గాని రికార్డు చూసి చెబితే, *** మాధవరెడ్డి గారికి దమ్ముంటే ఒప్పుకోమనండి·

(ఇంటరప్షన్స్)

---

*** Expunged as ordered by the Chair.

Sri K. Vidyadhara Rao:- You bring the House to order.

Mr. Speaker:- Let him say. మాట్లాడనీయకుండా, మీకు దమ్ముంటే వుందా, దమ్ము వుందా అంటే ఎట్లా? He has thrown a challenge. When he has thrown a challenge....

Dr. D.L. Ravindra Reddy:- Sir, I am challenging హౌస్ కమిటీ కూడ అక్కర లేదు. గౌరవనీయ రాఘవరెడ్డిగారిని గాని నాగేశ్వరరావు గారిని గాని పోయి చూడమనండి. ***

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- విద్యాధరరావుగారూ, మీరు హౌస్ ఆర్డరులో లేకుండా యిచ్చిన ఛాలెంజెస్ తీసుకొని... మాట్లాడి...

(ఇంటరప్షన్స్)

ఒక గౌరవ సభ్యుడు:- ఇప్పుడు మాధవరెడ్డి గారికి అవకాశం యివ్వండి.

Mr. Speaker:- Please, Not to talk, I said.- మీరు ఛాలెంజి ఒప్పుకున్న తరువాత గాని – మీరు వుండేది వుంటే – వారికి రికార్డు యిచ్చినా, మీరు తీసుకునే దాని మీద, మీ సమాధానంతో క్లోజ్ అవుతుంది.. I will also request them not to make noice. మీరు ఎట్లా?...

శ్రీ కె. విద్యాధరరావు:- సర్, మేము కాదు నాయిస్ చేస్తున్నది.. దాటీజ్ దట్...

(ఇంటరప్షన్స్)

50 శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను ఇంతకుముందు చెప్పాను. అదేవిధంగా నేను ఇప్పుడు కూడా చెబుతున్నాను. నేను 6 జి.ఓ.లు చదివి వినిపించడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

***

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- No, for all these things. Nothing will go on record. మీరు ఛాలెంజి చేసిన విధంగానే మంత్రిగారు చెబుతున్నారు, నాకు తెలుసు.

---

*** Expunged as ordered by the Chair.

Sri Ch. Vidyasagar Rao garu, you give in second form, I will admit it. I will take it into consideration.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ***

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I will allow you. మీరు అనేది మాధవరెడ్డిగారి ఛాలెంజి రికార్డులోకి పోవద్దని కదా.

(ఇంటరప్షన్స్)

నేను చెప్పేది వినండి. రికార్డులోకి వారి ఛాలెంజిస్ వద్దు. I am giving ruling

(ఇంటరప్షన్స్)

ఎంక్వయిరీ చేసి వారిద్దరిదీ నేను చెబుతాను. వారిద్దరివీ ఏవైతే ఛాలెంజిస్ ఉన్నాయో - అసెంబ్లీలో ఛాలెంజెస్ కాదు. వారిద్దరి రికార్డు చూడడానికి నేను చెబుతున్నాను. I am going to get the record verified. వారిద్దరి రికార్డ్సు వెరిఫై చేయడానికి నేను అంటున్నాను. ఇద్దరి రికార్డు చూసి వెరిఫై చేయమని అంటున్నాను. మీరు ఛాలెంజెస్‌మీద కూర్చోకండి. వారిది, వీరిది వెరిఫై చేస్తే తప్పు ఎవరిదో బైట పడుతుంది. కనుక వారిని I request them first.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు - మాధవరెడ్డిగారు చెప్పింది రికార్డులోకి పోవద్దని అన్నారు.

Mr. Speaker:- Both, for both the challenges. I request them.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఎప్పుడైతే రవీంద్రారెడ్డిగారు చెప్పింది రికార్డులోకి పోనిచ్చారో అప్పుడు మాధవరెడ్డిగారు చెప్పింది కూడా రికార్డులోకి పోనీయండి.

మిస్టర్ స్పీకర్:- రవీంద్రారెడ్డిగారి ఛాలెంజి రికార్డులోకి పోకుండా వీరిని నేను రిక్వెస్టుచేసి ఎంక్వయిరీ అడుగుతాను.

Sri K. Vidyadhara Rao:- It is not unparliamentary. Why did you remove it?

Mr. Speaker:- There shall not be challenges which look awkward. I ask them.

*** Expunged as ordered by the Chair.

Sri K. Vidyadhara Rao:- Let them.

Mr. Speaker:- I don't mind. Let them enquire.
శ్రీ పి. నాగేశ్వరరావుగారిని, శ్రీ రాఘవరెడ్డిగారిని ఎంక్వయిరీ చేయమని అన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దేనిమీదండి.

మిస్టర్ స్పీకర్:- నేను అందుకే చెబుతున్నాను. It looks awkward. It does not look nice. విద్యాధరరావుగారు, ఓంకార్‌గారు చెప్పిన తరువాత దానికి పోదాం. మిమ్ముల్ని అనగానే దీనిలో అది మంచిదికాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు ఛాలెంజీస్, కౌంటర్ ఛాలెంజెస్‌తో రిజైన్ చేస్తామని అంటే చాలామంది సభ్యులు పోయే ప్రమాదం ఉంది.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- It looks awkward.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ సమస్య పరిష్కారానికి ఒక సొల్యూషను చెప్పాలి.

Mr. Speaker:- I appreciate. Challenges are not good at all. ఇక మీరు చెప్పేది చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రిగారు ఒక సొల్యూషను ఇవ్వాలి.

(Repeated interruptions from both sides)

Mr. Speaker:- All the Members at least learn the basic points and decorum.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు మంత్రిగారి సమాధానం ముఖ్యమంత్రిగారు విన్నారు కదా. మంత్రిగారు మాకు స్పష్టంగా చెప్పారు. మేము ఏవైతే జి.ఓలు ఇచ్చామో ఆ జి.ఓల సమాచారం మా దగ్గర లేదు, ఇది అనుబంధ ప్రశ్నగా ఇవ్వడానికి వీలులేదని చెప్పారు. కాని శివరామకృష్ణారావుగారు మాట్లాడుతూ వారికి ఆ జి.ఓల సంగతి తెలుసు అని ఆ విషయాలు కూడా చెప్పారు. అది రికార్డులోకి పోయింది.

Dr. V. Sivaramakrishna Rao:- I never said that.

Sri Ch. Vidyasagar Rao:- Something he spoke about the G.Os. నటరాజన్ రిపోర్టు గురించి మాట్లాడారు, హౌస్ కమిటీ కూడా డిమాండు చేసారు. మేము మంత్రిగారికి ప్రశ్నలు అడుగుతూ ఉంటే ఒక అధికార పార్టీ సభ్యుడే దానికి సంబంధించి హౌస్ కమిటీ సజెస్టు చేసారు. ఈ 6 జి.ఓలు ఉన్నాయి. ఎవరెవరికి సంబంధం ఉందనే విషయాలన్నీ తెలుసు కాని నేను చెప్పదలచుకోలేదు. (ఇంటరప్షన్స్)

Mr. Speaker:- What is this? I don't understand.

ఒకగౌరవసభ్యుడు:- మళ్లీ మొదలు పెట్టారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మొదలు పెట్టడం లేదు.

Mr. Speaker:- We will solve the problem. I will give you.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ జి.ఓలతో చాలామందికి సంబంధం ఉంది. ఎవరికైనా కాని – ఆ ప్రక్కన ఉండనీ, ఈ ప్రక్కన ఉండనీ. అధికార పార్టీ సభ్యుడే హౌసు కమిటీ సజెస్టు చేసాడు కనుక ముఖ్యమంత్రిగారు జుడీషియల్ ఎంక్వయిరీ లేకపోతే హౌస్ కమిటీ వేస్తే తప్పు ఏమీ లేదు. దీనికి వారు నొల్యూషను చెబితే బాగుంటుంది. మేము కూడా ముఖ్యమంత్రిగారికి సజెస్టు చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగారు కదా. Let me tell. You also hear me. శ్రీ విద్యాసాగరరావుగారూ – హౌసు కమిటీ వాటికన్నా – నేను ఏమి చెప్పానంటే – ఈ క్వశ్చన్‌లో అంతకన్నా లేదు. ఛాలెంజెస్ అవసరం లేదు. ఇంకొక ఫారం ఇమ్మని అన్నాను. what will come in it, he will appreciate. Afterwards, you give a notice and I shall look into the matter. నోటీసు ఇవ్వండి, క్వశ్చన్ మీద కాదు. I request you also. దీనిమీద క్లోజ్ చేసి మీరు నోటీసు ఇవ్వండి, ఈవేళ ఇవ్వండి, ఎప్పుడు ఎడ్మిట్ అయింది నేను చెబుతానని వారికి చెప్పాను.

(ఇంటరప్షన్స్)

Let me tell you. మాట్లాడకముందే ప్రతిదానికి మీరు మొదటే లేచే అలవాటు ఉంటే ఎట్లాగ? విద్యాసాగరరావుగారికి, నాగేశ్వరరావుగారికి చెప్పాను. 2 పాయింట్స్ ఉన్నాయి 2 పాయింట్స్ మీద నోటీసు ఇమ్మని చెప్పాను.. ఇస్తే I will admit it, and post it on a nearest date. I will get it done. మీరు అన్నదానిలో ఇస్తే ఇవన్నీ పెట్టుకొని ఇవ్వవచ్చు. వారు చెప్పినదానిలో జి.ఓ. వస్తుందని అంటే వారికి లేకుండా పర్మిషను తెప్పించే ముందు You can give notice. I will post it immediately.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మా పార్టీపరంగా మా సజెషను ఏమి టంటే – ఈ జి.ఓ. లన్నింటికీ మేము నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదు. దీనిని మీరు 304గా కన్వర్టు చేయవచ్చు. చేసి రేపే తీసుకోండి.

Mr. Speaker:- You give me a simple notice.

Sri Ch. Vidyasagar Rao:- You can convert it into a matter under Rule 304 and take it up.

Mr. Speaker:- I will post at the earliest date.

·00 శ్రీ పి. నాగేశ్వరరావు:– మా సహాయం అడిగారు. మిత్రులు రవీంద్రారెడ్డిగారు మా మీద గౌరవంతో మమ్మల్ని యిద్దరిని సభ్యులుగా ఉండి మా మీద నమ్మకంతో వెరిఫై చేయమని అడిగారు. వేరే ఉద్దేశ్యంతో భావించడం లేదు. మంచి ఉద్దేశ్యంతోనే అడిగారు. యిప్పుడే చెప్పగలుగుతాము. నాకు మా పార్టీ వారు ఉన్నారు అక్కడ. ఆరు జి.ఓ.ల మీద పరిశీలన అంటున్నారు. ఒక దాని మీద అయితే ఆయన బ్రదర్ లేరు I can assure.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మీ మంచికైనా వినరేమయ్యా – హిండెరెన్సు, ఇంటరుఫియరు బాగా నేర్చుకున్నారు. సభ్యులను నేను ఏమీ అనడం లేదు. వారు యిచ్చే సమాధానం వినరేమయ్యా. నాగేశ్వరరావుగారిని మాట్లాడనివ్వండి. Let the answer come fully. Charges are going to be framed now.

(Interruptions)

You, come here. You cannot solve a single point. It is a very difficult problem. You learn the basic principles. Let him say first.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మీరు నాకు పర్మిషను యిచ్చారు. ఒక విషయం నేను గౌరవ సభ్యులకు చాలా స్పష్టముగా చెప్పదలచుకున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మాధవరెడ్డిగారూ కూర్చోండి నాకు ఇన్‌స్ట్రక్షను యిస్తే ఎట్లాగు? నాగేశ్వరరావుగారూ మీరు చెప్పేదాంట్లో యివన్నీ బయట పెట్టే దానికి చెబుతున్నారు. మొదటి జి.ఓ. రెండవ జి.ఓ. గురించి చెబుతున్నారు. If you give notice మీరు నోటీసు యిస్తే ఫలితం వస్తుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అంత దూరము వెళ్లకుండా – వారు బాధలో సవాళ్ళు విసిరారు. సవాళ్ళుకాకపోయినా మోయవలసిన బాధ్యత ఉంది కాబట్టి నేను చెప్పదలచుకున్నాను. I think he might have some relief.ఆరు జి.ఓ.లు గురించి ఉదహరిస్తూ క్వశ్చను మీద చర్చ జరుగుతూ ఉంది. ఆ జి.ఓ.ల మీద ఎవరెవరు పెద్ద మనుష్యులు ఇన్‌వాల్వ్ అయ్యారనే అంశము పై పరిశీలన చేయమని మా యిద్దరితో ఏమైనా – ఎందుకంటే యిద్దరికి గౌరవం యిచ్చినా పుచ్చుకోము – ఒక విషయానికి సంబంధించి — ఆయన బ్రదర్ లేడని చెబుతున్నాను. స్పష్టముగా తెలుసు. అది ఏదో అనుమానమైన అభిప్రాయం — యిందులో తతిమ్మా జి.ఓ.లలో పెద్ద పెద్ద నాయకులు ఏ పార్టీ వారి అయినా అని అనడం వలన — సి.యల్.ఆర్ రిపోర్టు వచ్చిన తరువాత కూడా వారు ప్రయివేటు వారికి లీజు యివ్వకూడదని చెప్పినా వారు లీజు యివ్వడం — ఆర్.ఆర్ యొక్క క్రింద 25 లక్షల రూపాయలు రికవరీ చేయడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో 1991 ఏప్రియల్, మే మాసాలలో వారి అధికారం పదిలపరుచుకోవడం గురించి ఈ జి.ఓ.లు ఇష్యూ చేశారు. యిది మిస్‌యూజ్ ఆఫ్ పవరు అని నేను అంటున్నాను. నేను

మొదలే చెప్పాను. వేరే చర్చలోకి పోవడం లేదు. ఈ గవర్నమెంటు కాంపిటెంట్ అయితే జుడిషియరీ ఎంక్వైరీకి సిద్ధము కమ్మనండి. మంత్రిగారికి సాధ్యము కాదేమో, ముఖ్య మంత్రిగారు స్విగ్‌మాలో ఉండడము నాకు యిష్టము లేదు. ఏటిలీస్ట్ ఆయన అంగీకరిస్తే యిందాక నేను విజ్ఞప్తి చేద్దామంటే నాకు మీరు అవకాశం యివ్వలేదు. అందుకని వారు ఒప్పుకుంటే సంతోషము. వారు బాధపడవలసిన అవసరం లేదు. దయచేసి జుడిషియల్ ఎంక్వైరీ వేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. హౌస్ ప్రిస్టేజ్ గౌరవము ఇనుమడించినట్లు అవుతుందని కాబట్టి ఆ విధముగా జుడిషియల్ ఎంక్వైరీకి ఒప్పుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- అందుకనే మిమ్మల్ని నోటీసు యివ్వమని చెబుతున్నాను. ఏ పేస్‌లో నైనా తీసుకోవచ్చు.

(శ్రీ ఎ. మాధవరెడ్డిగారు లేచారు)

మాధవరెడ్డిగారూ కూర్చోండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నోటీసు యివ్వాలా, యివ్వకూడదా అనే విషయం కాదు..

Mr. Speaker:- Not in the question form. Don't you feel it is irksome for me also?

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు చైర్ ఆథారిటీ ఎక్సైడ్ చేస్తూ పవర్స్ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- అందుకనే మీరు నోటీసు యివ్వండి. రూలు 304 క్రింద గాని, యస్.యస్.క్వూ రూపములో కాని యివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీకు ఇన్‌హెరెంట్ పవర్స్ ఉన్నాయి. నోటీసులు ఎందుకు? రెండు గంటల చర్చ ఎందుకు మరల?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోటీసు యిస్తే రేపు మీరు తీసుకోండి. జి.ఓ.లు, ఆన్సరు తీసుకుని రేపు రూలు 304 క్రింద పోస్టు చేయండి.

Mr. Speaker:- You give notice and come in the procedural way. I will admit it. Don't force me like that. I will take up as immediately as possible and allow discussion.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు సంబంధించినంతవరకు స్పష్టము చేయదలుచుకున్నాను. మా పార్టీ తరపున యిక చర్చలో పాల్గొన వలసిన అవసరం లేదు. చర్చించవలసిన విషయాలు చర్చించాము. మేము చెప్పదలచుకున్నది చెప్పాము. చర్చలో పాల్గొని మరింత మరింత చెప్పించే అవకాశం లేదు. గవర్నమెంటు తరపున యిక్కడ మిస్‌యూజ్ ఆఫ్ పవరు జరిగినది. గవర్నమెంటు ఏక్ట్ చేయవలసిన పద్ధతిలో ఏక్ట్ చేయలేదు.

Mr. Speaker:- You give notice.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:— నేను నోటీసు యివ్వవలసిన అవసరం లేదు.

Mr. Speaker:- Not on the question. Please give notice. Now Q.No. 1701.

డాక్టర్ యస్. వేణుగోపాలాచారి:— అందరికి యిచ్చారు. నాకు కూడా అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:— నో నో... మీ పార్టీ వారికి యిచ్చాను.

డాక్టర్ యస్. వేణుగోపాలాచారి:— నాకు యివ్వలేదు. వారి అందరికి యిస్తే — నాకు యివ్వలేదు. కనీసం మా డెప్యూటీ లీడరుకైనా మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:— నేను స్పష్టముగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. నటరాజన్‌గారి రిపోర్టు ఆసరాగా తీసుకుని మైన్స్‌లో థెఫ్ట్ జరిగిందని 25 లక్షల రూపాయల ఆర్.ఆర్.ఏక్టు క్రింద వసూలు చేయాలని మంత్రిగారు చెప్పారు. నటరాజన్‌గారి రిపోర్టు బేస్ చేసుకుని సమాధానం చెప్పారు. అదే రిపోర్టులో ప్రయివేటు వారికి లీజుకు యివ్వకూడదని చెప్పిన తరువాత కూడా లీజుకు యిచ్చారు. ఆ లీజ్‌ను రద్దు చేయండి. మాధవరెడ్డిగారు విషయాలు చెప్పారు. మాధవరెడ్డిగారు మాట్లాడుతూ రుజువు చేయలేకపోతే రాజీనామా చేస్తానని అన్నారు. ఇస్యూ చేసిన జి.ఓ.లు రద్దు చేస్తారా? లేదా? దీని మీద జుడిషియల్ ఎంక్వైరీ వేయండి. It is to clear your image.

మిస్టర్ స్పీకర్:— మీరు దీని మీద నోటీసు యివ్వండి. క్వశ్చను మీద మాట్లాడితే ఎట్లాగు? యిస్తే నేను ఎడ్మిట్ చేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:— వారి స్టాండు చెప్పమనండి. మాటరు క్లోజు అవుతుంది.

మిస్టర్ స్పీకర్:— మీరు నోటీసు యివ్వండి. డెసిషను తీసుకుంటాను. ఎడ్మిట్ చేస్తాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:— నోటీసు కావాలని తమరు అంటున్నారు. మాధవరెడ్డిగారి రవీంద్రరెడ్డిగారి ఛాలెంజెస్ అనేది అనవసరం. యిక్కడ చర్చ బంధువులు గురించి కాదు. అది సమస్య కాదు యిక్కడ. రాష్ట్ర సంపదకు అన్యాయం జరిగింది. జి.ఓ.ల రద్దు గురించి, లీజ్‌కు యివ్వడం విషయంలపై వచ్చినటువంటి సమస్య. చర్చ సందర్భములో వచ్చినటువంటి హీటెడ్ డిస్కషన్. దీనిని ఎట్లాగు చేయాలి. జి.ఓ.లు రద్దు చేస్తే — నటరాజన్ కమీషను రిపోర్టు టేబుల్ మీద ఉంచుతాము అంటే తప్పకుండా నోటీసు యిస్తాము. లేదు అని ప్రభుత్వము అంటే జుడిషియల్ ఎంక్వైరీ వేయండి. నోటీసు

యివ్వడం రెండుగంటల సమయం వృధా అవ్వడం తప్పుతుంది. మీరు జుడిషియల్ ఎంక్వైరీ వేసినట్లయితే. నటరాజన్ కమీషన్ రిపోర్టును ఒక వేళ ప్రభుత్వము సభ ముందు వుంచుతామని అంటే, తప్పనిసరిగా మనము నోటీసు ఇద్దాం. దానికి అభ్యంతరం ఏమీ లేదు. సభ ముందు పెట్టకపోతే ఎవరకీ వుపయోగం ఏమీ వుండదు. రేపు 2–3 గంటలు చర్చించినా వుపయోగం ఏమీ వుండదు. నటరాజన్ కమీషన్‌తో సహా అన్నీ సభ ముందు పెడతామంటే తప్పనిసరిగా నోటీసు ఇస్తాము. కమీషన్ వద్దని అన్నా కూడా మరల ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చింది కనుక, వారు వేసిన కమీషన్ నిర్ణయాలను వారే పాటించడం లేదనేది ఇక్కడ స్పష్టంగా కనబడుతున్నది. అందువల్ల, ప్రభుత్వము ఒక కమిటీని వేసి ఎంక్వయిరీ పెట్టించండి హౌస్ కమిటీని వద్దని అంటున్నాం. జుడిషియల్ కమీషన్ వేయించి, రెండు మూడు నెలల్లో తేలిపోతుంది కదా. దానివల్ల, మీప్పై వున్న అనుమానము కూడా లేకుండా పోతుంది. ఎందుకంటే, సిన్నొకటిపోయా, మొన్నకొటిపాయా అన్న సామెత లాగా, రోజూ ఒకటి పోతున్నది. దీన్ని చూచేవారికి బాధగా వుంది. రాష్ట్ర సంపద పోతున్నది. అసలు ప్రభుత్వము ఆర్థిక సంక్షోభములో వుంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఒకరు మాట్లాడుతున్నప్పుడు, మరొకరు కూర్చోవడం నేర్చుకోవాలి. మీరు మాట్లాడుతున్నప్పుడు వాళ్లు కూర్చున్నారు. అందరూ ఒక్కసారిగా లేచి మాట్లాడడంవల్ల సరియైన సమాధానము రావడం కష్టం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇవి ఉద్రేక వాతావరణంలో వచ్చిన మాటలుతప్ప, సరియైనవి కావు. అవి వాస్తవాలు కావు. మేము ధృవపరచాము కూడా, ఇంటిపేరునంత మాత్రాన స్వంత తమ్ముడు కాజాలడు.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– గౌరవ సభ్యుడు ఒక ఆరోపణ చేయడం జరిగింది. నేనేమి చెప్పానంటే, పెద్దలు రాఘవరెడ్డిగారు, నాగేశ్వరరావుగారు ఒకసారి చూచి, రికార్డులో, ఆ వ్యక్తి మా బంధువు అయితేనో, లేదా నా తమ్ముడు అయితేనో నేను రాజీనామా చేస్తానని అన్నాను. అంతవరకేగానీ, I am not competent to say anything.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను మాట్లాడిన మాటలు రికార్డులో క్లియర్‌గా వున్నాయి. ఆరు జి.ఓ.లు నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్యూ చేశారు.

(ఇంటరప్షన్స్)

కాంగ్రెసు నాయకులకు సంబంధాలున్నాయి. రికార్డుచూడండి. వై.ఎస్. రాజారెడ్డిగారి కోడలు రాజశేఖరరెడ్డిగారి భార్య, డా. రవీంద్రారెడ్డి గారి కజిన్ బ్రదర్ వీళ్లందరకూ

సంబంధాలున్నాయి. అన్నింటికి న్యాయ విచారణ జరిపించాలని నేను కోరినాను. మీకు దమ్ముంటే అన్నింటిమీద న్యాయ విచారణ జరిపించండి.

Mr. Speaker:- Nageswara Rao garu, no challenges nothing. I have received a notice about this 304. Let me look into the matter. It is not good.మీరు సాగాలన్నది పట్టుపట్టడం బాగా లేదు. చెప్పండి చారిగారు. నో రెపిటేషన్.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- అప్పుడు ముఖ్యమంత్రిగారు నియమించిన సి.ఎల్.ఆర్. రిపోర్టు మీద దాన్నిబట్టి, రెవిన్యూ రికవరీ యాక్టు వచ్చింది. దానిలో 24 లక్షల రూపాయలు రాజశేఖరరెడ్డిగారి తండ్రి గారయిన వై.ఎస్. రాజారెడ్డిగారు, అదే విధంగా...

Mr. Speaker:- This has already been said. No repetition. ఇది మంచిది కాదు.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- ***

Mr. Speaker:- It is said. Again repetition. Nothing to go on record. Mr. Venugopala Chary, I have given a chance. Again you are repeating, I am not going to allow it, If you take undue advantage it is also not good.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- ముఖ్యమంత్రిగారికి దమ్ముంటే జుడీషియల్ ఎంక్వయిరీని వేయమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- బేస్డ్ ఆన్ రాంగ్ ఇన్ఫర్మేషన్ ఛాలెంజెస్ చేసినట్లుగా ఈ హౌస్‌లో వింటున్నాము. ఉదాహరణకు ఒక గౌరవ సభ్యుడు మంత్రిగారి తమ్ముడని అంటే, అందుకు మంత్రిగారు కాదని అన్నారు. ఎప్పుడు కూడా సభ్యుడు, ఒకాయన ఆరోపణ చేస్తే, అదీ కాదని అన్నప్పుడు సభ దాన్ని అంగీకరించాలి. అంటే ఆ మర్యాద ఇవ్వాలి. గతములో గాని, పార్లమెంటులోగాని, ఇక్కడ కాదని అన్న తరువాత, ఛాలెంజస్ చేస్తే, దానివల్ల ప్రయోజనం ఏమి వుంటుందో తెలియదు. గౌరవ ప్రతిపక్ష ఉపనాయకులు విద్యాధరరావుగారు సి.ఎల్.ఆర్. రిపోర్టు మీద ఫైన్ వేయడం జరిగిందని అన్నారు. అది వాస్తవము కాదు. దానికి, దీనికి సంబంధము లేదు. మేము చెప్పినది విశ్వాసముంటేనే క్వశ్చన్ అవర్ జరుగుతుంది. మేము చెప్పేమాట మీద విశ్వాసముంటేనే ఏమైనా జరుగుతుంది. అందువల్ల, మేము చెప్పిందే ఒప్పుకోవలెను, లేకపోతే సభను జరగనీయమని అనడం బాగాలేదు. దయచేసి సహకరించమని కోరుతున్నాను. మంత్రిగారు చెప్పిందిగాని, నేను చెప్పిందిగాని సభను తప్పుత్రోవన పట్టించింది ఏమీలేదు. సి.ఎల్.ఆర్. రిపోర్టు

*** Expunged as ordered by the Chair.

వచ్చింది· దానిని గురించి అది వేరే విషయం· దానికి ఈ క్వశ్చన్‌కు సంబంధము లేదు· నిష్కర్షగా చెబుతున్నాను· దయచేసి వేరే క్వశ్చన్‌కు వెళ్ళండి·

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I have gone to the next question. How can you raise when I am going to the next question?

Sri A. Subhaschandra Bose (Bheemavaram):- Because it is not anybody's property.

(Interruptions)

Mr. Speaker:- I have allowed him because you are not hearing.

Sri A. Subhaschandra Bose:- With all my respect to you I want to say that Mr. A. Madhava Reddy made an allegation against an Hon'ble Member. This is the procedure. This is not Rajasekhar Reddy or Ravindra Reddy affairs. It is a matter which is relevant as far as this House is concerned. Once he has made a challenge against him and if he throws challenge this House has got every right - once to throw the challenge and he countered it. He has got every right to know what is the truth about it. This House has got every light to know the truth about it Mr. Madhava Reddy or he - one of them should not...

Mr. Speaker:- When I know --

Sri A. Subhaschandra Bose:- This House has got every right to know the truth.

Mr. Speaker:- When you want to throw challenges దానిమీద హౌస్ కమిటీని వేయమని చెప్పాను· I request there should be a House Committee on that. The Chair has given a ruling.

శ్రీ కె· విద్యాధరరావు:- దేనిమీద హౌస్ కమిటీ వేస్తున్నారు?

Mr. Speaker:- This is not the way. On the issue of this question. When you give notice....

Sri P. Nageswara Rao:- House Committee on what?

మిస్టర్ స్పీకర్:- హౌస్ కమిటీని వేసి మొత్తం మీద ఎంక్వయిరీ వేయమని - ఈ 11-20 జి·ఓ·ను చూచి వీటిని కూడా ఇంక్లూడ్‌చేసి హౌస్ కమిటీని వేయమని అన్నాను· You have given all G.Os. I have already given a ruling. నేను ఈ జీ·వోస్ మీద, చూసి దానిని కూడా ఇన్‌క్లూడ్‌చేసి హౌస్ కమిటీ వేయమన్నాము·

Sri N. Janardhana Reddy:- I am not accepting House Committee.

Mr. Speaker:- I request the Government to accept for the House Committee. Further, when they are challenging I request the Government to accept for the House Committee.

Sri N. Janardhan Reddy:- I am not accepting any House Committee. It is the Government that has to accept or not to accept. No. I am not accepting.

Mr. Speaker:- Accept for the House Committee.

Sri N. Janardhan Reddy:- No. I am not accepting House Committee.

Mr. Speaker:- When the Government does not accept for it... The Member has raised a point.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- మెంబర్ అయితే మాత్రం – Government, as such has not accepted for the House Committee.

Mr. Speaker:- I request the Government to accept for the House committee.

Sri N. Janardhan Reddy:- Kindly hear me.

Mr. Speaker:- My personal opinion is that the Government should accept the House Committee for all the challenges because... సుభాష్ బోస్‌గారు కూడా వచ్చి మీకు తెలుసు ఛాలెంజెస్ అన్నప్పుడు, మీరు వేయాలని అనవసరంగా దీనిని తీసి శివరామకృష్ణారావుగారు కూడా అడిగారు, మీరు విన్నారు. మీరు హవుస్ కమిటీకి గవర్నమెంట్ నుంచి ఒప్పుకోండి. వారు వచ్చి ఛాలెంజెస్, ఓపెన్ ఛాలెంజెస్ వేటికి బాగాలేదు. మీ జి.వోస్ ముందు ఉన్న మనము ఆ సబ్జెక్టు మీద కమిటీ వేసుకుంటే మీకు మంచిది. The thing is that I have also expressed my personal opinion. మీరు వేసుకుంటే It will come out. Why should they make challegnes? You can order judicial enquiry also. This House Committee should be more better. If you agree, this will be more better. Let me tell. It should be more better. This is the only way to solve the issue.

రోడ్లు, భవనాలు శాఖామంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):-. అధ్యక్షా, ఇక్కడ ఛాలెంజ్ అనే పదము ఉపయోగించబడింది రవీంద్రరెడ్డిగారి పైన కొన్ని ఎలిగేషన్స్ వచ్చినప్పుడు .

Mr. Speaker:- No. They are taking it in a much liberal way. The Government should come forward.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- నేను చెప్పేది వినండి. ఇక్కడ ఛాలెంజ్ ప్రసక్తి వచ్చింది రవీంద్రరెడ్డిగారి బంధువు అవునా, కాదా అన్న దానిపై. దానిపైన కావాలంటే మీరు హవుస్ కమిటీ వేసుకోండి.

Sri N. Janardhana Reddy:- The Government order is an administrative order. That is what I requested. Administration cannot be run...

Mr. Speaker:- Let me tell. దీనిమీద ఒకటి ఉంది ఛాన్స్. మీరు వినండి. I will come to that. దివాకరరెడ్డిగారు వారు దీనిలో ఉన్నాయని - జీ.వోస్ ప్రై ఛాలెంజెస్ జరిగినప్పుడు... The Government should come forward.

Mr. Speaker:- Let me tell.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఛాలెంజెస్ చేసినా నేను ఒప్పుకోవాలి ప్రభుత్వం ఒప్పుకోవాలి.

Mr. Speaker:- Let me hear.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇప్పుడు బోస్‌గారు రిక్వెస్ట్ మీద మీరు హౌస్ కమిటీ అనడం, ముఖ్యమంత్రిగారు కాదనడం మాకు ఈ ప్రతిష్ఠ - బాగా ఉండదు, చూసే వారికి కూడా బాగా ఉండదు. ఇప్పుడు మీరు దయచేసి మొదలే ఈ జి.వోస్ అన్నీ వివరంగా కావాలని అనుకున్నప్పుడు 304 పెడితే బాగా ఉంటుంది. రేపు మళ్లీ వివరణలు వస్తాయి, వివరాలు వచ్చినప్పుడు మరి ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీగాని జుడీషియల్ కమిటీ కాని బాగుటుంది అని మీరు ఛెయిర్ నుంచి ఎక్స్‌పంజ్ చేశారు. దానికి స్పందించి నేను నర్సిరెడ్డిగారు, రాఘవరెడ్డిగారు నోటీసు కూడా ఇచ్చాము. హౌస్ కమిటీ కావాలని ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేశాము. ఒకవేళ మీరు ఫేలయితే మీ మీదే వదలిపెట్టాము. మీకు నోటీసు కూడా ఇచ్చాము. మీరు మా దృష్టిలో - రేపటికి ఇవి పోస్ట్ చేయాలని అనుకొనడం, బోస్‌గారు వచ్చి ఈ ఛాలెంజెస్, కౌంటర్ ఛాలెంజెస్ గురించి పునరుద్ఘాటించడం జరిగింది. దానికి మీరు స్పందించి మీరు హౌస్ కమిటీ వేయాలని....

Mr. Speaker:- I have already said it. I request the Government....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ బేక్‌గ్రౌండ్‌లో ఈ ప్రతిష్ఠ కాకుండా, స్పీకర్‌గారి గౌరవాన్ని కాపాడడానికి - కాపాడుకుంటేనే ప్రతిపక్షం ఉంటుంది. అధికారపక్షం ఉంటుంది. అన్నీ సక్రమంగా నడవాలంటే ముఖ్యమంత్రిగారు స్పష్టముగా....

Mr. Speaker:- Government will come forward. What is in that?

Sri J.C. Diwakara Reddy:- We have no objection. రెండు సందర్భాలలో ఛాలెంజెస్ వచ్చాయి, రెండు సందర్భాలలో హౌస్ కమిటీ వచ్చింది. శివరామ కృష్ణారావుగారు చెప్పిన హౌస్ కమిటీ వేయండి నాకు అభ్యంతరం లేదని చెప్పడం అంటే ఈ జీ.వోస్ గురించి కాదు వారు చెప్పింది. మాన్యుమెంట్ గురించి మాట్లాడుతూ హౌస్ కమిటీ వేయండి మాకు ఏలాంటి అభ్యంతరం లేదన్నారు. ఇప్పుడు వారు చెప్పినట్లుగా మాన్యుమెంట్ గురించి అంటే.... I have no objection.

మిస్టర్ స్పీకర్:- దివాకరరెడ్డిగారు...

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– నేను చెప్పేది వినండి. తరువాత బోస్‌గారు మాట్లాడుతూ రవీంద్రరెడ్డిగారు ఇటు, మాధవరెడ్డిగారు అటు ఛాలెంజెస్ విసురుకున్నారు దాని రిజల్ట్ ఏమయిందో మాకు దయచేసి చెప్పండి అన్నారు.

Mr. Speaker:- Diwakara Reddy garu, when there are challenges to be taken we have to agree. Challenges should be taken in the Assembly.

Sri J.C. Diwakara Reddy:- We are not going back. రవీంద్రరెడ్డిగారి విషయమ్మై వచ్చినప్పుడు ఛాలెంజ్ వచ్చింది.

మిస్టర్ స్పీకర్:– రవీంద్రరెడ్డిగారు చెపుతూనే ఈ జి.వో.స్ ప్రకారం మా రెలిటివ్స్ లేరు అంటూనే నేను దానికి ఛాలెంజ్ చేస్తున్నాను అనే మాట మీరు మరచిపోయారు. రవీంద్రరెడ్డిగారు కూడా చెపితే ఈ జి.వో.స్ మీద మాధవరెడ్డిగారు ఇచ్చిన ఛాలెంజ్‌ని చూసి నా రిలేషన్స్ ఎవరూ లేరని దానిమీద వారు చెప్పినట్లు... The Government should come forward. వారి ఛాలెంజ్, వీరి ఛాలెంజ్ పనికిరాదు. Let us think about it. దీనిలో మునిగేది ఏమీ లేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా.....

Mr. Speaker:- It is I who took out the answer. Let me tell. దీనిలో The Geological Survey of India has identified a piece of land containing unique grey barytes deposit at Mangampet in Cuddapah district as a monument for preserving the same for posterity and as an exhibit keeping in view its uniqueness of grey barytes... రెండో దానికి 'ఎస్ సార్' వచ్చింది. నేను ఇప్పుడు కూడా చెప్పాను మీకు. రెండవ ఆన్సర్ నో్లెన్ అన్న దగ్గర ఎస్ సార్ వచ్చింది. ఇది రెండు భాగాలుగా ఉందని మీకు చెప్పాను. రెండు భాగాలు అని చెప్పినప్పుడు మీకు You might have forgotten it. I read out. I repeatedly said. If you want, you go through the answer. You please check up. మనకు ఇచ్చిన ఆన్సర్‌లో ఉంది. అదికాదు అని పాపం మంత్రివర్యులు చెపుతూ పొరపాటుగా ఎస్ సార్ పడ్డది అనుకుంటే పొరపాటు ఆన్సర్ వచ్చింది. పొరపాటు ఆన్సర్ వచ్చినప్పుడు అది కాదని మనము డిఫెండ్ చేసుకొని లాభము లేదు. It will come out in the House Committee. I request the Government to come forward. ఇటువంటి ఆన్సర్ ఒకటి, ఛాలెంజ్ దానిమీద ఒకటి – మీకు ఏమీ బాధ లేదు. This is my personal opinion. I request the Government once again, to accept the House Committee.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– మిగతా అన్ని జి.వోల పైన అంటే రేపటి నుంచి ప్రభుత్వం నడవదు. ప్రతి ఒక దానికి హౌస్ కమిటీ కావాలి.....

Mr. Speaker:- I can quote. Directly I have asked the Minister. There are two answers. It is there. I am not going to get privilege or prestige. The Government must get privilege or prestige for it. I once again request. We have to take - whether it is a challenge or not. There are challenges in it. What happens if House Committee is agreed? I request 11-30
the Minister and the Chief Minister to get it, otherwise.... ఆ.
I request the Government once again to consider.

Sri N. Janardhan Reddy:- I am sorry, Sir. You are requesting the Government, but the Government has gone clearly into the matter. Onething I mentioned to Madhava Reddy when he was challenging Ravindra Reddy. I even told on behalf of my colleague that when once anybody says that he is not the relative.... అది అక్కడితో సమసిపోవాలని చెప్పాను, నాగేశ్వరరావుగారు చెప్పిన తరువాత కూడా ఛాలెంజెస్‌లోకి పోవద్దని చెప్పాను. బోస్‌గారు రెయిజ్ చేసిన దాని గురించి కూడా మీరు హౌస్ కమిటీ వేస్తామంటే మేము ఒప్పుకొనడానికి కూడా ఆలోచించాలి - బంధువులు అవునా కాదా అన్న దానిమీద. ఇక రెండవది అక్కడ వున్న మాన్యుమెంట్‌ను ఇల్లీగల్‌గా మైనింగ్ చేశారన్న సమస్యమీద ఆయన జవాబు చెప్పారు, సి.ఎల్.ఆర్.కు దీనితో సంబంధం లేదన్నారు. దానిమీద హౌస్ కమిటీ వేస్తామంటే అంగీకరిస్తాను కాని అడ్మినిస్ట్రేటివ్ మేటర్స్‌పై హౌస్ కమిటీ వేస్తామంటే కాదు.

Mr. Speaker:- No, no. I said challenged G.O. I have declared secondly also challenging, not G.Os. When they have given a notice.....

(Interruptions)

Which is the challenge given? There are G.O.s

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఛాలెంజ్ చేసుకొంటే అభ్యంతరం లే..

(అంతరాయము)

Mr. Speaker:- There are G.Os. ముఖ్యమంత్రిగారూ, ఛాలెంజ్ చేసిన జి.ఓ.లు అని మళ్ళీ చెపుతున్నాను. సుభాష్‌గారి ఛాలెంజ్. యస్ సర్ అని ప్రశ్నకు సమాధానం వచ్చింది, అది మైన్స్‌కు సంబంధించింది. ఇక రెండవది ఛాలెంజ్ చేసిన జి.ఓ.లు, విద్యాసాగర్‌రావు ఛాలెంజ్ చేశారు, దానిని ఒప్పుకోమ్మంటున్నాను. జి.ఓ. మీ ఛాలెంజ్ అన్న దానిమీద హౌస్ కమిటీ వేయడానికి ముందుకువస్తే తప్పులేదు, అడ్మినిస్ట్రేటివ్ మేటర్స్ మీద హౌస్ కమిటీ కాదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, జి.ఓ. అంటే అడ్మినిస్ట్రేటివ్ యాక్ట్.

మిస్టర్ స్పీకర్:- జి.ఓ. మీద ఇచ్చిన ఛాలెంజ్, ఎంతవరకు తమ్ముడు ఉన్నదీ లేనిది అనేది.

శ్రీ ఎన్. జనర్ధనరెడ్డి:- అది చేయమనండి.

Mr. Speaker:- When I said it they should come forward agreeing.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, బంధువుల సంగతి, మ్యానింగ్ సంగతి కాదు అది.

(అంతరాయము)

మిస్టర్ స్పీకర్:- మ్యానింగ్‌కు సంబంధించి నో ప్రాబ్లెన్ అయిందా? అంటే యస్ సర్ అన్నారు. ఇక రెండవది ఛాలెంజ్ ఇచ్చిన జి.ఓ.ల మీద, అంటే వారి తమ్ముడు ఉన్నారా లేదా అన్న దానిమీద హౌస్ కమిటీ వుంటుంది; బంధువులు వున్నదీ, లేనిదీ సుభాష్‌గారు లేవదీసిన దానిమీద వుంటుంది. అంతేతప్ప అడ్మినిస్ట్రేటివ్ ఎఫైయిర్స్‌మీద కాదు. థాంక్‌యూ, థాంక్‌యూ వెరీమచ్.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- యస్, అంతే.

(అంతరాయము)

మిస్టర్ స్పీకర్:- బంధువులు అని వారు మాట్లాడిన దానిమీద వుంటుంది, నాగేశ్వరరావుగారు ఒప్పుకొన్నారు, అందరూ ఒప్పుకొన్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు జి.ఓ.ల గురించి చాలా వివరంగా చెప్పారు. మేము ఇంతవరకూ వారిని డిమాండ్ వేశాం, అనుకోని విధంగా మీరు కూడా డిమాండ్‌చేసే పరిస్థితి వచ్చింది. అయితే చివరకు మీరు థాంక్స్ చెప్పారు, దేనికి చెప్పారో నాకు అర్థం కావడంలేదు. They have agreed. They have come forward.

Sri Ch. Vidyasagar Rao:- It has not gone on record. ప్రభుత్వం హౌస్ కమిటీకి ఒప్పుకొందని రికార్డులోకి పోనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్నకు జవాబు ఇస్తూ యస్ అన్న దానిమీద మరియు జి.ఓ. మీద ఛాలెంజ్ వచ్చింది కాబట్టి దానిమీద హౌస్ కమిటీ.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- ఆరు జి.ఓ.లు ఇచ్చారు. దాని గురించి.

Mr. Speaker:- NO. I have given a ruling.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- లీజ్‌కు ఇచ్చిన దానిమీద.

మిస్టర్ స్పీకర్:- 'బంధువులు వున్నారా, లేదా? అన్న దానిమీద.

~~శ్రీ ఎన్.~~ జనార్ధనరెడ్డి:- అంతవరకే.

(అంతరాయము)

Mr. Speaker:- I have already given the ruling. You have not followed. I have given a ruling. You sit down. నేను అన్నది జి·ఓ·ల మీద కాదు· నేను రూలింగ్ ఇచ్చిన తరువాత సుభాష్‌చంద్రబోస్‌గారు లేచి బందువుల గురించి చెప్పారు· I have referred to Vidyasagar also... ఇక మైనింగ్ గురించి 'యస్' అని సమాధానం చెప్పిన దానిమీద కమిటీ అన్నాను తప్ప ఇంకో దానిమీద వేయలేదు· మూడుసార్లు చెప్పాను, నాలుగుసార్లు చెపితే మీరు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు, నన్ను కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు· దివాకర్‌రెడ్డిగారు లేచినప్పుడు కూడా చెప్పాను· సుభాష్‌గారు చెప్పిన దానిమీద – Whether it is a fact or not, I am going to get it. I have already said it. Again I am repeating. The Government will come forward, and agree for it because there is a challenge here.

Sri N. Janardhan Reddy:- I have agreed for a House Committee. సుభాష్‌చంద్రబోస్‌గారు లేచి ఛాలెంజ్ చేయడం అంటే – It is a matter for the House to decide whether Ravindra Reddy's brother was given any mining lease or something like that. Madhava Reddy challenged it. Ravindra Reddy challenged it. Let him prove... అన్నారు· ఆయన ఛాలెంజ్ చేశారు, నేను దానిని ప్రూవ్ చేయలేకపోతే రాజీనామా ఇస్తానని అన్నారు; మా తమ్ముడు అవుతే నేను రాజీనామా ఇస్తానన్నాడు· ఇంతకుముందు తమకు నోటీసు ఇవ్వడం, దీనీ గురించి చర్చ కావాలన్నారు· సుభాష్‌చంద్రబోస్‌గారు మాట్లాడేలోపే తమరు స్పాంటేనియస్‌గా హౌస్ కమిటీ అన్నారు· ఆ ఛాలెంజెస్, వారి బ్రదరా, కాదా అన్నంతవరకే హౌస్ కమిటీకి ఒప్పుకొంటున్నాను·

Sri P. Nageswara Rao:- What about the G.Os?

(Interruptions)

Mr. Speaker:- I have already said. Secondly, there cannot be much more discussion.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- మేటర్ కాంప్లికేటెడ్ కావచ్చు· మీరు ఇచ్చిన రూలింగ్, ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్సు – ఇవే ఇంత కాంప్లికేటెడ్‌గా వుంటే ఇక హౌస్ కమిటీ ఎంత కాంప్లికేటెడ్‌గా వుంటుందో ఇమేజిన్ చేయండి· రవీంద్రారెడ్డిగారి ఛాలెంజ్, మాధవరెడ్డిగారి ఛాలెంజ్ మీరు రికార్డ్‌లోంచి తొలగించారు· రికార్డ్‌లోంచి తొలగించిన దానిపై హౌస్ కమిటీ ఏమిటి? ఆరు· జి·ఓ·ల మీద హౌస్ కమిటీ వేయండి·

మిస్టర్ స్పీకర్:- నేను మళ్ళీ చెపుతున్నాను, సుభాష్‌గారు వచ్చి చెప్పారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- సుభాష్‌గారి మాటలు కూడా తొలగించారు, దాని మీద హౌస్ కమిటీ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- సుభాష్‌గారు లేవనెత్తిన తరువాత, ఈ ఛాలెంజెస్ బాగాలేవని అన్నాక, ఆ జి·ఓ·లకు సంబంధించి అందులో బంధువులు వున్నారా, లేదా అన్నది ఒకటి· అది స్పాంటేనియస్‌గా ఒప్పుకొన్నారు· ఇక రెండవది మైనింగ్‌మీద, అది ఏదో జరిగిందని అంటున్నారు· దీనికి నోటీసు ఇవ్వమన్నాను· సుభాష్‌గారు చెప్పినదానిమీద I have already said the Government to come forward. ఇక రెండవది మైనింగ్‌కు సంబంధించి యస్ సర్, నో సర్ అన్నదానిమీద· దాని విషయంలో ఏమైనావుస్తే చెప్పండి· ఐ హేవ్ నో ఆబ్జక్షన్ అబవుట్ ఇట్·

శ్రీ ఎం. ఓంకార్:- నేను ఒక సూచన చేస్తున్నాను. అది మీకూ, గవర్నమెంటుకూ, సభకూ, అందరికి ప్రయోజనకరమ్మైంది. నేను మొదటిసారిగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, వారు అన్నట్లుగా జి.వో.లు అన్నీ ఇప్పుడే చర్చించడం సాధ్యం కాదు. అయితే, వివాదగ్రస్తంగా - ముఖ్యమంత్రిగారు సెలవు ఇచ్చినట్లుగా అన్ని జీ.వో.లు చర్చించబడేది కాదు. ఇక్కడే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ ఇష్యూ చేయడం తరువాత, వివాద గ్రస్తంగా అన్ని జీ.వో.లు తయారుకావు; కొన్ని ఇబ్బంది పెడతాయి, ఆశ్రిత పక్షపాతానికి గుర్కైనవి మాత్రమే వివాదాలకు దారితీస్తాయి. అలాంటి విషయంలో మీరు హౌసు కమిటీని వేయండి? జీ.వో.కు దెబ్బ తగులుతుందని, ప్రెస్టీజ్‌కుపోకుండా హౌసు కమిటీని ఒప్పుకుంటే మంచిది.

మిస్టర్ స్పీకర్:- ఐ హేవ్ గివెన్.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:- సంతకాలుపెట్టి ఇంటికి పోవడం మేలు....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్:- స్పీంకు కన్‌స్ట్రక్టివ్‌గా సూచన చేస్తే అది వినేవారు లేరు. ఇంటికి అయినా పోవాలి చప్పుడు కాకుండా... ముఖ్యమంత్రిగారికి సూచన చేస్తున్నాను... వివాదగ్రస్తంగా తయారైన జీ.వో.ల గురించి చర్చ జరిగినప్పుడు వాటిని అంగీకరించడం మంచిది. సమస్య ఎక్కడ ఉత్పన్నం అయింది అంటే, ప్రత్యేకమైన మాన్యుమెంటుగా పరిగణించి, ఏది అయితే నిషేధస్థలాన్ని ఏర్పాటుచేశారో... దానిలో జరిగిన గొప్పతనం ఆ జీ.వో.లు సి.ఎల్.ఆర్. సిఫార్సులకు భిన్నంగా జరిగిందని మనవి చేస్తున్నాను. దీనిమీద హౌసు కమిటీని వేయండి.... తరువాత, యీ ఛాలెంజెస్ కౌంటర్ ఛాలెంజెస్ వచ్చాయి. వాస్తవంగా చెప్పాలంటే, 1977 నుంచి....

మిస్టర్ స్పీకర్:- ఛాలెంజెస్ మీదే హౌసు కమిటీ...

శ్రీ ఎం. ఓంకార్:- ఛాలెంజెస్ వద్దు అని స్పీకర్ వైపునుంచి అబ్జర్‌వేషన్స్ వచ్చాయి. కాబట్టి, ఛాలెంజెస్, కౌంటర్ ఛాలెంజెస్ అనేవి ప్రొసీడింగ్సులలో ఉండడానికి వీలులేదు. అలాంటప్పుడు తమ వైపునుంచి హౌసు కమిటీ ప్రకటించారో... మీ మనసులో ఏమి వుందో, వారి మనసులో ఏముందోగాని, చీఫ్ మినిస్టరు, జనార్ధన్‌రెడ్డిగారి మనసులో ఏముందో, గౌరవనీయులైన స్పీకర్ సభ్యులయొక్క ఆదుర్దాకు ప్రతిస్పందించి హౌసు కమిటీని వేసినట్లుగా మేము భావించడం - దానిని వ్యతిరేకించినట్లుగా ముఖ్యమంత్రిగారి మనసులో ఉన్నదని మేము భావించాము. ఇది ఒక రకమైన కాన్‌స్టిట్యూషనల్ క్రైసెస్ ఏమి అనాలోగాని, అలాంటిది లేకుండా ఉండడానికి సంపూర్ణంగా యీ చర్చలో జరిగిన విషయాలు కవర్ అయ్యే విధంగా హౌసు కమిటీ ఉండాలి.

మిస్టర్ స్పీకర్:- సుభాష్‌చంద్రబోస్‌గారు చెప్పిన దానిమీద వేశాను అన్నాను... ఐ హేవ్ ఆల్‌రెడి గివెన్ రూలింగ్....

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. ఓంకార్:– ముఖ్యమంత్రిగారు దయచేసి వినండి. మీకు ప్రెస్టేజ్, హౌసుకు ప్రెస్టేజి, స్పీకర్‌కు ప్రెస్టేజి ఉంటుంది, అంగీకరించండి....

(ఇంటరప్షన్)

నేను తమకు ఒక విజ్ఞప్తి చేశాను. హౌసుకు, స్పీకర్‌గారికి, గౌరవం....

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– తమరు చెప్పింది అర్థం అయింది. తమరు ఎప్పుడు చెప్పినా క్లియర్‌గా చెప్తారు. ఈ సభలో మొట్టమొదట అత్యంత గౌరవం ఉన్నవారిలో నేనుగాని, క్యాబినెట్‌గాని, సభ్యులుగాని.. ఏదైనా మీకు ఉంటే, వారి సంగతి మీరు చూసుకోండి. తమరు కూర్చోమంటే కూర్చుంటాము. తమరు మామూలుగా హౌసు కమిటీని బోసుగారు విషయంప్పై వెంటనే ప్రకటించినప్పుడు అది ప్రభుత్వపరంగా అంగీకరిస్తున్నాననే మాటలు చెప్పుతున్నాను. శ్రీ పి. నాగేశ్వరరావు నాకు 'స్టిగ్మా' అంటున్నారు. నాకు చాలా స్నేహితులు – పార్టీ ఏదైనా, వ్యక్తిగతంగా ఆయన ఉపాధ్యాయుడు, నేనూ ఉపాధ్యాయుడినే అందువల్ల, ఆ విధంగా దగ్గరి సంబంధం ఉంది. నా 'స్టిగ్మా' గురించి ఎడ్మినిస్ట్రేషన్‌ను నాశనం చేయడంలేదు. ప్రజలు నిర్ణయిస్తారు – తమరు నిర్ణయించడం కాదు అని దయచేసి మనవి చేస్తున్నాను. చాలెంజి మీద కమిటీ వేశారు – అంగీకరిస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:– ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు... మీరు దయచేసి, 5 నిముషాలు ఎడ్జరన్‌చేసి టేపు వినండి? మీరు దేనిమీద అయితే ఆదేశాలు ఇచ్చారో... హౌసు కమిటీ అని చెప్పుతూ, ఏ ఏ విషయాలు ఉచ్చరించారో, ప్రస్తావించారో వాటిమీద హౌసు కమిటీ వేయండి. ఈ వాదనలు వద్దు... 5 నిముషాలు హౌసును ఎడ్జరన్‌చేసి, మీరు రికార్డ్సు చూడండి? టేపులో ఏది అయితే వుందో....

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):– అధ్యక్షా, తమరు ఏమి అనుకోరు అంటే.... ఇప్పుడు మీరు హౌసు కమిటీ ఎనౌన్సు చేశారు. ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. అధ్యక్షా, హౌసు కమిటీ అంటే దానికి ఒక శాంక్టిటీ ఉన్నది. నేను సుమారు కొన్ని హౌసు కమిటీలకు ఛైర్మన్‌గా ఉండే అవకాశం వచ్చింది. టరమ్స్ ఆఫ్ రిఫరెన్సెస్ కొరకు ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. ఆ టరమ్స్ అండ్ రిఫరెన్సెస్ తాలూకు మనమందరం తెలుసుకోవడానికిగాను యీ హౌసు కమిటీ అక్కరలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక పరిస్థితి దివాళా తీసింది. ఎంత ఖర్చు అవుతుందో తెలుసు... ఇంటిలిజెన్సు వారిని పంపించండి. బంధువులు అవునో కాదో తెలుస్తుంది. హౌసు కమిటీ శాంక్టిటీ పోకూడదు. నేను వ్యతిరేకిస్తున్నాను. అన్ని పార్టీల సభ్యులతో ఒక హౌసు కమిటీని వేస్తారు... బంధువులు ఉన్నారా, లేదా అనేదానికి హౌసు కమిటీని వినియోగిస్తున్నారనేదానికి నా బాధను వ్యక్తం చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– సుభాష్‌గారు చెప్పిన దానిమీద అన్నాను... ఇప్పుడు కూడా హౌసు కమిటీకి వి స్టాండు ఫర్ ఇట్....

శ్రీ పి. నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు స్నేహితుడు అన్నందుకు సంతోషిస్తున్నాను. ఉపాధ్యాయవృత్తి డైరెక్టుగా ఏమీలేదు. వేరే అధ్యయన శాస్త్రము... వదిలి పెట్టండి ఏదైనా... ఒక విషయం తమ దృష్టికి తీసుకురావాలంటే, ఇప్పుడు హౌసు కమిటీ అప్పాయింటు చేయబడింది. మీరు రికార్డులకు పోండి. వారు ఏదో రాజీనామా చేస్తామంటున్నారు - నేను రాజీనామా చేస్తాను... ఐ విల్ రిజైన్... మనం ఒక అరగంట ఎడ్జరన్‌చేసి మీరు దేనిమీద ఎప్పాయింటు చేశారు, దేనిమీద కోపంగా 'నో' అన్నారు, తరువాత ఇప్పుడు బంధుత్వం అన్నారు. శ్రీ ఎర్రన్నాయుడు అక్షలాది రూపాయలు ఖర్చు అవుతుందని, వీరి బంధువులకోసం, వారి బంధువులకోసం సభాసంఘం ద్వారా ఖర్చు
50 పెట్టడానికి వీలు లేదన్నారు. ఇక్కడ అడ్మినిస్ట్రేటివ్‌గా మిస్‌యూజ్ జరిగిందా, లేదా? I will stand by my word. It is the ruling you have given. I am once again appealing to the Chief Minister to rise up to the occasion.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు 'షేం, షేం' అని కేకలు వేశారు)

(ఇంటరప్షన్స్)

మీరు రూలింగ్ ఇచ్చారు. తరువాత ఏమయినా చేయవచ్చును. 10 నిముషాలు ముందు హౌస్‌ని అడ్జర్న్ చెయ్యండి. టేపు తెప్పించి, ప్రొసీడింగ్స్ వినండి.

Mr Speaker:- The House is adjourned for ten minutes.

(The House then adjourned at 11.51 A.M.)

(సభ తిరిగి మధ్యాహ్నం 1.20 గం.లకు సమావేశమైంది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రకటనలు

### (1) సభాకమిటీ నియామకం - మంగంపేటలో ముగ్గురాయి చెప్పాంగా గుర్తించబడిన శిల త్రవ్వకం గురించి.

Mr. Speaker:- There is an announcement. I appoint a House Committee on question No. 117 (*4655) of today. The names of the Members and the terms of reference will be announced later.

## (2) కార్యక్రమ పట్టికలో మిగిలిన ప్రశ్నల గురించి

Mr. Deputy Speaker:- Now all the remaining L.A.Qs and S.N.Qs are deemed to have been answered. *

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎస్.ఎన్.క్యు ఏమయింది? అది కొంచెం వాయిదా వేయండి.

Mr. Speaker:- The other questions have been answered.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎస్.ఎన్.క్యు పోస్ట్‌ఫోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ అనౌన్స్‌డ్.

## సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు:- జీరో అవర్ సర్.

మిస్టర్ స్పీకర్:- నో జీరో హవర్. నెక్స్‌డే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- లక్షలాది ఎకరాల పైరు ఎండిపోతున్నది. ఎస్.ఎన్.క్యు పోస్ట్‌ఫోన్ చెయండి.

మిస్టర్ స్పీకర్:- నో, నో.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒక్కటే సర్.

మిస్టర్ స్పీకర్:- మీరు ఒక్కరు చెబితే టోటల్‌గా తీసుకోవాలి.

Mr. Speaker:- You send petition. I will take up and send .. You give a petition.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎక్కువగా ఏమీ చెప్పడం లేదు. మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చేదేమంటే కర్నూలు జిల్లాలో టౌన్‌లో నడిబొడ్డున ముగ్గురు కార్యకర్తలను, మా జిల్లా పార్టీ నాయకులనూ హత్య చేసారు. ఆ జిల్లాలో చాలా టెన్షన్ ఉంది. దయ చేసి హోం మంత్రిగారికి మీ ద్వారా పిటిషన్ పంపుతున్నాను. ఎంక్వయిరీ చేయించండి.

(పిటిషన్ మంత్రిగారికి అందజేయడమైనది)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ముండూరులో జరిగిన సంఘటనల పైన ప్రభుత్వం చేసిన నిర్ణయాలు ఇంతవరకూ అమలు కాలేదు. ముండూరులో జరిగిన సంఘటనల తరువాత ప్రభుత్వం ఏవయితే నిర్ణయాలు తీసుకుందో కోర్టు కాని, ఎంక్వయిరీ కానీ, అరెస్టులు కానీ, ఎక్స్ గ్రేషియా కానీ అవన్నీ కూడా అమలు జరపలేదు. వేలాదిమంది అసెంబ్లీకి పోసెషన్‌గా వచ్చారు. దాని విషయంలో ప్రభుత్వాన్ని స్పందించమని చెప్పండి.

(అంతరాయము)

---

*అనుబంధము: (1) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–సమాధానములు
(2) స్వల్పవ్యవధి ప్రశ్న–సమాధానము

మిస్టర్ స్పీకర్:- జగపతిరావుగారూ మీరు చెప్పండి. ఫర్దర్ డిస్కషన్ లేదు. పిటిషన్స్ ఉంటే పంపించండి. మిగతావి రేపే.

**రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను, ప్రపంచబ్యాంకు ఋణాలను వినియోగించు కొనకపోవుటను గూర్చి**

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):- అధ్యక్షా, దీనికి కన్సర్నడ్ ముఖ్యమంత్రి గారు. వారు హౌసులో లేరు. ఇక్కడ మేము మాట్లాడే విషయాలపైన క్యాబినెట్ మంత్రులెవరయినా నోట్ తీసుకోవడం కానీ చేస్తారా? మేజర్ ఇరిగేషన్ ఇన్‌ఛార్జ్ రోశయ్యగారు ఉన్నారు కాబట్టి మీరు ఈ సమయంలో (1.30 గంటలకు) 304 మీద చర్చకు అనుమతినిస్తున్నారు. కనీసం దీని మీద మాట్లాడేవాళ్ళు 10,12 మంది పేర్లు ఇచ్చారు. మాకు ఎంత టైం ఇస్తారో చెబితే దాని ప్రకారం మేము ఈ సబ్జక్టుకు న్యాయం చేయగలిగిన వాళ్ళం అవుతాం. లోన్ నెం. 2662 క్రెడిట్ నెంబరు 1665 మే 1986లో రు. 618 కోట్ల వరకూ వరల్డ్ బ్యాంకుతో మనం ఒప్పందం కుదుర్చుకున్న తరువాత శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, ఎస్.ఆర్.బి.సి. ప్రాజెక్టు కొరకు ఈ అప్పు తేవడం జరిగింది. 1986 సంవత్సరంలో చేసిన అగ్రిమెంటు ఒక సంవత్సరం తరువాత ఇంప్లిమెంటేషన్‌కు వచ్చింది. 1987 లో ఈ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ ప్రారంభమయింది. 1987 నుంచి ఇప్పటివరకూ 1991-92 వరకూ రు. 618 కోట్లు లోను ఏదయితే శాంక్షన్ అయిందో – పెరిగిన డాలర్ల ధరల ప్రకారం రు. 700 కోట్లకు పైగా వాల్యుయేషన్‌కు పెరిగింది. అయితే దీనిలో ఇంతవరకూ రు. 125 కోట్లు మాత్రమే ఖర్చు చేసాము. 1993 టర్మినల్ డేట్ నిర్ణయించబడింది. 1993 వరకూ ఈ వరల్డ్ బ్యాంక్‌లో పూర్తిగా వాడుకుంటామని అగ్రిమెంటు చేసాము. వరల్డ్ బ్యాంకు స్పెసిఫికేషన్‌లో వారు ఏదయితే క్రెడిట్ కండిషన్స్, లోను కండిషన్స్, జనరల్ కండిషన్స్ కానీ వివిధ సమావేశాలలో నిర్ణయం చేసారో ఆ మీటింగులలో వరల్డ్ బ్యాంక్ పదే పదే దీనిని మేము సెవెంత్ ప్లాన్‌లో మొత్తం డబ్బు వాడి రు. 750 కోట్లు ఎస్.ఆర్.బి.సి., ఎస్.ఆర్.ఎస్.పి., మేజర్ కాంపొనెంట్స్ మిగతా కాంపొనెంట్స్ పూర్తి చేస్తామని చెబుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అండర్ టేకింగ్ ఇవ్వడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు ఎస్.ఆర్.బి.సి. మీద 10 శాతం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మీద 1988-89లో 5 శాతం, ఖర్చు పెట్టాము. 1989-90లో 5 శాతం 1990-91లో 11 శాతం 1991-92 లో 12 శాతం నిధులు కేటాయించడం జరిగింది. ఈ ప్రాజెక్టు క్రింద 1992-93వ సంవత్సరంలో 20 శాతం, 1993-94వ సంవత్సరంలో 25 శాతం, 1994-95వ సంవత్సరంలో 25 శాతం, 1995-96వ సంవత్సరంలో 25 శాతం నిధులు ఖర్చు పెడతామని ఇప్పుడు ప్రభుత్వం పబ్లిష్ చేసిన డాక్యుమెంట్ చెబుతున్నది.

ఇది 9వ ప్రణాళిక వరకు కూడా తీసుకువెడతామని ఇంకొక డాక్యుమెంట్‌లో చెబుతున్నారు. ఎప్పుడు ఏమి చెబుతున్నారో డిపార్ట్‌మెంట్ వారికి అర్థంగాకుండా వున్నది. ప్రభుత్వం మధ్యన, వరల్డ్ బ్యాంక్ మధ్యన, డిపార్ట్‌మెంట్ మధ్యన కార్యక్రమం రూపొందించడంలో కానీ, ఖర్చు పెట్టడంలో కానీ సమన్వయం లేకుండా కనబడుతున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో అసెంబ్లీలో సభ్యులకు ఇప్పుడు ఈ పుస్తకం ఏదైతే ఇవ్వబడిందో దీనిలో ఇంకొక ప్రోగ్రామ్ డ్రా చేశారు. ఈ ప్రోగ్రామ్ ప్రకారంగా 1995–96వ సంవత్సరం వరకు కూడా ఈ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మీద నిధులు ఏ రకంగా ఖర్చు పెట్టాలనే విషయానికి ఒక ఛార్టు ఇక్కడ సప్లయ్ చేయడం జరిగింది. వేరే డిపార్ట్‌మెంట్ వారు మొన్న అసెంబ్లీ సెషన్‌లో ఇంకొక డాక్యుమెంట్ ఇచ్చారు. దానిలో ఒక చోట ఏమి మెన్షన్ చేశారంటే ఒరిజినల్ అప్రూవ్డ్ ఫార్ స్టేజ్ వన్ అని, ఇది చాలా అసమంజసంగా 17–8–80వ నాటికి consideration deferred. This is the statement. 9వ ప్రణాళిక అంటే ఎప్పటివరకు పోతుందో వారికి తెలుసు. మనం ఇంకా 8వ ప్రణాళికలో ప్రవేశం చేయలేదు. 8వ ప్రణాళిక ముగిసే నాటికే 1997–98వ సంవత్సరం అవుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం 9వ ప్రణాళిక వరకు పోతుందని. డిపార్ట్‌మెంట్ వారు సప్లమ్ చేసిన స్టేట్‌మెంట్‌లో చెప్పారు. ఈ బుక్‌లెట్‌లో ఏమో ఈ ప్రాజెక్టు 1993–94 వ సంవత్సరం నాటికి కంప్లీట్ చేయవలసివున్న దానిని 1995–96వ సంవత్సరం వరకు కూడా వరల్డ్ బ్యాంక్ అప్రూవల్ లేకుండా వున్నది. ఇదివరకు ఎక్స్‌టెన్షన్ టైమ్‌కూడ 1993–94 వరకు యివ్వలేదు. టెర్మినల్ డేట్ తరువాత ఎక్స్‌టెన్షన్ యివ్వడం అనే ప్రభుత్వ ప్రతిపాదనలు కూడా ప్రపంచ బ్యాంక్‌కు పోలేదు. ఈ రకంగా 618 కోట్ల రూపాయలు శాంక్షన్ అయింది. ఈ రోజుకు వరల్డ్ బ్యాంక్ లోను 750 కోట్ల రూపాయలకు చేరినది. దీని పైన 118 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టి 600 కోట్ల రూపాయలకు పైబిలుకు ఖర్చు పెట్టకుండా మిగిలిపోయింది. ఇప్పుడు వారు కొన్ని ప్యాకేజెస్ అనౌన్స్ చేశారు. ఇది ఒక పెద్ద సాలిడ్ స్టేట్ ఆఫ్ ఎఫైర్స్. ఫస్టు ప్యాకేజ్ 1987–88వ సంవత్సరంలో అలాగే చేశారు. ఆరు ప్యాకేజీల విలువ 48 కోట్ల రూపాయలు. అయితే ఈ 48 కోట్ల రూపాయలు అడ్వర్టైజ్‌మెంట్ తేదీ నుంచి, అగ్రిమెంట్ చేసుకునే తేదీ వరకు 33 నెలల్లో దాదాపు 2 1/2 సంవత్సరాలకు పైన ప్రభుత్వం టైమ్ తీసుకున్నది. నేను అడ్వర్టైజ్‌మెంట్ తేదీని, అగ్రిమెంట్ తేదీని సభ ముందు వుంచదలచుకున్నాను. ఎందుకంటే ఈ ప్రాజెక్టు పైన జరిగిన అవకతవకలు, ఉపేక్ష, ట్రీట్‌మెంట్ నిర్లక్ష్య వైఖరి ప్రభుత్వానిది, డిపార్ట్‌మెంట్ వారిదని చెప్పడానికి నేను డేట్స్ వైజ్ చూపదలచుకున్నాను. 1987వ సంవత్సరం మే మాసములో పేపర్ అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. రెండు మాసముల తరువాత ప్రీ క్వాలిఫైడ్ టెండర్స్ పిలవడం జరిగింది. వేటి విలువ 48 కోట్ల రూపాయలు. దానిని 34 మాసాల తరువాత అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయించుకున్నారు. 34 మాసాల తరువాత అగ్రిమెంట్ చెయించుకున్న దాని ఎక్స్‌పెండిచర్ ఈ రోజున 16 కోట్ల రూపాయలు మాత్రమే వున్నది. ఇంకా 32 కోట్ల రూపాయల విలువ చేసే పని మిగిలిపోయింది. ఇదే

మాదిరిగా రెండవ ప్యాకేజ్ టెండర్ కూడా 1988-89వ సంవత్సరంలో పిలిచి, అవి కూడా 23 మాసాల తరువాత టెండర్ పిలిచిన రోజు నుంచీ అగ్రిమెంట్ చేసే రోజు వరకు 23 మాసాలు రెండవ ప్యాకేజ్ విలువ 69 కోట్ల రూపాయలకు నిర్ణయం చేశారు. ఫస్ట్ ప్యాకేజ్ 33 మాసాలు, సెకెండ్ ప్యాకేజ్ 23 మాసాలు దాదాపు 56 మాసాలు టెండర్లు పిలవడానికి, అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయడానికి మొత్తం వ్యాల్యూ 48 కోట్లు, 69 కోట్లు మాత్రమే. ప్యాకేజ్ నెంబరు 7 నేను ప్రత్యేకంగా ఈ స్టాటిస్టిక్స్ చెబుతున్నాను. కరువు కాటకాలకు లోనయిన తెలంగాణాలో, రాయలసీమలో వున్న ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంక్ నిధులు తీసుకువచ్చి ఖర్చు పెట్టకుండా ఏ రకంగా మనం ఇక్కడ పనులు జరుపుతున్నామో దీని విషయంగా మనం ఆలోచన చేసినప్పుడు దీనిలో వున్న ఒక్క శ్రీరాంసాగర్ విషయం నేను చెబుతాను. ఎస్.ఆర్.బి.సి.కి సంబంధించిన డీటెయిల్స్ ఇంకా నేను వేరే ఫర్నిష్ చేస్తాను. 6 ప్యాకేజీలలో ఒకసారి, 2-ప్యాకేజీలలో ఒకసారి నిర్ణయాలు జరిగాయి. 7వ ప్యాకేజ్ విషయంలో కాంట్రాక్టర్ ఏదో అవకతవకలు చేశారు. అనే కారనంతో వాటిని పెండింగ్ పెట్టడం జరిగింది. ఆయన కోర్టుకు పెడితే ఇప్పటికి నాలుగు సంవత్సరాలు అయిన ప్యాకేజ్ నెం. 7 కనీసం హియరింగ్‌కు కూడా రాలేదు. అడ్వకేట్ జనరల్‌గారు అప్పియర్ కాలేదు. మన గవర్నమెంట్ అడ్వకేట్‌ను పెట్టలేదు. ప్యాకేజ్ నెం. 8 ములుగు ప్రాంతంలో 1, కోట్ల రూపాయల ప్యాకేజ్ దాదాపు నాలుగు సంవత్సరాలుగా టెండర్లు పిలవకుండా, ఎలాంటి డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకోకుండా దాని నిర్లక్ష్య వైఖరితో ప్యాకేజ్ నెం. 8 17 కోట్ల రూపాయల విలువగల దానిని కూడా ఊఎండింగ్‌లో పెట్టారు. ఈ రకంగా ప్యాకేజ్ నెం. 7, కోర్టులోను, ప్యాకేజ్ నెం 8 అసలు టెండర్లే పిలవక ఇలా వున్నాయి. 6 ప్యాకేజీలు పిలిస్తే 6 ప్యాకేజీలలో 48 కోట్ల రూపాయలలో 16 కోట్లు మాత్రమే ఎక్స్‌పెండిచర్ చేసి 32 కోట్ల రూపాయలకు సంబంధించిన వర్క్సుకు తగు నిర్ణయాలు తీసుకోక, డిజైన్స్ అప్రూవ్ చేయక, రివార్డ్‌రింగ్ స్కీము అప్రూవ్ చేయక కంట్రాక్టర్ల క్లెయిమ్స్ సెటిల్ చేయకుండా దాదాపు 32 కోట్ల రూపాయల విలువగల ప్రాజెక్టులు నాలుగు సంవత్సరాల నుంచీ పెండింగ్‌లో వున్నాయి. రేట్ల ఎస్కలేషన్ చూసినట్లయితే మొన్న మనం రెండు ప్యాకేజస్ అప్రూవ్ చేశాము. అవి వాస్తవానికి 1987-88వ సంవత్సరం రేట్ల ప్రకారంగా 28 కోట్ల రూపాయల విలువ చేసే ప్రాజెక్టులను ఇవాళ మనం 69 కోట్ల రూపాయలకు టెండర్స్‌ను లెట్‌ఔట్ చేశాము. మరి 1988-89వ సంవత్సరంలో 10 శాతం, 1989-90వ సంవత్సరంలో 10 శాతం, 1990-91వ సంవత్సరంలో 17 శాతం, 24 శాతం ఈ రకంగా నాలుగు సంవత్సరాలలో దాదాపు 61 శాతం ఎస్కలేషన్ జరిగింది. 28 కోట్ల రూపాయలు రెండు ప్యాకేజెస్‌కు మొత్తం మీద 55 శాతం ఎక్సెస్ మీద లెట్‌ఔట్ చేశాము. ఎందుకు ప్రత్యేకంగా చెబుతున్నాను అంటే ఎస్కలేషన్ ఒక ప్రక్కన 61 శాతం జరిగింది 1991-92వ సంవత్సరం రేట్ల మీద 55 శాతం ఎక్సెస్ మీద కాంట్రాక్టర్లకు రెండు ప్యాకేజెస్ ఇచ్చారు. ఇవన్నీ చూసినట్లయితే ఒక

ప్రక్కన 61 శాతం, ఇంకొక ప్రక్కన 55 శాతం దాదాపు 116 శాతం ఈ టెండర్స్‌లో మనం ఎక్సెస్ లెట్‌ఔట్ చేశాము. 1987-88వ సంవత్సరంలో ఏ వర్క్స్ అయితే మనం లెట్‌ఔట్ చేశామో వారందరు కూడా దాదాపు 10 శాతం నుంచి 15 శాతం వరకు వెళ్ళారు. ఆ 32 కోట్ల రూపాయల విలువ చేసే పనులను, వాటికి సంబంధించిన క్లెయిమ్స్ ఈ రోజు ప్రభుత్వం ముందు వున్నాయో వాటి మీద ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఈ నిర్ణయాలు తీసుకోకపోవడం వలన ఈ రోజు వాళ్ళు పనులు చేయలేక వాటి ప్రోగ్రెస్ నిలిచిపోయి, వాటిని ముందుకు తీసుకువెళ్ళే పరిస్థితి లేకుండా వున్నది. ఈ రేట్స్ ఎస్కలేషన్ జరిగిన దానిలో మిషన్స్‌కు సంబంధించిన విషయాలలో కానీ, లేక రివార్డింగ్‌కు సంబంధించిన విషయంలో కానీ, ల్యాండ్ ఎక్విజషన్‌కు సంబంధించిన విషయంలో కానీ, సిమెంట్‌కు సంబంధించి స్టీల్‌కు సంబంధించి, లేక టైమ్ ఎక్స్‌టెండ్‌కు సంబంధించి కానీ, మొబలైజేషన్ ఆఫ్ రిసోర్స్‌స్‌కు సంబంధించి కానీ, డిజైన్స్ విషయంలో కానీ నిర్ణయాలు ప్రభుత్వం తన గుప్పిటిలో పెట్టుకొన్నది. 1987-88వ సంవత్సరం రేట్ల పైన 156 శాతం ఎక్సెస్ మీద 28 కోట్ల రూపాయల విలువ చేసే పనులను 69 కోట్ల రూపాయలకు మనం లెట్‌ఔట్ చేశాము. ఈ రోజు 32 కోట్ల రూపాయల విలువ గల పనులను కాన్సల్ చేసినట్లయితే ప్రభుత్వం పైన కనీసం ఇంకో 80 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని స్టాటిస్‌కల్‌గా నేను ప్రూవ్ చేస్తాను. ఎందుకని అంటే నిన్నగాక మొన్న 1990-91వ సంవత్సరం ఆగస్టు నెలలో మనం డిస్పైడ్ చేసిన పనులపైన ఎప్పుడయితే 30 కోట్ల రూపాయలు ఎక్సెస్‌గా పే చేశామో ఈ 32 కోట్ల రూపాయల విలువ చేసే పనుల మీద కూడా ఈ రోజు తిరిగి టెండర్స్ పిలిచినట్లయితే ప్రభుత్వం పైన 80 కోట్ల రూపాయల ఎక్సెస్ పేమెంట్ జరుగుతుంది కాబట్టి నేను ప్రభుత్వానికి మనవిచేసేది ఏమిటంటే ప్రభుత్వం 700 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేకపోవడానికి చాలా కారణాలు వున్నాయి. ఈ ప్రాజెక్టు అగ్రిమెంట్ స్టేజ్‌లోనే వెనుకకు నెట్టబడింది. అగ్రిమెంట్ స్టేజి తరువాత దీనిలో ఇంప్లిమెంటేషన్ మెషనరీ లేదు. పెర్‌ఫారమెన్స్ వాచ్ చేయడానికి, మానిటర్ చేయడానికి, ఇంప్లిమెంట్ చేయడానికి కమిటీలు పెట్టి రివ్యూ చేస్తాము, హైయెస్ట్ లెవల్‌లో వాటి పైన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. నాకు తెలిసినంతవరకు ఈ పోర్టు ఫోలియో ముఖ్యమంత్రి చేతులలో వుండేది. మరి ముఖ్యమంత్రులకు సమయం లేకనో లేక పోతే విలువైన ప్రాజెక్టు డబ్బును సకాలంలో ఉపయోగించుకోలేకనో దాదాపు 10 శాతం కంటే ఎక్కువ మనం ప్రోగ్రెస్‌ను అచ్చీవ్ చేయలేకపోతున్నాము. కాబట్టి ఇప్పటికయినా ఈ ఇంప్లిమెంటేషన్ కమిటీలు కానీ, మానిటరీ కమిటీలు కాని, రివ్యూ కమిటీలు కాని హైయెస్ట్ లెవల్‌లో కాన్‌స్టిట్యూట్ చేసి, వేటికి సంబంధించిదేని వలన అయితే ప్రోగ్రెస్ కుంటుపడి పోయిందో, అవకతవకల విషయంలోను తగు నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం చాలా వున్నది. వెనుకబడ్డ ప్రాంతానికి సంబంధించిన, కరువుకాటకాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఇవి. ఈ ప్రాజెక్టులపైన ఎంతో కష్టంతో దాదాపు 10 సంవత్సరాల కృషి వలన మనం ప్రపంచ బ్యాంక్‌తోనే 700 కోట్ల రూపాయల నిధులను పెట్టుకుంటే కూడా

-40 వాటిని ఖర్చు చేయలేకపోవడం చాలా శోచనీయమైన విషయమని మనవిచేస్తున్నాను. ఇంకో విషయం చెప్పాలంటే ప్రపంచబ్యాంకు ఎగ్రిమెంట్ కండిషన్ ఒకటి వుంది. డబ్బు సకాలంలో వెచ్చించకపోతే, ముప్పాతిక వంతు కమిట్‌మెంట్ చార్జెస్ క్రింద వడ్డీ ప్రభుత్వం చెల్లించ వలసిఉంది. మనం దాదాపు 1987-88 నుండి 1991-92 వరకు ప్రతిఏటా మూడున్నర కోట్ల రూపాయలు జుల్మానా వడ్డీ క్రింద ప్రపంచబ్యాంకుకు చెల్లిస్తున్నాము. మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1. లక్ష 50 వెల రూపాయలు ప్రపంచబ్యాంకు శాంక్షన్ చేసిన డబ్బు వాడుకోనందుకు చెల్లించవలసిఉంది. ఈ రకంగా 20 కోట్ల రూపాయలు గానీ, 30 కోట్ల రూపాయలు కానీ వెచ్చించనందుకు పనిష్‌మెంట్‌గా పేమెంట్ చేయవలసి వస్తున్నది. ఇది చాలా సిగ్గు చేటైన విషయం. డబ్బు కోరత కారణంగా ప్రాజెక్టులు కుంటుపడ్డాయి. వీటిమీద ప్రభుత్వం ముందు వుండే వర్క్స్ చెప్పాను. టెండర్స్‌ను పోస్ట్‌పోన్ చేస్తామన్నారు చేయమన్నాము. కంట్రాక్టర్ల మీద మీకు ప్రేమలేదు. మరొక రీజియన్‌లో ఈ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ కాకపోవడం వలన నష్టం ఎంత జరగబోతోందో ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు నవ్వుతున్నారు. ఈ డి.బి.ఎమ్ ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తే సంవత్సరానికి దాదాపు 1000 కోట్ల రూపాయల ఆదాయం రావడానికి అవకాశం ఉంది. ఒక పర్టిక్యులర్ స్టేజ్‌లో నీళ్లు అగిపోయాయి. దాని నుండి ముందుకు తీసుకు వెళ్లే పరిస్థితి లేదు. రిజర్వాయర్ కంప్లీట్ అయింది. కెనాల్స్‌గానీ, లైనింగ్స్‌గానీ ఇంకా చేయలేదు. దాదాపు 2,3 లక్షల ఎకరాల ఆయకట్టు సాగు కాకపోవడంవలన సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయల పంట నష్టం జరుగుతుంది. 30 కోట్ల రూపాయలు, 20 కోట్ల రూపాయలు సమస్య కాదు. నీరు పర్టిక్యులర్ స్టేజ్ వరకు వచ్చి అగిపోయింది. ముందుకుతీసుకుపోవాలి కాబట్టి ఈ సమస్య సత్వరం టాకిల్ చేయాలి, ప్యాకేజ్ నిర్ణయం చేయడానికి, 1 ప్యాకేజ్‌కి 33 మాసాలు, 2వ ప్యాకేజ్‌కి 23 మాసాలు, టెండర్స్ క్యాన్సిల్ చేస్తారు. 32 కోట్ల రూపాయలు లెక్కకాదు క్యాన్సిల్ చేస్తే 36 మాసాలు పడుతుంది. కొత్త టెండర్స్ పిలువలసి ఉంటుంది. ఎవరయితే కంట్రాక్టర్లు పనిచేస్తున్నారో, వాళ్లు నష్టంమీద పనిచేస్తున్నారు. ఉదాహరణకు ఈ ప్యాకేజీలు వున్నాయి. మొదటి ఫేజులో 65 రూపాయలు, 2వ ఫేజులో 172 రూపాయలు, మొదటి ప్యాకేజ్‌లో ఎర్త్‌వర్క్ 16 రూపాయలు వస్తే, రెండవ ప్యాకేజ్‌లో అబ్జార్బ్‌డ్ రేటు 32 రూపాయలు యిచ్చారు. కాబట్టి 1987-88 లో 10 శాతం లెస్‌మీద చేసిన కార్యక్రమం 60 రూ. పర్ స్క్వేర్ మీటర్ చేయమంటున్నారు 16 రూ. మీద ఎర్త్‌వర్క్ చేయమంటున్నారు. కాబట్టి 1987-88లో ఏ పరిస్థితి వున్నదో, ఆ పరిస్థితి ఈ రోజు రేటు ఎస్కలేషన్ జరిగింది 1988వ సం.లో 10 పర్సంట్, 1989వ సం.లో 10 పర్సంట్, 1990వ సం.లో 14 పర్సంట్, 1991వ సం-లో 24 పర్సంట్ సిమెంట్ మీద పెరిగింది, ఇనుము మీద పెరిగింది. లేబర్ చార్జెస్ పెరిగాయి. మెటీరియల్ మీద పెరిగింది. ప్రభుత్వం యిచ్చిన చార్జెస్ ప్రకారం లేబర్ చార్జి 11 రూ. ఉండగా, ఇపుడు 24 రూ. పెరిగింది. కావాలంటే స్టాటిస్టికల్‌గా చూసుకోవచ్చు. గవర్నమెంట్ స్టాట్యుటరీ ప్రకారం వేజెస్ కానీ, మెటీరియల్ కాస్టు కాని పెరిగింది.

కంట్రాక్టర్లకు మనం గ్రాంట్స్ యివ్వడం లేదు. ఎగ్రిమెంట్, కండిషన్‌లో ఏవైతే ఉన్నాయో రీజనబుల్‌గా ఆలోచించి వాళ్ళతో రాజీ పడకపోతే, ఇదే 38 కోట్ల రూపాల పనిని 100 కోట్ల రూపాయలు లెట్‌అవుట్ చేయవలసిన అవసరం ఉంటుంది. ప్యాకేజ్ నెం. 8-9, 9-10 లెటౌట్ చేశారు. వాస్తవంగా, 1987-88లో 28 కోట్ల రూ.ల విలువ 69కి లెటౌట్ చేశారు. 55 శాతం ఎక్సెస్, 61 శాతం ఎస్కలేషన్, 10 శాతం లెస్ మీద పనిచేసి 156 శాతం తక్కువ వాళ్ళను ఈ వర్క్‌కు ఎందుకు కన్సిడర్ చేస్తారు. ఈ కంట్రాక్టర్లు అందరూ ఎలక్షన్‌లో వ్యతిరేకంగా పనిచేసిన వారే. పేర్లు కూడా చెబుతాను. నేను చెప్పేది ఏమిటంటే, వెనుకబడిన ప్రాంతంలో పనులు కుంటుపడుతున్నాయి. వరల్డ్ బ్యాంక్ నిధులు చూస్తే ల్యాప్స్ అవుతున్నాయి. ఇది చెప్పరాని నేరం. దీనిమీద సమగ్ర నివేదిక చేయాలి. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్‌ను కానీ, నిపుణులను గానీ వేసి ఈ వరల్డ్ బ్యాంకు లోనుకు సంబంధించిన విషయం... there is total negligence on the part of the Government - they have not utilised the money. They are wasting the money years after years... ఏడున్నర సంవత్సరాలకు ఈ ప్రాజెక్టు కంప్లీట్ చేస్తామని 1993-94 వరకు ఈ ప్రాజెక్టు పూర్తిచేయవలసి ఉంది. కానీ 9వ పంచవర్ష ప్రణాళిక వరకు కంప్లీట్ చేయని పరిస్థితి ఉంది. ఏండ్ల తరబడి ప్రాజెక్టులు కుంటుపడితే, ఆర్థిక అభివృద్ధి, రైతుల సంక్షేమం ఏ రకంగా జరుగుతుందని అడుగుతున్నాను. ప్రభుత్వానికి నా మనవి ఏమిటంటే, ప్యాకేజెస్‌లలో 13 ప్యాకేజెస్ వర్కౌట్ ఉంది. దాని గురించి ఇంకా నిర్ణయం తీసుకోవాలి. ఒక ప్యాకేజ్ కోర్టులో వుంది. 1 ప్యాకేజ్‌కు టెండర్స్ రావడంలేదు. 6 ప్యాకేజెస్ లిటిగేషన్స్ పడిపోయినాయి. 2 ప్యాకేజెస్ పనిచేస్తున్నాయి. ఇంకా 14 మీద నిర్ణయం తీసుకోవాలి. ఇరిగేషన్ డిపార్టుమెంట్ ఇన్ని వందల కోట్ల రూపాయలు అప్పు తీసుకువచ్చి అవశ్యకతకల ప్రాజెక్టులను కుంటుపరచడం సమంజసంగా లేదు. చిన్న చిన్న విషయాలమీద హౌస్ కమిటీలు అంటున్నారు. రాయలసీమ ప్రాంతంలో, తెలంగాణా ప్రాంతంలో ప్రయారిటీ ప్రాజెక్టులు వున్నాయి. వాటి ఇంప్లిమెంటేషన్ మీద, నిధుల మోనిటర్ మీద, స్టాఫింగ్ ప్యాటర్న్ మీద ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ మీద హౌస్ కమిటీ వేయమని మనవి చేస్తున్నాను.

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

స్టాఫ్ ప్యాటర్న్‌లో కూడా నెగ్లెక్టు జరుగుతున్నది. 100 మంది ఇంజనీర్లు కూడా అక్కడ లేరు. కనీసం ప్రభుత్వం వాహనాలను కూడా యివ్వలేదు. ఎస్.ఇ.లు 5గురు, 2 చీఫ్ ఇంజనీర్లు, 50 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 150 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఖాళీలను ఏండ్ల తరబడిగా వుంచడం జరిగింది. ఆరువందల కోట్ల రూపాయల ప్రాజెక్టు మూడు సంవత్సరాలలో ఇంప్లిమెంట్ చేయడానికి ల్యాండ్ డిస్‌ప్యూట్స్ సెటిల్ చెయ్యరు. క్లెయిమ్స్ సెటిల్ చెయ్యరు. వాటరింగ్ సెటిల్ చెయ్యరు. డిజైన్ అప్రూవ్ చేయలేదు. ఏ దిశలో చూసినా సిస్టిమేటిక్‌గా నడుస్తుందని అనుకోవడం లేదు. ఈ రకంగా

కుంటుపడడం డెలిబరేట్‌గా కనిపిస్తుంది. ఫండ్స్ ల్యాప్స్ కావాలని, ఆ తరువాత మరొకవైపు మరలించడానికి ప్రభుత్వం ఈరకంగా చేస్తుంది అని మనవి చేస్తున్నాను. దీని విషయంగా సమగ్ర నివేదిక ఈ హౌస్ ముందు పెట్టాలి, లేకపోతే, న్యాయంగా ఈ ప్రాజెక్టు 1993 లో ఇంప్లిమెంట్ చేయవలసి ఉండగా, 19వ ప్రణాళికకు తీసుకుపోయే పరిస్థితికి వస్తున్నది. సమగ్ర నివేదిక యివ్వనిదే మేము సాటిస్ఫై కాము నాకు అవకాశం యిస్తే దీనికి సంబంధించిన వివరాలు ముఖ్యమంత్రిగారి ముందు పెడతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు పార్టీకి ఒకరికి యిస్తాను. తరువాత పేర్లు వ్రాశారు. ఏ పార్టీ ముందు వుంటే ఆ పార్టీకి యివ్వడం జరుగుతుంది.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు (బద్వేల్):- అధ్యక్షా, ఈ ఎస్.ఆర్.బి.సి. ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టులు మనకు తెలుసు. దుర్భిక్ష ప్రాంతం అయిన రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు అభివృద్ధి కార్యక్రమం తీసుకువచ్చేభాగంగా వరల్డ్ బ్యాంక్ సహాయంతో తీసుకున్న ప్రాజెక్టులు యివి. ఇది చాలా దురదృష్టం. దుర్భిక్షప్రాంతాలను బాగుచేస్తామనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకున్న చర్యలకు అనేక రకమైన విఘాతాలు కలుగుతున్నాయి. 1987-88 లో తీసుకున్న ప్యాకేజీలు కంట్రాక్టర్లకు ఫైనలైజ్ చేసిన తరువాత ప్రభుత్వం వాళ్లకు తీసుకున్న నిర్ణయం మొబిలైజేషన్ ఎడ్వాన్సెస్ అన్నీ యిచ్చి, యాక్చుయల్ సైట్ హ్యాండెడ్ఓవర్ చేయడంలో వచ్చిన ప్రాబ్లమ్ కాని, ప్యాకేజీకు సంబంధించిన ప్రాబ్లమ్ కానీ, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఎక్స్‌పెస్ చేసిన తరువాత డిపార్ట్ మెంట్‌కు సంబంధించిన డిస్‌ప్యూట్స్ కన్సిడర్ చేసి గవర్నమెంట్‌కు పంపితే దాదాపు 2 సంవత్సరాల కాలంలో ఇప్పటికి కూడా సరైన నిర్ణయం తీసుకోకుండా, ఈనాడు ప్రోగ్రెస్ ఆఫ్ వర్క్ తక్కువగా ఉంది కాబట్టి కంట్రాక్టర్ల టెండర్సు టెర్మినేట్ చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో సరైన విధంగాలేదని మనవి చేస్తున్నాను. మీకు తెలుసు. ఈ టెండర్స్ ఒకవేళ క్యాన్సిల్ చేస్తే, ప్రభుత్వం దీనిని తీసుకుంటే, రాబోయే టెండర్స్‌కు 1991-92కు మళ్లీ టెండర్స్ పిలిచేదానికి ఎస్.ఎస్.ఆర్ రూల్స్ ప్రకారం ఎంత యివ్వాలి, ఎంత పర్సంటేజ్ పెరిగింది అన్నది ఆలోచించవలసిన విషయం. యిస్తే, వేరే కంట్రాక్టర్సు వస్తారా? ప్రీ క్వాలిఫై టెండర్లు ఉండాలి. వాళ్లు తీసుకోవాలి. దానికి తోడు ఈనాడు ఏవైతే ప్రాబ్లమ్స్ వున్నాయో సెటిల్ చేయకుండానే వేరే టెండర్సు, వేరే కంట్రాక్టర్సు వచ్చి చేయగలిగింది ఆ ప్రాంతంలో ఏమీ ఉండదు. పోనీ, యీ టెండర్సు క్యాన్సల్ చేసిన వెంటనే ఆ ప్రాజెక్టుల పనులు చేపట్టడానికి వీలు వుందా అంటే they will go for legal settlement ఈ సబ్జెక్ట్‌ను హైకోర్టు, సుప్రీంకోర్టులకు తీసుకువెళ్లి కనీసం అయిదారు సంవత్సరాల కాలాన్ని హరించే దానికి అవకాశం వుంటుంది. ఈ అయిదారు సంవత్సరాల కాలము అభివృద్ధి కార్యక్రమాలన్నీ యీ దుర్భిక్ష ప్రాంతాలలో నిలబడి పోవలసిందేనా? ఈ అయిదారు సంవత్సరాల తరువాత మరల టెండర్సు పిలిస్తే అప్పటికి ఎస్.ఎస్.ఆర్. రేట్సు ఎంత పెరుగుతాయనేది ప్రభుత్వం ఆలోచించవలసి వుంటుంది. కాంట్రాక్టర్సుకు ఇచ్చిన

తరువాత వారు చెప్పిన డిస్ప్యూట్స్‌ను ఒక్కటి అంటే ఒక్కటి కూడా మనం నిర్ణయం చేయకుండా, వాటి మీద డెసిషను తీసుకోకుండా, రెండు సంవత్సరాలలో మనము తీసుకోవలసిన చర్య తీసుకోకుండా కేవలం వారి ప్రోగ్రెస్ ఆఫ్ వర్క్ బాగా లేదని టెండర్స్ క్యాన్సల్ చేస్తామనడం సబబు అయిన కార్యక్రమం కాదు. దయచేసి యీ విషయములో ప్రభుత్వం సరైన నిర్ణయము తీసుకొని యీ కార్యక్రమాలను తప్పకుండా యిదే కాంట్రాక్టర్ల ద్వారా వీలైనంత స్పీడ్‌గా చేయించాలి. ఏ ఇండివిడ్యువల్ అయినా సరైన పని చేయకపోతే అతని మీద పీనల్ యాక్షను తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు. అది గాకుండా హోల్‌సేల్‌గా మొత్తం ప్యాకేజెస్‌ను రద్దు చేస్తాం, యీ డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ నిలిచిపోవాలంటే అది ఒప్పుకోడానికి వీలు లేదు. పోనీ, యీ ప్రభుత్వములో 1990-91 లో ఏమి రేట్సు వున్నవి? ఇప్పుడు తీసుకున్న దాని ప్రకారం చూస్తే యీ ప్రాబ్లమ్స్ ఎన్ని సెటిల్ చేశాము? చెబుతాను. ఎస్.ఆర్.ఎస్.పి.లో the problems are common except the lining. In these packages some of the works are passing through villages, and the H.T. Lines are crossing the canal and the A.P.S.E.B., has taken a Stay in the High Court not to take any work in the H.T. Line. The villagers totally stopped the work because the land acquisition is a problem. The K.C. Canal water was released which caused abnormal seepage of water, thus affecting the progress. యీ రకమైనటువంటి ప్రాబ్లమ్స్ అన్ని అక్కడ పెట్టి కాంట్రాక్టర్స్ పని చేయడం లేదు గాబట్టి పనులు క్యాన్సల్ చేస్తామని చెబితే ఎంత సబబుగా వుంది? ఈ సమస్యలు సెటిల్ చేశారా? ఎ.పి.ఎస్.ఇ.బి. వారు కోర్టుకు పోతే కోర్టులో నుండి వారిని విత్‌డ్రా చేయించారా? లేదు. ల్యాండ్ ఎక్విజిషన్ ఎమౌంట్ ఏమైనా పే చేశారా ప్రభుత్వం నుండి? లేదు. పోనీ, కె.సి. కెనాల్ వాటరు స్టాప్ చేస్తే మనము ఒప్పుకుంటామా? ఒప్పుకోము. ఇవి అన్ని ఇట్లాగే వుండాలా, కాంట్రాక్టర్లు వర్క్ చేయాలి. కాంట్రాక్టరు వర్క్ చేయడానికి మనము వారికి అవకాశము కల్పించము. కాని కాంట్రాక్టరు వర్క్ చేయలేదు గాబట్టి క్యాన్సల్ చేస్తామని చెప్పడం చాలా దారుణమైనటువంటి విషయము. అది క్యాన్సల్ చేస్తే దారుణమైనటువంటి పరిణామాలు ఏర్పడుతాయని యీ సభ ముఖంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే, రాక రాక మాప్రాంతాలకు ఒక అవకాశం వచ్చింది. అటు రాయలసీమ ప్రాంతానికి అయితేనేమి, యిటు తెలంగాణ ప్రాంతానికి అయితేనేమి ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమము చేపట్టడానికి అవకాశం వచ్చింది. ఆ అభివృద్ధి కార్యక్రమాలు నిలబడిపోయే విధంగా ఏదో మిషతో తీసుకుపోతే ఎట్లా? తద్వారా ప్రభుత్వానికి ఏమైనా లాభం వుందా? ఆల్‌రైట్, మనము నిలబెట్టేస్తాం, క్యాన్సల్ చేద్దాము యీ టెండర్స్ అన్ని

If you are going to save atleast a single pie, we are also going to loose crores and crores of rupees. It is not going to be in any way, useful to the Government. ఎందుకంటే లీగల్ యింప్లికేషన్స్ చెబుతాను.. సింగిల్ ఎగ్జాంపుల్ చెబుతాను. For example one tender of S.R.S.P. from KM. 250.360 to 264 KM gone to the Court and the case is in the Court for the last five years. It has not come up. ఇట్లా తీసుకుంటూ పోతే మొత్తము యీ టెండర్స్‌ను కనీసం రాబోయే పది సంవత్సరాలలో కూడ కన్‌ఫర్మ్ చేయలేము. ప్రాబ్లమ్స్ ఏమిటి? ఎట్లా వాటిని సార్ట్ అవుట్ చేయాలంటే I suggest to the Government that panel of experts, C.Es. to decide economic and legal affairs of the first set of contractors. And I also request the Government to initiate settlement with the contractors on reasonable terms by obtaining individual and collective representations. Forming of the Sub-Committee or a Cabinet Committee-batch-wise to discuss and sort out the issues and problems, pertaining to the utilisation of the World Bank accounts and settlement of contractors. These are the things which are to be settled. I request the Hon'ble Speaker to come to the rescue of those areas and direct the Government not to cancel these tenders and allow its developmental activities to go ahead in these areas I thank you very much Sir.

శ్రీ యం. రాఘుమారెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలు అది నుండి వెనుకబడిన ప్రాంతాలు. ముఖ్యంగా తెలంగాణాలో 40 లక్షల హెక్టార్లకు నీళ్ళు యిస్తామనే ఒక కార్యక్రమం వుంటే 12 లక్షలకు మాత్రమే రావడం జరిగింది అన్ని ప్రాజక్టులను కలుసుకుంటే - అప్పుడే కుదింపు చేయడం జరిగింది. క్రమ క్రమేణ, ఎక్కడైనా ఒక ప్రాజక్టు లాభం జరిగేది వుంటే దానిని ఏ విధంగా కుదింపు చేయాలి, ఏ విధంగా ఆ ప్రాంత ప్రజలకు నష్టం చేయాలి అనేది చాలా కాలం నుండి వస్తున్న ఆనవాయితీ అని యీ సందర్భంగా చెప్పక తప్పదు. రాయలసీమకు సంబంధించినటువంటి ఎస్.ఆర్.బి.సి. క్రింద 65 వేల హెక్టార్లకు, తెలంగాణాకు సంబంధించిన ఎస్.ఎస్.ఆర్.లో లక్షా 65 వేల హెక్టార్లు ఒకటి, లక్షా 63 వేల హెక్టార్లు ఒకటి, మోడర్నయిజేషన్ క్రింద దాదాపు 7,773 మిలియన్స్‌రూపాయలు ఖర్చు చేస్తామని వరల్డ్ బ్యాంక్ స్కీం వేశారు. 87లో టెండర్సు వేస్తే 91 వస్తే, 23 పర్సంటు, 30 పర్సంటు, 35 పర్సంటు వర్కు జరగడానికి కారణం ఏమిటి? ఎవరిది తప్పు? అసలు బాధ్యత ఎవరిది?

రెడ్‌టేపిజం అఫిషియల్స్‌లో వుండి యిబ్బందుల వల్ల కాంట్రాక్టర్సు చేయలేకపోయారా? లేకపోతే కాంట్రాక్టర్ల తప్పా? నిన్న గాక మొన్న మన ముఖ్యమంత్రిగారు 300 పర్సంటు ఎక్సస్, 200 పర్సంటు ఎక్సస్, 123 పర్సంటు ఎక్సస్‌కు యిచ్చినటువంటి వరల్డ్ బ్యాంక్ టెండర్సు వున్నవి. ఇక్కడ పది పర్సంటుకే వారు పోయారు, ఎన్ని యిబ్బందులు వున్నవో వారు చెబుతున్నారు. మేము కాంట్రాక్టర్సును స్పేడ్ చేయడం లేదు. ఎక్కడ లేకూనా వుంది? ఎందుకు రెవ్యూ చేయడం లేదు? ఎవరు బాధ్యులు? వారు అడిగిన క్లేయిమ్స్ ఏమిటి? వారికి వున్న యిబ్బంది ఏమిటి? వారికి ప్రొక్లేన్ లాంటి మిషన్స్ యిచ్చామన్నారు. ఆ కంపెనీ వాడు ఎన్ని రోజులకు యిచ్చాడు? దాని కెపాసిటి ఎంత? ఆ రోజు ఎంత చేస్తామన్నారు ఒరిజినల్ ఎగ్రిమెంటులో, యీ రోజు పర్ డే ఎంత చేస్తున్నది అనేది మా అందరికి చూపిస్తే సరిపోతుంది ఎగ్జిబిషన్ చేసి - నిజంగా యిచ్చిన మెకానిజం ఆ విధంగా పని చేస్తుందా లేదా అనేది తెలుస్తుంది. దీనికి బాధ్యులు ఎవరు? ఏది ఏమైనా యివాళ ఎస్.ఆర్.పి. ప్రాజెక్టు, శ్రీశైలం రైట్ కెనాల్ తొందరగా కావడం లేదు. బాధ్యులు ఎవరో అని ఏదో చెబితే ఎట్లా? దురదృష్టం, యీ పోర్ట్‌ఫోలియో ముఖ్యమంత్రి గారి దగ్గర వుంది. వారి వద్ద వుంటే మేము తప్పు అనడం లేదు. కాని వారు దాని విషయమై కాన్‌సెంట్రేట్ చేసి సరిగా చూసి, పని చేసే టైము వారికి దొరకదు. నేను వ్యక్తిగతముగా అనడం లేదు. వారికి టైము దొరకదు. ఇక్కడ అసెంబ్లీలో క్వశ్చన్ వచ్చినప్పుడు ఒక మంత్రి గారు వేరే సమయములో యింకొకరు వుంటే, అసలు ఆ సబ్జెక్టును చూసేది ఎవరో తెలియని పరిస్థితి వుంటే యీ యిబ్బంది తొలిగేది ఎప్పుడు? యిన్ టైములో ప్రాజక్టులు పూర్తి అయ్యేది ఎట్లా? కాబట్టి ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. తొందరగా చేయాలి. పోతే యీ టెండర్సు క్యాన్సల్ చేసి కొత్త వారిని పిలుస్తున్నారనే వార్త విన్నాము. ఒకవేళ యీ టెండర్సును క్యాన్సల్ చేస్తే కొత్త టెండర్సు వస్తే అదే రేటుకు చేయిస్తారా? లేకపోతే వరల్డ్ బ్యాంకు టెండర్సులో మొన్నటి విధంగా లాలూచీ పడే ప్రయత్నం ఏమైనా వుంటుందా?

మిస్టర్ స్పీకర్:- అనవసరమైన కాంప్లికేషన్సు క్రియేట్ చేయకండి, హౌస్‌ను ఎందుకు ప్రొవోక్ చేస్తారు?

శ్రీ యం. రఘుమారెడ్డి:- అయ్యా, మేము ఏమి మాట్లాడాలో మాకు తెలుసు. మీ వద్ద లెస్సన్స్ నేర్చుకోవలసిన అవసరం మాకు లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తెలిస్తే అవి ఎత్తరు. హౌస్‌ను ప్రొవోక్ చేయడమెందుకు?

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఏదైనా అన్‌పార్లమెంటరీగా మాట్లాడితే తీసివేయండి. ఆ హక్కు మీకు వుంది. మేము ఏమి మాట్లాడాలో మీరు చెబితే మేము ఎందుకు? అందుకని

చెబుతున్నాను. వారి వుద్దేశము ఏమిటో బయటకు రావాలి. దానితోపాటు, యీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, యీ తెలంగాణ ప్రజల పైన మక్కువ వుంటే యీ ప్రాజెక్టులను తొందరగా చేయాలంటే – నేను చెబుతున్నాను – వెంటనే అందరు అపోజిషన్ లీడర్సును, ఆఫీసర్సును పిలవండి. ఎందుకు ఆగిపోయింది, ఎందుకు పని జరగడం లేదు, కాంట్రాక్టర్సుకు వున్నయిబ్బంది ఏమిటి? ప్రభుత్వం పెట్టే యిబ్బంది ఏమిటి? అన్ని తెలుసుకోండి. సాధ్యమైనంత తొందరలో మీ ఛాంబరులో పిలువండి, రేపు కాకపోతే ఎల్లుండి పిలువండి, ఇది ఎడ్జర్న్ అయ్యే లోపల పిలిచి దానిలో వున్న సాధకబాధకాలను పరిశీలించి తొందరగా యివి జరిగేట్లు చూడండి. కాకపోతే ఏదో పేపర్లమీద ఇష్టం వచ్చి -00 నట్లు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు. ఇప్పుడే శ్రీ జగపతిరావుగారు చెప్పారు – సంవత్సరానికి వెయ్యి కోట్లు నష్టం జరుగుతున్నదని. ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి కావద్దా ఈ ప్రాంతానికి న్యాయం జరగవద్దా, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి జరగవద్దా? సత్వరంగా చేయవద్దా? ఎందుకు ఈ సవతితల్లి ప్రేమ - అని అడుగుతున్నాను. సాధ్యమైనంత తొందరలో దీనికి ప్రత్యేకంగా ఒక కమిటీవేసి నిర్ణయం తీసుకోండి. ప్రతి పక్షాలమీద నమ్మకం ఉంటే ఈ సెషను అయ్యేలోపల ఒక మీటింగు పిలవండి. దానికి కాంట్రాక్టర్సును పిలవండి, ఆఫీసర్సను పిలవండి. ఎందుకు ఇబ్బందులు ఉన్నాయి, ఏమి ఇబ్బందులు ఉన్నాయి అని అడిగి తెలుసుకోవచ్చు. ఈమధ్య ఇచ్చిన టెండర్లకు, ఇప్పటికి ఎస్కలేషన్ ఆఫ్ రేట్సు 58% ఉంది. ఎస్టిమేటెడ్ రేట్సుకు వారికి ఇవ్వండి. మీరు కొత్తగా ఇచ్చినట్లు 130%, 200% వీరికి ఇవ్వవలసిన అవసరం లేదు. ఆ రేట్సుకు అయినా వారికి ఇచ్చి చేయించండి. సాధ్యమైనంత తొందరలో ఇది చేయించడానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం దురుద్దేశంతో ఇది క్యాన్సిలుచేస్తే మళ్ళీ దీనికన్నా ఎంత ఎక్కువ వస్తుందో దానికి బాధ్యులు ఎవరనే విషయం కూడా ఆలోచించాలని, సాధ్యమైనంత తొందరలో ఈ వర్కు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టరు టి. రాజేశ్వరరావు:– అధ్యక్షా, ఇప్పుడు కొన్ని విషయాలు మాట్లాడే టప్పుడు ప్రాంతీయతత్వం, లేనిపోని టెన్షను, ఇది అది అనుకునే ప్రమాదం ఉంది. అయినా విషయాలు చెప్పకతప్పదు. తెలంగాణా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసారు, తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని మేము అనడానికి శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఒక మచ్చు తునక. ఎందుకంటే 26 లక్షల ఎకరాల కోసం దీనిని రూపొందించారు. దానిని 16 లక్షల ఎకరాలకు కుదించారు. కుదించి అయినా సమయానుకూలంగా పని చేసారా అంటే దానిలో నీరు లేదని లేకపోతే ఇంకేదో అని డ్రాగ్అన్ చేసి 200 టి.ఎమ్.సి నీరు మాత్రమే ఉందని 16 లక్షల ఎకరాలకు మాత్రమే అది వినియోగం అవుతుందని, దానిని రెండుగా విభజించి ఫస్టు ఫేజు, సెకండు ఫేజు అని చేసారు. ఫస్టు ఫేజు 10 లక్షల ఎకరాలు, సెకండు ఫేజు 6 లక్షల ఎకరాలు అని, దానిలో ఎవైలబిలిటీ ఆఫ్ వాటరునుబట్టి ఫస్టు ఫేజుకుమాత్రమే పర్మిషను ఇచ్చారు. అంటె 26 లక్షల ఎకరాలకు మొదట రూపొందిస్తే దానిని 10 లక్షల ఎకరాలకు కుదించారు. కుదించి ఈవేళ 20, 30 సంవత్సరాలు అయిన తరువాత

దానిక్రింద అయ్యే సాగుబాటు 3 లక్షల ఎకరాలు మాత్రమే. ఇది అన్యాయం కాదా? 20, 30 సంవత్సరాల క్రితం ప్రారంభించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టుతో, శ్రీశైలం ప్రాజెక్టుతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ఈవేళ ఏమాత్రం అభివృద్ధికి నోచుకోక 3 లక్షల ఎకరాలకు పరిమితం అయిందంటే ఇంతకన్నా అన్యాయం ఏమి ఉంటుంది? ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వం వారికి ఇష్టం వచ్చిన ప్రాజెక్టును ప్రారంభించడం, అంతకుముందు మొదలు పెట్టిన ప్రాజెక్టును ప్రక్కకు పెట్టివేయడం, నిధులు సరిగా ఇవ్వకపోవడం జరుగుతూ వస్తున్నది. మేము అన్యాయానికి గురి అవుతున్నామని అంటే ప్రాంతీయతత్వం అని లేకపోతే లేనిపోని విషయాలు చెప్పి రెచ్చగొడుతున్నారు అనే ప్రమాదం ఉంది. మేము ప్రాంతీయతత్వంతో లేకపోతే తెలంగాణా గురించి మాట్లాడాలనే ఉద్దేశం కాదు. ఎంత క్లియర్ కట్‌గా కావాలని ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యం చేసారనే విషయం సభ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకొని రావాలనే ఉద్దేశంతో మనవిచేస్తున్నాను. మొదటి ఫేజు క్రింద 10 లక్షల ఎకరాలు అన్నారు. ఈ మొత్తం ప్రాజెక్టు కాస్టు 650 కోట్లు అని మొదట అన్నారు. ఇప్పటికి 500 కోట్లు ఖర్చు పెట్టారు. ఈవేళ పరిస్థితి ఏమిటి? ఎస్కలేషనుతో వెయ్యి కోట్లకు పోయింది. 450 కోట్లు ఇంకా అయితేనే కాని ఫస్టు ఫేజు పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ప్రతి సంవత్సరం 40, 45 కోట్లు కేటాయించడం జరుగుతున్నది దానిలో ఎక్కువ భాగం జీతాలకు అవుతున్నది. ఏమాత్రం అభివృద్ధి లేదు. మన ప్రభుత్వం సరిగా అర్థం చేసుకోకుండా, అవగాహన లేకుండా చేస్తున్నది. ప్రపంచ బ్యాంకు మాత్రం సరిగా అవగాహన చేసుకున్నది. ప్రపంచ బ్యాంకు ఈ ప్రాజెక్టు వయబుల్ ప్రాజెక్టు అని అవగాహన చేసుకున్నది.

(ముఖ్యమంత్రిగారు సభనుంచి బైటకు వెళ్ళిరి)

అధ్యక్షా, చీఫ్ మినిష్టరుగారు వెళ్ళిపోతున్నారు, వారు ఉంటే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను నోట్ చేసుకొంటున్నాను. నేను అంతా విని జవాబు చెబుతాను.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- మా ఆవేదన చెబుతున్నాము. ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుంటుంది. 650 కోట్లు ఖర్చు పెట్టాలని అనుకుంటే ఇప్పటికి 500 కోట్లకు పైన ఖర్చు అయింది. ప్రపంచ బ్యాంకు దీనికి లోను మంజూరు ఇస్తే దానిని సరిగా వినియోగించుకునే పరిస్థితులలో లేము. ప్రపంచ బ్యాంకు మొదట డబ్బు ఇవ్వరు. మొదట మనం ఖర్చు చేయాలి. చేస్తే తరువాత వారు రీఎంబర్సు చేస్తారు. మనం ఖర్చు చేయడానికి ప్రభుత్వం సఫిషియంటు ఫండ్సు ప్రొవైడ్ చేయడం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అనగానే 35 కోట్లు, 40 కోట్లు. సఫిషియంటు ఫండ్సు ప్రొవైడ్‌చేసి వర్కు ఎగ్జిక్యూట్ అయితే దానిమీద రీఎంబర్సు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ అవకాశాన్ని

కూడా ఈ ప్రభుత్వం వినియోగించుకోవడం లేదు. గత ప్రభుత్వం కూడా ఇదే వైఖరి అవలంభించింది ఈ ప్రాజెక్టు విషయంలో. గత తెలుగు దేశం ప్రభుత్వం కూడా ఇంచు మించు ఇదే వైఖరి అవలంభించింది. ప్రపంచ బ్యాంకు కొన్ని ప్యాకేజెస్ నిర్ణయించింది. ఇంతవరకు 10 ప్యాకెజెస్ నిర్ణయం అయినాయి. 10 ప్యాకెజెస్‌లో 7 ఒకసారి, 3 ఒకసారి టెండర్లు అయినాయి. 7 ప్యాకెజెస్ 1988లో రూపొందించారు. వాటిని ఏరకంగా రూపొందించార్లో, ఏరకంగా టెండర్లు అయినాయో పెద్దలు చెప్పారు. ఆ 7లో ఒకటి కోర్టులో ఉంది. 25 డిఫరెన్సు వచ్చిందని. ఆ డిఫరెన్సు ఏమిటంటే – కాంట్రాక్టరు దిద్దాడని గవర్నమెంటు అంటుంది. కాంట్రాక్టరు టెండరు బాక్సులో వేసిన తరువాత అధికారులతో లాలూచీ పడి టెండరు బాక్సునుంచి టెండరు షెడ్యూలు తీసి దానిని మళ్ళీ దిద్ది టెండరు బాక్సులో వేసాడని డిపార్టుమెంటు అంటున్నది. అంటే టెండరు బాక్సులోనుంచి టెండరు షెడ్యూలు ఎలాగ కాంట్రాక్టరు తీసారు, ఎలాగా దిద్దారు అని ప్రభుత్వానికి, డిపార్టుమెంటుకు సరైన అవగాహన లేదు. కాంట్రాక్టరు కోర్టుకు పోయాడు. నేను అంతకు ముందే వేసాను, నేను తరువాత దిద్దలేదని కాంట్రాక్టరు కోర్టుకు పోయాడు. 3 సంవత్సరాలనుంచి కోర్టులో పెండింగులో ఉంది. గవర్నమెంటు వకీలు కాని, ప్రభుత్వం కాని – ఎవరూ దానిమీద శ్రద్ధ చూపడం లేదు. దానిని సెటిల్ చేయడానికి ఎవరూ చొరవ తీసుకోవడం లేదు. ఈ మూడు సంవత్సరాలలో 10 మంది చీఫ్ ఇంజనీర్లు మారారు. ఎప్పుడు ఫుల్ ఫ్లెడ్జిడు చీఫ్ ఇంజనీర్లు లేరు. ఒకదానికి ఫుల్ ఛార్జి ఉంటే ఆయనకు 3, 4 అడిషనల్ ఛార్జీలు ఇవ్వడం జరుగుతున్నది. అడిషనల్ ఛార్జి ఉన్న చీఫ్ ఇంజనీరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చీఫ్ ఇంజనీరుగా ఉంటారు. ఆయనకు ఇంటెరెస్టు ఏమి ఉంటుంది? 2, 3 మాసాలలో రిటైర్ అయ్యే వారిని చీఫ్ ఇంజనీరుగా వేస్తున్నారు. ఈ రిటైర్ అయ్యేముందు 2, 3 మాసాలముందు ఏ ఇంటెరెస్టు లేక ఎప్పుడు రిటైర్ అవుతామా, నాకు ఎప్పుడు పెన్షను వస్తుంది, పెన్షను ఫారము ఎప్పుడు సబ్‌మిట్ చేస్తానా అనే ఆలోచన ఉన్న వ్యక్తి చీఫ్ ఇంజనీరుగా ఉంటారు. ఆయనకు ఇంటెరెస్టు లేక ఒక ప్యాకేజి కోర్టులో ఉంది. 7వ ప్యాకేజి అధికారుల నిర్లక్ష్యంతో కోర్టులో పెండింగు ఉంది. మిగిలిన 6 ప్యాకేజెస్‌కు అప్పుడు కాంట్రాక్టర్లు లెస్ వేసారు. అప్పుడు పెట్టిన నిబంధనలు సరిగా లేక, ప్రభుత్వానికి, ప్రపంచ బ్యాంకుకు, కాంట్రాక్టర్లకు మధ్య సమన్వయం లేక మొదటిసారి ప్రపంచ బ్యాంకు టెండర్లు వేయడంలో కాంట్రాక్టర్లకు సరిగా ఆలోచన లేక అవగాహన లేక కొంతమంది లెస్ వేసారు. ఫస్టు టైము వరల్డ్ బ్యాంకు లోనుకు సంబంధించిన టెండర్లు అవగాహన లేక వేశారు. వారు పెట్టినటువంటి కండిషన్సు భరించ లేక 15 పర్సంటు ఎక్సెస్ భరించలేక పారిపోయారు. వర్కు జరగడం లేదు. పిలిచి కంట్రాక్టర్లను కూర్చోబెట్టి అఫిషియల్స్ వారితో డిస్కస్ చేసి టెండర్లు సెటిల్ చేయాలి. ఆరు టెండర్లు సెటిల్ కాలేదు. 9, 10 పేకేజ్సు సెటిల్ చేశారు. వీటి మీద ఎక్సెస్ ఉంది. వీటిని సెటిల్ చేశారు. వీటిని ప్రభుత్వ అధికారులు 9, 10 టెండర్లు సెటిల్ చేశారు. ఆరు టెండర్లు యిప్పటికి పెండింగులో ఉన్నాయి. ఒకవేళ ఆ టెండర్లు పూర్తి అయి యిప్పటివరకు పని పూర్తి అయినట్లయితే — సుమారుగా ఒక లక్షా యాభై వేల

యకరాలు సాగులోనికి వచ్చేది. 300 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యము పండేది. యిది క్రైమ్. యిది చాలానెగ్లిజెన్సు అని నేను మనవి చేస్తున్నాను. నాకైతే అనుభవం లేదు. చెబుతారు — తిరుపతిలో నాయీ బ్రాహ్మణులు క్షవరం చేస్తూ ఉంటారు. పూర్తిగా క్షవరం చేయరు వారు. ఒకరికి కొంత ఒకరికి కొంత చేసి మరల తిరిగి చేస్తారు. అట్లా గయితే ఎవరి దగ్గరకు వెళ్లరు వీరి దగ్గరే చేయించుకోవలసి ఉంటుందని. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వములో ఈ పరిస్థితి ఉంది. ఒక ప్రాంతము వారికి తృప్తి పరచడం కోసము కొంచెము డబ్బు కేటాయించడం జరుగుతున్నది. ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల పొటెన్షియా లిటి పెంచడానికి అదే విధముగా ఆయకట్టు డెవలప్ చేసే దాంట్లోను కేటాయించడం లేదు. ఓట్ల కొరకు, ఫలానా ప్రాంతము వారి తృప్తి కొరకు కేటయింపులు జరుగుతూ ఉంటాయి. వరల్డ్ బ్యాంకు యిచ్చినటువంటి ఎమౌంట్ 500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలి. కాలువలు పూర్తి అయ్యాయికానియిప్పటికి కొన్ని డిస్ట్రిబ్యూటరీస్ పూర్తి కాలేదు. గతములో రవీంద్రారెడ్డిగారు యిదే హౌస్‌లో హామీ యిచ్చారు. తొందరలో పూర్తి చేయిస్తానని. ఒక మీటింగు ఏర్పాటు చేస్తానని, ప్రతిపక్షనాయకులను పిలిచి ఆఫీసర్సుకు కూర్చొబెట్టి వీటి విషయంలో సెటిల్ చేస్తాననే మాట చెప్పారు. కాని వారు ఆ హామీని నిల బెట్టుకోలేదు. ఆరు టెండర్సుకు సంబంధించిన కంట్రాక్టర్సు పిలిపించి వారితో సంప్రతించి అవసరమైతే ప్రతిపక్ష నాయకులను పిలిపించి అందరూ కూర్చుని చర్చించి ఒక అవగాహనకు వచ్చి పని చేయించినట్లయితే పని 3, 4 ఏండ్లలలో పూర్తి అయ్యేది. వరల్డ్ బ్యాంకు నిధులు ఉపయోగించలేదు. ఆ నిధులు యింతవరకు ఉపయోగించకపోతే కొత్త నిధులు రావు. ఆ కంట్రాక్టర్సును పిలిపించి ఆలోచనలు చేయవచ్చు. లేకపోతే 60 పర్సంటు, 70 పర్సంటు ఎక్సెస్ వేస్తారని అనుమానానికి తావు యివ్వవద్దు. పాత కంట్రాక్టర్సును పిలిపించి పని చేయించాలని కోరుతున్నాను. అందుకు తగిన చర్యలను తీసుకోవాలని ప్రాజెక్టును సత్వరంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని గట్టి హామీ యివ్వాలి. రోశయ్యగారు వారు చెప్పే సమాధానంలో ఈ హామీ యివ్వాలి. ఈ మధ్యన సోమశిల ప్రాజెక్టు విషయంలో శాసనసభలో గొడవ జరిగింది. మేనుకూడా అటువంటి గొడవ చేసే పరిస్థితులు కల్పించకుండా పని చేయించి ప్రాజెక్టు పూర్తి చేయించాలని కోరుతున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- 1967-72 మధ్యలో సిద్దారెడ్డిగారు యిదే శాఖకు మంత్రిగా ఉండగా — ఎన్ని ఏండ్లలో పూర్తి చేస్తారని నేను అడిగిన ప్రశ్నకు వారు యిదే శాసనసభలో చెప్పారు. నేను అప్పుడే చెప్పాను. మీరు చెప్పినటువంటి మాటలు చూస్తూ ఉంటే మా దొడ్డిలో పడిన ఎద్దు లేస్తే, నిరుడు పోయింది దొరికితే, మా అత్తగారు ఒకటి యిస్తే, ఆ షావుకారు ఒక దానికి అప్పు యిస్తే రెండు అరకలుకడతానని చెప్పినట్లుగా ఉందని చెప్పాను. యిది కొస వరకు వెళ్లేటట్టు కనపడడం లేదు. యిది ఎన్నేళ్లు

పడుతుందో నేను ఆనాడే చెప్పాను. పంచాయతీలలో పడింది యిప్పుడు. "ఇంజనీరు, కంట్రాక్టరు వెయ్యంకుళ్ళ కయ్యంలో తీర్పరు అయి లక్ష్మిందేవి తిరుగుతున్నది ముచ్చటగా" — అన్నట్లుగా పంచాయతీ పెరుగుతూ ఉంది. అట్లాగే — "ఈ సిమెంటు బదులు యిసుక జొరబడడం చూడలేక కడుపుమండి కాలువలు గంగలోకి దూకాయి — అన్నట్లుగా పని పూర్తి కాదు. పూర్తి అయినది నిలవదు. గతములో తెలుగుదేశం ప్రభుత్వం అధికారములోనికి వచ్చారు. వారు కూడా అశ్రద్ధ చేసుకుంటూ వచ్చారు. శ్రీరాంసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు విషయం ఏడది అక్కడే వొగెట్టి ఎల్లన యిల్లు అలక పెట్టినట్లుగా — అసలు మనం వనరుల ఉపయోగించకునే పరిస్థితిలో లేము. సకాలంలో ఆ ప్రాజెక్టులను పూర్తి చేయలేము. ఈ ఖర్చులు పెరిగిన కొద్దీ — ఎక్సకవేషన్ ఛార్జెస్ పెరిగిన కొద్దీ — డబ్బు చాలక వరల్డ్ బ్యాంకు చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చి వరల్డ్ బ్యాంకు, కంట్రాక్టర్సు, ఇంజనీర్సు వారి పంచాయతీలు పెరిగి అవి తెగక ఉంటూ ఉంటే ఈ బడ్జెట్ వందల కొలది, వేల కొలది కోట్ల రూపాయలకు పెరుగుతూ ఉన్నట్లు కనపడు తూంది. పెరిగి పెరిగి ఏమౌతుంది? నిన్ననే చెప్పినాను. తాడు అందక బావి పూడ్చే కాడక వచ్చింది. రెండవ దశ కత్తిరించి మొదట దశ అనే కాడికి వచ్చారు. 250 టి.యం.సి పోయి, 200 టి.యం.సి.కి 180 టి.యం.సి.కి, ఆఖరికి 170 టి.యం.సి. కాడికి వచ్చింది అంటే — నానాటికి తీసికట్టు నాగంబొట్లు — అన్నట్లుగా ఉంది, ఈ ప్రాజెక్టుల పరిస్థితి. ఆ ప్రాంతాలు అసలే కరువు ప్రాంతాలు... సిద్ధారెడ్డిగారు పోయిన తరువాత వెంగళరావుగారి ప్రభుత్వము వచ్చింది. నా పిరియడులో పూర్తి చేయిస్తానని ఆయన చెప్పారు. తరువాత చెన్నారెడ్డిగారు పిరియడు వచ్చింది, ఆయన పూర్తి చేయించలేదు, అంజయ్యగారు పిరియడు వచ్చింది, ఆయన నా పిరియడులో పూర్తి చేయించుతానని చెప్పారు. ఆయన పూర్తి చేయించలేదు. తరువాత భవనం వెంకట్రాంరెడ్డిగారు, ఆ తరువాత కోట్ల విజయభాస్కరరెడ్డిగారు వచ్చారు. వారి పిరియడులలో పూర్తి కాలేదు. ఆ తరువాత తెలుగుదేశం ప్రభుత్వము వచ్చింది. వారి పిరియడులో పూర్తి కాలేదు. మరల తిరిగి చెన్నారెడ్డిగారు వచ్చారు. చెన్నారెడ్డిగారు పోయినారు. తరువాత యిప్పుడు రోశయ్యగారు వచ్చినారు. యిప్పటి ముఖ్యమంత్రిగారు టైములో కూడా కావడం లేదు. యింతమంది మారుతున్నారు తప్ప — ఎంతమంది మారుతున్నా కాలువలు పూర్తి కావడం లేదు, ప్రాజెక్టులు పూర్తి కావడం లేదు. శ్రీశైలం పూర్తి కాలేదు, శ్రీరాంసాగర్ పూర్తి కాలేదు. చేసేది ఏమిటి? వాళ్ళ వాళ్ళ పంచాయతీలు, ఇంజనీర్ల పంచాయతీలు తప్పితే ఏమీ లేదు. యిదివరలో కన్‌స్ట్రక్షను కార్పోరేషను అని ఉండేది. అది కొంతవరకు ముందుకు వచ్చే పరిస్థితి ఉండేది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి ఆ కార్పోరేషనును రద్దు చేసింది. దానిని ఎందుకు రద్దు చేశారో తెలియదు. ఎవరు దాని చోట ఆ కార్పోరేషను ముందుకు వచ్చేది. దానిని తిరిగి ఏర్పాటు చేయమని మేము, కాంగ్రెసు మిత్రులము కోరాము. అప్పుడు కాంగ్రెసు మిత్రులు దానిని ఏర్పాటు చేయాలని కోరారు. వారు తిరిగి అధికారములోనికి వచ్చి రెండు సంవత్సరాలైనా, వీరు కూడా ఏర్పాటుచేయలేదు. అటులమక్క

ఆట అన్నారు. యిప్పుడు ఆ కార్పోరేషను లేని కారణంగా ముందుకు రావడానికి ఏ సంస్థ లేదు. ముందర కంట్రాక్టర్లు, ఇంజనీర్లు పంచాయతీ కాదండి. ఎంతకాలంలో మొదటి దశ పూర్తి చేస్తారు? రెండవ దశ ఎప్పుడు మొదలు పెడతారు? రెండవ దశ ఉన్నదా? ఉంటే ఎప్పుడు మొదలు పెడతారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? యిదివరలో సెంటర్‌లో ఒక మినిష్టరు గారు నీళ్ళు లేవు అన్నారు. శంకరానందగారు నీళ్ళు ఉన్నాయని, రెండవ దశ ఉన్నదని చెప్పారు. శ్రీశైలం కుడి కాలువ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎప్పటికి నీరు అందజేస్తారు? యిక ఎడమ కాలువ సంగతి చెప్పడానికి వీలు లేకుండా ఉంటున్నది. ఎడమ కాలువకు సంబంధించి 13 డివిజనులు పని చేస్తూ ఉంటే యిప్పుడు ఆరు డివిజనులే పని చేస్తున్నాయి. ఏడు డివిజన్లు క్లోజ్ చేసినారు. కేటాయింపులు చూస్తే 10 కోట్ల రూపాయల నుంచి 5 కోట్లకు చివరకు ఏమీ లేకుండా పోతున్నది. రాను రాను ప్రాజెక్టుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. రోశయ్యగారు ఇన్‌ఛార్జి మంత్రి. ఏమిటి బాధ్యత అని అడిగితే - కలెక్టివ్ రెస్పాన్సిబులిటీ మంత్రివర్గానిది అని అంటారు ఆయన. మీరు పూర్తి చేసి ఎన్ని యకరాలకు నీరు యివ్వగలుగుతారు? మీరు కేటాయించిన 360 కోట్ల రూపాయలు ఇరిగేషను పర్పస్ గురించి అయితే యిక్కడ అక్కడ ఈ ఎమౌంట్‌ను ఖర్చు పెట్టి ఎక్కడా లేకుండా చేస్తున్నారు. ఇది ఎట్లా పూర్తి అవుతుంది? వెనుకబడిన ప్రాంతాలయిన తెలంగాణా కాని, రాయలసీమ గానీ, మన రాష్ట్రములో వున్న అన్ని ప్రాంతాలలో వున్న వాటినన్నింటిని మీరు తీసుకోకపోతే, ప్రాంతీయ తత్వాన్ని మీరే లేవదీస్తున్నట్లు ప్రజలకు తెలిసిపోతుంది. ప్రజలను మరీ ఇబ్బంది పెట్టే పరిస్థితికి తీసుకొని రావద్దని మనవి చేస్తున్నాను. సభ్యులు ఇందాకా వివరంగా చెప్పారు. మీరు చేస్తున్న జాప్యము, కంట్రాక్టర్లకు ఇవ్వడంలో, పనులు జరగడంలో మీరు చేస్తున్న జాప్యము వల్ల ప్రభుత్వాల యొక్క అశ్రద్ధ అనేది కొట్టవచ్చినట్లు కనబడుతున్నది. సందేహించవలసిన అవసరం లేదు. ఇప్పటికయినా తక్షణమే పూర్తి చేయడానికి కరువు ప్రాంతాలకు ఏమి చేయబోతున్నారు? తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రాజెక్టు గురించి ఇంతవరకు మాట్లాడిన దాన్ని బట్టి చూస్తే, డబ్బు వుండే కూడా, 5 సంవత్సరాలకు ముందు ఈ ప్రాజెక్టుకు 510 కోట్లు మంజూరు అయినప్పటికి కూడా 5-6 సంవత్సరాలు గడచినా కూడా నేటి వరకు వంద కోట్లనో, 125 కోట్లనో ఖర్చు చేశారనేది అర్థమవుతున్నది. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వము ఎంత నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నదో మనకు స్పష్టంగా కనిపిస్తున్నది. దానికితోడుగా ఇంకా చూస్తే, ముఖ్యమంత్రిగారు ఎవరయితే ఈ పోర్ట్‌ఫోలియోను చూస్తున్నారో వారు, ఇంత పెద్ద ప్రాజెక్టు అయినప్పటికి, ఇంత నిర్లక్ష్యము జరుగుతూ వుంటే, ఈ ప్రాంతము యొక్క ప్రజలు ఆందోళన చేస్తున్నారనేది కూడా అర్థము చేసుకోకుండా, అందుకు ప్రయత్నము కూడా చేయకుండా, - రోశయ్యగారికి, ఏదో చెప్పి

దాటేసేయి అనిచెప్పి వారికి ఇక్కడకూర్చో బెట్టారుతప్ప, మరొకటి కనిపించలేదు. రోశయ్య గారు స్వతహాగా ఆలోచించి ఏవిధంగా ఆలోచించాలో చెప్పే స్థితిలో వారున్నారా అని అడుగు తున్నాను? వారికి పోర్ట్‌ఫోలియో లేదు. చెప్పమని అంటే ఏమి చెబుతారు? ఏవయినా నిర్ణయాలు తీసుకునే పరిస్థితిలో లేకపోయిరి. దీనిబట్టి చూస్తే మమ్ములను నిర్లక్ష్యము చేస్తున్నట్లుగా క్లియర్‌గా కనిపిస్తున్నది దానికి ఎలాటి అనుమానము అక్కరలేదు. ఈ ప్రభుత్వము డబ్బు వుండే, ఖర్చు చేయవలసిన అవసరము న్నాకూడా, ఖర్చు పెట్టక పోవడం కారణం ఏమి? తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రోశయ్యగారు 'తెలుగుదేశం దివాలా తీసింది. డబ్బులు లేవు, పనులు లేవు, పనులు జరుగవు ఏముందిక్కడ' అని అనేవారు. అయితే ఇప్పుడు ప్రపంచ బ్యాంకు వారిచ్చిన డబ్బు విపరీతంగా వుంది. ఖర్చు పెట్టలేకుండా వున్నారంటే, మీరు కావాలని ఖర్చు చేయలేకున్నారా? నిర్లక్ష్యమువల్ల ఖర్చు చేయలేకున్నారా? లేదా ఖర్చు పెట్టే యోగ్యత లేదా? లేక పాలించే అర్హత లేదా? అనేది అను మానము వేస్తున్నది. వారికి పోర్ట్‌ఫోలియో లేదు. ఇలాంటి పరిస్థితులలో ఎట్లా? ఏమిటి అనేది సమస్య. కంటాక్టర్లున్నారు. వారికి పనులు అప్పజెప్పారా? పనులను చేయిస్తున్నారా అంటే చేయించడం లేదు. పనులను ఆపివేయమని అంటున్నారు. కొత్త వారికి లేనిపోని వంద కండిషన్స్ పెట్టిన మూలాన వారికి పనులు ఇచ్చే పరిస్థితి లేకుండా పోతున్నది మొత్తం పైకి, ఈ ప్రాజెక్టు వున్నచోటనే వుండాలనియా మీ ఉద్దేశము? ముందుకు సాగకూడదనే దురభిప్రాయంతో వుందా ఈ ప్రభుత్వము? లేక అసమర్థులుగా వున్నారా అనేది మాకు అర్థము కాకుండా వుంది. అసలే ఈ ప్రాంతము వెనుకబడిన ప్రాంతము. మెట్ట ప్రాంతము. అసలు ఇక్కడ నీరు వుండీకూడా ఉపయోగించుకోలేని పరిస్థితి వుంటే, ఎంత దురదృష్టకరమో, ఎంత బాధాకరమో మీకు అర్థం కావడం లేదా? జగపతిరావుగారు చెప్పారు 618 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు మంజూరు చేస్తే, ఈ డబ్బును ఖర్చు చేయకపోతే, ప్రతి సంవత్సరం 3 కోట్ల రూపాయలు జుల్మానా చెల్లించవలసి వస్తున్నది అంటే దాదాపు రోజూ లక్ష రూపాయలు చెల్లిస్తున్నాము; ఈ పనిచేసుకోలేక ఇంత అయినప్పటికి కూడా, మనము స్పందించలేకపోతున్నామంటే, ఈ పని చేయలేకపోతున్నామంటే ఏమని అనుకోవాలి? ఇంతకు ముందు రాఘవరెడ్డిగారు చెప్పి నట్లుగా ఈ ప్రాంతాల యొక్క ప్రజానీకాన్ని రెచ్చగొడుతున్నారు. మీ పనులు మేము చేయడం లేదు మీరెందుకు వూరుకుంటున్నారు? ఏదో ఒక ఉద్యమాన్ని లేవదీయండి. మీరు బయటికిరండి, మీరు అసమర్థులుగా వున్నారు అనే విసురులు ప్రజానీకం మీద విసురుతున్నారనే అనుమానము మాకు కనిపిస్తున్నది ఇవన్ని దృష్టిలో పెట్టుకోకుండా మీరు చూస్తే, మీ ఉద్దేశము ఏమి? డబ్బు వుండి ఎందుకు పని చేయించడం లేదు? 5–6 సంవత్సరాలు గడచినా ఎందుకు పని చేయలేదు? కారణం ఏమి? ఇప్పుడయినా చేస్తారా? ఈ సందర్భంగా జగపతిరావుగారు హౌస్ కమిటీని అడిగారు. ఈ కమిటీల రిపోర్టులు నాకు తెలుసు కమిటీ రిపోర్టులను టేబుల్‌మీద పెడతారు. ఎవరు పెట్టారు? ఏమని పెట్టారు? అందులో ఏముందనేది ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. హౌస్ కమిటీల రిపోర్టుల

ప్పిన నాకేమాత్రం నమ్మకం లేదు. నేను ఇపుడు కోరేది లెజిస్లేటర్సుతో ఒక రివ్యూ కమిటీని ఆ ప్రాంతాలకు సంబంధించిన శాసన సభ్యులతో ప్రతి రెండు నెలలకొకసారి, డబ్బులు ఎంత ఖర్చు చేశారు? ఎంత పని జరిగింది? ఏవిధంగా చేస్తున్నారు? చేయకపోతే ఎందుకు చేయ లేదు? అనే విషయాలను కనుగొనడానికి ఒక పర్మనెంటు కమిటీని వేస్తారా అని అడుగు తున్నాను. మీరు చేయలేరు. కనీసము జరుగుతున్నదా లేదా తెలుసుకొనడానికి అలాంటి ఒక కమిటీని వేస్తే, నష్టము లేదు కదా? అలాంటి కమిటీని వేసి పనిని సక్రమంగా సాగించడానికి ప్రయత్నిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ.ఎం. ఓంకార్:- అధ్యక్షా, కాంట్రాక్టర్ల యొక్క ప్రయోజనాలను కాపాడడం కోసము ఈ సమస్యను లేవదీయడం లేదు. ప్రధానంగా మా ప్రాంతాలలో నీరు రావాలని, పైగా భారత దేశానికి విదేశాలిచ్చిన అప్పులను చెల్లించలేని డిఫాల్టర్‌గా అయింది. ప్రపంచ బ్యాంకు ఇచ్చిన సహాయాన్ని ఉపయోగించుకోలేనితనంగా మన రాష్ట్ర ప్రభుత్వముంది. ఆ అపవాదు పోవాలి. న్యాయంగా అందరికీ రావలసిన సదుపాయాలను రావాలనే ఉద్దేశముతో మేము దీన్ని తీసుకొని వచ్చాము. ఇందులో ఆరు ముఖ్యమైన పాయింట్స్ ఇమిడి వున్నాయి. అవి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువల గురించి గాని, ఎస్.ఆర్.సి.కి సంబంధించి గాని, ఇక్కడ 6 వర్క్సు, అక్కడ 5 వర్క్సు వున్నాయి. ఇందులో మొత్తం పాయింట్స్‌లో టెండరు కార్యక్రమాల మీద క్లాజ్ 34(1), క్లాజ్ 34(2) క్లాజ్ 34(3) ప్రకారం కూలీల రేట్లు పెరిగినప్పుడు, ఆ పెరుగుదలకు అనుగుణంగా కూలీల రేట్లు పెరగాలి. టెండర్లయిన తరువాత, మూడు సార్లు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వివిధ రకాల రేట్లను కాంట్రాక్టు లేబరుకు గానీ, మేస్త్రికిగాని రేట్లు పెంచారు. దానితోపాటు మామూలు కూలీ రేట్లను కూడా పెంచాలి. ఆ పెంపుదల 25 శాతం నుండి 35 శాతం వరకు పెంచారు. దాని ప్రకారం ఆటోమాటిక్‌గా వారికి ఆ రేట్లు ఇవ్వాలి. అయితే అవి ఇవ్వకుండా సంవత్సరాల తరబడి డిలే చేస్తున్నారు. అదేవిధంగా క్లాజ్ 34(4) క్రింద ఒక కొత్త పరిస్థితి ఏర్పడింది. ఉదాహరణకు – స్టీలు ధర టన్ను ఒక్కంటికి రు. 6,500లు వుంటే, అది వంద శాతం ఎక్కువ పెరిగింది. ఈ పెరిగిన స్టీలు ధర ఎక్కడ పెట్టాలి? ఏ క్లాజు క్రింద పెట్టాలి? ఏ క్లాజ్ క్రింద లేదా క్లాజ్ 34(4) క్రింద పెట్టాలా? మిగతా ధరలు పెరిగినప్పుడు కూలీల ధరలు పెంచాలి, ధరలు తరిగినప్పుడు తగ్గించాలనేది వుంది. స్టీలు దగ్గరకు వచ్చేటప్పటికి, ఆ ఐటం లేదు. అది లేనప్పుడు, మిగతావాటితోపాటు దీనికి కూడా అదేవిధంగా అడ్జెస్టుమెంటు వుండాలి కదా? అది కూడా చేయలేదు. కాస్త ఇంగిత జ్ఞానమున్నవారికెవరికయినా అర్థమవుతుంది. స్టీలు యొక్క కంటెంట్ మొత్తం వర్కు ఎంత వుందంటే 4 కు 5 శాతం వుంది. ఇది చిన్న విషయం కాదు; చాలా తీవ్రమైన పరిస్థితి. డిపార్టుమెంటు వారు సప్లయి చేయడం లేదు. రేటును పెంచడం లేదు. కాలువల యొక్క అడుగు భాగము లైనింగ్ లేదు. ఈ లైనింగ్ చేయడానికి గోమాగో కంపెనీ వారు మన ఇంజనీర్లను తప్పుతోవన పట్టించారు. మన ఇంజనీర్ల తప్పు కాదు. గోమాగో కంపెనీ వారు వచ్చి ఏమి చేశారంటే మాన్యువల్ లేబరుతో పని చేయిస్తే, పని బాగుండదు,

మోసము ఎక్కువ జరుగుతుంది సిమెంటు తక్కువ వేస్తారు ఇసుక ఎక్కువ వేస్తారు దానికన్నా యంత్రాలు అయితే బాగుంటుందని, పెర్‌పినిషర్స్ అనే యంత్రాన్ని పెట్టి, వారు కల్పించిన భ్రమ ఏమిటంటే, గంట ఒకటింటికి 120 నుండి 150 మీటర్ల వరకు ఔట్‌పుట్ వుంటుంది చాలా ఉపయోగంగా వుంటుందని వారు ఏమి చేశారంటే, మీటరు ఒక్కింటికి రు 60లు రేటు నిర్ణయం చేసి, పెట్టారు తరువాత కంపెనీ అనుకొన్న ప్రకారం యంత్రము దిగుమతి కాలేదు వారి దగ్గర తయారు కాలేదు వారు చేయకపోతే, కంట్రాక్టర్లు చేయకపోతే, డిపార్టుమెంటు ద్వారానైనా కొని మేము అమలు చేస్తామని అన్నారా? అంటే అది లేదు, ఏండ్లు తరబడి ఆ కంట్రాక్టరుకు మీరు ఒప్పుకున్నారు వాళ్ళు ఎక్కువ డబ్బు తీసుకొన్నారు ఎడ్వాన్సు తీసుకొన్నారు సినిమా హాళ్ళు కట్టు కొన్నారు అవన్నీ కట్టుకొంటే వారి మీద యాక్షన్ తీసుకోండి వాళ్ళందరి మీద వడ్డీ వేయండి కానీ, యంత్రాలు రాలేదని చెబితే సరిపోదు యంత్రాలు వచ్చేటట్లు డిపార్టు మెంటు వారు ఆ పని చేయవలసి వుండె ఆ పని చేయలేదు సరే చివరకు ఒత్తిడి చేయగా గత సంవత్సరం ఇద్దరు కంట్రాక్టర్స్ తీసుకువచ్చారు అది ఎంత దారుణంగా ఉంది అంటే గంట ఒక్కంటికి 120, 150 మీటర్స్ ఔట్‌పుట్ ఉంటుందని అంటే ఒకరికి 70 మీటర్స్ వచ్చింది ఇంకొక కంట్రాక్టర్‌కి 15 మీటర్స్ వచ్చింది అంటే వీరికి గిట్టుబాటు ఎంత ఉంది అంటే గవర్నమెంటు ఇచ్చే రేటు 60 అయితే వీరు రు 130 పే చేయవలసిన పని ఉన్నది అంటే 40 లక్షల మీటర్స్ చేయవలసి ఉంది తక్కువ రేటు మీటర్‌కు పడుతున్నది అంటే ఏ కంట్రాక్టర్ చేస్తాడు, అది సాధ్యమవుతుందా ఎవరయినప్పటికి పైగా వీరి ప్రక్కనే కొత్త టెండర్స్, కొత్త వర్క్స్ ఇచ్చారు వారికి ఎంత ఇస్తున్నారు? మీటర్‌కి రు 160 ఇస్తున్నారు రు. 60 నుంచి రు 160 కి పెంచారు అంటే నూటికి 166 7 శాతం ఎక్కువ ఇస్తున్నారు ఇటువంటి అనామలీస్ ఉన్న తరువాత ఎంతో బాధ ఉంటుంది తరువాత ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ సమస్య ఉంది ఈ ఇబ్బందులు అన్నీ వారికి ఉంటే మీరు టైమ్‌లో ఎందుకు పూర్తిచేయలేదు. పూర్తి చేస్తారా, లేదా, లేకపోతే మీ వర్క్స్ టెర్మినేట్ చేస్తాము అంటే న్యాయమే ఉంది, మీరు టెర్మినేట్ చేయవచ్చు కాని టెర్మినేట్ చేసిన తరువాత పరిష్కారం ఏమిటి? మీరు వారి యొక్క క్లెయిమ్స్ ఏమైనా సెటిల్ చేశారా? చేయకపోతిరి యంత్రాలు ఈ రకంగా ఉంటే పైగా మనకు 1989 ఫిబ్రవరి నుంచి జూలై వరకు ఆరు మాసాల పాటు ఏమి జరిగింది అంటే ఏహోర్ జెన్‌టార్స్ అని వైబ్రేటరీ స్క్రీడ్ కొత్త యంత్రాలతో పని సాగించారు తరువాత వాటిని అయినా అనుమతించలేదు ఆ పని బాగానే ఉంది అన్నారు, స్టాండర్డ్‌గా ఉంది అన్నారు మీరు మొదట ఈ రకమైన అవకత వకలతోటి మన వైపున ఉంచుకొని కంట్రాక్టర్స్‌ది మాత్రం తప్పనే రూపములో అనడం న్యాయముగా ఉండదు. పోనీ వారి క్లెయిమ్స్ ఈరోజుకి సెటిల్ కాలేదు, సంవత్సరాలు గడుస్తున్నాయి యంత్రాల విషయములో గవర్నమెంట్ స్పష్టమైన వైఖరి ఈరోజుకు కూడా తీసుకోలేదు సరోవర్ ప్రాజెక్టులో ఆ కాలవల పద్ధతి మన దగ్గర పద్ధతి ఏమిటి? మన వారు పేవర్స్ అందులో ఉపయోగించారు ఉహ ఎంతో చేసిన దానికి ప్లాన్స్ ఆ రకంగా

ఉండేది కాదు. ఎప్పటికప్పుడు మట్టి తవ్వేసి అక్కడికక్కడే పోసేసారు. ఇప్పుడు అ యంత్రాలు నడవడానికి వీలు లేదు. అనేక రకాలుగా ఉన్నాయి. ఇవన్నీ చూడకుండా మక్కీకి మక్కీ కాపీ కొట్టి ప్రయత్నం చేస్తే, అమెరికాలోనో, ఇంగ్లాండులోనో వారికి సాధ్యమవుతుంది తప్ప భారత దేశములో ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితులను బట్టి తీసు కోవలసిన చర్యలు తీసుకోలేదు. ఇప్పటికి కూడా యంత్రాలది పెద్ద సమస్య. దానికి గవర్న మెంట్ ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలి. యంత్రాల ద్వారా పేవర్ ఫినిష్ తోనే చేయిద్దామని అనుకుంటారా తీసుకురండి, అమలుజరపండి. ఇక్కడ ఉన్నటువంటి ఈ పరిస్థితి చూడండి. వారు అంటారు 120, 150 మీటర్స్ వస్తుంది అన్న పని గంటకు 70, కొంత మందికి 15 మీటర్స్ కన్నా ఎక్కువ రానటువంటి అనుభవం ఉన్న దృష్ట్యా ఏమి చేస్తారు. పడతలు కాడికి వచ్చేటప్పటికి రు. 60 అయ్యేది రు. 130, ఇంకా పైన పడుతున్నది, నష్టానికి అనేక రకాలుగా గురి అవుతున్నామని కంట్రాక్టర్స్ అంటే, ఎవరైనా కంట్రాక్టర్స్ రు. 10 లు సంపాదించుకోవడానికి వస్తాడు కాని ఇల్లు అమ్మి, జాగా అమ్మి తీసుకువచ్చి ఇందులో పెట్టడానికి ఎవరూ రారు కదా. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని పని చూడాలి పరిష్కారం ఏమిటని పరిష్కారం వరకు వచ్చేటప్పటికి మొదటి విషయం మనకు ఉన్న టైమ్ తీసుకుంటే అది మనకు ఒకటిన్నర, రెండు సంవత్సరాల టైమ్ మిగిలింది వరల్డ్ బ్యాంకు కండిషన్స్ ప్రకారం ఈ కొద్ది టైములో పని పూర్తి కావాలంటే నా సలహా ఏమిటంటే చట్టం ప్రకారంగా మనము కంట్రాక్టర్స్ మీద చర్య తీసుకోవచ్చును. అంటే చట్ట ప్రకారంగాచర్య తీసుకోనే అధికారం మనకు ఎంత ఉందో మనము తీసుకున్న చర్యను ఛాలెంజ్ చేసేటటువంటి హక్కు, అధికారాలు వారికి ఉన్నాయి. ఈ తగాదా మధ్య ఇంకో 10 ఏళ్లు, 20 ఏళ్లు అయినప్పటికి కోర్టు లిటిగేషన్‌లో పనులు తేలకుండా ఆగిపోతాయి దానికి బదులుగా ప్రతిష్టకు పోకుండా మీరు నిపుణులైనటువంటి ఇంజనీర్స్‌ని దగ్గర కూర్చో పెట్టుకొని ఏదో ఒక ఎక్రాస్ ది టేబుల్ సెటిల్‌మెంట్‌కు రండి. రేట్ల విషయంలోను, టైము ఎక్స్‌టెన్షన్ విషయంలోను, పేవర్ ఫినిష్ వగైరా ఉపయోగించే విషయాలలోను స్కేల్‌తో సహా ఏవయితే అగ్రిమెంట్‌లో కవర్ అయినటువంటి విషయాలు ఉంటే వాటి కాస్ట్ ఎస్కలేషన్ పెట్టి అది కూడా వారికి ఇవ్వడం విషయంలోను, ఇవన్నీ కూడా ఎక్రాస్ ది టేబుల్, నెగోషియేషన్స్ ద్వారా చేసుకొని ముందుకు పోవడం మంచిది. దీని అర్థం మీకు ఒకటి స్పష్టం చేయవలసి ఉంటుంది. ఎందుకంటే కొంత దురభిప్రాయానికి దారి తీస్తుంది. మేము తప్పు చేసిన కంట్రాక్టర్స్‌ని వెనకాల వేసుకొని, లేకపోతే గవర్నమెంట్ రూల్ ప్రకారం ఈవేళ రేటు 10 నెలల తరువాత ఉండవలసిన పని ఏమీ లేదు. ఈవేళ ఉన్న కంట్రాక్టరు 10 నెలల తరువాత పెరిగిన రేటు కావాలని కోరితే అది తప్పు అవుతుంది. మీరు అగ్రిమెంట్‌లో ఉన్నటువంటి క్లాజును అమలుపరచమని అంటున్నాము తప్ప కొత్తది మాత్రం ఏమీ కాదు. మాకు ముఖ్యమైనది వర్క్ ఇంటరెస్ట్. ఎంత కాలం, ఎన్నేళ్లపాటు జనం నీళ్లు లేకుండా బాధ పడతారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ఎక్రాస్ ది టేబుల్ సెటిల్ చేయండి, పని త్వరగా పూర్తి చేయండని కోరుతున్నాను, ధన్యవాదాలు.

 రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను, ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనకపోవుటను గూర్చి.

శ్రీ ఎమ్.బి. చౌహాన్:– అధ్యక్షా, ఈ గవర్నమెంట్ ఇచ్చిన నోటు చదివిన తరువాత మాట్లాడుదామనేటటువంటి బాధ. ఎంతో ఉత్సాహముతో మీ దగ్గర సమయం అడుగుతున్నాను. కనీసం ప్రభుత్వం అన్ని ప్రశ్నలకు మంత్రులు చేస్తాము, చూస్తాము అని దాటులు, కప్పదాటులుగా జవాబులు ఇస్తారు కాని ఈ గవర్నమెంటు ఇచ్చిన నోట్‌లో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఈ 5 పేజీల నోట్ సారాంశములో ముఖ్యమంత్రిగారి పేరుతో ఉన్న దీనిలో మెయిన్ పాయింట్ ఏమిటంటే ఈ వరల్డ్ బ్యాంకు ఎస్.ఆర్.ఎస్.పి., ఎస్.ఆర్.బి.సి.కి ఇచ్చిన డబ్బును 92 జూన్ 30 వరకు వినియోగించుకోండి అంటే ఈవేళ 6 సెప్టెంబరు, 1991. డెడ్ లైన్‌లో ఉన్నాము. 10 నెలల మాత్రమే ఉంది. దీనిని 94 దాకా పొడిగించాలని కోరుదామని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని అంటే తోడ్పాటు ఇస్తే ఇలా జరిగితే – గతములో ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు ఆంధ్ర ప్రాంతము, తెలంగాణా ప్రాంతము, రాయలసీమ ప్రాంతము అని ప్రాంతీయముగా నేను మాట్లాడదలచు కోలేదు కాని అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నటు వంటి వారు మొదటి నుంచి ఈ ప్రాజెక్టులు ఆలస్యముగా జరగడానికి కారకులు అదీ ఉంది, డిమాండ్స్ మీద మాట్లాడుకుందాము గాని, దీనికి సంబంధించినంత వరకు కనీసం ఇప్పుడు తెచ్చిన డబ్బుతో తెచ్చిపెడితే వండుతా లేకపోతే ముండమోస్తా అని మనము కనీసం మీకు సంపాదించే తెలివి ప్రభుత్వానికి లేకున్నా, శక్తి లేకున్నా బయటి వారు, ఉన్నతమైన వరల్డ్ బ్యాంకు ఇచ్చిన ధనాన్ని వినియోగించకుండా ఈ ఎస్.ఆర్.ఎస్.పి., ఎస్.ఆర్.బి.సి. ప్రాజెక్టులను ఈ రకంగా ఈ ప్రభుత్వాలు చేసి కంట్రాక్టు రేట్స్ కోసం అనో, దాని కోసం అనో, దీని కోసం అనో ఆ వివరాలలోకి పోవడం లేదు. నాకన్న ముందు మాట్లాడిన స్పీకర్స్ చాలా వివరంగా మాట్లాడారు. నాకు రెండు నిముషాలే అని మీరు వార్నింగ్ ఇచ్చారు. నేను అపీలు చేసేది ఒకటే, మీరు 94 దాకా – ఎంత కాలం తీసుకుంటారు, 93 వరకు తీసుకుంటారా, 95 వరకు తీసుకుంటారా, ఎంతయినా తీసుకోండి అన్ని వనరులు ఉన్నాక, ఇచ్చే రుణదాత ఉన్నాక మనము ఇంత అసమర్థులుగా అసలు ఈ ప్రభుత్వములో మనము ఉండడం ఎందుకు మనము దీనిని పాలించడం ఎందుకు, మీకు చేతకాదని చేతులెత్తేద్దామా లేదా ఈ ప్రపంచ బ్యాంకు రుణాలను సక్రమంగా వినియోగించుకొని ఎస్.ఆర్.ఎస్.పి., ఎస్.ఆర్.బి.సి. ఈ రెండింటిని త్వరలో పూర్తి చేయాలి. గతములో తెలంగాణా నుంచి ముఖ్యమంత్రులు చాలా మంది ఉన్నారు. నలుగురు ఉన్నారు. మనకు అంతా తెలుసు, ఎవరు షిమి చేసుకోవడం. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూగారు మొదటి ప్రధాని నాగర్జునసాగర్ గాని, భాక్రానంగాల్ కాని వారి హయాములో నిర్మాణం అయినాయి ఆనాడు నాగార్జునసాగర్ వచ్చి ఏమి చెప్పారు – ప్రాజెక్టులే దేవాలయాలు అని చెప్పి పోయాడు; ఆ మహానుభావుడు అట్లా అన్నాడు. కాని మనము వీటిని అడవుల లాగానో, భూతాల లాగానో ప్రాజెక్టులను చూశాము. మన యొక్క అసమర్థత – ఆయారామ్, గయారామ్, వారు వచ్చారు, వీరు వచ్చారు ఆ మంత్రి పోయారు, ఈ మంత్రి పోయారు, ఆ ఎస్.ఐ., ఈ ఎస్.ఐ అని మార్పులతో, రద్దులతో ఏదో జరిగింది.

కనీసం ఇప్పటికైనా మనము కళ్ళు తెరచి ఈ ఉన్న రుణాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక కనీసం ఇజ్జత్ విషయంగా అయినా వీటిని పూర్తి చేయాలని, మన టెరమ్ మూడున్నర సంవత్సరాలే ఉంది. ఈ మధ్యలో ఎన్ని మార్పులు అవుతాయో అందువల్ల చివరిగా నా మనవి ఏమిటంటే ఇంకో పది నెలలు మాత్రమే ఉంది కాబట్టి 1994 దాకా అయినా ఇవి పూర్తిచేసి కరువు ప్రాంతాల లోని ప్రజల దాహంతీర్చండి అని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. .

శ్రీ యం. దామోదర్‌రెడ్డి (కమలాపూర్):- అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన 2-40
సమస్య. కాంట్రాక్టర్స్ రేటుకు, ప్రభుత్వం చెపుతున్న రేట్‌కు మధ్య లేడా వుందని, ఏదో మ. గొడవ వుందన్న ఉద్దేశంతో చూస్తే ఈ సమస్య పరిష్కారం కాదు. తెలంగాణాలోని ఐదు జిల్లాలకు చెందిన రైతులకు సంబంధించిన సమస్యగా దీనిని ఆలోచిస్తే తప్పక పరిష్కార మార్గం లభిస్తుందని మనవిచేస్తున్నాను. చౌహాన్‌గారు కూడా చెప్పారు 1991 వరకు దీనిని పూర్తిచేయాలని. అ తరువాత 1994 వరకు కూడా దీనిని పొడిగింపుచేసుకొనే అవకాశం ఉంది. 1994 వరకు అయినా ఇవి పూర్తిచేయలేకపోతే వరల్డ్ బ్యాంక్‌వారు ఇచ్చిన అసిస్టెన్స్‌ను విత్‌డ్రా చేసుకొనే అవకాశం వుంటుందని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. గతంలో పేకేజ్ ప్రోగ్రాం క్రింద ఏడు టెండర్స్ పిలవడం జరిగింది. ఇందులో ఆరు టెండర్స్‌కు సంబంధించి ఎగ్రిమెంట్ చేసుకొన్నారు, ఒక టెండర్ విషయం కోర్టు డిస్‌ప్యూట్‌లో వుంది, ఇప్పటికి మూడు, నాలుగు సంవత్సరాలు అయింది. ఏడు పేకేజ్ టెండర్స్‌ను మూడు సంవత్సరాలైనా ఇప్పటి వరకూ ప్రభుత్వం సెటిల్ చేసుకోలేకపోయింది. గతంలో పిలిచిన టెండర్స్ విషయంచూస్తే 1986 లో పేపర్లో నోటిఫికేషన్ జారీ చేశారు, తరువాత 1986 నుంచి 88 వరకు అంటే మీరు ఎగ్రిమెంట్ చేసుకొనడానికి రెండు సంవత్సరాలు పట్టింది, ఇది 1991వ సంవత్సరం. ఇప్పుడు టెండర్స్ ఎవరికి ఇచ్చారో ఆ కాంట్రాక్టర్లకు ఇచ్చినదానిని కేన్సిల్‌చేస్తే మళ్లీ రీకాల్ చేయాలంటే వీరుకోర్టుకు పోయే అవకాశం కూడా ఉంటుంది, గత నాలుగు సంవత్సరాలుగా ప్యాకేజ్ ప్రోగ్రాం క్రింద మీరు టెండర్స్‌ను సెటిల్ చేయలేకపోయారు, కోర్టులో పెండింగు ఉంది, వీరికి ఇచ్చిన టెండర్స్‌ను కూడా కేన్సిల్‌చేసి తిరిగి టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేయాలంటే 2 సంవత్సరాలనుంచి 5 సంవత్సరాలు పట్టవచ్చు. ఇదివరకు తీసు కొన్నవారు కోర్టుకు పెడితే మనకు ఇబ్బంది, ఆ అనుభవం మనకు ఉంది. 1986లో నోటిఫికేషన్ ఇచ్చాక 1988 వరకు కూడా ఎగ్రిమెంట్ చేసుకోలేకపోయారు. ఇప్పుడు మళ్లీ రీకాల్ చేస్తే రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. 1994 సంవత్సరం వస్తున్నది - ఫండ్సు మొత్తం ఎస్.ఆర్.ఎస్.పి 44 లక్షల ఎకరాల కొరకు దీన్ని ఎస్టిమేట్ చేయడం జరిగింది. తెలంగాణాలో 12 లక్షల ఎకరాలు సాగు చేస్తామని, ఇప్పటివరకు ప్రాజెక్టు పూర్తి చేసే పరిస్థితులో ప్రభుత్వం లేదని గమనించాలి. అదేవిధంగా 12 లక్షల ఎకరాలకు సంబంధించి ఇంతవరకు సేద్యానికి కాలేదు. దాదాపు మూడు దశాబ్దాలు దాటి పోయాయి.

ఇప్పటికే, ప్రభుత్వంకాంట్రాక్టరుసు క్యాన్సిల్ చేయడం, రికాల్ చేయడం చాలా అన్యాయం. కాంట్రాక్టర్సు ఎగ్రిమెంటు చేసుకున్నప్పుడు ఏ రేట్స్ ఉన్నాయో దాదాపు 24 శాతం ఇన్‌క్రీజ్ అయ్యాయి. దానికి ఆలోచన చేయండి. కాంట్రాక్టుకు సంబంధించిన సమస్యను ప్రభుత్వం వీరిమధ్య ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టుకు సంబంధించిన ఎం.ఎల్.ఏస్‌ను ఇంజనీర్స్‌ను కూర్చోపెట్టి సమస్య పరిష్కారం కావడానికి ఆలోచించాలి. కాంట్రాక్టర్సును సఫర్ చేయాలని కాకుండా రైతులకు సంబంధించింది కనుక తప్పకుండా, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటె, పరిష్కారం దొరుకుతుంది. టెక్నికల్ కమిటీ వేయండి? ఆ విధంగా పరిష్కారం చేయవచ్చు. కాకపోతే, సంబంధిత ఎం.ఎల్.ఎస్. ను కూర్చోపెట్టండి? ఆ విధంగా పరిష్కారంచేయవచ్చు. అది కాకుండా, టెండర్సును క్యాన్సిల్‌చేస్తామంటె, తెలంగాణా 5 జిల్లాలలో రైతులు ఆందోళన చేపట్టే అవకాశం ఉన్నది. గతంలో తెలంగాణాకు వేరే ఇరిగేషన్ సోర్సు లేదు. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు ఒక్కటే మిగిలి పోయింది. మిగతా 5 జిల్లాలలో పనులు జాప్యం చేస్తే ఇబ్బంది కలుగుతుంది. చాలా పనులకు నిధులు లేవు. వరల్డ్ బ్యాంకు సుమారు 750 కోట్లు యివ్వడానికి సిద్ధంగా ఉన్నా ఖర్చు చేసే పరిస్థితిలో లేము. జరిగిన జాప్యానికి పోయి, వీరిని కూడా క్యాన్సిల్ చేస్తామంటె చాలా యిబ్బంది అవుతుంది. ప్రభుత్వం సాధ్యమైనంత తొందరలో చేయాలి. ఇప్పటికే చాలా డిలే అయింది. ప్రతి సంవత్సరం కూడా ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు క్రింద నా నియోజకవర్గంలో లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు వస్తుంది. కనుక మీరు ఇంతకు ముందు డిస్ట్రిబ్యూటరీస్ ఏవి అయితే త్రవ్వారో, వాటిలో నీరు పోయే పరిస్థితి లేదు. బ్రీచ్ అయ్యాయి సిల్టు వచ్చి పడింది. ఎక్కడా మెయిన్‌టెయిన్ కావడం లేదు. స్లోప్ సరిగా లేదు. ఒక ఉదాహరణ - 400 క్యూసెక్కుల నీరుపోవాల్సి ఉంటె, 200 క్యూసెక్కుల నీరు పోయే పరిస్థితి లేదు. 200 క్యూసెక్కులకే ఓవర్‌ఫ్లో అయి బ్రీచ్ అవుతున్నాయి. రైతుల్లో చాలా రియాక్షన్ ఉన్నది. ప్రభుత్వానికి అర్థం కావడం లేదు అనుకుంటాను. యీ రియాక్షన్ దృష్టిలో పెట్టుకుని అసెంబ్లీ సమావేశాల్లో, వారం 10 రోజుల్లో ఒక టెక్నికల్ కమిటీని వేసి, సంప్రదించండి? ఎస్.ఆర్.ఎస్.పికి సంబంధించిన ఎం.ఎల్.ఏస్‌ను పిలిపించండి, కన్‌సరన్డ్ మినిష్టరుగారు ఉంటారు - రోశయ్యగారికి ప్రాజెక్టు ఎక్కడ ఉందో, ఆయకట్టు ఎక్కడ వుందో అర్థంకాకపోవచ్చు. గాని, ముఖ్యమంత్రిగారు యీ సున్నితమైన సమస్యను దృష్టిలో పెట్టుకుని హౌసులో ఉండి పరిష్కారం చేయాల్సి ఉంది. ఏది ఏమైనాసరె, మీరు అయినాసరె చొరవ తీసుకుని యీ సమస్యకు పరిష్కార మార్గం కనుక్కోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి (హాజూరాబాద్):- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో ఉన్న ప్రధానమైన యీ ప్రాజెక్టు మొదటినుంచి కూడా ప్లాను వేసినప్పటినుంచి యిప్పటివరకు కూడా తీవ్రమైన నిర్లక్ష్యానికి గురి అవుతున్న మాట వాస్తవం. సోదర శాసనసభ్యులు ఎన్నో విషయాలు చెప్పారు - అన్నిటికంటె ప్రధానంగా నేను చెప్పదలచుకున్న విషయం

ఏమిటంటె, యీ వరల్డ్ బ్యాంకు సహాయం ఇస్తామని చెప్పి ఒప్పుకున్న దగ్గర నుంచి ఎస్టిమేట్ తయారు చేసి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించిన తరువాత గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ముఖ్యంగా యీ ప్రాజెక్టు మొదల్కె యీ ఫస్టు ఫేజ్ పూర్తి అయ్యేవరకు ఉన్న రెండు మూడు జిల్లాలో దాదాపు 15 నియోజకవర్గాలలో శాంతిభద్రతల పరిస్థితి కూడా యీ సందర్భంగా మన అధికారులుగాని, మంత్రివర్యులుగాని, ముఖ్యమంత్రిగారుగాని గమనించాలని కోరుతున్నాను. యీ పనులు ప్రారంభమైన తరువాత, ఎన్నిసార్లు స్ట్రైక్లాన్ వచ్చింది? ఎన్నిసార్లు బందులు జరిగాయి, ఎన్ని దళాలు అక్కడ ఆపరేట్ అవుతున్నాయి? ఎన్ని వర్గాల నక్సలైట్లు నాయకులు పని చేస్తున్నారు. ఎన్ని పార్టీల వారు చందాలు అడుగుతున్నారు? ఇది లెక్కకు రాకపోవచ్చు, నేను ప్రూవ్ చేయకపోవచ్చు. కాని ఇది వాస్తవమని గమనించాలి వరల్డ్ బ్యాంకు అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులుగాని, సెక్రటరియట్లోనా, ఇంకొకచోటో కూర్చుని వాస్తవాన్ని గమనించక ఒక అభిప్రాయానికి వచ్చి, కాంట్రాక్టర్లు సినిమా టాకీసులు కడుతున్నారని, ఏర్ కండిషన్స్ కొంటున్నారని మాట మాట్లాడినప్పుడు మాకు ఎంతో బాధకలుగుతున్నది. మొత్తం శాసనసభ్యులు చెప్పారు. కాంట్రాక్టర్లను సమర్థించవద్దు అంటున్నారు. నేను ఆ మాట అనదలుచుకోలేదు. కాంట్రాక్టర్లు అంటె దొంగలా? వీరందరికి ప్రిక్వాలిఫైడ్ బిల్డర్స్లో వచ్చి శ్రీశైలం – తెలంగాణా – మొత్తం 11 మంది కాంట్రాక్టర్లను ఇన్ఎఫిషియెంటు అనగలుగుతారా? ఒకరు ప్రోగ్రెస్లో లోపాలు ఉన్నాయని యునానిమస్గా చెప్పుతుంటె పెద్దలు వినడానికి ఇంటర్వ్యూ దొరకని పరిస్థితి ఉంటె, యీ పనులు ఎట్లా జరుగుతాయని అడుగుతున్నాను 11 మంది ప్రిక్వాలిఫైడ్ ఇన్ఎఫిషియెంటని చెప్పి ఒక సరిఫికెట్ యివ్వండి? యీ వర్క్స్ మానేయండి? మళ్లీ టెండర్లు పిలువ వద్దని కోరుతున్నాను. డిపార్టుమెంటల్గా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, ఇనెఫిషియెంటు అంటున్నారో, వారే డిపార్టుమెంటల్గా వర్క్సను ఎగ్జిక్యూట్ చేసి చూపించాలని కోరుతున్నాను. మళ్లీ టెండర్స్ పిలిచి, ఎక్సెస్ పర్సెంటు – 160 పర్సెంటుకు యిచ్చిఏదో చేస్తా మనడం న్యాయం కాదు. ఎన్నో పిల్లకాలువలు కొట్టుకుపోయాయి. ఎప్పుడు చేస్తారు? వరల్డ్ బ్యాంకు ఏడులో ఇన్క్లూడు అయిందని చెప్పుతున్నారు. మూడు సంవత్సరాల నుంచి ఏ గ్రామాలకు నీరు అందడంలేదు. చెన్నారెడ్డిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము. మా పనులు జరగాలి, ఎందుకు జరగడం లేదు. ఒక కమిటీని వేయండని చెప్పాము. ఒక ఇన్సిడెంటు జరిగింది జుడిషియల్ ఎంక్వయిరీ వేయండని, ఒక కమిటి – టెక్నోక్రాట్స్, ఇంజనీర్స్తో, సంబంధిత శాసన సభ్యులను కూర్చోపెట్టి మా ఇబ్బందులను చెప్పుకుంటే అవకాశం మాకు దొరకడంలేదు అని మనవి చేస్తున్నాను. 20 మాసాలుగా శాసనసభ్యులు అయినప్పటికీ ఎంతో ఓపికతో ఎన్నో రిప్రజెంటేషన్స్ యివ్వడంజరిగిందని తెలియచేస్తున్నాను. పోయిన ముఖ్యమంత్రిగారికి, అది అదృష్టమో, దురదృష్టమోగాని మేజర్ ఇరిగేషన్ ముఖ్యమంత్రిగారి దగ్గరే ఉంటున్నది, వారి తరఫున ఎవరు కూడా జవాబు చెప్పడం లేదు. ఎంతో ఇబ్బందిగా ఉంది, ఎవరూ పట్టించుకునే నాధుడు లేడు, నా కాన్స్టిట్యూయెన్సీలో స్మాల్స్కేల్ సబ్‌కాంట్రాక్టర్స్ దొంగతనం

జరిగింది· కేసు నమోదు చేశారు కాని, నా అభిప్రాయం అయితే రైతులు పేకి పడేశారని నేను అనుకుంటున్నాను· అది కోర్టులో ఉంది, మూడు సంవత్సరాలు షట్టర్ పెట్టలేదు· ఆ షట్టర్‌కోర్టులో ఉంది· ఏ క్రిమినల్ ప్రొసీజర్ తెలిసిన ఎడ్వకేట్స్ అయినా రైతులకు సంబంధించినది, పనిముట్లు కోర్టులో ఉంటె, సింపుల్‌గా ఫైల్‌చేసి తిరిగి పొందవచ్చు – ఎలక్ట్రిక్ మోటార్లుగాని, పశువులుగాని, నాగళ్లుగాని తీసుకోవచ్చు· ఆ మాట ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు· ఏడుగురు ఛీఫ్ ఇంజనీర్లు మారారు· యీ ప్రాజెక్టు యొక్క వరల్డ్ బ్యాంకు టెండర్సు అయినప్పటి నుంచి ఎవరు వచ్చినా ఆరునెలలు, మూడు నెలలు వుండడం లేదు, 15–20 రోజుల్లో ఏమి జరిగిందని పోతే, ఆ కుర్చీలో కొత్తవారే ఉంటున్నారు· మళ్లీ కొత్త కథ మొదలు· ప్రభుత్వం వాంటన్‌లీ చేస్తున్నది· వరల్డ్ బ్యాంకు గ్రాంట్సును ఖర్చు అయ్యేటట్లు చూడకుండా ప్రత్యేకమైన దృష్టితో యీ మాట జరుగుతున్నట్లు నాకు అనిపిస్తున్నది· 7 మంది చీఫ్ ఇంజనీర్సు మారారు· 15 మంది ఎస్·ఇ·లు మారారు· వారు కూడ పర్మనెంటు కాదు· ఇన్‌ఛార్జి అంటున్నారు· యీ పరిస్థితి ఉంటె, కాంట్రాక్టర్సులోపమని ఒక ప్యాకెజీ కోర్టులో ఉన్నదని, దానికి ఏదో ఒక కాంట్రాక్టర్సు – ఆ స్టేను వెకేట్ చేయడానికి, దాన్నితిరిగి తెప్పించడానికి ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు· దానికి ఎవరు బాధ్యులు? దీనికంతా కాంట్రాక్టర్లు కారణం కావచ్చు· సొమ్ము తీసుకుని సినిమా థియేటర్స్ కట్టవచ్చును· కనుక దీనికి ఒక కమిటీని ప్రత్యేకంగా వెయ్యాలి· సంబంధిత శాసన సభ్యులతో, ఇంజనీర్లతో ఒక కమిటీ వేసి, మీ ఛేంబర్‌లో కనీసం వారం రోజుల్లో, పదిరోజుల్లో సమావేశం పెట్టి, మాకున్న సమస్యలను, ప్రభుత్వానికి ఉండే ఇబ్బందులనూ చర్చించుకుంటే, సమస్య పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుంది· ఒక సామరస్యపూర్వక వాతావరణంలో ఈ సమస్య పరిష్కారం కావాలి· సంవత్సరాల తరబడి డ్రాగ్ చెయ్యడం కాదు· 50 శాతం పని అయిన చోట దానిని క్యాన్సిల్ చేసి మళ్లీ టెండర్స్ పిలిస్తే మిగతా పని పూర్తిచెయ్యడానికి ఎవరు వస్తారు? తక్కువ ప్రోగ్రెస్ ఉండే చోట వస్తారు కానీ 40, 50 శాతం పని అయితే ఎవరూ ముందుకు రారు· ఈ ఆలోచన ప్రభుత్వానికి రావడం చాలా తీవ్రమైన విషయం· తెలుగాణా ప్రజలకు అన్యాయం జరుగుతోంది· తెలంగాణా బాధితులలో నేను ఒకడిని· క్రింద నుంచి పై స్థాయి వరకూ కూడా తెలంగాణాకు అన్యాయమే జరుగుతోంది· నిర్లక్ష్యం చేస్తున్నారు· కావాలని చేస్తున్నారు· కనుక కమిటీ వేసి, వెంటనే సమావేశం పెట్టి, మంచి వాతావరణంలో సమస్య పరిష్కరించడానికి ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను·

శ్రీ ముత్యంరెడ్డి (దొమ్మాట):– అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో చేపట్టిన శ్రీరాంసాగర్ ఆయకట్టు అభివృద్ధి, దానికి సంబంధించిన సమస్యల గురించి, అధికార పార్టీ సభ్యుడనయినా కొన్ని విషయాలు చెప్పాలి· ఏ ప్రభుత్వం వచ్చినా, దీని మీద చిన్న చూపు చూస్తోందనే భావన ప్రజలలో ఉందని తెలియజేస్తున్నాను· ఏ ప్రభుత్వం వచ్చినప్పటికి-కూడా అక్కడి ఆయకట్టుదారుల సమస్యల పట్ల, అక్కడున్నఇతర సమస్యల పట్ల

సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం, సమస్యలను పరిష్కరించకపోవడం అన్నది వాస్తవమని తెలియచేస్తున్నాను. రెండు సంవత్సరాలయినా కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసుకోలేకపోతున్నాము. సమస్యలను పరిష్కరించలేకపోతున్నాము. ఈ ప్రాజెక్టు ప్రాంత పరిధిలో ఉన్నద రైతులు ముఖ్యంగా టేలెండ్ ఏరియాలో గల రైతులు, వరల్డ్ బ్యాంక్ నిధుల వల్ల లైనింగ్ కార్యక్రమం పూర్తయితే తమ ప్రాంతాలకు నీరు వచ్చి, ఎక్కువ ఉత్పత్తి వస్తుందనీ, ఇబ్బందులు పోతాయనే భావనలో ఉన్నారు. ఇక్కడి చర్చలు వింటుంటే, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం మాట్లాడుతున్నారనిపిస్తున్నది. కాంట్రాక్టర్లు ముఖ్యం కాదు. గుడ్డివాడికి రెండు కళ్ళు కావాలి. రైతులకు తమ పంటలకు నీరు సక్రమంగా అందాలనే విషయంలో వారికి ఆసక్తి ఉంది. వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యులుగా మాకు ఆసక్తి ఉంది. 1985వ సంవత్సరంలో 12 ప్యాకేజీలకు ఎగ్రిమెంట్ చేసుకున్నప్పటికీ కూడా, హైకోర్టులో రిట్ పిటిషన్ ఉందన్నారు. వెకేషన్ కోసం ఎందుకు అధికారులు ప్రయత్నించలేదు? 11 ప్యాకేజీలలో వర్క్ నోగా ఎందుకు జరిగింది? కో ఆర్డినేట్ చేసేవారెవరు? పద్ధతులేమిటి? నిబంధనలేమిటి? రెండు సంవత్సరాలయినా, ఈ పనులు చెయ్యడానికి ఏ మెషినరీ ఉపయోగించాలి అనే నిర్ణయం చెయ్యకపోతే ఎట్లా? ప్రభుత్వాధికారులు పొరపాటు చేసి, కాంట్రాక్టర్ల పైన రుద్దడం సమంజసంగా లేదు. ల్యాండ్ ఎక్విజిషన్ నోషనల్‌గా చేశారు. కానీ ఆ స్పాట్ మీద ఎన్నో ల్యాండ్ ఎక్విజిషన్ సమస్యలు వచ్చి. ఈ కార్యక్రమాలు చేపట్టడానికి ఎన్నో ఇబ్బందులు వచ్చాయి, రెవెన్యూ శాఖ అధికారులకు, ఇరిగేషన్ శాఖ అధికారులకూ మధ్య సరైన సమన్వయం లేక, ప్రజలలో ప్రభుత్వం మీద ఒక విధమైన అపోహలు వచ్చాయి. గౌరవ సభ్యులు సాయిరెడ్డిగారు అన్ని విషయాలూ చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో తీవ్రవాద సమస్యలు గల జిల్లాలలో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఎన్నో అవరోధాలున్న పరిస్థితులలో ఇంకొక సమస్యను క్రొత్తదానిని సృష్టిస్తున్నారు. మా ఆందోళన ఏమంటే, ఒకవేళ ఈ టెండర్లను క్యాన్సిల్ చేస్తే, తిరిగి ఎంత కాలానికి ఎస్టిమేట్స్ తయారుచేసి, కొత్త టెండర్లు పిలుస్తారు? ఎప్పటికి పనులు చేపడతారు? మా ఆందోళన పనులు కావాలనే కానీ కాంట్రాక్టర్ల కోసం కాదు. ప్రజల పట్ల ప్రభుత్వానికి బాధ్యత ఉంది, చిత్తశుద్ధి ఉంది అని నిరూపించుకోడానికి ఏం చేస్తారు? ప్రభుత్వ పరిధిలో, నిబంధనలకు లోబడి, వీలయినంత త్వరలో చేపట్టడానికి ఏం చేస్తారు? డిపార్డ్‌మెంట్ ఎక్స్‌టెన్షన్ అడిగింది అప్పటికయినా పూర్తి చెయ్యగలరా? గ్రామాలలో చిన్నచిన్న పనులే రెండు, మూడు సంవత్సరాల పాటు ఎస్టిమేట్స్ లేకుండా, టెండర్లు లేకుండా వెనుకబడిపోయాయి. 300 శాతం ఎక్సెస్ కోట్ చేసిన సందర్భంగా, తిరిగి దానికి అవకాశం మళ్ళీ ఉందని టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఇది సాధ్యమేనా అనిపిస్తోంది. ఈ ప్రాంత ప్రజల మనోభావాలు ప్రభుత్వం గమనించాలి. కనీసం రెండు, మూడు సంవత్సరాలకయినా సక్రమంగా నీరు వచ్చే అవకాశం ఉందనే ఉద్దేశంతో ఈ ప్రాంత ప్రజలున్నారు. ఎంత కాలం వారికి మభ్యపెట్ట గలము? ప్రపంచ బ్యాంకు ప్రోగ్రామ్ క్రింద మా ప్రాంతంలో రోడ్డు కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. జిల్లా కలెక్టరుకు చాలా సార్లు చెప్పాము. ఆ ప్రాంత శాసన

24 సెప్టెంబరు, 1991 — మాటు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకునవచ్చిన విషయుము. శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను, ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనకపోవుటను గూర్చి.

సభ్యులను పిలిచి, ఇబ్బందులను తెలుసుకుని, రోడ్ల కార్యక్రమాన్ని త్వరగా చేపట్టాలని కోరాము. అంతేకాక శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ప్రత్యేక అంశంగా ప్రభుత్వం చూడాలి. సంబంధిత శాసన సభ్యులతో అన్ని అంశాలనూ చర్చించి, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నారాయణరెడ్డి (మెదక్):— అధ్యక్షా, ఈ టెండర్స్ పిలిచినప్పుడు, ఎన్.ఎస్. కాంట్రాక్ట్ క్రింద టెండర్స్ కానీ ఎస్టిమేట్స్ కానీ ప్రిపేర్ చేసినప్పుడు — ప్రిపేర్ చేసిన దాని మీద ఐ.సి.బి. టెండర్స్ పిలిచారు. ఈ టెండర్స్ పిలిచినప్పుడు, ప్రభుత్వానికి వీటిని కేన్సిల్ చేయాలని అంటున్న అధికారులే ప్రీక్వాలిఫికేషన్ మీద ఈ కాంట్రాక్టర్లను సెలెక్ట్ చేసి, వీరు పార్టిసిపేట్ చేయవచ్చు అని ఎలిజిబిలిటీ వేశారు. చేసిన తరువాత టెండర్స్ కోట్ చేశారు. 18 శాతం ఎస్టిమేషన్ స్కెడ్ కంటే తక్కువ చేసినవారున్నారు. ఎక్కువ చేసినవాళ్ళున్నారు. అప్పటి పరిస్థితులను బట్టి వర్కబుల్ రేట్స్ కోట్ చేశారు. అందులో ఎస్కలేషన్ క్లాజ్ ఉంది. పరిస్థితులను బట్టి రేట్లు పెరిగినప్పుడు, ఎస్టిమేట్స్ స్కెడ్ ఇంక్రీజ్ చేస్తూ, కాంట్రాక్టరుకు ఎగ్రిమెంట్ రేటు ఇచ్చే క్లాజు ఉంది. ఎస్.ఆర్.టి.సి. లో ఎస్కలేషన్ అయిన తరువాత లైనింగ్ చేయాలని ఉంది. టెండర్స్ డిస్పోజ్ అయిన తరువాత లైనింగ్ రేట్లు ఎగ్రిమెంటులో ఉన్నా కూడా లైనింగ్ అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారంగా లైనింగ్ వర్క్‌కు సంబంధించి రేటు తగ్గుతుంది. ఈ పరిస్థితులలో రేట్ ఆఫ్ ప్రోగ్రెస్ ఎట్లా ఉందనేది డిస్పోజ్ చేసుకునేటప్పుడు, పేమెంట్ టెండర్స్ ప్రకారం ఇస్తాము. ఎస్కలేషన్ ఛార్జెస్ ప్రకారం కాంట్రాక్టరు ఇనెవిస్ట్ చేసినప్పుడు, ఆ ఎమౌంట్ రిటర్నబుల్ వచ్చే ఎమౌంట్ కంటే తక్కువగా ఉన్నప్పుడు, కాంట్రాక్టరు ప్రోగ్రెస్ అనుకున్న మేరకు ఇవ్వలేకపోతారు. టెండర్స్‌లో రేట్ ఆఫ ప్రోగ్రెస్ పద్ధతి కనిపిస్తుంది. ప్రతి నెలా ప్రోగ్రెస్ ఇచ్చినప్పుడు, జరగవలసిన ప్రోగ్రెస్ ఎందుకు జరగలేదనే రెవ్యూను అధికారులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారా లేదా? ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు ఎన్నో రిప్రజంటేషన్స్ ఇస్తూ, తమకు ఈ విధమైన పేమెంట్ ప్రభుత్వం నుంచి రావాలి, ఈ ఇబ్బందులు ఉన్నాయి అని చెప్పినప్పటికి ప్రభుత్వం ఒక్క విషయంలో కూడా సాల్వ్ చెయ్యలేదు. కాని దీనిలో ఇచ్చారు. Number of representations have been taken in this record. ఒక్క డెసిషన్ కూడా ఇంత వరకూ కూడా ఏ కంట్రాక్టర్ కానీ ఆ వర్క్ మీద ఉన్నటువంటి క్లెయిమ్స్ క్రింద అయితే నేమి, రిప్రెజెంటేషన్స్ ఇచ్చినటువంటి ఏ కంట్రాక్టర్ కూడా ఒక్క డెసిషన్‌ తీసుకోలేదు. తీసుకున్నప్పటికీ కంట్రాక్టర్ రేటు కోట్ చేసి 10 రూపాయలు సంపాదించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రీ క్వాలిఫైడ్‌లో ఎలిజిబిలిటీవచ్చిన వాళ్ళవే వర్కబుల్ రేట్ల ప్రకారం కాంపిటేటివ్ రేట్స్ ప్రకారం వేసి అరోజు అగ్రిమెంటు ఎంటరయ్యారు. అగ్రిమెంటు ఎంటరయిన తరువాత స్కైటు హేండోవర్ చేసేటప్పటికే ప్రభుత్వం కొన్ని పరిశీలనల వేసి ఉండవలసింది. ఎస్టిమేటు స్కెడు డిఫెక్ట్స్ ఉండేటప్పుడు హెచ్.టి. లైన్స్, ఎల్.టి. లైన్స్ ద్వారా కరెంట్ పాస్ అయ్యేటప్పుడు దానికి కవర్ ప్లాన్స్టరింగ్ చేయాలి. సెంటర్ ఆఫ్ ది విలేజెస్‌లో కరెంటు పాసవుతోంది. కరెంటు పాస్ అయ్యేప్పుడు విలేజెస్‌లోని వారిని వెకేట్

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తె [illegible]
విషయము: శ్రీరాంసాగర్. శ్రీశైలం [illegible]
కాలువలకు సంబంధించి ఎ.పి. [illegible] కాంట్రాక్టర్లకు
ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనే [illegible]
గూర్చి.

చేయమని చెప్పకుండా కవర్ ప్లాస్టరింగ్ చేయాలన్న ప్రొవిజన్ కానీ ఎస్టిమేట్స్‌లోలేవు. ఆ లెంగ్త్ వరకూ కావలసిన స్పేస్ ఏదయితే ఉన్నదో ఆ స్పేస్ ఇంతవరకూ అగ్రిమెంటులో కనపరచింది ఆ స్కెటు హ్యాండోవర్ చేయలేదు అంటే టైం అయిపోయేటప్పటికి కానీ ఇంకా స్కెటు హ్యాండోవరు చేయలేనటువంటి పరిస్థితి ప్రభుత్వం దగ్గర ఉంది అంటే కాంట్రాక్టరుని నీవు ఏమి చేసావూ ఏమిటి అని అడిగే అధికారం ఎక్కడ నుంచి వస్తుంది? ఈ రోజు కాన్సిల్ చేసిన తరువాత బ్యాలెన్సు వర్క్ ఉన్న దానిని మళ్ళీ టెండర్ పిలవాలన్న పరిస్థితిలో ఉన్నటువంటి దానిని క్యాన్సిల్‌చేస్తే బ్యాలెన్స్ వర్క్ చేసేటప్పుడు ఆ రోజు ఎస్టిమేట్ ప్రకారం కాకుండా 61 పర్సెంటు ఎక్సెస్ రేట్లు పెరిగాయి. 1988-89లో 10 శాతం 1989-90లో 10 శాతం, 1990-91లో 17 శాతం 1991-82లో 24 శాతం టోటల్‌గా 61 శాతం ఇంక్రీజ్ అయింది. ఈరోజు ఆ 61 శాతం ఇన్‌క్లూడ్‌చేసి బ్యాలెన్సు వర్క్ అన్న పరిస్థితిలో టెండర్సు పిలిస్తే 61 శాతం ఓవర్ అన్ ఎస్టిమేట్ స్కెడు వస్తుంది. ఎస్టిమేట్ స్కెడ్ వచ్చినప్పుడు టెండర్సు మళ్ళీ ప్రీ క్వాలిఫికేషన్ చేయాలంటే దానికి మినిమమ్ రిక్వయిర్‌మేంట్ 15 డేస్ నోటిఫికేషన్ ఇచ్చి టెండర్ ఫైనలైజ్ చేసేదానికి టెండర్స్ క్వాలిఫికేషన్‌చేసే దానికి అవకాశం ఎట్టి పరిస్థితులలో వరల్డ్ బ్యాంక్ దానిలో అటువంటి ఉద్దేశ్యం లేదు. ఆ పరిస్థితుల్లో ప్రీ క్వాలిఫై చేయాలంటే [illegible] వరకూ టైం తీసుకుంటే ఆ 9 నెలలూ వచ్చిన తరువాత రీసెంట్ [illegible] జరిగినప్పుడు దానిలో ఉన్న కండిషన్స్ ప్రకారం పెడితే 122 నుంచి 200 [illegible] వరకూ ఎక్సెస్ జరిగింది ఇప్పుడు ఈ బ్యాలెన్సు వర్క్ అంతా అయ్యేది 120 నుంచి [illegible] ఇంకా 300 శాతం వరకూ పోయేదానికి అవకాశాలున్నాయి [illegible] అది ప్రీవియస్ కంట్రాక్టరుకు ఇచ్చిన పేమెంటు, క్వాంటిటీ, డిడక్ట్ ఎస్టిమేటు క్వాంటిటిల పేమెంటు చేసి టెండర్సు పిలుస్తారా? అయితే రెనాల్స్‌లో స్కోప్ అయితేనేమి, బిడ లోనయితేనేమి ఓవర్ ప్యాకేజెస్ ఉన్నప్పుడు కంట్రాక్టరు అసలు ఆ స్కెటుకు ఎక్కువ పేమెంటు ఇచ్చాడా, తక్కువ పేమెంటు ఇచ్చాడా అన్నది ఉండవచ్చు. ఈ ఎస్టిమే.. ఫైనలైజ్‌చేసే ఫర్దర్ ప్రిపరేషన్ ఆఫ్ ఎస్టిమేట్సులో క్లాష్ వచ్చినప్పుడు ఏ విధంగా కూడా కంట్రాక్టరు కోర్టుకు పోయేదానికి అవకాశాలున్నాయి. అంటే ఫర్దర్ టెండర్ అప్రూవ్ చేసినప్పటికి రేటు 200 కాకపోతే 300 శాతం ఎక్సెస్ ఇచ్చినప్పటికి కొత్తగా వచ్చిన కంట్రాక్టరుకి హ్యాండోవర్ చేయడానికి అవకాశం లేదు. ఇప్పుడు ఉన్నటువంటి కంట్రాక్టరు కలుగజేసిన దానికి క్లియర్ ఎవిడెన్సు ఉంటుంది. ఇట్లాంటి పరిస్థితుల్లో నెంబరాఫ్ పాయింట్స్ కంట్రాక్టరుకు ఉన్నప్పుడు నేను కాంట్రాక్టరుగా ఉన్నప్పుడు పరిస్థితులు నాకు తెలుసు కాబట్టి చెబుతున్నాను. మనకున్న అగ్రిమెంటు కండిషన్స్‌లో [illegible] రోజు కంట్రాక్టరు కోర్టుకి వెళితే మనం ఏ విధంగా చెప్పాలనుకుంటున్నామో దానికి [illegible] ఇంతలు కంట్రాక్టరు కోర్టు ద్వారా తెచ్చుకునే దానికి అవకాశాలున్నాయి. అయితే [illegible] పరిస్థితి ఇప్పుడు ప్రభుత్వం కల్పించుకుంటే కంట్రాక్టర్లను కూర్చోబెట్టి మీరు [illegible] విధమయిన పరిస్థితుల్లో కోర్టుకు పోతున్నారూ, ఏమిటి అన్నది పరిశీలించాలి [illegible]

కోర్టుకు పోకుండా అపేదానికి మీరు వర్క్ చేయాలంటే ఎలాంటి పరిస్థితులు కావాలి, మీకేమీ ఇబ్బందులున్నాయి. మీకు కావలసినవే, రావలసినవి ఏమున్నాయి అన్నటువంటి దానిని కంట్రాక్టర్లనూ, ఆఫీసర్లనూ, అపోజిషన్ లీడర్సునూ కూర్చోబెట్టి డిస్కెడ్ చేయాలి. అందరూ కూర్చున్న తరువాత ఈ కుంభకోణాలలో డబ్బులు తీసుకోకుండా ఎలాంటి కుంభకోణాలు చేయకుండా అపోజిషన్ లీడర్సూ, పాలక పక్ష సభ్యులూ అందరూ కూర్చుని, కంట్రాక్టర్లూ, ఆఫీసర్లూ ముఖ్యమంత్రిగారూ కూర్చుని ఏ విధంగా చేస్తే సరిపోతుంది అన్నటువంటి ఉద్దేశ్యం తీసుకుని అవసరం వస్తే స్పాటుకి వెళ్ళి అక్కడున్న వర్క్ ఏమిటీ, కంట్రాక్టర్ల ప్రాబ్లమ్స్ ఏమిటీ, ఎందుకు పని చేయలేక పోతున్నారు, కలుగుతున్న ఇబ్బందులేమిటి అన్నవి క్లియర్‌గా తెలుసుకోవాలి. వాళ్ళకు కావలసినవి ఇస్తే ఎన్నిరోజులలో కంట్రాక్టరు చేయగలదో అన్నది తెలుసుకోవాలి. ఏదయితే కాన్సిల్ చేసి మళ్ళీ టెండర్స్ పిలావాలనుకుంటే ఎంత టైం పెట్టాలనుకుంటామో, ఎన్ని రోజులలో అయితే కంప్లీట్ అవుతుందని మనం అనుకుంటామో ఆటైం 50 శాతం ఇచ్చేసుకుని పరిస్థితులను బట్టి చూసి అవసరం అయితే ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైం ఇచ్చేదానికి అవకాశం ఉంటుంది. నర్సిరెడ్డిగారు చెప్పినట్లు రెవ్యూ కమిటీ వేస్తే పోయిన నెల ఎంత వర్క్ చేసారూ? ఈ నెల ఎంత వర్క్ చేసారూ అన్నది రెవ్యూ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు గుజరాత్‌లో నర్మదా బోర్డ్ ఫారమ్ చేసి స్పాట్ డెసిషన్స్‌కోసం వర్క్ దగ్గరకు పోయినప్పుడు ఇబ్బందులు ఏమిటీ, ఇంజనీరు ఎక్సెస్ ఇచ్చాడు, ఇంజనీరు ఏ విధంగా ఎక్సెస్ ఇచ్చాడు, ఇంజనీరు డెసిషన్ తీసుకోలేకపోతే హయ్యారఫిషియల్స్ కానీ, సెక్రటరీ కానీ ఏమయినా అనుకుంటారేమో, మీరేమయినా అనుకుంటారేమో అన్న ఉద్దేశ్యంతో డిసిషన్ తేసుకోలేకపోతే ఈ విధమయిన స్లో ప్రోగ్రెస్ జరుపుకుంటూ ఉండే ఉద్దేశ్యం ఉంది. వర్క్ జరగనప్పుడు ప్రభుత్వానికి చేయాలన్నటువంటి ఉదేశ్యం, మనం వర్క్ వేయాలి వరల్డ్ బ్యాంకు నుంచే డబ్బు తెచ్చుకున్నాము అన్న ఉద్దేశ్యం ఉన్నప్పుడు ఏమీ చేయలేకపోతారు. అగ్రిమెంటు కంట్రాక్టరుకు ఇచ్చిన తరువాత ఆ అగ్రిమెంటు నుంచే ఇన్‌వాల్వను అవాయిడ్ చేసేటప్పుడు అగ్రిమెంటు కండిషన్స్ ప్రకారం మనం ఏవయితే అగ్రిమెంటు కండిషన్స్ ప్రకారం ఉన్నామో ఆ పద్ధతులను అపోజిషన్ లీడర్సునందరినీ కూర్చోబెట్టి స్పాట్ డెసిషన్ మేకింగ్ అథారిటీ కాని ఆ కమిటీకి ఇచ్చినట్లయితే ఇంజనీర్లు అడిగే రేటు – వాళ్ళు రు. 70 లు అడిగితే మనం ఎంత ఇవ్వవచ్చు, రు. 50, 60 అన్నది నిర్ణయించి – ఆల్ అపోజిషన్ లీడర్స్, పాలక పక్ష సభ్యులూ కలసి స్పాట్ డిసిషన్ తేసకోవడానికి అవకాశం ఉంటుంది. కంట్రాక్టర్‌తో అగ్రిమెంటు చేసుకుని మీరు ఇన్ని రోజులలో కంప్లీట్ చేయాలని నిర్ణయించి ఆ ప్రకారం వారి వద్ద రిటెన్‌గా తేసుకోవాలి. అప్పుడు కూడా చేయలేకపోతే మీరు చేయలేదు కాబట్టి మేము యాక్షన్ తీసుకుంటామని వాళ్ళకు కండిషన్స్‌పెట్టి అది ఈడీగా కంప్లీట్ చేయడానికి చర్యలు తేసుకోవాలి. సీరియస్ డెసిషన్ తీసుకుని స్పాట్‌కు వెళ్ళి అక్కడ తీసుకున్న తరువాతనే ప్రభుత్వం త్వరగా కంప్లీట్

చేయడానికి అవకాశం ఉంది. ఇంజనీర్లనూ, ఆఫీసర్లనూ బ్లేమ్ చేయడానికి లేదు. పొలిటికల్ స్కేడ్ లీడర్స్ వెళ్లి డిసిషన్ తీసుకుని ఆ బాధ్యతను వాళ్లకు అప్పజెప్తే, వాళ్లు చేసే దానికి త్రూ ఆఫీసర్స్ ఇన్‌స్ట్రక్షన్ ఇప్పించినట్లయితే పని త్వరగా పూర్తవుతుందని ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం):- అధ్యక్షా, ఈ ఎస్. ఆర్. ఎస్. పి. ప్రాజెక్టు గురించి చాలా మంది మిత్రులు చెప్పారు. నేను పూర్తిగా వాటిని బలపరుస్తూ ఇంకా కొన్ని ఇబ్బందులను తెలియజేస్తున్నాను, నా కాన్‌స్టిట్యుయన్సీ మొత్తం ఒక్క విలేజీకి కూడా ఒక్క చిల్లిపైసా కూడా ఖర్చు చేయలేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. నాదంతా గోదావరి ప్రాంతం. 10 సంవత్సరాల నుంచీ కూడా ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ట్రైబెల్‌లో ఉన్న ట్రైబల్ విలేజెస్‌లో 10 సంవత్సరాలు నుంచీ ఈ రోజుకు కూడా ఒక్క నీళ్లు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. చాలా సార్లు చెప్పాము. ఇంజనీర్లు ఎవరూ మూడూ నెలల కన్నా ఎక్కువ ఉండరు. సి.ఇలు కానీ, ఎస్. ఇలు కానీ ఎవరూ రారు. వచ్చిన సి.ఇ కూడా రెండు నెలల ఉండి వెళ్లిపోతారు. ముఖ్యమంత్రిగారితో ఈ విషయం ప్రతిసారీ చెబుతున్నాము. ఎన్నోసార్లు వ్రాతపూర్వకంగా ఇచ్చాము. కానీ ఫలితంలేదు. ఇప్పుడు మాకు వరల్డ్ బ్యాంకు ద్వారా రు. 36 కోట్లు కరీంనగర్ జిల్లాకు ఇస్తే 11/2 సంవత్సరాలయితే ఒక్కనయాపైసా కూడా ఖర్చు చేయలేదు. ఎస్టిమేట్సు జగిత్యాల, కరీంనగర్, వరంగల్ అక్కడికీ ఇక్కడికీ రావడం తప్ప ఒక్క పైసా కూడా మా దగ్గరకు వచ్చిన పరిస్థితి లేదు. మేము ఇంజనీర్లును దేవుళ్లలాగా భావిస్తాము. సర్వే చేసారు. ఇప్పుడు అవన్నీ రిపేరే చేస్తామంటున్నారు. నా ప్రాంతం అంతా నల్ల భూమికి సంబంధించినది. కెనాల్స్ అన్ని కూడా భూమి లెవల్‌కు అయిపోయాయి. డ్రాపు అన్ని కూడా కూలిపోయాయి. పైప్స్ అన్నీ కూడా చిల్లులు పడిపోయాయి. విపరీతంగా నీరు పోయి క్రిందకు నీరు పోలేని పరిస్థితిఉంది. అక్కడున్న పరిస్థితి శాయిరెడ్డిగారు చెప్పారు. నా కాన్‌స్టిట్యుయన్సీ సంగతి అందరికీ తెలుసు. నా నియోజకవర్గం బుగ్గారం సంగతి అందరికి తెలుసు. అక్కడున్న పరిస్థిలు అందరికి తెలుసు. అక్కడ రైతులు పెద్ద ఆందోళన తట్టుకోలేకున్నాము. ఒక చిన్న సమస్య చెబుతాను. అక్కడ 5, 6 ట్రైబల్ విలేజీలున్నాయి. ఇంజనీర్లు కాలువ తవ్వించారు. కాలువ గట్టు ప్రక్కనే ఉన్న మన్ను కొద్దిగా తవ్వి రైతు వెళ్లి అడిగినప్పుడు కాలువ లెవల్ చేసినట్లు డెప్త్ చూపించారు. నీళ్లు 12 సంవత్సరాల నుంచి పోవడంలేదు. ప్రతిసారి చెబుతున్నాము. మా దగ్గర ఇదివరకు కమాండ్ ఏరియా మీటింగులుండేవి. ఏదయినా ఉంటే అక్కడ ఆ మీటింగులలో చెప్పుకోవడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు కమాండ్ ఏరియా మీటింగులు తీసివేసారు. ఒక్క చుక్క నీరు కూడా లేకుండా పోయింది.

ఇది కాకుండా ఇంకా అదనపు సిబ్బంది ఉంది. మా దగ్గర ఇంజనీరింగు స్టాఫ్ ఉంది. ఆఫీసులకు లాక్‌చేసి సిబ్బంది ఇంటిలో కూర్చుని లక్ష రూపాయలు జీతాలు

పుచ్చుకుంటున్నారు. కనీసం ఆ లక్షా ఇచ్చినా కానీ కెనాల్స్ బాగు పడతాయి. ఎస్.ఆర్.ఎస్.పి అధికారులంతా కూడా ఏ పనీ లేదంటున్నారు, ఇళ్లలో కూర్చుని జీతాలు తీసుకుంటున్నారు. ఎంతో అన్యాయం జరిగింది. వాటిని అన్నిటినీ కూడా మా అందరితో కమిటీ వేసి పరిష్కారానికి మార్గం చూడండి. మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ అందరు మంత్రులనూ కూర్చోపెట్టి అందరి అధికారులనూ పిలిచి మాట్లాడి ఏదయిన అవకాశం ఇస్తే బాగుంటుంది. పోయిన సారి బడ్జెటులో 4 1/2 కోట్లు రూపాయలు చెంగారెడ్డిగారు ఎనౌన్సుచేసారు. రికార్డు ఉంది. ఒక్క చిల్లి పైసా కూడా ఇవ్వలేదని మనవిచేస్తున్నాను. కనుక ఈ విషయంలో గౌరవనీయులు శ్రీ రోశయ్యగారు ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకుని మాకుండే ఇబ్బందులను తొలగించవలసిందగా కోరుతున్నాను.

20 శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, చిరకాలంగా నీటివనరుల కొరతవున్న రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు సంబంధించిన అతి ముఖ్యమైన ప్రాజెక్టులు ఇవి. గౌరవనీయ సభ్యులందరు కూడా ఈ పనులు జరుగుతున్న-తీరు పట్ల చాలా తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. వాటితో నేను కూడా చాలా వరకు ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వం వైపు నుంచి ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంతాలను సశ్యశ్యామలం చేయాలనే చిత్త శుద్ధి, దీక్షతో కూడుకున్న అధికారం వున్నదే తప్ప ఏదో రాయలసీమకు చేయాలని నిర్లిప్తంగా వుండాలనే మాటను ఎవరు కూడా ఊహించడానికి వీలు లేదు. మాట్లాడిన పెద్దలు అందరు ఎంతో తీవ్రమైన ఆందోళనతో ఇది పూర్తి కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా అదే తీవ్రమైన ధోరణితో పూర్తి చేయడానికి ఆలోచిస్తున్నది తప్ప దానిని జాప్యం చేయాలనే భావన లేదు. మొత్తం ఈ ప్రాజెక్టుకు సంబంధించినంత వరకు ఎస్. ఆర్. ఎస్.పి.లో క్రొత్త ఆయకట్టు స్టెబిలైజేషన్ 4 వేల ఎకరాలు వస్తుంది. అలాగే శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌కు సంబంగించి 1 లక్షా, 62 వేల ఎకరాలు సాగులోకి వచ్చేదానికి అవకాశం వున్న ప్రాజెక్టు అది. దీనిని వరల్డ్ బ్యాంక్‌కు పోస్టు చేసి వరల్డ్ బ్యాంక్, అగ్రిమెంట్ మీద సంతకం చేసిన తరువాత 1987వ సంవత్సరం అక్టోబర్ నుంచి అమలులోకి వచ్చింది. గౌరవనీయ సభ్యులందరు కూడా దాదాపు ఏకంగా ఒకే మాట చెప్పారు. ఫస్టు ప్యాకేజెస్‌లో 11 ఐటమ్స్ వున్నాయి. దీని పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వారి పట్ల ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి, వారి సమస్యలను పరిష్కరించాలని, వారికి ఎదురువుతున్న ఇబ్బందులను తొలగించాలనే మాట కూడా చెప్పారు. అధ్యక్షా, సహజంగా తమరు కూడా చాలా సందర్భాలలో విని వుంటారు. ప్రభుత్వము. కాంట్రాక్టర్లు కుమ్మక్కై దోచుకుంటున్నారనో లేకపోతే పనులు జరగడం లేదనో, రూపాయలకు జమలా చేస్తున్నారనో స్పష్టంగా ఆరోపణలు వింటు వుంటాము. కానీ సంతోషం ఏమిటంటే ఈ ప్రాజెక్టు విషయంలో అలా గాకుండా కాంట్రాక్టర్లు అందరు

కూడా బాగానే పనిచేస్తున్నారు. అయితే వాళ్ళ సమస్యలు పరిష్కరించాలి. వారికి గిట్టుబాటు కాని ధరలు వున్నాయనే మాట కూడా చెప్పారు. దానికి సంబంధించినంత వరకు 11 ఐటమ్స్ కూడా కాంట్రాక్ట్ వ్యాల్యూ మొత్తం కలిపితే రు. 83 కోట్ల 93 లక్షలు. ఈ పనులు వారికి అప్పగించిన తరువాత – నేను డిటెయిల్స్‌లోకి వెళ్ళి ఒక్కొక్క కాంట్రాక్టర్ ఏ మేరకు చేశారు, ఏ శాతం చేశారు, ఏ.ఏ పనులు చేయలేకపోయారు అని ఆలోచించితే అవన్నీ కూడా బహుశ చాలా కాలయాపన అవుతుంది. వాటి జోలికి వెళ్ళను. కానీ ఓవరాల్‌గా వారు అడుగుతున్నాది ఏమిటంటే మేము ఆనాడు క్రోట్ చేసిన రెట్లు చాలా తక్కువగా చేశాము. మిగిలిన ప్యాకేజెస్ రేట్లను చూసినప్పుడు ఇవి అట్రాక్టివ్‌గా వున్నాయి. తక్కువ రేట్లు చేశాము కాబట్టి గిట్టుబాటు లేకుండా వున్నాయనే మాట చెబుతూ వారు ఇవాళ అడిషనల్‌గా 26 కోట్ల, 46 లక్షల రూపాయలు యివ్వడమనే మాట చెబుతున్నారు. ప్రభుత్వం కూడా ఈ 11 ఐటమ్స్‌లో వున్న ఈ కాంట్రాక్టర్లను రద్దుచేసి మరల క్రొత్త వారిని తీసుకువచ్చి కాలయాపన చేయాలనికానీ, ప్రయోజనకరంగా ఉంటుందని కానీ ఏ మాత్రం కూడా ఉత్సాహపడడం లేదు. అలా అలోచన చేయడం కూడా లేదు. అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు అందరికీ తెలుసు. కాంట్రాక్టులో కొన్ని ఆబ్లిగేషన్స్ వుంటాయి. ఇది ఒక సంబంధించినటువంటిది ఈ ఒక్క వర్క్‌కు సంబంధించి నిబంధనలు ఎలా వున్నా కాంట్రాక్టేరియన్ కండిషన్స్ ఏలా వున్నా మొత్తం ఏదో మధ్యవర్తిత్వం చేసి, ఎదో వ్యవహారం ఎక్రాస్‌ది టేబుల్ కూర్చుని సర్దుబాటు చేయవచ్చు. కానీ ఇది అంతటితో ... దానికి అవకాశం లేదు. ఫస్ట్ ప్యాకేజిలో వున్న కాంట్రాక్టర్స్‌కు ఏ ట్రీట్‌మెంట ఇస్తారో ఆటోమాటిక్‌గా సెకండ్ ప్యాకేజ్ కానీ, మిగిలినటువంటి ప్యాకేజెస్‌లలో వున్నటువంటి వారు కానీ సబ్‌సిక్వెంట్‌గా ఒక క్లెయిమ్ పెట్టి దానికి అవకాశం వున్నది. ఫస్ట్ ప్యాకెజీలో వున్న శాతం చాలా తక్కువగా వుంటే సంబంధిత ఎస్.ఇ గారి అబ్బాయి క్లెయిమ్స్ పెట్టారు. మే క్లెయిమ్స్ అన్నీ రిజక్ట్ చేస్తున్నామని చెప్పారు. సహజంగా విద్యాసాగరరావు అడ్వకేటు కాబట్టి వారికి కూడా బాగా తెలుసు. ఎంప్లాయర్ ఎప్పుడయితే క్లెయిమ్స్ రిజక్ట్ చేస్తారో అప్పుడు సహజంగా కాంట్రాక్టర్ చేసే పని ఏమిటంటే ఆర్బిట్రేషన్ కన్నా వెళ్ళాలి. లేకపోతే పని అయినా మమూలుగా చేయాలి. ఆర్బిట్రేషన్‌కు వెళ్ళడం అతనికి సహజంగా వున్న కోర్స్. కానీ దినిలో జరిగింది ఏమిటంటే వారు వెళ్ళడం లేదు. అందరు కూడా వర్క్ స్లోడౌన్ చేసి కూర్చున్నారు. దానిని పరిష్కారం చేయాలనే అదుర్దా, పరిష్కారం చేయవలసినఅవసరాన్ని కూడా ప్రభుత్వం గుర్తించి ఇది ఒక పెద్ద జటిలమైన సమస్యగా ఈ ప్యాకేజెస్ – ఇక్కడ ఈ ప్రాజెక్టులలోనే గాకుండా ఇక్కడ చేసే నిర్ణయాలు మిగిలిన ప్రాజెక్టులలో కూడా క్రొత్త, క్రొత్త సమస్యలకు దారి తేసే విధంగా వుండకూడదనే భావం తోనే చాలా జాగ్రత్తగాచేస్తున్నాము. దీనితో రెండు, మూడు అభిప్రాయాలున్నాయని గౌరవనీయ సభ్యులు చెప్పారు. ఈ కాంట్రాక్టర్ల కాంట్రాక్ట్ రద్దుచేసి మరల ఈ ప్యాకేజెస్ పురించి టెండర్స్ పిలిచి చేయాలంటే చాలా కాలయాపన అవుతుందన్నారు. కొంత ఆలస్యం అయ్యే మాట నిజమే. కానీ ఒక పాజిబులిటీ ఏమంటే అది ఆలోచనలోవున్నదే తప్ప

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను, ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనకపోవుటను గూర్చి.

ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు. ఇది చాలా స్పష్టంగా చెబుతున్నాను. దీర్ఘంగా, లోతుగా ఇంకా ఏమి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ ఫస్టు ప్యాకేజీలో వున్న కాంట్రాక్టర్లను టెర్మినేట్ చేస్తూ థర్డ్ సెట్ ఆఫ్ ప్యాకేజెస్‌లో కలిపి దానిని కూడా పార్టు ఆఫ్ థర్డ్ సెట్‌లో పెట్టి 1992వ సంవత్సరం మార్చికి నీటిని ఫైనలైజ్ చేసి వర్క్ మొదలు పెట్టే దానికి అవకాశం వుందనే భావన మాత్రం వున్నది. అయితే ఇప్పుడు 1991వ సంవత్సరంలో వున్నాము 1992వ సంవత్సరం మార్చి నెల అంటే ఆలస్యం అని నేను కూడా భావించే వారిలో వున్నాను. ఆలస్యం చేయాలని కాదు. గౌరవనీయ సభ్యులు చెప్పిన ప్రతి మాటను కూడా అతి జాగ్రత్తగా దగ్గర పెట్టుకొని ఫర్‌దర్‌గా కూడా ఎగ్జామిన్ చేసి, సాధకబాధకాలు ఏమి వున్నాయో, మంచి ఏమిటి, చెడు ఏమిటి అనే విషయాలు నేను పరిశీలన చేయిస్తాను. దీనిలో మరొక జటిలమైన సమస్య వున్నది. ఆ సమస్య పరిష్కారం కోసం ఇక్కడ సభలో వున్న గౌరవనీయ సభ్యులను ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో వున్న వివిధ పార్టీల నాయకులను కూడా నేను సహాయం చేయమని కోరేది ఏమిటంటే ఫస్టు రీచెస్‌లో రమారమి 62 వేల ఎకరాల వరకు వెట్ వున్నది. మనం ప్రపంచ బ్యాంక్‌తో చేసుకున్న అగ్రిమెంట్ లోని కండిషన్ ఏమంటే మొత్తం అవైలబులిటీ ఆఫ్ వాటర్ టోటల్ ఆయకట్టు టెలెండ్‌కు చేరాలి. ఈ డిజైన్స్, ఇవన్నీ లెక్క పెట్టినప్పుడు ఫస్టు రీచెస్‌లో వున్న వెట్‌ను ఇరిగేటెడ్ డ్రైగా కన్‌వర్టు చేస్తే తప్ప ప్రపంచ బ్యాంక్ మొత్తం ఓవరాల్‌గా మనం ఇచ్చే పథకాన్ని ఆమోదించేదానికి అంగీకరించదు. అయితే యాక్చువల్‌గా వాళ్ల ఫీల్డులో వెట్‌గా వున్న దానిని డ్రైగా కన్‌వర్టు చేయాలని అంటే చాలా ఇబ్బందిగా వున్నది. సహజంగా రైతాంగం నుంచి - మేము మా కంటి ముందు నీరు వెడుతూ వుంటే మేము వాటిని వాడుకోకుండా ఎక్కడికో చివరకు తీసుకువెడతాము, మీరు ఇరిగేటెడ్ డ్రైగా పెట్టుకోమంటే ఎలాగు అనే రెసిస్టెన్స్ వస్తుంది. అయితే దానికి సంబంధించి మొత్తం ప్రాజెక్టు అంతా దృష్టిలో పెట్టుకున్నప్పుడు రమారమి 700 కోట్ల రూపాయల అసిస్టెన్స్‌తో మనం ఈ ప్రాజెక్టును కంప్లీట్ చేయాలని అనుకున్నప్పుడు అవసరం అయితే మరి కొంత వ్యయాన్ని ప్రభుత్వం భరించి అయినా అండర్‌గ్రౌండ్ వాటర్‌ను అయినా ట్యాప్ చేసి ఆ 62 వేల ఎకరాలను ఐ.డి. క్రింద కన్‌వర్టు చేసి అవసరం అయితే నీటిని అదనంగా ఇచ్చే దానికి కూడా సిద్ధం కావాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కానీ రైతాంగానికి వుండే సహజమైన ధోరణి, ఆందోళన మనం మామూలుగా చూస్తూ వుంటాము. ఇక్కడే కాదు, ఏ ప్రాంతంలో అయినా కంటి ఎదుటగా నీరు పెద్దగా ప్రవహిస్తూ వుంటే, ఆ నీటిని వాడుకోవద్దని అంటే అది అంగీకారం కాదు. అందువలననే ఈ సమస్య ఎలా, ఏమిటి అని ఆలోచిస్తున్నాము. దీనిలో కూడా గౌరవనీయ సభ్యులు అందరు సహకరించి ఒక మార్గాన్ని మనం వెతుక్కుంటే తప్ప చేయలేము.
30. వరల్డ్ బ్యాంక్ వారు మొన్న వచ్చినప్పుడు, ఏప్రిల్‌లో చర్చలు చేయడం జరిగింది. వారు చెప్పింది ఒక్కటే. ఈ ప్రాజెక్టు ప్రోగ్రెస్ చూచి మనం ఏవిధంగా బాధపడుతున్నామో, వాళ్ళు కూడా అదే విధంగా ఎక్స్‌ప్రెస్ చేశారు. ఇదే పద్ధతిలో సాగితే, మీకు యిచ్చినమాట నిలుపుకోలేము. ఎసిస్టెన్స్ ఏదైతే చేశామో, దానిని క్యాన్సిల్ చేయవలసిన అవసరం

ఉంటుందని చెప్పారు. ఈ సహాయం వదులుకొని మరొక పద్ధతిలో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని గానీ, పూర్తి చేస్తామని మార్గాలు అన్వేషించడం, ఆందోళన అనవసరం. మనం ఒక ఎఫర్ట్ పెట్టి, మరికొంత వ్యవధి, 2 సంవత్సరాలు పొడిగించాలని కోరితే, స్పీడప్ చేసి ఎక్స్‌పెడైట్ చేస్తారనే విశ్వాసం వారికి కలిగినప్పుడు 94 జూన్ వరకు కూడా కొంత టైమ్ పొడిగించేదానికి అవకాశం ఉంటుంది అని ఆ చర్చల్లో అవలేశంగా కనిపించింది. ఇది వారి దగ్గర నుండి మాట కాదు. ప్రభుత్వం దీనిగురించి తీవ్రంగా ఆలోచిస్తుంది. అనేకమయిన సలహాలు యిచ్చారు. రిటైర్డ్ ఇంజనీర్లు, ఎక్స్ ఇంజనీర్లుతో కూడిన కమిటీని వేసి కంట్రాక్టర్లు కెయిమ్ అడిగితే ఉన్నాయి. ఎడిషనల్‌గా కావాలని అంటున్నారు. నిర-[illegible] స్పష్టం చేయాలని కోరారు. ఆలోచించడానికి అభ్యంతరం లేదు. [illegible] చిక్కులు, దాని ప్రభావము ఇతర ప్రాజెక్టు[illegible] అని భావన ఉంది. మరల కూడా ఎగ్జామిన్ చేయడానికి అభ్యంతరం లేదు. వరల్డ్ బ్యాంక్ సహాయంతో ఇతరత్రా దేశంలోని ఇతర రాష్ట్రాలలో కర్నాటక, ఒరిస్సా, గుజరాత్‌లలో అక్కడ ఈ వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో ప్రాజెక్ట్స్ నిర్మాణం చేపట్టినప్పుడు ఇటువంటి మోరల్ సమస్య ఉత్పన్నం అయితే వాళ్లతో డిస్కస్ చేసి రివైజ్ చేసేదానికి అవకాశం కలిగిందని జగపతిరావు గారు చెప్పడం జరిగింది. డిపార్ట్‌మెంట్ వారు చేసిన ఎంక్వయిరీలో, ఇటువంటి ఏర్పాటు జరిగినట్లు ఇంతవరకు సమాచారం లేదని నిన్న డిస్కస్ చేసినప్పుడు కనుక్కున్నాను. వారు కూడా చెప్పారు. ఒరిస్సా పంపి కనుక్కున్నామని. స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ నర్మద ప్రాజెక్టు కాని ఎప్పుడు, ఏమిటి డిటైల్స్ ఉంటే మరల కనుక్కుంటాము. అభ్యంతరం లేదు. ఈ ప్రాజెక్టును ఈ సంవత్సరం సార్టవుట్ చేసుకుంటే, సాధ్యమయినంత త్వరలో ప్రారంభించ డానికి కావలసిన అన్ని ప్రయత్నాలు చేస్తాను. ముఖ్యమంత్రిగారు చాలావరకు విన్నారు. మిగిలింది వారి నోటీసుకు తీసుకువెళ్లి, వారితో మాట్లాడి, మిగిలిన వారి సలహాలు కూడా తీసుకొని వేగవంతంగా చేయడానికి ప్రయత్నం చేస్తాననే మాటను మీ ద్వారా సభకు తెలియ జేస్తున్నాను.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా, గౌరవనీయ మంత్రి రోశయ్యగారు చెప్పిన సమాధానం సంతృప్తికరంగా లేదు. ఈ అంశం మీద పూర్తి అసంతృప్తి, ఆందోళన, అలజడి, తెలంగాణాకు సంబంధించిన 5 జిల్లాల ఎం.ఎల్.ఏలు, అక్కడి ప్రాంత ప్రజలకు చాలా ఆందోళన కలిగించేదిగా, చాలా భయోత్పాతం కలిగించేదిగా ఉందని మనవిచేస్తున్నాను. రాయలసీమ జిల్లాల నుండి ఎలక్టయిన ఎం.ఎల్.ఏలుగానీ, ప్రజలకుగానీ, తీరనిద్రోహం, అన్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు అర్థం అయింది. నేను ఈ సందర్భంగా, మేము ప్రజాప్రతినిధులం. ఆ సీటుమీద కూర్చున్నారు కాబట్టి మేము చాలా నాలెడ్జిబుల్, ఎదుటి వాళ్లంతా బుద్ధిహీనులు అనుకుంటున్నట్లుగా వుంది. మేము చెప్పినవి చాలా స్టాటిస్టికల్‌గా డాటాయుక్తంగా, అథెంటిక్‌గా పెడితే దానికి సమాధానం చాలా అసంతృప్తికరంగా చెప్పడం అన్యాయం. అబద్ధం చెప్పిన మాట కాదు నేను టైమ్ ఇన్వాల్వ్

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ·పి· '1 టెండర్లను, ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనకపోవుటను గూర్చి·

అని చెప్పాను· If you want I will tell you date-wise-pre-requisite tenders date is March 1986. It is furnished by seeing the documents. They (tenders) came in 15-5-86 again two tenders came in July 1988 - agreement was in the end of 1988 that means, 33 months' time was taken, to decide ... అంటే 33 మాసాలు 6 టెండర్ ప్యాకేజెస్ నిర్ణయించడానికి తీసుకున్నారు· రెండవ ప్యాకేజ్ నిర్ణయం తీసుకోవడం కోసం ప్రీ క్వాలిఫికేషన్ టెండర్ నోటీసు అక్టోబరులో కాల్‌ఫర్ చేశారు· 1991 ఎండ్‌కు ఎగ్రిమెంట్ చేశారు· రెండు ప్యాకేజీల నిర్ణయం చేయడానికి 23 మాసాలు తీసుకున్నారు· టెండర్స్ క్యాన్సిల్ చేసి మిగిలిన టెండర్సన్నీ 6 మాసాలలో చూచి పిలుస్తాము, ప్యాకేజెస్ నోట్ చేస్తాము అంటున్నారు· పబ్లికేషన్‌కుగానీ, ఇంటిమేషన్ చేయడానికిగానీ, సబ్మిషన్ ఆఫ్ ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్‌కుగానీ, బిడ్డింగ్ చేయడానికిగానీ, టెండర్స్ ఫైనలైజ్ చేయడానికి డాక్యుమెంట్ టెండర్స్ రిసీవింగ్‌కుగానీ 2 సంవత్సరాలు వరకు టెండర్సు కాల్‌ఫర్ చేయలేదు· ఎస్·ఆర్·బి·సి· మీద కూడా అదేవిధంగా చేశారు· 100 మంది కంట్రాక్టర్లను స్క్రీన్ చేసిన తరువాత 5 మంది కంట్రాక్టర్లను ప్రీ క్వాలిఫై చేశారు· దాదాపు 300, 400 బ్రిటిష్‌కాలం నుండి మొదలుకొని ఈ రోజు వరకు మనం కంట్రాక్టర్ల మీదే ఆధారపడి వున్నాము· కంట్రాక్టర్లకు, పని యిప్పించేవాళ్లకు కావలసిన ప్రొటెక్షన్ క్లాజెస్ వున్నాయి· వాటి ఆధారంగా క్లెయిమ్ స్వార్బయేట్లుగా నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు· ఇదీ వరల్డ్ బ్యాంక్ పెట్టిన కండిషన్· ఇందులో వుండే తికమకలు Don't expect the contractors system as all - let us go directly for the departmental works, when you are concerned. Then how can you put it in an unsuitable clause - when they have got their own protective clause in the agreement itself. కాబట్టి ఈరోజు నా క్లారిఫికేషన్ ఏమిటంటే, టైమ్ ఇన్వాల్వ్‌మెంట్ ఎంత ఉందో చెప్పారు· క్యాన్సిల్ చేస్తే కోర్టుకు పోరని హామీ యిస్తారా? వాళ్లు కోర్టుకు పోకున్నా, మీరు క్యాన్సిల్ చేసిన టెండరు, మీరు చెప్పిన ప్రకారం 6 మాసాల సమయంలో ఈ టెండర్సు ప్యాకేజెస్ నిర్ణయం చేస్తారా? చేయలేరని అంటున్నాను· నాలుగు సంవత్సరాలు కోర్టులో వుంటుంది· 4 సంవత్సరాలు టెండరు డిస్పోజ్ చేయడానికి పడుతుంది· రెండు వేల సంవత్సరం నాటికి కూడా ప్రభుత్వం డిస్పోజ్ చేయదు, చేయబోదు అని చెబుతున్నాను· దీని మీద క్లారిఫికేషన్ రాలేదు· 32 కోట్ల రుపాయిల వర్క్సు క్యాన్సిల్ చేస్తే 86 కోట్ల రూపాయలు ఖర్చు ఔతుంది· 4 సంవత్సరాల ఎస్కలేషన్ 56 శాతం, టెండర్ ఎక్సెస్ పర్సంట్ 55, ఇప్పుడు ఉండే కంట్రాక్టర్సుకు 10 పర్సంట్· 3 సంవత్సరాల తరువాత 30 శాతం ఎస్కలేషన్· 32 కోట్ల రూపాయలకు 86 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు· గవర్నమెంట్ ఖజానాకు భారం పడుతుంది· పడదు అని గ్యారంటీ యిస్తారా? ఇరిగేషన్ ఇన్వాల్వ్ ఉంది· ఇరిగేషన్ కంట్రాక్టర్ల సమస్య కాదు· రైతుల సమస్య· ఈ ప్యాకేజెస్

పూర్తి కాకపోవడం వలన డి·బి·ఎమ్· 31 క్రింద 36 వేల ఎకరాలు, డి·బి·ఎమ్· 37లో 5 వేల ఎకరాలు, డి·బి·ఎమ్· 38లో 78 వేలు, 40లో 37 వేల ఎకరాలు, 42 నుండి 47 వరకు రెండు వేలు, 48లో 64 ఎకరాలు మొత్తం రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల అరవై ఎనిమిది ఎకరాల ఆయకట్టు ఈ 32 కోట్ల రూపాయల వర్కు ఆగిపోయిన కారణంగా గత 4 సం·ల నుండి రైతులు యిబ్బంది పడవలసి వచ్చింది దీనితో పాటు పార్షియల్‌గా ఎఫెక్ట్యయిన ప్యాకేజెస్ డి·బి·ఎమ్· 7, 13, 16, 18, 23, 24 ఇక్కడ 1 లక్ష, 9 వేల ఎకరాలు· దాదాపు 3 లక్షల పైన పంట నష్టం జరిగింది· మీరు చెప్పిన ప్రకారం మూడు లక్షల యాభైవేల ఎకరాలు నిర్ణయం చేస్తారు· దీనిగురించి నాకు ఎక్స్‌ప్లనేషన్ కావాలి· ఏడు ప్యాకేజెస్ కోర్టులో వున్నాయి· 4 సంవత్సరాలు అయింది· పియరింగ్‌కురాలేదు· ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఎఫిషయంట్ అనుకుంటే న్యాయం జరిగేట్లు చూస్తారా 7 ప్యాకేజీలను కోర్టు నుండి ఎందుకు బైటకు లాగడం లేదు టెండర్స్‌ను 4 సం·ల నుండి ఎందుకు పిలువ లేకపోతున్నారు? Contractors today 3·40 మ· are not able to do. You are not able to attract them. Why have you not taken steps to implement the packages. Today you are saying that you are going to implement the entire packages in another six months. I don't believe. ప్యాకేజీ 8లో టెండరు ఎందుకు పిలవడం లేదు? పిలవడానికి మీరు ఏమి స్టెప్స్ తీసుకున్నారు సభ ముందు పెట్టండి· ఈ పది ప్యాకేజెస్ గాకుండా యింకా 14 ప్యాకేజెస్ విషయంలో యింతవరకు నిర్ణయం జరుగలేదు· 24 ప్యాకేజెస్‌లో 6, 7 ప్యాకేజెస్‌ను డిస్ప్యూట్‌లో పెట్టారు· మీరు, కాంట్రాక్టర్సు కోర్టుకు పోరు అని అంటున్నారు· Already they are in court. వారి వారికి సంబంధించి ఏదైతే మొబిలైజేషను వుందో దాని విషయంగా గవర్నమెంటు ట్యాప్ చేస్తుందనే భయముతో వారు యిదివరకే కోర్టులో వున్నారు· ఇప్పుడు ఒక ఐటం మీద గాకుండా యింకా 50 ఐటమ్స్ మీద వారు కోర్టుకు వెళ్లే అవకాశం వుంది· కాబట్టి యిది Never ending litigation. If somebody says that they will not go to the court and they will stop the contractors from going to the court, it is impossible. కాబట్టి దాని మీద నాకు క్లారిఫికేషను కావాలి· వారు కోర్టుకు పోరు అనేగ్యారంటీ మీకు వుంటే యిదివరకు వున్నటువంటి కోర్టు కేసులను ఎందుకు డిస్పోజ్ చేయలేదు? మేము ఒకటి అడిగాము – బోర్డు కానిస్టిట్యూట్ చేయమని· ప్రభుత్వం, ముఖ్యమంత్రులు మంత్రులకు అందరికి తెలుసు, ప్రతిసారి యీ సబ్జెక్టు వస్తుంది· ఆయకట్టు డెవలప్ కావడంలేదు· ఇచ్చిన డబ్బు ఖర్చు కావడం లేదు· ఆఫీసర్సును పోస్టు చేయడం లేదు· దాని మీద రెవ్యూ లేదు, మానిటరింగ్ లేదు, యింప్లిమెంటేషన్ లేదు· ఒక్క పని కూడా సక్రమమైనటువంటి పద్ధతిలో జరగడం లేదు· మేము ఎస్·ఆర్·ఎస్·పి· వర్కు కొరకు ఒక బోర్డును కానిస్టిట్యూట్ చేయమని అడుగుతున్నాము నాన్ అఫిషయల్స్‌తో – జిల్లాకు ఒక్కరిని వేస్తారా? ఆ ప్రాంతానికి సంబంధించిన యం·ఎల్·ఎ·లను ఎన్ని జిల్లాలు అయితే యిన్‌వాల్వ్ అయి వున్నాయో ఆ జిల్లాల నుండి–

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను, ప్రపంచబ్యాంకు ఋణాలను వినియోగించుకొనకపోవుటను గూర్చి.

ప్రభుత్వం యిష్టమైన వారిని వేయవచ్చు పర్వాలేదు నాన్ అఫీయల్స్‌తో ఒక బోర్డును యింప్లిమెంటేషను కొరకు [illegible] దానిలో ప్రభుత్వ అధికారులను ఎక్స్ అఫిషియో మెంబర్లుగా [illegible] వుండమనండి. కాని We want a Board. We will fight for the Board not only SRSP and SRBC, for all the pending projects where the Government is failing miserably. 11 వేల కోట్ల ప్రాజెక్టులు వేపడుతున్నారు ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులను అపివేస్తున్నారు. కొత్త ప్రాజెక్టులను మొదలు పెడుతున్నారు 11 వేల కోట్లకు బడ్జెటులో 393 కోట్లు పెట్టారు. What is the percentage? It is only 3.5 percent. The escalation is 10 percent and you provide only 3.5 percent for implementation. You want to take up new projects and keep all the old projects pending. 30 సంవత్సరాల క్రింద -మొదలుపెట్టిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 44 పర్సంటు వర్కు యింప్లిమెంటు అయింది ఇంకా 56 పర్సంటు యింప్లిమెంటు కావాలి. This excuse we are hearing from the ages. ఏడవ పంచవర్ష ప్రణాళికలో 350 కోట్ల ప్రొవిజన్ పెట్టి 177 కోట్లు ఖర్చు పెట్టారు. ప్రభుత్వం అనేది ఒక కంటిన్యుటీ. మిమ్ము లను బ్లేం వేయడం లేదు. I am blaming that party also (pointing to TDP), which was in power. They too failed miserably. ఏడవ ప్రణాళికలో 350 కోట్లు పెట్టి 177 కోట్లు ఖర్చు పెట్టారు. మీ మాటల మీద మాకు ఎలాంటి నమ్మకం లేదు. We want a Board. We want to manage our own affairs. We want to oversee the implementation of works.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు చాలా ఆవేదనతో మాట్లాడడం వరకు నేను అర్థం చేసుకోగలను. కాని నేను చెప్పనటువంటి మాటలు కూడా వారు చెబుతున్నారు. మీరు కోర్టుకు వెళ్లరని చెప్పారు, మీరు గ్యారంటీ యిస్తారా అన్నారు. నేను ఎక్కడ చెప్పాను కోర్టుకు వెళ్లరని, నేను ఆ మాట ఎక్కడా చెప్ప లేదు. నేను కోర్టుకు వెళ్లరని చెప్పే మాట గాని పెడుతారు అనే మాట గాని యీ రెండింటిలో నేను ఏమీ చెప్పలేదు. మీరు తెలిసిన వారు గాబట్టి మీరు ఏదైనా చెప్పగలరు, నేను ఎక్కడ చెప్ప గలను? నేను చెప్పింది ఒకటే ఉన్న సమస్య యిది అని చెప్పాను, యీ సమస్యను శ్రద్ధతో పరిశీలన చేయిస్తానని చెప్పాను. హైకోర్టులో వున్నటువంటిది, ఒక పర్టిక్యులర్ కాంట్రాక్టరు ఆయన టెండరు ఫార్మ్సలో ఏదో కరక్షను చేశాడని అధికారులు చర్య తీసుకుంటే దాని మీద ఆయన హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాడు. దానిపైన ఎడ్వొకేట్ జనరల్‌కు చెప్పాను. మరల నేను - యివాళ సభకు మనవి చేస్తున్నాను, జగపతిరావుగారికి కూడా చెబుతున్నాను - తప్పనిసరిగా ఎడ్వొకేట్ జనరల్‌కు రిటన్‌గా మరొకసారి చెప్పి పర్సనల్‌గాపోయి కనసరన్డ్ ఛీఫ్ ఇంజనీరును మాట్లాడుమని చెబుతాను. పోతే ఇంజనీర్లను తరుచుగా మారుస్తున్నారని అన్నారు. నేను దానిని డిస్ప్యూట్ చేయడం లేదు. టెండర్ల స్పెసిఫికేషనులో షెడ్యూలు

విషయము: శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి
కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను,
ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనకపోవుటను
గూర్చి.

అంతా చదివి విన్పించారు. నేను ఒక మాట కూడ అనలేదు. అది కాదు గాని అవును అని గాని చెప్ప లేదు. నేను చెప్పనటువంటి వాటిని, డిలే లేదా, మీరు డిలే లేదని చెప్పారు అంటే నేను ఎక్కడ చెప్పాను? అన్ని మీకు మీరే పూహించుకుని చెబితే ఎట్లా? బహుశ...

శ్రీ వి. జగపతిరావు:– అధ్యక్షా, 304లో లేని ఒక విషయాన్ని వారు ప్రస్తావనకు తీసుకు వచ్చారు. ఏమంటే – వరల్డ్ బ్యాంకు వారు వెట్‌ను డ్రైగా కన్వర్ట్ చేస్తే యీ ప్రాజెక్టు యింప్లిమెంటు అవుతుంది లేకపోతే బ్యాక్‌అవుట్ చేస్తామన్నారనేది – అసలు యీ సబ్జెక్ట్ యిక్కడ లేదు. అట్లా యిటువంటివి చాలా పెట్టారు. ఆ సబ్జెక్ట్ మీద ఒక రోజు కాదుగదా, పది రోజులు అయినా చర్చకు సిద్ధంగా వున్నాము. దాని మీదనే యిదివరకు తెలంగాణా బందు జరిగింది, దాని మీద ఒక కమిటీ కాన్‌స్టిట్యూట్ అయింది. రెండు సంవత్సరాల తరువాత కూడ కమిటీ రిపోర్టు సభ ముందు పెట్టలేదు. వరల్డ్ బ్యాంకు వారు పెట్టిన 12 కండిషన్స్‌ను యింప్లిమెంటు చేయకుండా ఒక్క వచ్చు కండిషనును, దేని మీదనైతే ప్రజలు స్థంభించి ఆందోళన చేశారో, దానిని యిక్కడ మంత్రిగారు ప్రస్తావనకు తెచ్చారు. తమరు కూడ సంబంధం లేని విషయాలు ఎన్నో చెప్పారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, లేదు అనడం లేదు. ఉన్నది చెబితే ఎందుకు చెప్పారు అంటున్నారు, చెప్పకపోతే చెప్పలేదు అంటున్నారు, యిది ఎక్కడి గోల? నేను ఉన్నటువంటి సమస్యలు, చిక్కులు యివి వున్నవి అన్నాను. బహుశ: వారికి గాని ఎవరికి కూడ – తెలంగాణ పట్ల శ్రద్ధ లేదని చెప్పే అయోగ్యుడిని కాను, అనాలోచితమైనటువంటి వాడిని కాను తెలంగాణా ప్రజలకు కష్టం కలిగించే మాట చెప్పే ఖర్మ లేని వాడిని కాదు, ఏ ఒక్కరిని కూడ అసంతృప్తి పరచాలనే ధోరణితో వున్నటువంటి వాడిని కాదు. ఈ ప్రభుత్వ ధ్యేయం కూడ కాదు. మొదట చెప్పాను. చాలా కాలంగా దుర్భిక్ష పీడిత ప్రాంతాలు అయిన తెలంగాణా, రాయలసీమలలో యీ రకంగా నత్త నడక చాలా బాధాకరంగా వుంది, దానిని ఎక్స్‌పిడైట్ చేయడానికి ప్రయత్నం చేద్దాము, మీ సలహాలు తీసుకుంటాము అని చెప్పాను తప్ప మరొకటి కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు మానిటరింగ్ బోర్డును అడుగుతున్నారు ముఖ్యంగా.

శ్రీ కె. రోశయ్య:– నా వరకు నేను యివాళ్ల కొత్తగా వింటున్నాను. వారు చాలా కాలం నుండి చెప్పి వుండవచ్చు. ప్రభుత్వ పరిశీలనలో వుందేమో తెలియదు. కాని నేను మళ్లీ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి దానికి వున్నటువంటి అవకాశం ఏమిటి అనేది చూస్తాను. ఒకటి మనవి చేస్తాను, మూడు ముప్పావు అవుతున్న యీ సమయములో నేను రెండు మాటలు చెప్పి ఆకలి అవుతున్న యీ సందర్భములో వారిని తృప్తిపరచ గలను అని అనుకోవడం లేదు. నాకేమి అభ్యంతరం లేదు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు చెందినటువంటి శాసన సభ్యులతో ఒక రోజు కూర్చుని, అధికారులతో డిస్కస్ చేసి హౌటు ఎక్స్‌పిడైట్ అనే మాట మాట్లాడడానికి వారి సలహాలు తీసుకోడానికి నాకు ఏమీ అభ్యంతరం [illegible]

లేదు. అది కూడ సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయుమని ముఖ్యమంత్రిగారిని రిక్వెస్టు చేసి ఏర్పాటు చేయిస్తాననే మాట కూడ మనవి చేస్తున్నాను.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు, మేము చెప్పిన వివరాలన్నింటిని చర్చించకుండా బోల్డుగా ఒక అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది. There are two important aspects which the Hon. Minister should clarify. There is no other go. కాంట్రాక్టర్సుకు టెండర్సు యిచ్చింది ముఖ్యమా, కాంట్రాక్టర్సు ముఖ్యమా, వర్కు ముఖ్యమా అనే దానిలో Irrespective of the parties, we have already gave our mind, developmental activities in the respective areas are important. అటువంటప్పుడు ఆ వర్క్సు కంటిన్యూ చేస్తున్నారా లేదా? నెంబరు 1. ఇక నెంబరు 2. క్లెయిమ్స్ ఆఫ్ ది కాంట్రాక్టర్సు - ఏమైతే యివ్వకుండానే వారు రెండు సంవత్సరాల నుండి ఫైట్ చేస్తూ వుంటే కూడా, అవి అన్నీ పట్టించుకోకుండా, వాటి జోలికి పోకుండా ఫర్ ఎగ్జాంపుల్ డీవాటరింగ్, అనుకోండి, హ్యాండింగ్‌ఓవర్ సైట్ అనుకోండి, ఉన్నటువంటి అబ్జక్షన్సు తీసివేయడం అనుకోండి, యిలాంటి మూడు నాలుగు సమస్యలను అనేకసార్లు ప్రభుత్వానికి రిప్రజంట్ చేస్తే, వాటి గురించి ప్రభుత్వం డిసిషను తీసుకోకుండానే వారు వర్క్సు తీసుకోవడం లేదు, 8.6 పర్సంటు వర్క్సు మాత్రమే తీసుకున్నారు, ప్రోగ్రెస్ లేదని చెప్పడం ఎంతవరకు ధర్మం? ఇవి అన్నీ వున్నవి. I request the Hon. Minister. వీలున్నంత తొందరలో మీ ఛాంబరులో లెజిస్లేటర్సుతో ఎప్పుడు మీటింగు ఏర్పాటు చేస్తారు? ఎంత త్వరలో ఫైనలైజ్ చేసి సెటిల్‌మెంటు చేయబోతున్నారో చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సాధ్యమైనంత త్వరలో ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఏర్పాటు చేస్తాను. వారు గాని తమరు గాని నేను గాని యిక్కడ కూర్చుని వారి డైరీ ఏమిటో చూడకుండా ఫలానా డేట్ అని చెప్పగలనా? నేను మీతో పాటు వుంటాను, వారు కూడా వుంటే మరీ మంచిది. ముఖ్యమంత్రిగారు లేకుండా మీరు నేను, అధికారులు కూర్చుందామంటే కూడ నాకు అభ్యంతరం లేదు. మరొక మాట. వారు చెప్పినటువంటివి నేను కొన్ని చెప్పాను. కాంట్రాక్టుల ఫస్టు ప్యాకేజీలో వున్నటువంటి టోటల్ వ్యాల్యూ ఆఫ్ ది వర్కు ఎంతో చెప్పాను ఎడిషనల్ క్లెయిమ్స్ ఎంతో చెప్పాను. క్లెయిమ్స్ రిజక్టు చేసి, మీ క్లెయిమ్స్ రిజెక్టు చేయడం జరిగిందని ఎస్.ఇ గారు చెప్పారనే మాట కూడ చెప్పాను. దాని తరువాత కోర్సు ఓపెన్ ఏమిటి అనేది చెప్పాను. ఒక పాయింటు, దీనికి ఏదైనా వే-అవుట్ వుందా? మిగిలినటువంటి ప్రాంతాలలోగాని మిగిలిన కాంట్రాక్టర్సు మీద గాని అదనపు చిక్కులు రాకుండా చేయడానికి మార్గం వుందా అనేది తప్పనిసరిగా ఆలోచన చేద్దాము. మీరు అదే ధోరణిలో ఆలోచిస్తున్నారు, ప్రభుత్వం కూడ అదే ఆలోచన చేస్తున్నది. వీరిని ఏదో తీసివేయాలని గాని, వీరి మీద కోపం అని గాని యింకొకరి మీద ప్రేమ అని గాని కానే కాదు. వర్కు త్వరగా కావాలి. త్వరగా చేయించడం కొరకు చేసే ప్రయత్నములో కొత్త చిక్కులు రాకుండా యితరత్రాచోట్ల సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలన్నది మాత్రమే ఆలోచన

విషయము: శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను, ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనకపోవుటను గూర్చి.

శ్రీ ఎమ్. ఓంకార్:- అధ్యక్షా, ఇప్పుడు మిత్రులు శ్రీ జగపతిరావుగారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తూ 4 ప్రశ్నలు వేస్తున్నాను. 1. మన అసెంబ్లీ కొద్ది రోజులలో ముగియబోతున్నది. కనీసం వారం, 10 రోజులలో మీరు ఈ వర్క్సు యొక్క భవిష్యత్తు గురించి ఫైనల్ డెసిషను తీసుకోలేదని ఏదైతే చెప్పారో అది తీసుకొని హౌసుకు తెలియజేస్తారా? మీరు సమావేశాలు పెట్టి దీర్ఘకాలం పొడిగిస్తే అయ్యేది కాదు. మీరు కనీసం 10 రోజులలో ఫైనల్ డెసిషను తీసుకొని మాకు చెబుతారా? 2. అసలు పని ఇంత కాలం ఆగిపోవడానికి కారణం ఏమిటంటే మాన్యువల్ లేబరుద్వారా బెడ్సు కాని స్లైట్సు కాని చేయడమా లేకపోతే షేవర్ ఫినిషర్సు - ఇటువంటి యంత్రాలు పెట్టి చేయడమా? అనే విషయం గురించి. Crux of the problem for the prolongation of this work. దానిగురించి మీరు ఫైనల్‌గా ఏమి నిర్ణయం తీసుకోబోతున్నారు. 3. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నుంచి మొదలుకొని ఛీఫ్ ఇంజనీరు వరకు - వారు ఏమైనా తప్పులు చేస్తే అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సుమీద కొంతమందిని మధ్యమధ్య మీరు ట్రాన్స్‌ఫర్ చేయండి కాని జనరల్‌గా ప్రాజక్టు పని పూర్తి అయ్యేవరకు కదలించకుండా ఉంటే దానికి ముక్తి ఉంటుంది. ఆ పని చేస్తారా? 4. బోర్డు చాలా ముఖ్యమైనది. దాని విషయం ఏమి చేస్తారు? 3.50 మ.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, బోర్డు సంగతి నేనుగా చేసే నిర్ణయం కాదు. చీఫ్ మినిష్టరుగారికి ఇదంతా బ్రీఫ్ చేస్తాను. వారు వారం, పది రోజులలోపల ఫైనాలిటీ చేసి హౌసుకు తెలియజేయాలని అన్నారు. వారం, పది రోజుల లోపల మీ అందరితో కూర్చొని హౌ టు ఎక్స్‌పిడైట్ అనేది ఆలోచన చేద్దామనే మాట చెప్పాను. ఆఫీసర్సును తరచు మార్చ వద్దనే సూచన చేసారు. అది మంచి సూచన, నాకు కూడా అంగీకారమే. I will tell the Chief Minister not to frequently change the Officers.

శ్రీ వి జగపతిరావు.- అధ్యక్షా, మీరు ఏమైనా నిర్ణయాలు తీసుకునే ముందు కాంట్రాక్టర్సు కోర్టుకు పోకుండా నెగోసియేషన్సుకు పిలుస్తారా లేదా?

శ్రీ కె. రోశయ్య:- ఇక్కడ నేను లీగల్‌గా ప్రభుత్వానికికాని, వారికికాని చిక్కువచ్చే మాట - కమిట్‌మెంట్ కాని పిలుపను అనే మాట కాని చెప్పడం కాదు. నేను ఒక మాట చెప్పాను అందరం కూర్చొని హౌ టు ఎక్స్‌పిడైట్ అనేదానిలో నాకన్నా కూడా లీగల్‌గా కాని టెక్నికల్‌గా కాని వారి వ్యూస్ వినవచ్చు.

శ్రీ ఎమ్. ఓంకార్:- యంత్రాల గురించి చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య:- నేను ఇప్పుడు అది చెప్పలేను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులైన శ్రీ రోశయ్యగారు వాకపక్యంగా అన్నీ దాట వేస్తున్నారు. అధికారం లేనివారు ఈ సభలో సమాధానం చెప్పకూడదు. నాకు

తెలుసు. ఈ సందర్భంలో శ్రీ రోశయ్యగారికి అధికారం లేదు – విడదీసి చెప్పడానికి కమిటీ వేస్తారా అంటే నేను ముఖ్యమంత్రిగారిని అడిగి చెబుతానని అంటున్నారు. ముఖ్యమంత్రి గారిని అడిగి చెప్పాలంటే మీరు ఇక్కడ ఎందుకు? మాకు మీరు ముఖ్యమంత్రిని అడగ వలసిన అవసరం ఉన్నప్పుడు వారు సమాధానం చెప్పకూడదు. ఇది నా సలహా. మాకు సమాధానం చెప్పేస్థితిలో ఉన్నప్పుడే మీరు మా ముందు హాజరు కావాలి, మాకు సమాధానం చెప్పాలి. మేము ఖచ్చితంగా అడుగుతున్నాము అయ్యా, మా ప్రాంతానికి చాలా అన్యాయం జరుగుతున్నది. ఇటువంటి కాకమ్మ కథలు చెప్పి ఇప్పటికీ దాటవేస్తున్నారు. మా ప్రాజక్టు మీద డబ్బులు ఖర్చు కావడం లేదు కాంట్రాక్టర్లకు నష్టం జరుగుతున్నది, వారిని పని చేయనీయడం లేదు అంటే ఏవో కథలు చెప్పి దాటవేస్తున్నారు. ఇది జరగడానికి ఒక కమిటీ వేయండి, మాకు రెవ్యూ చేసే అధికారం ఇవ్వండి. అది మీరు చేస్తారా లేదా? మీరు చేయ లేకపోతే నేను చేయలేనండి, మళ్ళీ ముఖ్యమంత్రిగారిని అడుగుతాను అని చెబితే అది మాకు సమాధానం కాదు. దానితో మాకు తృప్తి కలుగదు. ఇటువంటి సమాధానం చెప్పడం న్యాయం కూడా కాదు. మీరు కమిటీ వేయించడానికి ప్రయత్నం చేస్తారా? వేయిస్తారా? మాకు వాగ్దానం చేయండి. ముఖ్యమంత్రిగారితో చెప్పి వేయిస్తాను అని చెప్పండి చెప్ప గలిగితే. అప్పుడు మేము తృప్తి పడతాము.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను చాలాసార్లు చూస్తున్నాను. శ్రీ నర్సిరెడ్డిగారు ఎక్కడికక్కడే నిర్ణయించేసి అప్పుడే ప్రకటించే పద్ధతి ఏదైనా వస్తుందేమోనని చూద్దామంటే ఇంతవరకు రావడంలేదు. వారి దగ్గరకు ఈమధ్య ఒకాయన వచ్చారు, ఒక పని చెబుతున్నాడు నేను మాట్లాడతాను, చూస్తాను అని శ్రీ నర్సిరెడ్డిగారు అతనితో అంటున్నారు. మాట్లాడతాను, చూస్తాను అని ఎందుకు చెబుతున్నారు, చేయిస్తానని ఎందుకు చెప్పలేదు మీ గురించి మక్తల్ నుంచి వచ్చి ఈ మెడికల్ కాలేజీలో సీటు కావాలని అడుగుతూ ఉంటే ఎస్, నేను చేయిస్తాను అని ఎందుకు చెప్పరు మీరు. నేను మాట్లాడతాను చూస్తాను అని చెబుతారా? బోర్డులాంటిది ఒక పాలసీ డెసిషను.

శ్రీ సి నర్సిరెడ్డి:– నాకు అధికారం ఉంటే చేసి పెడతాను. చూస్తాను, అని చెప్పను ఇప్పుడు మాకు ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పాలి, గవర్నమెంటు చెప్పాలి. మాకు ఖచ్చితంగా చెప్పాలి. అది మేము యాక్సెప్టు చేస్తాము. గవర్నమెంటు మాకు జవాబు దారీ. తప్పించుకునేటటువంటి విధానం వద్దు అని నేను అంటాను.

శ్రీ కె రోశయ్య:– అధ్యక్షా, తప్పించుకునే ప్రయత్నమే లేదు. I am telling with all seriousness. Government is committed. ఈ పనిని త్వరగా చేయాలి, ఈ ప్రాంతాన్ని బాగుచేయాలనే దానిలో కమిట్‌మెంటు ఉంది. నేను కాదు, ముఖ్యమంత్రిగారు ఉన్నా ఇక్కడికి ఇక్కడే బోర్డు కాన్‌స్టిట్యూట్ చేస్తాను అని కాని లేదు అని కాని శ్రీ నర్సిరెడ్డిగారు చెప్పినంత ఖండితంగా చెప్పడం కష్టం. సాధ్యం కాదు,

ఎగ్జామిన్ చేయించాలి. శ్రీ నర్సిరెడ్డిగారు అధికారం లేదని అంటారేమిటి? వారు శాసన సభ్యులు, సర్వసంపూర్ణమైనటువంటి, సర్వ సత్తాకమైనటువంటి అధికారం ఉన్నటువంటి వారు, లేకపోవడం ఏమిటి?

Mr. Deputy Speaker:- Mr. Narsi Reddy is a lone Member and he can take decision then and there.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఒక చిన్న విషయం. ఈ ఎస్.ఆర్.ఎస్.పి లోని ఈ మొత్తం 7 ప్యాకేజెస్ విలువ 48 కోట్లు. ఇప్పటికి 12 కోట్ల రూపాయల వర్కు అయిపోయింది, ఇంకా 36 కోట్ల విలువగలిగిన పని కావలసి ఉంది. ఇప్పుడు ఈ పని పూర్తి కావాలంటే ఇంకా చాలా కోట్లు కావాలి. ఈ 36 కోట్ల రూపాయల పనులు ప్రపంచ బ్యాంకు టెండర్లనుంచి రిలీజు చేయించి మన రాష్ట్ర ప్రభుత్వ ఫండ్సు ఎలాట్‌చేసి చేయిస్తే ఈ కండిషన్సు అన్నీ పోతాయి. ఈ 'యంత్రాలు అనే కండిషన్సు. ఈ తలనొప్పి పోయి మన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, మంత్రిగారు, శాసనసభ్యులు కూర్చొని ఒక అభిప్రాయానికి వచ్చి పనులు చేయించుకోవచ్చు. తరువాత వరల్డ్ బ్యాంకు డబ్బును వేరే పనులకు మనం వినియోగించుకోవచ్చు. ఇంకా చాలా పనులు ఉన్నాయి. కోట్ల కొద్దీ రూపాయల పనులు ఉన్నాయి. ఈ 36 కోట్ల విలువగల వర్కున్న రిలీజు చేయించి మన రాష్ట్ర ప్రభుత్వ నిధులద్వారా చేయించడం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందా? 2. శ్రీ డి.ఎల్ రవీంద్రారెడ్డిగారు ఇక్కడే ఉన్నారు. ఏడవ ప్యాకేజి వర్కు గురించి 6 మాసాల క్రితం వారిని అడిగితే వారు తప్పకుండా కోర్టులో పర్స్యూచేసి సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు. సంవత్సరం క్రిందట ముఖ్యమంత్రిగారు వరంగల్ వచ్చినప్పుడు వారు హామీ ఇచ్చారు. నేను తొందరగా దీనిని అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయిస్తానని అన్నారు. ఇప్పుడు శ్రీ రోశయ్యగారు మాట్లాడతామని అంటున్నారు. సంవత్సరం నుంచి ఏమి చేసారు? ఎంత కేర్‌లెస్‌నెసో చూడండి.

శ్రీ కె. రోశయ్య:- గవర్నమెంటు మాట్లాడలేదు అనే మాట కరక్టు కాదు. మాట్లాడగానే కాదు. పాలసీ వారికి తెలియకపోయినా శ్రీ విద్యాసాగరరావుగారికి తెలుసు. అడ్వకేటు జనరల్‌ద్వారా రిపీటెడ్ ఎప్పీల్సు చేసాము - ఈ కేసును త్వరితంగా తీసుకునే దానికి. హైకోర్టులో వారికి ఉన్నటువంటి పద్ధతి వల్లనో లేకపోతే మనకున్నటువంటి లిమిటేషన్సుతోనో నాకు తెలియదు కాని నేను న్యాయవాదిని కాదు కనుక We can make an appeal before the High Court. ఈ పిటీషను కొంచెము త్వరగా టేకప్ చేయమని మనం మళ్లీ ఇంకొకసారి చెబుదాము. మనం చెప్పినంతమాత్రాన వారు తీసు కుంటారని నేను అనుకోను. వారు ఈ వర్కును టోటల్‌గా డిటాచ్ చేసి స్టేట్ గవర్నమెంటు పరిధిలో తీసుకోవడానికి ఏమైన వీలుంటుందా అనే మాట అన్నారు. అది కూడా రేపు కూర్చున్నప్పుడు మాట్లాడదాము. కాని ఇప్పుడు నేను స్ట్రయిట్ ఆవే జవాబు చెప్పలేను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువలకు సంబంధించి ఎ.పి. 11 టెండర్లను, ప్రపంచబ్యాంకు రుణాలను వినియోగించుకొనకపోవుటను గూర్చి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- యిప్పుడు మేము రోశయ్యగారినే ఎక్స్‌పెక్టు చేశాము. యిది తెలంగాణా, రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన మేజరు సమస్య. అసెంబ్లీలో చర్చించే ముఖ్యమైన నీటి సమస్య. ప్రధానమైన సమస్య. తెలంగాణా, రాయలసీమ ప్రజలకు సంబంధించినటువంటి సమస్య విషయంలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారని అనుకున్నాము. కాని ముఖ్యమంత్రిగారు సభలో లేరు. వారు వెళ్ళిపోయారు. వారికి ఈ సమస్య పైన ఎంత ప్రేమ ఉన్నదో, ఈ ప్రజలపైన ఎంత ప్రేమ ఉన్నదో దీనిని బట్టి తెలుస్తున్నది. దురదృష్టమేమిటంటే రోశయ్యగారికి ఫుల్ పవర్సు ఉండి దీని విషయంలో వారు ఆన్సరు చేస్తే ముఖ్యమంత్రిగారు ఉండవలసిన అవసరం లేదు. అది కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ. మీరు చెప్పలేరు. కాని చెప్పగలిగిన ముఖ్యమంత్రిగారు లేరు. ముఖ్యమంత్రిగారు చెబుతారని మేము అన్నము లేకుండా ఇక్కడ ఉండే పరిస్థితి వచ్చింది. యిప్పటికైనా మేము యింకో అర్థగంట కూర్చుంటాము. తెలంగాణా శాసనసభ్యులము, రాయలసీమ శాసనసభ్యులము యింకో అర్థగంట కూర్చుంటాము. ముఖ్యమంత్రిగారిని వచ్చి సమాధానం చెప్పమనండి. అది కాకపోతే - యిష్టము లేని వారు వెళ్ళవచ్చు. వారు వెళ్ళితే మాకేమీ అభ్యంతరం లేదు. ఉన్న 10 మందిమే కూర్చుంటాము. ముఖ్యమంత్రిగారు వచ్చి ప్రస్తుతం చెప్పలేని పరిస్థితిలో ఉంటే - ఈ హౌస్‌లో రోశయ్య గారిని ఈ బోర్డు ఏ తేదీ లోగా కానిస్టిట్యూట్ చేస్తారో, ఎప్పుడులోగా ఆఫీసర్సును పిలిచి చర్చించుతారో అనే విషయాలు చెప్పమనండి. వారు స్వంతంగా చెప్పలేని పరిస్థితులు ఉంటే ముఖ్యమంత్రిగారితో చర్చించి రేపు బోర్డు ఏర్పాటు గురించి ఈ హౌస్‌లో స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఫంక్షనింగు గురించి వారికి తెలియనిది కాదు. అప్పటి కప్పుడు చెప్పలేరు. బి.ఎ.సి.లో వారు కూర్చున్నప్పుడు రేపు ఈవినింగు కూర్చుందామా అని అడిగితే ఉండండి నేను బయటకు వెళ్ళి ఫోను చేసి మాట్లాడి రావాలి అంటాడు. After all for a small thing. I assured on the floor of the House. మేజరు పాలసీ మీద డెసిషను తీసుకోవాలంటే - రేపు సేటుమెంటు చేస్తారా అని అడిగితే ఎట్లాగు? రిపీట్‌గా చెబుతున్నాను. నేను యిందాక చెప్పినప్పుడు వారు లేరు - బహుశా లంచ్‌కు వెళ్ళి ఉండవచ్చు. యిక్కడ అందరికి తెలుసు. వీలైనంత త్వరలో ఎక్రాస్ ది టేబుల్ కూర్చుని దీనిని ఎట్లాగు ఎక్స్‌పిడైట్ చేద్దామనే విషయంలో డిస్కస్ చేద్దామనే మాట చెప్పాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- ఈ విషయంలో ఎంతసేపూ రోశయ్యగారిని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించి ప్రయోజనం లేదు. ముఖ్యమంత్రిగారు వచ్చినా సమాధానం కొరకు అధికారుల వైపు చూస్తారు. యిది ఎక్రాస్ ది టేబుల్ దీనికి పరిష్కార మార్గము కనుగొనడానికి కమిటీగా కూర్చుని చేయవలసిన వ్యవహారం. రోశయ్యగారిని ఎప్పుడు కూర్చుందామో యిప్పుడే డేట్ చెప్పమనండి. అది సమస్య కాదు.

శ్రీ కె. రోశయ్య:- రాఘవరెడ్డిగారు చెప్పినది ఆమోదయోగ్యమైన సూచన. నా డిమాండ్సు పూర్తి కాగానే వీలైనంతవరకు నెక్స్టు డే నే పెట్టించే ప్రయత్నం చేస్తాను.

శ్రీ కె. సాయిరెడ్డి:- రోశయ్యగారు చాలా సీనియరు మంత్రి. అనుభవం కలిగిన వారు. మైనరు ఇరిగేషను, శాఖామాత్యులు ఉన్నా - మేజరు ఇరిగేషనుకు సంబంధించిన దని దీని విషయంలో జవాబు చెప్పడానికి ముఖ్యమంత్రిగారు వారికి యిచ్చారు. ముఖ్యమంత్రిగారితో డేట్ గుర్చించి సంప్రదించనక్కరలేదు. రోశయ్యగారు అధ్యక్షులుగా ఉండి మీటింగు జరపమనండి. వారి డైరీ చూసి డేట్ చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:- నేను మీరు కూర్చుని అధికారులతో మాట్లాడడానికి నాకేమీ అభ్యంతరం లేదు. డిమాండ్సు పూర్తి అయిన వెంటనే నెక్స్టు డే ఈవినింగ్ సెషను లేకుండా ఉంటే నెంబరు 1 రూములో కూర్చుందాము. డిమాండు పూర్తి చేసే పూచీ మీది. ఎన్ని గంటలైనా కూర్చుందాము. ఎడ్వకేట్ జనరల్ కూడా రమ్మంటాను. ఆయన సలహా కూడా తీసుకుందాము.

శ్రీ కె. సాయిరెడ్డి:- యన్.ఆర్.బి.సి., యస్.ఆర్.యస్.పి లకు యిచ్చినటు వంటి వరల్డ్ బ్యాంకు ఏయిడ్ నుంచి 55 మిలియన్ల డాలర్లు —

(గౌరవ సభ్యులలో ఎవరో ఆకలి అని అన్నారు)

ఆకలి అంటే వెళ్ళిపోండి. అక్కడ ఆకలి పోరాటాలు జరుగుతున్నాయి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- 304 రూలుకు సంబంధించి యిన్ని డిటెయిల్స్ ఉండవు.

శ్రీ కె. సాయిరెడ్డి:- యిచ్చినటువంటి ఎయిడ్ నుంచి 55 మిలియన్ల డాలర్లు స్కార్సను ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు డైవర్టు చేసిన మాట నిజమేనా? మిగిలిన డబ్బు కూడా డైవర్టు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ వి. జగపతిరావు:- 55 మిలియన్ల డాలర్లు డైవర్టు అయినది. మిగతా డబ్బు కూడా డైవర్టు అయ్యే అవకాశం ఉంది.

శ్రీ కె. రోశయ్య:- ఆ డబ్బు డైవర్టు అయిన విషయం నాకు తెలియదు. నేను ఇన్ఫర్మేషను కనుక్కొని చెబుతాను. మిగతా డబ్బు డైవర్టు చేసే ఆలోచన లేదు. Let us all think about expediting the project. How best we can expedite the project.

శ్రీ జి. ముకుందారెడ్డి (పెద్దపల్లి).- బోర్డు గురించి క్రొత్తగా వేయవలసింది ఏమీ లేదు. మంత్రిగారికి తెలుసునను కుంటాను గతములోనే ఈ బోర్డులు ఉన్నాయి. కమాండు ఏరియా డెవలప్‌మెంట్ బోర్డు అని ఒకటి ఉంది. యస్.ఆర్.యస్.పి. ఎడమ కాలువకు సంబంధించి కమాండు ఏరియా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయలేదు.

ఆ బోర్డు కానిస్టిట్యూట్ చేసి జగపతిరావుగారు చేసిన సూచనలు ప్రకారం కొన్ని అధికారాలు ఆ బోర్డుకు యిచ్చి కానిస్టిట్యూట్ చేసి ఇంప్లిమెంటు చేయిస్తే బాగుంటుంది. యస్.ఆర్.యస్.పి. సమస్య లోపల చాలా సమస్యలు కర్నాటక డేవలప్మెంటు బోర్డు విషయంలోని కొన్ని సమస్యలు ప్రభుత్వ దృష్టికి రావడం లేదు. ఈ బోర్డును కనుక ఏర్పాటు చేసి జగపతిరావుగారు చెప్పినటువంటి సూచనల ప్రకారం కొన్ని అధికారాలు ఈ బోర్డుకు సంక్రమింప చేస్తే చాలా బాగుంటుందని నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- తప్పకుండా....

శ్రీ పి. నారాయణరెడ్డి:- .... ఆర్బిట్రేషను కోడ్ ప్రకారం కంట్రాక్టరు రిప్రజెంటేషను యిచ్చిన తరువాత అక్కడ యస్.ఇ. మీకు ఏమీ క్లెయిమ్ రాదని రిటర్ను యిచ్చారని చెప్పారు. వాళ్ల విషయం సాల్వ్ చేయాలంటే, వాళ్ళు అడిగిన పద్ధతిలో యివ్వ లంటే 25 కోట్ల రూపాయలు అవుతుందని మంత్రిగారు చెప్పారు. 25 కోట్ల రూపాయలు అవుతుందని ఏవిధంగా ఎస్టిమేట్ చేసినారంటే ఆ డబ్బు కంట్రాక్టరుకు కండిషన్సు ప్రకారం ఎస్టిమేట్‌లో ఎగ్రి అయి యివ్వవలసిన డబ్బు అనే ఉద్దేశ్యంతో 25 కోట్ల రూపాయలు అవుతుందని చెప్పారా? 25 కోట్ల రూపాయలు అవుతుంది యివ్వాలని చెప్పేటప్పటికి ఎస్టిమేట్ ప్రకారం 61 పర్సంటు ప్రకారం ఇంక్రీజ్ అయినప్పుడు 25 కోట్ల రూపాయల కన్నా ఎక్కువ అవుతుందా? తక్కువ అవుతుందా ——

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304లో యిన్ని డిటెయిల్స్ ఎట్లాగు ఉంటాయి?

శ్రీ కె. రోశయ్య:- నా దగ్గర ఎగ్రిమెంటు కాపీ లేదు. టోటల్ వేల్యూ ఆఫ్ వర్కు చెప్పాను. వాళ్ల ఎడిషనల్ క్లెయిమ్స్ వేల్యూ 26.06 కోట్లు అని చెప్పాను. కండిషన్సు అతిక్రమించి ఉన్నాయా లోబడి ఉన్నాయా అనేది నాకు తెలియదు. ఏ క్లాజు పెట్టారనేది కాదు.

Mr. Deputy Speaker:- Let us close it. Now, demands have to be moved.

## 1991-92 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

### (1) అభ్యర్థన నెం. XXXI – వ్యవసాయం

10 On behalf of Chief Minister, Minister for Co-operation (Sri V. Rambhupal Chowdary):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 159,51,75,000 under Demand No. XXXI - Agriculture."

Sir, in the Performance Budget of Agriculture Department for 1991-92 in page (iii) under Para 2, the amount under Crop Husbandry has been shown as Rs. 12,12,675,000. It may be corrected as Rs. 14,12,675,000. In Page 32, the figure of 88.4 lakh tonnes in the last sentence may be corrected as 88.14 lakh tonnes.

Mr. Deputy Speaker:- Yes. Demand moved.

(2) అభ్యర్థన నెం. XXXIV - అడవులు

Sri M. Chandrasekhar:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 63,87,25,000 under Demand No. XXXIV - Forests."

Mr. Deputy Speaker:- Demand moved.

(3) అభ్యర్థన నెం. XXXV - సహకారం

Sri V. Rambhupal Chowdary:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 122,26,99,000 under Demand No. XXXV - Co-operation."

Mr. Deputy Speaker:- Demand moved.

(4) అభ్యర్థన నెం. XXXII - పశుసంవర్థన మరియు పాడిపరిశ్రమాభివృద్ధి

Minister for Animal Husbandry and Dairy Development(Sri S.Venkata

Minister for Animal Husbandry and Dairy Development (Sri S. Venkata Reddy):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 51,24,27,000 under Demand No. XXXII - Animal Husbandry and Dairy Development."

Mr. Deputy Speaker:- Demand moved.

(5) అభ్యర్థన నెం. XLVIII - పౌరసరఫరాలు

On behalf of Minister for Civil Supplies, (Sri V.Rambhupal Chowdary):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 415,84,71,000 under Demand No. XLVIII - Civil Supplies Administration."

Mr. Deputy Speaker:- Demand moved. All cut-motions moved.

(6) అభ్యర్థన నెం. XXXIII - మత్స్యపరిశ్రమలు

Minister for Fisheri. (Sri Ponnala Lakshmaiah):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 16,41,27,000 under Demand No. XXXIII - Fisheries."

Mr. Deputy Speaker:- Demand moved. Now cut motions will moved.

J.No. 194-1)

DEMAND NO. XXXI - AGRICULTURE Rs. 159,51,75,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

ఉద్దేశ్యము.- ప్రభుత్వం పెంచిన ఎరువులధరప్పై ధ్వజమెత్తిన రైతాంగంప్పై, లారీ చార్జీలు, జౌర్జన్యం పోలీసుకాల్పుల ద్వారా, వారి ఆందోళనను అణిచేశారు. అప్రజాస్వామిక పద్ధతులను అవలంభించిన ప్రభుత్వ నిధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

ఉద్దేశ్యము:- ఎరువుల ధరలను పెంచి ఎరువుల కొరతను ఏడ్పిచ్చినందువల్ల స్వేచ్ఛా మార్కెట్లో అందుబాటులో లేక అధికధరలు పెట్టి కొనలేక పోతున్నారు దీన్ని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

ఉద్దేశ్యము:- రైతులు తాము పండిస్తున్న పంటలకు గిట్టుబాటుధర కావాలని అనేక పోరాటాలు జరుపుతున్నప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోని ప్రభుత్వ పాలసీకి నిరసనగా

Sri J. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

ఉద్దేశ్యము.- కల్తీ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్ముతున్న వారిప్పై కఠినమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

Government has failed to supply fertilizers to the cultivators at pre-budget prices although sufficient stocks were available with the dealers.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

The Government has failed to distribute loans to ~~the farmers~~ in time to the agriculturists to enable them to take up agricultural works.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

For not including commercial crops in the crops insurance scheme.

Sri M. Raghuma Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

We express our regrets about non availability and black marketing fertilisers in state.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

We protest against the withdrawal of subsidy on fertilisers by the Central Government.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

We express our regret that the ineffective steps by the Government in supplying of fertilisers to the farmers by the State Government on old prices among old stocks.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

ఉద్దేశ్యము:- ఉభయ గోదావరి జిల్లాలో పంటలు పొలాలకు టుంగ్రోవైరస్ వ్యాధి సోకినను నివారించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

ఉద్దేశ్యము:- కొబ్బరి తోటలలో దాపురించిన తొడిపాక వ్యాధిని అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు నిరసనగా.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For an tardy promotion effort to increase the Palm Oil production in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not being able to prevent the land used for food grain production from comming down in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not providing adequate storage facilities to the farmers in the state to enable them to store their produce.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not creating an adequate market for Virginia Tobacco.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not being able to set up the committed separate department for labour who are involved in Agricultural work.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not allowing the farmer to get debt relief of Rs. 10,000/- through the co-operatives in the State.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For allowing sub-standard and harmful pesticide to be sold in the market to the farmers in the state of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100-

For allowing sub-standard fertiliser to be sold to the farmers in the State.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not purchasing the discoloured Paddy from the farmer and thus causing him his ruination.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not providing adequate chilling centres to enable the farmer to store perishible produce and get remunerative price for his produce.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not being able to provide the farmer with a proper price for his produce in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For failing to start a Krishi Vigyana Kendra in our State.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not being able to increase substantially the land cultivated under various Horticulture uses in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

For not being able to see that the Grape producers State got transport facilities to transport their produce to the graps markets in the country.

To reduce the allotment of Rs. 159,51,75,000/- f Agriculture by

For being a passive spectator ... ...rtunate blac marketing of fertiliser in the S... ... Andhra Pradesh.

Sri K. Ramakanth:- Sir ... beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

We regret that the sudden fall of the production of agricultural products due to Govt. failure in-taking measures to increase the output.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

We express regrets for irregularities took place in podu cultivation in the state.

Sri V. Chander Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

ఉద్దేశ్యము:- జూన్ 4, 6వ తేదీలలో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు సహాయం మరియు రాయితీలు కల్పించనందుకు నిరసనగా·

Sri Dadi Veerabhadrarao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

No Incentives to farmers.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

Harssment of farmers in Girijan area could not be avoided.

Sri T. Seeta Ram:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

We protest against the shortage of Complex Fertilisers in the State.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

ఉద్దేశ్యము:- కర్షకపరిషత్‌కు ఉద్దేశించిన 650 ఎకరములు యన్·ఆర్·ఐ· పేరుతో ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా·

Sri D. China Mallaih:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 100/-

ఉద్దేశ్యము:- ఎరువుల ధరలు కేంద్రము పెంచిన దానికి నిరసనగా, రైతులు హుజూరాబాదులో డీలర్లపై తిరుగుబాటు చేసి దాచిన ఎరువులను బైటకు లాగినందుకు, హుజూరాబాద్ యస్·ఐ· సలీం రైతులను అమానుషంగా మోకాళ్ళమీద, మోచేతుల మీద నడిపించి రక్తసిక్తము చేయటమే కాక కేసులలో ఇరికించిన దానికి నిరసనగా·

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 159,51,75,000/- for Agriculture by Rs. 1/-

ఉద్దేశ్యము:- రాష్ట్ర ప్రభుత్వం కల్తీలేని ఎరువులు రైతులకు అందించడంలోనూ కల్తీకి పాల్పడిన దోషులపై చర్యలు గైకొనడంలోనూ విఫలం అయినందుకు నిరసనగా·

Mr. Deputy Speaker:- Cut-motion moved

## DEMAND NO. XXXII - ANIMAL HUSBANDRY AND DAIRY DEVELOPMENT Rs. 51,24,27,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development. Rs. 1/-

ఉద్దేశ్యము:- ప్రతి సంవత్సరం పాలధరను పెంచుతూ, పేద ప్రజలపై మోయలేని భారం వేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా·

To reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development Rs. 1/-

ఉద్దేశ్యము:- కృష్ణాజిల్లా, ఘంటశాల మండలం, శ్రీకాకుళం గ్రామ కాపురస్థురాలు, శ్రీమతి శాయన లలిత (తనభర్త శ్రీ శాయన రాధాకృష్ణమూర్తి విజయవాడ పాలఫ్యాక్టరీలో పనిచేస్తూ చనిపోయిన దరిమిలా) తనకు రావలసిన గ్రూప్ యిన్సూరెన్స్ డబ్బు, గ్రాంట్యుటీ, పెన్షన్, ఉద్యోగము గత ఐదునెలల నుండి యివ్వనందుకు నిరసనగా·

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development. Rs. 100/-

For making a provision of Rs. 75 lakhs towards share capital for establishment of a modern abattoic and food processing industry.

For reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development Rs. 1/-

For not starting a veterinary dispensary at Metpally to save the cattle from diseases.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development Rs. 100/-

For a deteriorated quality of vetarinary service in the State by allowing over five hundred vacancies to continue.

Sri D. Rajagopal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development Rs. 100/-

ఉద్దేశ్యము:- పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలము దేవగ్రామంలో పశువుల ఆసుపత్రి మంజూరు చేయనందుకు నిరసనగా·

Sri T. Seeta Ram:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development Rs. 1/-

ఉద్దేశ్యము:- రాష్ట్రంలో పాలధరను రూ· 5·50 నుండి రూ· 6·50కి ఏకపక్షంగా పెంచినందులకు నిరసనగా·

Sri D. China Mallaiah:- Sir I beg to move.

To reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development Rs. 10./-

ఉద్దేశ్యము:- 1· నవాబుపేట 2· బస్రాపురం· 3· రామపురం, ఇందుర్తి నియోజకవర్గములోని పై సెంటర్లలో ఎస్·టి·, ఎస్·సి· ప్రాంతాల వారు పశుపోషణ ఆధారంగా బ్రతికే ప్రాంతాలలో వెటర్నిటీ సబ్ సెంటర్స్ మంజూరి చేయనందుకు నిరసనగా·

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 51,24,27,000/- for Animal Husbandry and Dairy Development Rs. 1/-

ఉద్దేశ్యము:- గుంటూరుజిల్లా కొల్లూరు మండల పరిధిలోని పెసర్లంక గ్రామాన్ని కేంద్రంగా తీసుకొని, గాజుల్లంక, ఆవులవారిపాలెం, పెదలంక, చింతర్లంక గ్రామాలకు ఒక పశువుల ఆస్పత్రిని మంజూరు చేసి, ప్రలంకగ్రామాల పశువులను ఆదుకోవలసిందిగా గత రెండు సంవత్సరల నుండి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసున్నప్పటికీ, ఏవిధమైన చర్య తీసుకోనందుకు నిరసనగా.

Mr. Deputy Speaker:- Cut-motion moved.

DEMAND NO. XXXIII - FISHERIES
Rs. 16,41,27,000/-

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

the allotment of Rs. 16,41,27,000/- for Fisheries by Rs. 100/-

For not being ... promote the Shrimp fishing activities at Vishakapatnam.

Mr. Deputy Speaker:- Cut-motion, moved.

DEMAND No. XXXIV - FORESTS
Rs. 63,87,25,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

ఖమ్మంజిల్లా భద్రాచలం డివిజన్ సి ఆర్. పురం మండలంలోని వీరపాపనకుంట రిజర్వుఫారెస్టులోకి మధ్యప్రదేశ్ నుండి గొట్టికోయలు వచ్చి పోతూ వ్యవసాయం చేస్తున్న నిరోధించనందుకు నిరసనగా.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 1/-

State Government has not taken sufficient measures to protect the already dwindling forest areas in the State.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

For not being able to procure Polythen Bags for use in raising saplings and thus effecting the aforestation programme.

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

For non implementation of the Environment Protection Act in our State.

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

For allowing the deforestation on a massive scale in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

For failing to take proper steps to maintain the environment of the Zoological Park at Hyderabad.

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

For alandestinely allowing valuble timber like teack, etc. to be smuggled out of the Bhadrachalam area.

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

For not creating a forest protection force and protect our forest wealth.

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

For not preventing the paper industry in the State from felling indiscriminatly the Bamboo tree.

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

For permitting the hunting of small game like wild rabbit, wild hen, etc indiscriminately in the State of Andhra Pradesh.

Sri Gali Muddukrishnama Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 1/-

We protest against annual loss of forest cover in the State.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

ఉద్దేశ్యము:- అడవిలేని అటవీశాఖ భూములను చెట్లుపట్టాలివ్వటములో, స్వర్గీయ రాజీవ్‌గాంధీ సూత్రాలను కూడ అమలుచేయలేనందుకు నిరసనగా॥

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 100/-

ఉద్దేశ్యము:- మత్స్యకార్మిక సహకారులకు చేప పిల్లలు పెంచుటకు బావులు, ఘాట్స్ నిర్మాణాలాంటివి యిచ్చి అభివృద్ధి చేయుటకు ఎన్.సి.డి.సి స్కీములు వర్తింప చేయుట లేనందుకు నిరసనగా.

Sri M.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 1/-

ఉద్దేశ్యము:- విశాఖపట్నం జిల్లా అనంతగిరి మండలంలోని అడవులలోని కలప దొంగ రవాణా కానించబడుచున్నను ప్రభుత్వ దోషులపై తగు చర్యలు గైకొనుటకు నిరసనగా.

Sri T. Seeta Ram:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 1/-

ఉద్దేశ్యము:- కాము తయారీ ఉపయోగించు వెదురును కొట్టుకోనడానికి కాంట్రాక్టర్లకు అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 63,87,25,000/- for Forests by Rs. 1/-

ఉద్దేశ్యము:- సింగరేణి కాలరీస్ నుండి కలప అక్రమ రవాణా గావిస్తున్న వారిని గుర్తించి సిందితులపై తగు చర్యలు గైకొనడంలో విఫలమై అక్రమ రవాణా జరుగకుండా నివారణా చర్యలు గైకొనడంలో విఫలమైనందుకు నిరసనగా.

## DEMAND No. XXXV - CO-OPERATION

**Rs. 122,26,99,000/-**

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 100/-

For tampering with the democratic structure of the Co-operative in the State with [illegible] capture these institutions by members [illegible] an single political party

To reduce the allotment of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 100/-

For interfearing into the day to day administration of Co-operative Sugar Factories in the State and causing them unbearable losses.

Sri M. Raghuma Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 1/-

ఉద్దేశ్యము - సహకార సంఘాలు, బ్యాంకులలో 10,000 రూపాయలలోపు తీసుకొన్న రుణములను మాఫీ చేయడంలో విఫలమయినందుకు నిరసనగా·

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 100/-

ఉద్దేశ్యము:- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైతులకందించు సహకార రుణాల పంపిణీకి కేంద్ర రిజర్వు బ్యాంకు కొన్ని శరతులు విధించినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 1/-

ఉద్దేశ్యము:- బోగస్ సభ్యత్వముల పేరుతో సహకార సంఘములో అనేక మంది సభ్యుల సభ్యత్వాలను రద్దు కావించినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 100/-Rs. 1/-

ఉద్దేశ్యము:- పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం చింతపర్రుగ్రామము వేవర్నుకు సంబంధించి యిండ్లు నిర్మించకుండానే నిర్మించినట్లు లక్షల రూపాయిలు అవినీతి జరిగినది· దానిపై ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 100/-

ఉద్దేశ్యము:- పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం చింతపర్రుగ్రామంలో వేవర్సు సొసైటీ తరుపున కొనిన సొసైటీ స్థలముకు సంబంధించి అవినీతి జరిగినది· కాని ఎటువంటి చర్యతీసుకోనందుకు నిరసనగా

Sri Dadi Veerabhadra Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 100/-

Waste to spend on the staff since they do not protect co-operative movement.

Sri T. Seeta Ra.. :- Sir, I beg to move:

To reduce the a..o..t of Rs. 122,26,99,000/- for Co-operation by Rs. 1/-

ఉద్దేశ్యము:- ఆంధ్రప్రదేశ్ స్ప... మిల్లు ఫెడరేషన్‌లో జరిగిన అవినీతి అక్రమాలకు మరియు నిందితులపై చర్యలు గై... విఫలమయినందుకు నిరసనగా·

DEMAND No. XLVIII - CIVIL SUPP.. ..MINISTRATION

Rs. 415,84,71,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by 100/-

ఉద్దేశ్యము:- రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని పటిష్టవంతంగా అమలు జరుపుటలో వైఫల్యం చెందుతున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

ఉద్దేశ్యము:- ఖమ్మంలోని గిడ్డంగులు సంస్థ గోధాములపై నిఘానిభాగం వారు దాడిచేసి, బియ్యం అధికంగా ఉన్నట్లు కొనుగొన్న తరువాత కూడా, అందుకు భాద్యులైన వారిపై చర్య తీసుకొనటం జరుగనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

ఉద్దేశ్యము:- వెరిఫికేషన్ తర్వాత ఆమోదించబడిన వారందరికీ అకుపచ్చ. రేషన్ కార్డులను యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 1/-

ఉద్దేశ్యము:- లక్షలాది పాత రేషన్ కార్డులను రద్దు చేసి తిరిగి క్రొత్తగా రివ్వైడ్ చేసిన పాత కార్డులను, గుర్తించిన కొత్త కార్డులను యింతవరకు ప్రజలకివ్వనందుకు నిరసనగా.

Sir Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 1/-

For not stream lining the Fair Price shops in the State.

Sri P. Ashok Gajapathi Raju:- I beg to move:

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For not preventing the exhorbitant rise in the price of vegetables consiquent to the prolonged curfew in the twin cities of Hyderabad and Secunderabad.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For not ensuring the proper implementation of the subsidised rice scheme in the State.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For not arresting the exhorbitant rise in the price of edible oils in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For not evolving a system for distributior ... petrolium products at the time of acute shortage in the ... ate of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 41...,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For ruthlessly weeding of G...n Cards under the guise of Bogus in the Vijayanagaram ...ict.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For not initiating adequate leagle action against the violators of the Essential Commodities Act in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For allowing a Diesal shortage to affect the economy of the State.

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

For not providing adequate funds to the district consumers councils to improve their effeciency.

Sri M. Raghuma Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

ఉద్దేశ్యము:- 2/- రూపాయల కిలో బియ్యం పథకం సమర్థవంతంగా అమలు జేయడంలో ప్రభుత్వం విఫలమయినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 1/-

ఉద్దేశ్యము:- ప్రజా పంపిణ ... సమర్థవంతంగా అమలు చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయినందుకు నిరసనగా

Sri T. Seeta Ram:- Sir, I beg ...

To reduce the allotment of Rs. 415,84,... for Civil Supplies Administration by ... 100/-

ఉద్దేశ్యము:- రాష్ట్రంలో పంపిణీక్కై ఉద్దేశించిన రూ· 2/- లకే కిలో బియ్యం సేకరణా పద్ధతిని మార్పుగావించి పౌరసరఫరాల సంస్థకు గాక భారత ఆహార సంస్థకు అప్పగించినందులకు నిరసనగా·

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 1/-

ఉద్దేశ్యము:- రాష్ట్రంలోని ఆహార సమర్థంతంగా పని చేయించడంలో 11 సంఘములు ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు నిరసనగా.

Sri K. Vivekanarda.- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 1/-

ఉద్దేశ్యము:- ధరలను అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినందులకు నిరసనగా

Sri P.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by Rs. 100/-

ఉద్దేశ్యము:- గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో పెరిగిన కూరగాయల ధరలును తగ్గించనందులకు నిరసనగా.

Sri Dadi Veerabhadrarao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 415,84,71,000/- for Civil Supplies Administration by

Failure of distribution of Civil Supplies.

Mr. Deputy Speaker:- Cut-motion moved.

## ప్రకటనలు

### (1) కార్యక్రమపట్టికలో మిగిలిన అంశములు

Mr. Deputy Speaker:- The remaining notices under Rule 304 and calling Attention are postponed. All papers are deemed to have been laid.

### (2) సభా సమక్షములో ఉంచిన పత్రములు

(1) Annual Administration Report of the A.P. Khadi and Village Industries Board for 1987-88:

"A copy of the Annual Administration Report of the Andhra Pradesh Khadi and Village Industries Board for the year 1987-88, in compliance with Section 22 of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1959."

(2) Notifications issued in G.O.Ms.No. 31 to 34, Ind. & Com. (P&SM) Dept., dt. 28.1.91:

"A copy of the notifications issued in G.O.Ms.No. 31 to 34, Ind. & Com. (P&SM) Dept., dt. 28-1-1991, as required under Section 6 of the Andhra Pradesh Relief undertakings (Special Provisions) Act, 1971."

(3) కార్యక్రమ పట్టికలో సూచించిన అనధికార కార్యక్రమం గురించి

Mr. Deputy Speaker:- The Non-Official business posted today will stand postponed to the next Friday.

The House is adjourned to Monday at 8.30 A.M.

(The House then adjourned at 4.13 P.M. to meet again at 8.30 A.M. on Monday, the 9th September, 1991.)

## అనుబంధము

### సార్వత్రిక విశ్వవిద్యాలయ పరీక్షలలో తెలుగు మరియు ఉర్దూ భాషలను అనుమతించుట

118-

*1701-(యు):- సర్వశ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్, సి. నర్సిరెడ్డి, ఎం. ఓంకార్, ఇబ్రహీం-బిన్-అబ్దుల్లా మస్కతి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బోధనా భాషలో నిమిత్తం లేకుండా తెలుగులోకాని లేక ఉర్దూలోకాని పట్టభద్ర పరీక్షలను వ్రాయుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తన విద్యార్థులను అనుమతిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) హైదరాబాద్‌లోని సార్వత్రిక విశ్వవిద్యాలయపు విద్యార్థులకు కూడా ఈ సౌకర్యాన్ని విస్తరింపజేస్తారా;

(ఇ) లేనిచో, అందుకు కారణాలేవి?

(అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఉర్దూ అధ్యయన కేంద్రాలను ప్రారంభించడానికి, ఉర్దూ మీడియంలో విద్య నేర్చుకోవాలనే విద్యార్థుల సంఖ్య ప్రోత్సాహకరంగా లేదు.

### గుండ్లకమ్మపై ఎత్తుగా వంతెన

120-

*4674- శ్రీ జి. వీరాంజనేయులు:- రోడ్లు మరియు భవనముల శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చీరాల, ఒంగోలు రోడ్డు మీద గుండ్లకమ్మ [illegible] నిర్మించే ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, దానికి అంచనా వేసిన వ్యయమెంత, ఎప్పటిలోగా దీనిని ప్రారంభించే అవకాశం గలదు?

(అ) అవునండీ

(ఆ) హైలెవల్ బ్రిడ్జి అంచనా వ్యయం దాదాపు రూ. 3.60 కోట్లు. ఈ ప్రతిపాదనలు ప్రారంభదశలో ఉన్నాయి

## స్వల్పవ్యవధి ప్రశ్న – సమాధానము

### నాగార్జునసాగర్ కాల్వలు

*120–ఎ 5440–సి సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు, కె. బోడ్జి, పి. రామయ్య:– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా.

(ఎ) పంటల ఉత్పత్తిని కాపాడడానికిగాను నాగార్జునసాగరు ఎడమ, కుడి కాలువల ద్వారా నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?

(బి) నిధులను సకాలంలో విడుదల చేయడం జరిగిందా? 1991– వేసవిలో రూపొందించినట్టి నిర్వహణ, మరమ్మత్తుల పనులను నిర్దిష్ట గడువులోపల పూర్తి చేయడమైందా?

(ఎ) నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడడానికి స్లిప్పులకు, స్ట్రక్చర్లకు, పాడైన నిర్మాణాలకు మరమ్మత్తుల పనులను, షట్టర్ల నిర్వహణ పనులను చేపట్టడం జరిగింది

(బి) నాగార్జునసాగరు ఎడమ కాలువ క్రింద మరమ్మత్తు పనులకోసం రూ. 200 లక్షల మేరకు నిధులను విడుదల చేయడం జరిగింది. రూ. 132 లక్షల మేర వ్యయంకాగల పనులను ప్రారంభించడమైనది. ఈ పనులలో 83 లక్షల రూపాయలు వ్యయంకాగల పనులు పూర్తి అయ్యాయి మిగతా పనులు చురుగ్గా సాగుతున్నాయి. నాగార్జునసాగరు ఎడమ కాలువల III వ జోనులోకి నీటిని 1–11–1991 తేదీన విడుదల చేయడమవుతుంది కనుక రూ 56 లక్షలు వ్యయంకాగల తదుపరి పనులను ప్రారంభించడమవుతున్నది కుడి కాలువలకు సంబంధించి, లోగడ విడుదలచేసిన నిధుల నుండి అవసరమైన మరమ్మత్తుల పనులకోసం ప్రత్యేకంగా రూ 200 లక్షలను వినియోగించడానికిగాను ప్రభుత్వం అధికారమిచ్చింది రూ. 263 లక్షలమేర వ్యయంకాగల పనులను చేపట్టి, అనుకొన్న విధంగా పూర్తిచేయడం జరిగింది.

6· 1991–92 సం·నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన:

(1) అభ్యర్థన నెం·XXXI – వ్యవసాయం· .. [illegible]

(2) అభ్యర్థన నెం·XXXIV – అడవులు· .. [illegible]

(3) అభ్యర్థన నెం· XXXV – సహకారం· .. [illegible]

(4) అభ్యర్థన నెం·XXXII – పశుసంవర్థన మరియు పాడి పరిశ్రమాభివృద్ధి· .. 113

(5) అభ్యర్థన నెం·XLVIII – పౌరసరఫరాలు· .. 113

(6) అభ్యర్థన నెం·XXXIII– మత్స్యపరిశ్రమలు· .. 113
(ప్రతిపాదింపబడినది)

7· ప్రకటనలు:

(1) కార్యక్రమ పట్టికలో మిగిలిన అంశములు .. 126

(2) సభా సమక్షములో వుంచిన పత్రములు .. 126

(3) కార్యక్రమ పట్టికలో సూచించిన అనధికార కార్యక్రమం గురించి· .. 127